దేవిదేవతలు

వచన

శ్రీ గోదాదేవి జీవిత చరిత్రము



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంథాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంథాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వారు ఉచితంగా విలువైన గ్రంథాలను ఆన్ లైన్ లో eBOOK(PDF) అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంథాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(www.google.co.in), మైక్రోసాఫ్ట్ సైట్ (www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇంట్లో ఆధ్యాత్మిక గ్రంథాలయం ఉండాలన్నదే మా కోరిక.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వెబ్ సైట్: http://ebooks.tirumala.org
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సాయి రామ్ సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - **సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)**

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

TTD(తిరుమల తిరుపతి దేవస్థానం)

http://ebooks.tirumala.org



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ గోదాదేవి జీవిత చరిత్రము




రచయితలు :

శ్రీ కె.వి. రాజు &


శ్రీ పి. నాగభూషణమ్ (దత్తాత్రేయ, సాయిచరణ్)

రిటైర్డ్ హిందీ పండిట్, వెంకటగిరి, నెల్లూరు జిల్లా.

శ్రీ గోదాదేవి జీవిత చరిత్రము



భర్గో దేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్



పృథ్వి - ప్రజ్ఞ

రచయితలు :

శ్రీ కె.వి. రాజు (దత్తాత్రేయ) &

శ్రీ పి. నాగభూషణమ్ (సాయిచరణ్)

రిటైర్డ్ హిందీ పండిట్, వెంకటగిరి, నెల్లూరు జిల్లా.

శ్రీ గోదాదేవి జీవిత చరిత్రము

ప్రతులు : 1000

వెల : రూ. 90-00

అడ్రస్ : కె.వి.రాజు & శ్రీ పి. నాగభూషణమ్
రిటైర్డ్ హిందీ పండిట్
పోతకోట, వెంకటగిరి,
నెల్లూరు జిల్లా.

డి.టి.పి. : శ్రీవారి గ్రాఫిక్స్, తిరుపతి.
99484 34277

ముద్రణ :
శ్రీ పారాశర్య ప్రెస్
శ్రీ వ్యాసాశ్రమము, ఏర్పేడు
చిత్తూరు జిల్లా, ఫోన్ : 08578-287528

ధార్మిక - ఆధ్యాత్మిక గ్రంథ ప్రచురణకు ఆర్థిక సహాయ-
అనే ప్రణాళిక క్రింద తిరుమల తిరుపతి దేవస్థానంవారి
ఆర్థిక సహాయం చేత ఈ పుస్తకమును ముద్రించబడినది.
మేము తిరుమల తిరుపతి దేవస్థానము వారికి
సదా కృతజ్ఞులము.

ఇట్లు

కె.వి. రాజు

పి. నాగభూషణం

గోదాదేవి - ప్రవేశం --- ఒక మృదుల స్పర్శ

అపూర్వమైన భక్తులను+ యుక్తులను + వ్యక్తులను - జ్ఞానులను + తత్త్వవేత్తలను ప్రసవించిన పుణ్యభూమి భారతదేశం. ఒక పునీత అపురూప పుత్రికను ప్రసవించిన పవిత్ర పృథ్వీమతల్లిక దక్షిణభారతం. ఆ అమృత పుత్రికే గోదాదేవి! గో- వెలుగు + దా - ఇచ్చుట + దేవి - ఈశ్వరి. వెలుగును విరిసిన ఈశ్వరి (శ్రీలక్ష్మీదేవి).

ఆమెయే ఆండాళ్. ఇది తమిళపదం. అనగా - భగవతి (శ్రీలక్ష్మీదేవి) విశ్వజనని. ఆండవన్ - భగవంతుడు (శ్రీవిష్ణుపరమాత్మ)

ఆ మహాలక్ష్మి సంక్షిప్త చరిత్ర

1. ఆ పరమ మాతృమూర్తి కన్యకల వైవాహిక సుగతికి కనువిప్పు జేసిన పరసుకాంతి పుంజం! 2. భక్తచిత్ర శ్రీవిష్ణుచిత్తుల భక్తి చిదాకాశస్థాయి చేరుటకు దోహదమైన శోభల సంపత్తి!శ్రీ విష్ణుచిత్తులకు తన సౌందర్య బృందారకవనంలోని - బృందావనమందు - తులసీ వనమందు - స్వయం జనితయై వెలుగులు చిమ్ముచూ లభించిన విశ్వజనని శ్రీరమాదేవి! ఆయనచే ప్రవర్ధయై అలరులు కురిసిన అమరపక్ష చంద్రబింబం!

3. అలా తనను పరిపూర్ణానురాగంతో తపోమయుడైన శ్రీరంగనాథులకు అర్పణం కావించుకొని బంగరు వెలుగులు విరుయుచు అదృశ్యయైన అనంత విశ్వస్థ అంచితాంబ!! (తపోమయుడు - విశ్వపరిపాలనకైన పరమ భావనలున్న శ్రీవిష్ణు పరమాత్మ) ఇట్టి పౌత్రిక జగజ్జననీమణి భౌతిక చారిత్రకాంశాలను జ్ఞానకాంతులతో ఉద్దీపింపచేసిన పవిత్రానుబంధాలు--

1. రచయిత, 2. విశ్వమాయా వెండి అమాయా, 3. రుతము వెండి ఋతము, 4. సత్యం + శివం + సుందరం.

దత్తాత్రేయ సాయి చరణ్
కె.వి. రాజు
బెంగుళూరు.

ఉ॥ తామసరూపక్లేశగత తాపము నిండిన విశ్వమందునన్
ధీ మతి యుక్త శౌర్యమున తీవ్ర పరాక్రమ విక్రమంబుచే
కామిత సంపదున్నతిని గల్గి సుఖించుచు నుండవచ్చు; తత్
కామనయైన సౌఖ్యమున క్రాలును లోపము లేవా కల్గునే!!
(క్రాలును - శోభించును + సాగును)

చం॥ మఱియు నఖండ శ్రీలలరు క్ష్మాసకలంబునకున్ మహేంద్రుడున్
కొఱతలు లేక సాగుటయు కూర్పడునే తమసంబు మూలమై
పరగెడి సర్వవ్యాపిత వ్యవస్థిత విశ్వవిశాల సంస్థితిన్?
సురపతియేని క్షోభపడుచుండదె శాత్రవభీతిహేతువై!!

చం॥ అరయ నిటుల్ తమస్సు పరివ్యాపిత విశ్వమునందు హర్షమున్
పరితృప్తి గల్గి కూరునెడ పంచవిధోన్నత భోజ్యద్రవ్యముల్
పఱచి పురీషమున్ నడుమ వద్దన జేసెడి విశ్వమాయకై
చిరమరపొంది, నీ -వ్రతులు, శ్రేయము పొందుచు నుండ్రి సాయిరో!!

చిరమర - క్లేశము + శోకము, నీవ్రతులు - నీభక్తులు + యుక్తులు అనగా - 1.ఖ పుటుడు - కరపాత్రుడు. దోసిలితో నీభక్తి వ్రతదీక్షచే భుజించువాడు. 2.స్థండిలుడు - భక్తివ్రతదీక్షతో వట్టినేలపై నిద్రించువాడు. వీరు భక్తులు. 1.ఋషి 2.సన్న్యాసి, 3.ద్వంద్వాతీతుడు - గుణరహిత అవధూత. వీరు యుక్తులు. పరమాత్మలో సంయుక్తులైనవారు.

ఓం శిరిడిసాయి నమః!

శ్లో॥ దిక్కాలాద్యనవచ్ఛిన్నానంత చిన్మాత్ర మూర్తయే !
స్వానుభూత్యేకమానాయ నమశ్శాన్తాయ తేజసే !!

భర్తృహరి

తే॥ దేశ కాల వస్తువుల విధి-మితి-లేని
జ్ఞాన మూర్తికి; ననుభవమాన గ్రహించు +
పరమశాంతియై యలరు-ప్రభాసమునకు
జే జెలందించెదున్నత చిత్తుడగుచు!!

(గ్రహించు = తెలియబడు)

రచయిత

దత్తాత్రేయ

ఓం శిరిడి సాయి నమః

దత్తాత్రేయ - బెంగుళూరు క్రీ.శ. 12-10-2003

సాయిచరణ్

గోదాదేవి

(ఆండాళ్)

ప్రవేశం:

ఏ కోరిక లేక-కడకు మోక్షాపేక్ష సైతం లేక- నా ప్రగాఢానురాగ హృదయాలై యున్న భక్తఘనులు నా ప్రపూర్ణ ప్రేమపాత్రులు. భ.గీ. భక్తియోగం- 16-వ శ్లో- ప్రథమపాదం శ్రీకృష్ణ పరమాత్మ ప్రబోధన హృదయం.

ఇట్టివారు ప్రపన్నులైన భక్తగణ్యులు! అనగా - మహోన్నతానురాగం నిండుకొన్న హృదయులై - భగవంతుడే తమ -సకలమనెడి- ప్రపూర్ణ విశ్వాసం కలవారు. తత్పరాయణత- నిమేషం సైతం వీడనివారు. ప్రపన్నతగా ఇది! దైవమే తమ సాకల్యమని - శరణాగతు లగుట! ఇలా కరన్యాస మొనర్చి సేవించుట! ఆ పదాదులు నిరోధించినను- హృదయస్పందనంలా- స్మరణం వీడరు. ఆ పదాదులను, అవసరములను- నివేదించరు. కారణం? దైవం తమ సర్వస్వం- సర్వజ్ఞం-కనుక! ఇట్టి- నిష్కామ భక్తుల యోగ క్షేమాలు భగవంతుడే నిర్వర్తించును. అందుచే కామపాలుడని ప్రసిద్ధి!

పరమాత్మయొక్క అనంతాతి అనంత ఆవరణలో- విశ్వమాతృమూర్తి- ఓంకారశక్తి- ఆమె ద్రవ్యశక్తి పరమాణువులు- వాని గర్భాంతర ఖండాలైన కేంద్రకం నూక్లియస్- అందున్న ప్రోటాన్లు-న్యూట్రాన్లు- కేంద్రకం = చుట్టూ పరిభ్రమించే ఎలక్ట్రాన్లు- వీనిలోని శక్తి- శక్తిలో పరమోన్నత జ్ఞానం! (పరమోన్నత జ్ఞానం =పరమాత్మం) ఇట్టి పరమాణు ద్రవ్యంతో- ఏర్పడిన విశ్వసాకల్యరూపం- ఒక అంశప్రాయమై మాత్రమే వ్యాపించినది. అలా వ్యాపించిన విశ్వంలో- మనం దేహం ధరించియున్నాము. మఱి- పరమాత్మ మన సర్వస్వం ఎలా కాదు? (రచయిత)

భక్తుల భావనలో పరమాత్మ-అనగా, దైవం-సర్వాంతర్యామి. అలా తమ ఆత్మరూపి. ఇక తమ సర్వస్వం తానే! అదే వారి ప్రబల విశ్వాసం! పరమాత్మ ఆవరణలో విశ్వం వ్యాపించినది-కాని- విశ్వాంతర్యామి అని- విశ్వమంతటా వ్యాపించియున్నాడని- భాష వ్యత్యాసంగా- పలుకుతుంది. అంతకన్న ఔచిత్యంగా పలుకజాలదు. అనేక సందర్భాలలో అలవాటు చొప్పున పలుకుతుంటాము.

పరమాత్మ సర్వజ్ఞత-సూర్యప్రకాశంలో- ఒక గాజుపెట్టె ఉన్నచో-పెట్టె లోపలా-నాలుగువైపులా -క్రింద, పైన, ఉన్న గాజు పలకలకు- లోవైపు- వెలివైపు- సూర్యప్రకాశం ప్రకాశిస్తుంది. అట్టి ప్రకాశంలో- అల్పియసధూళి సైతం - స్పష్టంగా వీక్షింపబడ్తుంది. అలా- విశ్వసహితమై మనం ఆయనలో- ఉనికి గొనియుండగా- ఆయనకు ఎఱుక కానిదేది కలదు? ఆయన దృష్టిని మీఱి- చిన్న తప్పో, ఒప్పో- ఎలా దాగిపోగలదు? (రచయిత)

భక్తుల భావనలో- తమ ఆత్మయైయున్న పరమాత్మకు - తమను గూర్చి ఏది తెలియదు? తమ అవసరములన్నీ ఆయనే! కనుక, విన్నవించరు! వేల్పులకు విన్నవించనిదే ఎఱుగలేరు!

ఇట్టివారు అంతరాత్మ అపేక్షను = హెచ్చరికను మీఱరు. అంతరాత్మ అనగ- మాటికి జీవిత పరంపరలలో- ఎదురయ్యేడి సంఘటనలవలన ఆర్జించిన జ్ఞాన సంపత్తి! ఇది- బౌద్ధిక శక్తిలో ప్రత్యేక లక్షణం. సత్యమైన జ్ఞాన ఆర్జన అదియే- అంతరాత్మయై ఆత్మవలె భాసిస్తుంది. ఆత్మ ఎఱుక గలది. అంతరాత్మ బౌద్ధికతలో ఒక అంశమై భాసిస్తుంది. భాషిస్తుంది.

ఇట్టి అంతరాత్మ- మనిషి సుఖదుఃఖాలందు భాగస్వామి కాదు! మితిమీఱి ఆహ్లాదించునపుడు- వాదించునపుడు: రోషించునపుడు- రోదించునపుడు: ప్రేక్షకునివలె వీక్షిస్తూ- ఎందుకిలా మితిమీఱుతున్నావని- జ్ఞప్తి పఱుచుతుంది. ధర్మాన్ని త్రోసిపుచ్చునపుడు- ధర్మాన్ని అతిక్రమిస్తున్నావని-హెచ్చరిస్తుంది. అంతరాత్మ వంచన - మహాపరాధం! అక్రమ ప్రవర్తనం అంతకు మించిన మహాప్రల్లదం!! మిక్కిలి తప్పిదం!! రెండూ జంటగొని అఘోరంగా హింసించును.

ఆ [1]అంతరాత్మను కొందఱు జీవుడని భావింతురు. కొందఱు హృదయమని తలంతురు. కొందఱు ఆత్మ అని ఎంచుదురు. నేను సైతం ఆత్మ అనే భావించేవాణ్ణి.

కాగా - పన్రెండుగురు ఆళ్వారులలో - శ్రీ ఆండాళ్ సైతం ఒక ఆళ్వార్. ఆళ్వారనగా- శ్రీ విష్ణుదేవుని భక్త ఘనుడు. నాయన్మార్- శ్రీ శివపరమాత్మ భక్తగణ్యుడు. నాయనార్ భగవంతుడు. శ్రీ అనపాయ చోళరాజవర్యుని - మహామంత్రి - మహాపండితుడు - మహాభక్తుడు- అయిన శ్రీ శేక్కియార్- అవసరమైన పరివారంతో-వసతులతో- అఱువది మువ్వురు నాయన్మార్లు- ఏ ఏ ప్రాంతంలో- ఏఏ గ్రామాలలో- ఎలా వారు భక్తజీవితం గడిపారో- వారి వంశీయులను- గ్రామీణులను - తూ.చా. విడవకుండ- పరిశోధించి వారి మహా చరిత్రలను- తన మహాపురాణంలో (పెరియపురాణంలో) రచించారు. అందువలన శ్రీ శివ క్షేత్రాలలో- గర్భగుడికి దక్షిణ దిక్కున వరుసగా- శిలావిగ్రహ మూర్తులై- దర్శింపబడెడి అఱువది మువ్వురు- నాయన్మార్ల- మహాచరిత్రములను తెలియగలుగుచున్నాము. అలాగే-ద్వాదశ ఆళ్వారుల పరమ చారిత్ర్యములను- శ్రీ విష్ణుపరమాత్మ అను జ్ఞానంతో - శ్రీ జ్ఞాన వైద్యనాథన్ అన్వేషించి రచించారు. అందుచేత శ్రీ అనంతశాయియైన - శ్రీ విష్ణుదేవుని క్షేత్రాలలో- మూలస్థానానికి దక్షిణ పార్శ్వంలో- వారి శిలావిగ్రహాలను- వారి చారిత్రావగాహంతో- సందర్శించు చున్నాము.

ఇట్టి వీరి- శ్రీ స్వామి ప్రేమకు కారణం? గతజన్మల సాధనా ఫలప్రేరణం! శ్రీ స్వామి-కారుణికుడై పరీరంభించినా= కౌగిలించి నా-కారుణికుడై=పరీక్షకుడై- కఠినంగా పరిశోధించినా-చిక్కనై వారి అనురాగం= స్వామిప్రేమ-గుండెలోని రక్తంతో సంగమించి- సెలయేటై ప్రవహిస్తూ-హృదయం కోవెలలో-ఆత్మరూపియై యున్న దైవాన్ని- అభిషేకిస్తుంది! కాని - వారి అనురతిప్రవాహం వక్రమై పాఱదు! కలుషమూ

1. అంతరము = లోపల, వేఱిమి, అలా బుద్ధిలోపల వేఱిమిగ ఏర్పడిన అనుభవజ్ఞానం - అంతరాత్మ జ్ఞానార్థం ఆత్మ. ఆత్మ ఎరుకమాత్రం కలిగినట్టిది. పలికెడికాదు. ప్రపన్నునితో ఎప్పుడో పలుకుతుంది.

కాబడదు!! ఇంతటి ఉద్దీపిత-రాగహృదయులైనందుననే-స్వామి ఆలయాలలో -స్వామి ఆరాధనావేళ- వీరికీ నివాళించుచుందురు. అంతేకాక- ఆయా వారి- జన్మ మాస- నక్షత్ర దినములందు- ఉత్సవాలు సైతం నిర్వహించుచుందురు.

మనం సైతం వారివలె మనుష్యులం! మను-మన్ ధాతువునుండి వ్యుత్పన్నమైనది. మన్ అనగా ఎఱుగుట, తెలియుట, మను=తెలివి. కనుక మనుష్యులం. ప్రాణికోటిలో తెలివివలన- జ్ఞానాన్వేషణలో=వికాసం- కలుగగల- వారల మయ్యున్నాము! అందువలన పరమాత్మకు-అభివ్యక్తశీలుర మయ్యున్నాము. శరీరధారణచేత- అతిరిక్తులముగా= వేఱైన వారలముగా- భావించుచున్నాము. ధాత్రి, జీవశక్తిచే నిండినట్టిది. కనుక పల్లవింపచేయుచున్నది. అలా- ఆళ్వార్లు నాయన్మార్లు- మనుష్యులైనందున వారిలో-దైవానురాగం అంకురించినది. స్వభావతా-దైవానురతి రాగిల్లని వారు- శ్రవణ, మనన, నిదిధ్యాసలచే- భక్తశ్రేష్ఠులై భాసిల్లుచున్నారు. భగఘ్నులై=దైవమై=భ్రాజిల్లుచున్నారు.

శతపదిగా= వందకాళ్ల జెఱ్ఱివలె- పొడమి-తద్ ఆకృతివలె నాలుగు దశలలో మాఱి- అయిదవ దశలో- మనోహరమైన సీతాకోకచిలుకగా - రివ్వున ఎగిరిపోవుచున్నది. శేముషీ=భ్రాంతిని, మాయను- తొలగించునది తేటమైన తెలివి. మనమట్టి తెలివి గలవారలం. శోకమయమైన -కర్మరూపజన్మనుండి-విముక్తి నొందిపోవలె గదా! కవివరులు-స్వేచ్ఛగా విహరించు-నవయౌవనురాలిని- సీతాకోకచిలుకగా-తార్కాణింతురు. కాని నేను -తత్కీటక- BIOLOGY=జీవశాస్త్ర వివరణ-నిదర్శించినాను.

అన్నట్టు- ఆళ్వారులు విశ్వనాయనారైన- శ్రీహరిని; నాయన్మార్లు- విశ్వనాథుడైన-శ్రీహరుని-సేవించారు. వారి వారి దైహిక అణునిర్మాణంచే ఏర్పడిన- సారరూపమేదో గత భావనలు- హరి, హరుల సేవనలు! వారి భావనట్లు ఈ దైవములు అనుగ్రహింతురు- శరీరంలో ఏ అవయవాన్ని తాకినా మనస్సే స్పందించునట్లు వారివారి ఏ దైవాకృతులను సేవించినా! ప్రజాభావనంలో- తమోరూపభేదం తొలగించుటకు-హరిహరుల సంయుక్తమూర్తిని- ప్రాజ్ఞులు పాట్నాకు= పాటలీపుత్రమునకు- ఉత్తరదిశగా- గంగా+గండకీ నదులు

సంగమించెడి ప్రదేశంలో - ప్రతిష్ఠించారు. గండకీనదిలో శ్రీహరి రూప సంకేతములైన-సాలగ్రామ శిలలుద్భవించును. ఈ శిలను దేవతార్చన పెట్టెలో-భద్రపరచి పూజింతురు. శివం అనగా నీరు. గంగ అనగా నీరు, నది. ఈ నది శ్రీశివుడైన హరునికి చెందినట్టిది. కనుక- ఈ రెండు నదులూ -కూడెడి ప్రదేశంలో- శివ+కేశవుల సంయుక్తశిలామూర్తిని స్థాపించారు. పాటలి అనగా- అరుణ వర్ణమును మించిన ధవళవర్ణం. పాట్నాకు నాడు కుసుమపురం అని సైతం పేరు. కుసుమము-కుసుంభము- అనగా-కుంకుమపూవు-కుంకుమపూలకు- ప్రఖ్యాతి కాబోలు!- ఇలాగే-కర్ణాటక రాష్ట్రం-ధావణగెరే జిల్లా- హరిహర్ పట్టణంలో-తుంగభద్రా కూడలి సామీప్యంలో- హరిహరుల శిలామూర్తులను స్థాపించారు. తుంగ అనెడి నది +భద్ర అనెడి నది కలిసి, తుంగభద్రానదిగా పేరొందినది. తుంగ=మహా+భద్ర=శుభకరం. మహాశుభకర మైనది. మిక్కిలి పావన మైనట్టిది- తైత్తిరీయోపనిషత్. వరుణుడు- కుమారుడైన వారుణికి- అనగా భృగువుకు- అన్నం పరబ్రహ్మాత్మకం! అని- బోధించునట్లు-పరబ్రహ్మాత్మక అన్నమును- శ్రీహరికి చిత్రాన్నముగ -శ్రీహరునకు దధ్యోదనముగ నివేదించు చున్నాము. పులిహోరకు కారణం? [1]శ్రీ విష్ణువురాజసశీలి, రాజసం- కారం, పులుపు, రుచ్యభిలాషి. శ్రీ శివుడు తమోగుణి. తమస్సుజలశీలం. ఉప్పు - పెరుగు - రుచ్యభికాంక్షి. కనుక దధ్యన్నం నైవేద్యం. ఈ ద్వివిధ నైవేద్యాలలో పరబ్రహ్మాత్మకమైన అన్నమే! ఈ ద్వైవిధ్య దైవమూర్తులలో- అన్నట్టు, పరబ్రహ్మమే!= పరమాత్మయే!

పరమాత్మార్థం పరమ జ్ఞానమని- క్రితం గ్రహించాము. జ్ఞానం? తెలివి! తెలివివలన సర్వసాకల్యము-తెలియబడు చున్నది. ఇట్లు తెలియుటకు వెలుగు అవసరం. ఆ వెలుగు చీకటించిన చూడలేము. కనుక చల్లని వెలుగుగ నుండవలెను. వెలుగు కానట్టి జ్ఞానమునకు వెలుగును ఆపాదించుచున్నాము. సర్వము దానిచే

---

1. శ్రీ హరిరాజః శీలి అనగా ప్రకాశ శీలి. రాజ్ = దీప్తి, ప్రకాశం, సౌందర్యం. శ్రీ శివుడు తమోగుణి. శివం = జలం, తామసం, మందగుణం. ప్రాణాధారం కనుక శివునికి ప్రాణదుడు అని సైతం పేరు.

వెలికి వచ్చినది. సర్వము దానిచే తెలియబడుచున్నది. కనుక జ్ఞానను వెలుగని కల్పన చేయుచున్నాము. కాని కోటి సూర్యుల ప్రకాశమైనచో- సాక్షాత్కరించువేళ- సాకల్య ఏశ్వమే భస్మీభూతం కాగలదు. ఆధునిక విజ్ఞానం- సూర్యగోళం నుండి- గుండుసూది అంత ద్రవ్యం జారిన ఎడల- 24,897 చ.మైళ్ల గల - భువియే భసితమై= బూదియైపోతుంది. ప్రకాశంవలన మనము ప్రవర్తిల్లునట్లు, ఆత్మవలన=జ్ఞానం వలన - ప్రబలుచున్నాము! కాంతికి జ్ఞానం పోలికయే. భూమికి సూర్యుడు 15 కోట్లు కి.మీ. దూరంలో 750 కోట్ల మైళ్ళ వ్యాసం కలిగి భ్రమించుచున్నాడు. ఆత్మభ్రమణం-25 రోజులు, అట్లుండగా కోటి సూర్యుల తేజస్సుతో ఎలా ప్రత్యక్షం కాగలడు?

నరుడు సర్వమును తన వశము చేసికొనువాడు. సింహ, శార్దూల, మదగజాది క్రూర జంతువులనే అణచివేయుచున్నాడు. మహాజలధులను- జనపదములను- తన వశమొనర్చుకొని - చక్రవంతుడై రాజ్యమేలుచున్నాడు. ఇలా- భువస్సు- జలధులను, భువినే కాక- దివిని సైతం పైన వివరించిన - ఆధునిక వైజ్ఞానికుడు- గ్రహాల రహస్యాలను ఛేదించి- విహాయసవిహారియై- గ్రహాంతరాలకు ప్రయాణించుచున్నాడు. ఇంతటి శక్తివంతమైన నరుడు-తనలోని మనస్సుకు దాసుడై- దుశ్శీలుడై వర్తిస్తున్నాడు. నిజంగా తానెవ్వడు? మనస్సా? మనస్సుకు కారకుడు చంద్రుడు. మనస్సు స్వయంప్రకాశికుడు కాడు. భాసంతునిచే- చంద్రునిచే వెలుగులీనుతుంది. అలాగే మనస్సుకు కారకం మానసం. శ్రీ విష్ణుభగవాన్ ఆకారమైన ఆత్మం. అనగా భాసంతమైన జ్ఞానం! జ్ఞానంలో ఆవంతైనా శక్తిలేనివాడై- కురరివలె భీరువై తిరోగమనిస్తున్నాడు. చిఱుచిన్న చీమ-తనకన్న పెనుపెద్ద ఆహార ద్రవ్యాలను సంగ్రహించి, పరాక్రమంతో కొనిపోయి వెనుకటికి నిలువ చేసికొంటుంది. శేముషీపరుడైన నరుడు- తాను ఆత్మరూపుడని వెనుకటికి విముక్తు డగుటకు -జ్ఞానాత్మగా అభ్యున్నతి పొందక- తిరోగమించి పోతున్నాడు. ఇట్టి ఈతని అర్హత VALUE =విలువ- గుండుసున్న - ZERO - అని ప్రజ్ఞానుల భావం. కాని- క్రయమెంత? - PRICE నిర్ణయించుకొనుటకు వైజ్ఞానికులు ప్రయత్నించారు. క్రీ.శ. 1909వ సంవత్సరం నుండి 1939వ సంవత్సరం వఱకు-ఆధునిక విజ్ఞానం-కమఠం=తాబేటి వేగంతో-అభ్యున్నతి లేని మేదస్సుతో

సాగింది. మెట్ట తాబేలు-సీటితాబేలు అని రెండు రకాలు. సీటి తాబేలు వేగంగా ఈదుతుంది. ముప్పై ఒక్క సంవత్సరాల పరిశీలనలో- మనిషి క్రయం= ధర- లెక్కలు తీశారు. కట్టారు. కడకు- రెండవ ప్రపంచ యుద్ధానంతరం - విజ్ఞానం Rocket = వ్యోమశరంలా- ప్రగతిని పుంజుకొన్నది. 560- వైజ్ఞానికులు సమావేశమై- ఇలా నిర్ణయించారు. ఆనాటి ఖరీదు- ఎముకలు- 0-90 పైసలు. క్రొవ్వు రెండు స్యాంపిల్ సోపులు చేయవచ్చు. పంచదారతో కప్ క్రాఫీ తాగవచ్చు. ఇనుముతో-చిన్న తాళంచెవి చేయవచ్చు. భాస్వరంతో= PHOSPHOROUS-తో, 2-200- అగ్గిపుల్లలు చేయవచ్చు. MAGNETO- మ్యాగ్నెటోతో- ఒక ఫ్లాష్ ఫోటో తీయవచ్చు. MAGNETO= ELECTRIC APPARATUS. ఈ ధరల రీతి- 64 ఏండ్ల క్రితం- పదునైదు-15- రూపాయలు మాత్రమే నరుని క్రయం:-

విజ్ఞానం ప్రగతి పొందని రోజులు. ఆధ్యాత్మ విజ్ఞానం మాత్రం-సగటున ప్రగమనం- పొందిన సమయం. ఆధ్యాత్మ జ్ఞానం సైతం ప్రదీపించని కాలం-నగరంలో కాక, ఋషివాటికలందే- అత్యధికంగా వసించిన, దినములు. కేవలం హవములు=హోమములు, యజ్ఞముచే-వారి విశిష్ట జ్ఞానమార్గం- అట్టి యుగంలో- శ్రీ అత్రిమహర్షి- త్రిమూర్త్యధినేతవైన నీవు- నా పుత్రుడవై అనుగ్రహించుము! అని - ప్రార్థించగా- ఆ దంపతులకు శ్రీ విష్ణుపరమాత్మ పుత్రుడై లభించెను. ఋషులకు జ్ఞానోపదేశం చేయుటకై సైతం శ్రీ అత్రి అనసూయలకు-స్వయంభువుగ ప్రాప్తించెను! దత్తుడైనందున -దత్తాత్రేయ నామంతో ప్రసిద్ధి పొందెను. త్రిమూర్త్యధిపతియైనందున - త్రిముఖములు భావకల్పన చేశారు. అత్రి-అనగా- పాపములెల్ల హరించువాడని అర్థం. శ్రీ విష్ణుపరమాత్మయైన శ్రీ దత్తాత్రేయులు- యువకుడై- కౌపీనధారియై- దండ కమండలాలతో- [1]కాలవర్ణ శునకం వెంట రాగా- జ్ఞానం, పాలవెలుగై వదనతలం చుట్టూ ప్రబలిన ఋషి బృందాన్ని సమీపించారు. వారితో- మీహవములు-

---

1. కాలవర్ణశునకం - కాలవర్ణం తామస సంకేతం. అనగా అజ్ఞానం. వేదములు వైజ్ఞానికములు - విజ్ఞానము ప్రాకృతికవివరణములు. ప్రకృతి అజ్ఞానము. తత్ సంకేతంగా పరమాత్మ నల్లకుక్కతో విచ్చేసెను.

తపనులు- మిమ్ములను కడతేర్చవు! అన్నారు. నీవు బ్రహ్మకర్మభ్రష్టవు! బ్రహ్మబంధువై= నీచబ్రాహ్మణుడవై- వదరుతున్నావు! శ్రీస్వామి- మీరన్నట్టు బ్రహ్మకర్మ తెలియదు. బ్రహ్మం ఒక్కటే తెలుసు! వారు- ఓంకారమే బ్రహ్మము. నిత్య నైమిత్తికములని-కర్మలు ద్వివిధములు. నీవు వేదాలు వినరాని నింద్యుడవు. శ్రీ స్వామి-సగుణామైన మీ ద్వివిధ కర్మలకు -అసంగివి= బంధము లేనివాడను. వేదాదుల కంత్యాంత్యుడను. ఈ శునకమునకు -అవన్నీ తెలుసు. వెంటనే- ఆ కాల వర్ణశునకం-వేదాలు, షట్ శాస్త్రాలు వల్లించినది. అంతటితో- అందఱూ, చాగిలపడి శరణుపొందారు! వారికి జ్ఞానబోధ చేశారు.

నిత్యనైమిత్తికములు=నిత్యమూ చేయవలసిన -నిత్యాగ్నిహోమము, దేవతార్చనము, నిత్యకర్మ. నైమిత్తిక కర్మ- నైమిత్తికము= నిమిత్తము-అనగా -కారణము వలన కలిగిన కార్యము. ఉదాహరణం- శ్రాద్ధము, బ్రహ్మము, బ్రహ్మమునకు -భేదము తెలియనివారై యుండేవారు. బ్రహ్మ-బృహ్ నుండి వ్యుత్పన్నమైనది. బృహ్-వృద్ధి అగుట. అలా బ్రహ్మ పెద్దశక్తి. సృష్టించుదైవం. బ్రహ్మము- ఇలాగే వ్యుత్పన్నమైన పదము. బ్రహ్మ అనంతశక్తి కాగా బ్రహ్మము ఆనంత్యమైన తత్త్వం. విశ్వసాకల్యమునకు-మూలమైనది. (షట్ శాస్త్రములు- 1. శిక్ష=వేదపఠనమున-స్వరం-వర్ణం-వాని ఉచ్చారణ విధానం. 2. వ్యాకరణం= వేదాదుల శబ్దములోని సహజస్వరూపమును నిరూపించు శాస్త్రం. 3.ఛందస్సు= శ్లోకలక్షణము లుపదేశించు శాస్త్రం. 4.నిరుక్తం= వైదిక పదముల నిఘంటువు. 5. జ్యోతిషం= జ్యోతులు అనగా -రవి,చంద్రాది గ్రహముల చారగతి ఇత్యాదులను తెలిపెడి వేదమందలి ఒక శాస్త్ర విభాగం. 6.కల్పము= వేదాంగమైన విధి. వైదిక విధిని తెలుపు శాస్త్రము.

చతుర్వేదములు శ్రీ విష్ణుపరమాత్మ స్వరూప నిర్ణయములు. విశ్వసితములు. శునకములు విశ్వాసశీలములు. కనుకనే వేదముల విశ్వాసశీల సంకేతములుగా శ్రీ దత్తాత్రేయుల వద్ద శునకములు చిత్రించారు. శ్రీ స్వామి అందుకే తనతో శునకమును కొనివచ్చెను. గో-గోవు-అనగా ఆకాశం. కాంతి. పరాశక్తి విశ్వసవిత్రి=సర్వజగముల తల్లి. ఆమె జ్ఞానాంబ. జ్ఞానకాంతి ప్రభ కలిగినట్టిది

జ్ఞానం కలిగించునట్టిది. తల్లి కనుక-విశ్వమును (గోవువలె) ప్రసవించినది. ప్రభవింపజేసినది. విశ్వసపితృ (తండ్రి) అయిన పరమాత్మ ఆనంత్య ఆవరణకు అధోభాగమున ఆమె ఓంకార ఆకాశమై వ్యాపించినది. కనుకే-గోవును శ్రీ దత్తాత్రేయుల వెనుక భాగమున చిత్రించారు. ముందుభాగం- వామం, కుడి, దక్షిణం! వెనుకభాగం-ఉత్తరం. దక్షిణ-అనగా పరమాత్మ శ్రీ విష్ణుదేవుడు. సామర్థ్యం. ఉన్నతమైన శీలసామర్థ్యం. సామర్థ్యం ప్రజ్ఞానం కనుకనే శ్రీ విష్ణుపరమాత్మ ఉన్నతావతారమైన శ్రీ దక్షిణామూర్తి జ్ఞానోపదేశికుడయ్యెను. అన్నట్టు- దక్షిణం ఉన్నతమైనందుననే- వామభాగంలో (కుడివైపు) పరమేశ్వరుడు- ఉత్తరభాగంలో (ఎడమవైపు, తగ్గుదల) పరమేశ్వరిని అలంకరిస్తున్నారు. నతోన్నత విధానమును (మిట్టపల్లముల పద్ధతిని) గృహ వాస్తులో తూచా అనుసరిస్తున్నారు. శ్రీ దత్తాత్రేయులే శ్రీ దక్షిణామూర్తి. ఆరవ అవతారంగా గుర్తించారు. వీరే విశ్వ ఆదిగురువు.

శ్రీ దత్తాత్రేయులు నగ్నదేహియై=దిగంబరులై- పశ్చిమోత్తర ప్రాంతంలోని దశార్ణదేశం=గుజ్జరి, ఘూర్జరదేశ- గుజరాత్‌దేశ-అరణ్యంలో కటికనేలపై పరుండియుండెను. అరణ్యమనగా మృగములచే స్వేచ్ఛగా విహరించబడునది. దశార్ణమనగ ఈ రాజ్యం బలీయమైన పదికోటలు కలిగినట్టిది. చంద్రవంశపు రాజు - శ్రీ నహుషుని కుమారుడు శ్రీ యయాతి షోడశ (16) మహారాజులలో ఒకడు. ఇతని కుమారుడు శ్రీవృష్ణి లేక యదువు. వేటకై అరణ్యం ప్రవేశించెను. శ్రీ స్వామిని కాంచి అశ్వావరోహియై- గుఱ్ఱము దిగి- శ్రీ స్వామిని సమీపించి- స్వామీ! తమరు సామాన్య యోగులు కారు- తమ వదనారవిందం- పరమోత్కృష్ట హేమ తేజస్సుతో- ప్రశాంతకాంతులు సురుచిరమై- అలరులు కురియుచున్నవి. శ్రితక్షమం= పరమశాంతం-మూర్తీభవించి శీతల శోభ లొలుకుచున్నది. తమరిని విచారించకయే- మహోత్కృష్ట యోగివల్లభులని గ్రహించితిని. తీతీపుల తినుబండమును ఆహారించి-చల్లని జలమును త్రాగి- చవ్వబాటిన నాలుకవలె- ప్రాకృతిక వాసనల నుండి - విముక్తి పొంది- నిర్లిప్త మనసుతో - నిష్ప్రపంచకులై - యోగి ఘనులుంటారని విన్నాను. అట్టి పరమపురుషులను ప్రత్యక్షంగా దర్శిస్తున్నాను. (జలము అపహరణము. అనగా మరుగు పుచ్చునది. ప్రక్షాలన మొనర్చునది. జలమునకు పావనమని పేరు. కనుక నాలుకను పావనము

చేయునది. మంత్ర పఠనమునకు ఆహరించుటకు పూర్వం- ఆపోశన మిచ్చుచుండుటకు కారణం) అని పలికి- అభినమ్రుడనై అభివాదము లర్పించు చున్నాను. పాదములంటి నమస్కరించి- తమ పావన దర్శనం- నా గత సుకృత ప్రాప్తం! ఇంతటి విపినంలో ఇట్టి కఠినమైన నేలమీద శయనించి యుండుటకు కారణం ఎఱుగకున్నాను.

స్వామి-రాజా! నీ రాక నెఱిగియే- ఇలా పరుండియున్నాను. హంసతూలికా తల్పం= హంసయొక్క చిఱు చిఱు ఈకెలతో- కుట్టిన పఱుపు-నీకెట్టిదో- మిను మిక్కిలి కఠినమై గల ఈరాళ్లనేల నాకట్టిదగును. ఈ సుఖములకున్న కారణమేమి'

రాజు-మనస్సు

! స్వామి- నాలో మనస్సు ఉన్నదా? లేదా?

రాజు- లేదు

స్వామి-లేనిచో జీవచ్ఛవమై యుందును. నీవే అన్నావు. మధుర భక్ష్యాన్ని గ్రహించి నీరు త్రావిన నాలుకలాంటివారని.

రాజు- తమరు అవధూతలు.

స్వామి-అవధూత- మనస్సులో నిండియున్న ప్రాపంచికవిషయములన్నిటినీ- బుద్ధిచేత కడిగివేసినాడు. నిర్మాలిన్య మనస్సుచేత ప్రకృతిని అధిష్ఠించినవాడు! ఈ మానసిక స్థితి- కేవల జ్ఞానగతి! స్వరూపం! ఈ స్థితి కలుగుటకు- ఇరువది నలుగురు - గురువుల వలన ఉపదేశం పొందాను.

వారు. 1.భూమి, 2. జలం 3.అగ్ని 4. వాయువు 5.ఆకాశం 6.సూర్యుడు 7.కొండచిలువ 8.పావురం 9.మిడుత 10.ఏనుగు 11.చీమ 12.చేప 13.పింగళ అనెడి వేశ్య 14. బాణములు చేయువాడు 15.బాలుడు 16.చంద్రుడు 17.తేనెటీగ 18.లేడి 19.గ్రద్ద 20.కన్య 21.సర్పం 22.సాలెపురుగు 23.ఆడుతుమ్మెద 24.సముద్రం.

నీలో సైతం మానసిక (నికుంజ)పాదలో - బుద్ధి, మొగ్గ తొడిగినచో, రవికిరణ సంయోగ క్రియకు- విచ్చి పరమళించేలాగ-వివరించిన- గణము బోధనవలన జ్ఞానకుసుమమై పుష్పించి- దానిని వెదజల్లుతుంది. ఇది బౌద్ధిక పురోభివృద్ధిగల

శేముషీశీలునకు సహజ లక్షణం! ఇట్లంతయు ప్రబోధితుడై రాజు -ఆంత్యప్రజ్ఞ= ఆత్మజ్ఞానం పల్లవించి లతలెత్తి- లతాంతం పుష్పమై- వాని గుబాళించ- విరాగియై, అవధూతయై- పరమాత్మతో ఆత్మయై ప్రభాసిల్లెను!!

ఒక సత్పురుషునివలన ఆ వంశములో 41 తరముల వరకు ముక్తి నొందుదురని శాస్త్రం. యదురాజు వలన శ్రీ విష్ణుపరమాత్మమే ఆ వంశంలో- శ్రీకృష్ణపరమాత్మయై అవతరించెను. శ్రీ ఉద్ధవుడైన తన ప్రియమిత్రునికి శ్రీ దత్తాత్రేయులు 24 గురువులచే ఉపదేశం పొందెనని (దత్తాత్రేయులైన) శ్రీకృష్ణపరమాత్మ తద్ ఉపదేశములను బోధించెను.

ఎంత మిత్రుడైన నేమి? మిత్రత్వం వేఱు. ఆత్మతత్త్వం వేఱు. మైత్ర్యం సగుణం. ఆత్మం నిర్గుణం. అది భౌతికం. ఇది అధ్యాత్మం. నిర్గుణ ఆత్మ కాబడనిదే పరమాత్మతో విలీనం అసంభవం. శ్రీయాజ్ఞవల్క్యర్షి ధర్మపత్ని శ్రీ మైత్రేయితో శ్రీ ఆత్మబంధం చేతనే పరస్పరం బాంధవ్యం, స్నేహం- కలిగి అనురాగిల్లు చున్నాము. శారీరకానుబంధం వలన మాత్రం కాదని బోధించెను. కనుకనే- అంతటి స్నేహి శ్రీఉద్ధవుని- శ్రీకృష్ణపరమాత్మ - బదరీవనంలో తీవ్రమై తపస్సొనర్చి- తనలో విలీనం కమ్మని ప్రబోదించెను. తానధిదేహి. ఎంత మిత్రుడైనా ఉద్ధవుడు దేహి. ఆత్మగా పరిణమించినచో తన ఆత్మలో ఆత్మ కాగలడు. తాను దేహియై శ్రీకృష్ణుడేమి చేయగలడు? కనుకే అలా బోధించెను తపస్సు చేయుమని. శ్రీ విష్ణుపరమాత్మ శ్రీ యదువంశంలో శ్రీకృష్ణుడై అవతరించుటకు కొన్ని తరాల వారికి పూర్వమే- శ్రీ దత్తాత్రేయులై శ్రీ యదురాజుచే- ఆ వంశమును పావన మొనర్చెను. అంతేకాక- తనకు సామీప్యమైన జన్మ మెత్తినవారిని తామసద్వారం తెఱచి, సమ్యక్=సరియైన తేజోపథంలో పురోగమింపజేయును. కనుకే పురుషుడని యశోనామం. భక్తుల ఆత్మను బంధించుకొనిన-జీవశక్తి నుండి విముక్తి ఒనర్చి -తుల్యాత్మగా ఐక్యమొనర్చుకొనువాడు! ఇట్టి విధానమే- తన సంజ్ఞాపనాత్మక =సంబోధనాత్మక- అవతరణ లక్ష్యం. (పరమగురువై అవరోహించెడి లక్ష్యం= ముఖ్యత!!) అన్నట్టు- తన ద్వివిధ అవతారాలలో వేఱొకటి- సంజ్ఞాపనాత్మక= సంహరణాత్మక-అవతారం! - ఓం సాయి-

విషయక్రమం

గోదాదేవి - విషయం

విషయం

రామాయణం- తరుణికోసం. భారతం-ధరణికోసం. నాయన్మార్ల-ఆళ్వార్ల-జీవితం పరునికోసం జరిగినది. అవి పురాణ కథలు. కొంత కల్పితం-సత్యం- కూడిన విషయాలు. ఈ భక్తుల చరిత్ర పూర్తిగా సత్యమైనట్టిది.

అది దక్షిణ భారతం. తమిళనాడు. అందు చరిత్ర ప్రసిద్ధి చెందిన మధురపావనమైన వైగైనది ప్రవహించే మధుర. విశ్వజననీజనకులైన శ్రీ మీనాక్షీ సుందరేశ్వరుల మహాలయమున్న మధుర. మధురనాయకులనెడి తెలుగురాజులేలిన మధుర, ధర్మపాలనం నెఱపే పాండ్యరాజా రాజ్యప్రధాన నగరం మధుర. పనకట్టలను ఏనుగులచేత త్రొక్కించిన పాండ్యరాజా శ్రీ వల్లభదేవన్ రాజ్య ముఖ్య పట్టణం మధుర. ఈ మధురానగరం వేఱు! ఉత్తర భారతం. అందు ప్రసిద్ధిపొందిన మధుర. పురాకాల ఉగ్రసేనుడు. ఇతని కుమారుడు రాక్షసశీలి కంసుడు. ఇతడేలిన మధుర. శ్రీకృష్ణుని తల్లి దేవకి. ఈమె అన్న కంసుని రాజ్యముమధుర. అనగా శ్రీకృష్ణుని మేనమామ, ఈ కంసుని రాష్ట్రం మధుర. ఇది మధురాపురం.

అది శ్రీవిల్లిపుత్తూరు. మధురానగరానికి సామీప్యం లోనిది. శ్రీ వల్లభదేవన్ రాజ్యంలో చిన్నప్రోలు. అనగా పట్టణం. ఈ పట్టణం దైవాభీష్టమైన నిర్మాణం. ప్రాపంచిక చరిత్రలోనే భగవదభీప్సితంగా సాగిన నిర్వహణం. ఈ పట్టణ సృజనం అతి సత్యం! అత్యంత సూనృతం!! ఈ స్థలం అనుపమానమైనది పవిత్రవంతం!

పుత్తూరు సమీపంలో అరణ్యం. అరణ్యంలో వేటరుల నాయకుడు. ఈతని పుత్రులు - విల్లి+గండన్ సోదరులు. ఒకరోజు అరణ్య గర్భంలోనికి వేటకు వెళ్లారు. పెద్దపులి కనిపించినది. గండన్ బాణం విసరెను. కూలిపడలేదు. రోదిస్తూ పాఱిపోయినది. చిక్కని పొదలో దాగుకొన్నది. ఘాతానికి వేదన పడ్తున్నది. వెన్నంటిన గండన్ కనిపించాడు. అంతే గాండ్రిస్తూ ఉఱికింది. పైబడి చంపివేసింది.

విల్లి వెతుకుతూ వచ్చాడు. తమ్ముడు మరణించియున్నాడు. చుట్టూ నెత్తురు వెల్లివాడిచినది. చిక్కని పడుచుదనం. లేవేడిమి=కవోష్ణం-నెత్తురు. ఇను మిక్కిలి

ఎఱ్ఱని రక్తం. అరచేతి మందానికి పేరిపోయింది. ఆ-అఘోర దృశ్యం చూచాడు. తమ్ముని పై నిండియుండిన తమి. గుండెకొలనున పైకుబికింది. అపార విషాదమెత్తి అశ్రువులై పాఱుచున్నది. మృతదేహంపైబడి బోరుబోరున శోకించాడు. ఎంత దుఃఖించాడో! నిదర్శనంగా మనస్సు అలసిపోయింది. సొలసి కళేబరం మీద పడిపోయాడు. ఆ-స్వస్థత లేమిలో స్వాపం=నిద్ర. గాఢమైన స్థాయి. స్వప్నం అఘోరం = దేనికి మించి భయంకరమైనది లేదో / అది.

స్వప్నం త్రివిధాలని శ్రీ ఆదిశంకరులు. అవి-దేహజాలు. చింతితాలు. దైవికాలు. ఈ అరణ్యం బంగారు భవిష్యత్తుకై భగవత్స్వప్నం. ఈ చరిత్ర మాన్యుల చరితార్థులను జేయు స్వప్నం.

స్వప్నంలో సుపేశలం చిలుకుచున్న సువర్ణకాంతి. క్రాంతిల్లి శ్రీవిల్లిని కౌగలించినది. ఆ కాంతిలో శ్రీమన్నారాయణుడు. తేనెలా తియ్యని కంఠంతో విల్లీ! అని పిలిచాడు. కలలోనే మేల్కొని చూచాడు. పూర్ణచంద్రుడు పూచేలా చిఱునవ్వు చిందే మోము. పురాణ పురుషులు హవణించిన సర్వోన్నతాలంకరణం. విశ్వంలోని సౌందర్యమంతా రూపెత్తినలాగున్నాడు. సోయగ మొలుకుచు సాక్షాత్కరించి యున్నాడు. జన్మజన్మాంతరాలకూ దర్శించలేని శ్రీమన్నారాయణుడు. అట్టి అత్యంతోన్నతుని అపూర్వ దర్శనం. అతని ఆహ్లాదానికి అవధులు లేవు. స్వామీ! స్వామీ! మాపెద్దలు చెప్పగా విన్నాను. చూపడని స్వామివి! చూపడ్డావేఅయ్యా! చూపడ్డావే తండ్రీ! అంటూ ఆనందోత్సాహి అయ్యాడు. అలా, ఆనందాశ్రువులు కురుస్తున్నవి. పాదాబ్జాలపై వ్రాలాడు. మాటికి మ్రొక్కుతున్నాడు. తడవి తడవి కనుంగవకు హత్తుకొన్నాడు. భక్తే తానైనట్లు నిలుచుండినాడు. వినయమే తనువైనట్లు చేతులు కట్టుకున్నాడు!

శ్రీస్వామి - విల్లీ!

శ్రీవిల్లు - బుద్ధి! బుద్ధి!! చెంపలు వేసికొన్నాడు. చేతులు కట్టుకొన్నాడు.

శ్రీ స్వామి - ఈ విపినంలో మఱ్ఱిమ్రాను క్రింద శిలాకార శేషశాయిగ ఆవిర్భవించాము! అచ్చట ఆలయం నిర్మించాలి. ఈ మృగవాసాన్ని

జనవాసంగా మార్చాలి. పుత్తూరు ప్రజను అలరించాలి. వలసిన ధన నిధి కొండగుహాలో నిక్షేపించియున్నాము.

శ్రీ విశ్లి ఎంత భాగ్యం! ఎంత భాగ్యం తండ్రి! ఆనందబాష్పాలు కురుస్తున్నవి. ఏజన్మ పుణ్యమో! తలపై దాల్చుతాను. తోడెవ్వరూ లేరే దేవా!

శ్రీ స్వామి - నీ సోదరుని బ్రతికిస్తున్నాము. శార్దూలం ఆ గుహాలోనే మరణించియున్నది. (అంతర్ధానమయ్యెను)

(విపినం -చెట్లు చేమలతో దట్టముగా వ్యాప్తి చెందునది. జనులకు భయం గొలుపునది. శార్దూలం = బెబ్బులి.హింసించునది)

గండన్ పునర్జీవియై లేచాడు. శ్రీ విల్లి తమ్మునితో చేరాడు. మహోత్సాహియై ఉద్యమించాడు. ప్రాణధారియైన తన తమ్ముడు శ్రీ శేషశాయియై తన సహాయకుడుగ కలసినట్లు వాస్తుశాస్త్రమే తెలియకయే మయబ్రహ్మవలె ఉపక్రమించాడు. తిరుకోవెల నిర్మించాడు. అందలి నిర్మాణాలు తిరుముత్తంలో= గర్భగుడిలో -తిరువడి సిలై = స్వామిచుట్లూ పవిత్ర పీఠం. తిరుపందేరం = స్వామి నగలు మొదలైనవి దాచెడి గృహం. తిరుమట్టిపల్లి = స్వామి నైవేద్యంవంటశాల. తిరుపాత్తిరంగళ్ = నైవేద్యం వంట పాత్రలు. తిరుమాళిగై = పూజ్యాలు, నంబిజనం= అర్చకులు - విశ్రాంతి గృహం. తిరుపనిపిళ్ళైపల్లి =దేవాలయ అధికారి. గృహం. తిరుకొళం = స్వామి కొలను. అందు, తిరుతెప్పల్ ఉచ్చవమండపం = స్వామి తెప్పోత్సవ మంటపం. తిరుచ్చురు = ఆలయ ప్రాకారం. తిరుమంజ=నత్తిరంగళ్= స్వామి అభిషేకపాత్రలు. తిరుశడగోపం = స్వామి పాదాలు చెక్కిన కిరీటం లాంటిది. - శఠగోపం, భక్తులకాశీస్సుగా అర్చకులు శిరంపై తాకించునట్టిది. ఇరుతిరు విళక్కుగళ్ = వ్రేలాడెడి రెండు దీపాలు, తిరువారాదనైపొరుళ్ = ఆరాధనలోని -దీపజ్యోతులు, పంచపాత్ర, హారతి పళ్ళెం, మొదలైనవి. సగలతిరువణిగళ్ = సర్వభూషణాలు. తిరువాగనంగళ్ = స్వామి ఉత్సవాహనాలు. అయింపొన్ తిరు ఉత్సవ మూర్తిగళ్ = బంగారు, వెండి, రాగి, ఇనుము, సీసం, కలిపి కరగించి పోత

పోసిన స్వామి ఉత్సవ ప్రతిమలు. తిరుచ = చప్పరం. తరుణాము= విష్ణ్వాలయంలో ఊదెడి వాద్యం. తిరువాద్యంగళ్ = తదితర విష్ణ్వాలయ వాద్యాలు. తిరుతుంబి = ఆలయ ఏనుగ. తిరుగంటామణి = ఆలయ బృహత్ ఘంట - గుడి గంట. తిరుఇదం = స్వామితేరు. తేర్ ముట్టి = తేరు నిలుచుటకు జాగా. తుంబిపల్లి = ఏనుగుతాణా. కోవిల్ నిత్యపడి = ఆలయ నిత్యార్చన + నిత్యవ్యయాదులకు విస్తారమైన భూమి. ఇలా దేవునికి + దేవాలయానికి, ఆవశ్యకాలన్నీ ఏర్పఱచెను.

తిరువీధిగళ్ = స్వామి ఊరేగు మాడవీధులు, ఏర్పఱచెను. తిరుమండపంగళ్ = స్వామి మంటపాలు నిర్మించెను. విశాలమైన వీథులు వేసెను. రమణీయంగా మేడలు, మిద్దెలు నిర్మించెను. పుడమి జనకునికి ఏ కొఱతలు పెట్టలేదు. అట్లే పుత్తూరు జనులకు సైతం! వారందఱినీ తరలించెను. ఆ పట్టణం శ్రీవిల్లి పుత్తూరు - పేరున ప్రసిద్ధమయినది.

తిరు అనగా - శ్రీ, శ్రీకరం, శుభం, శుభకరం ఇత్యాది అర్థాలు.

మయువాస్తు ఈశాన్యంలో వంటిల్లును చెబుతుంది. ఈశాన్యంలో ఆర్ద్రానక్షత్ర మహాగ్ని గోళమున్నందున వంటిల్లుండుట దోషం కాదని చెబుతుంది. గృహం యొక్క ఏదిగ్భాగమునైనను తొమ్మిది భాగాలుగా విభాగించి బుధ గ్రహ భాగంతో పూజా మందిరం నిర్మించమంటుంది. బుధ గ్రహం శ్రీ విష్ణ్వంశం కనుక! [1]మయబ్రహ్మ - శ్రీధర్మరాజుకు మయసభ నిర్మించిన శిల్పి.

ఆలయంలోని భగవంతుడు అనంతశయనుడు, అనగా శేషశాయి. అనంత అనగా సకల లోకాల విశ్వజననియైన పరమేశ్వరి. ఓంకార శాబ్దిక శక్తి. అన్నట్లు - శక్తిలో పరమాత్మ = పరమజ్ఞానం. ఈ స్థితియే అనంతశయనుడు! వెండి అర్ధనారీశ్వరుడు, చలాచలములన్నీ మానవాళి సహితమై నిగూఢముగ అర్ధ నారీశ్వరరూపాలే! పరాశక్తి భౌతిక స్థితి + పరమాత్మ జ్ఞాన = ఆత్మ - స్థితి జంటగొనియున్నవి.

ఆనాడు భూదేవిని అనంత అని భావించారు. భువి పరమాణు ద్రవ్యాల

1. మయబ్రహ్మ వాస్తుశాస్త్రపారంగతుడు. ధర్మరాజు రాజధాని ఇంద్రప్రస్థ పురనిర్మాత. ఈనాటి ఢిల్లీ నగరం అని భావిస్తున్నారు.

గోళం. అన్నట్లు పరమాణువులలో పరమజ్ఞానం. అనంత భూగోళం పరమాణువులు + పరమ జ్ఞానం. ఈ స్థితి అనంతశయనం! అర్ధనారీశ్వరం! పరమాణువున శక్తి. శక్తిలోని పరమజ్ఞానం. ఈ స్వరూపం పానవట్టం + లింగాకారం! విశిష్టాద్వైతం ఇలా వివరిస్తుంది. జీవాత్మ ఆదిశేషుడు. జీవాళిలో ఆదిగా జనించినవాడు! శేముషీజీవి యైనందున పరమాత్మకు అంగమైనవాడు. ఈ స్థితి శేషశాయి! (రచయిత) జీవి మేదస్సు సర్పం చుట్టుకొన్నట్లుంటుంది. మేదస్సున నుద్భవించే మనస్సు అనంత మైనట్టిది. మనస్సునకు మానసం అని పేరు. మానసం విశేషార్థం శ్రీ విష్ణుపరమాత్మ. జ్ఞానప్రకాశియై మానసమందు +తద్ ఉద్భూత మేదస్సునందు శోభిల్లుచున్నవాడు. ఈ స్థితి సైతం శేష సర్పశాయి!

భాషాపండితులు శ్రీవిష్ణుపరమాత్మ సర్పరాజైన అనంతుడనెడి శేషసర్పంపై శయనించి యున్నట్లు భాష్యం వ్రాశారు. శిల్పకారులు ఆలాగే చిత్రించారు.

అది శ్రీవిల్లిపుత్తూరు. ఆ పేరులలో విప్రవర్గం. ఆ వర్గంలో భట్టు సముదాయం. విద్యావేత్త అయిన బ్రాహ్మణుని భట్టు అని పిలవడం సంప్రదాయం. అది సంప్రదాయంగా సైతం = బిరుదుగా కూడా ఏర్పడినది.

ఆ సముదాయంలో ముకుందభట్టు అనెడి విద్యావేత్త! శ్రుతి +స్మృతులాది శాస్త్రవేత్త! ధర్మవేత్త! స్వామి అనంతశాయి అనురతచిత్త! ముకుందుడనగ ముక్తిదాయియైన శ్రీవిష్ణుపరమాత్మ. శ్రీ ముకుందభట్టు ధర్మపత్ని శ్రీ పదుమవల్లి అనగా పద్మవల్లి. తామరతీగెలాంటిది. శ్రీ లక్ష్మి. శ్రీ పదుమవల్లి సైతం దీపం వర్తికి (వత్తికి) స్నేహం లాగా (తైలంవలె) పతితో కలిసి భగవంతుని అనురాగంతో ఆరాధించుచు దీపించుచుండెను. వీరు పరస్పరం అనురాగం సైతం కలిగిన జాయాపతులు, అనగా ఆలుమగలు, జాయ అనగా ఆలు. పుత్రుని ఆకారంతో పతియే సతీగర్భంలో జనించుట వలన సతిని జాయ అనుచున్నాము. ధర్మకార్యములందు సహచరి యైనట్టిది ధర్మపత్ని అగు ప్రథమసతి! లౌకిక వాంఛలకై పెండ్లాడినట్టిది భార్య. ద్వితీయసతి! అని శాస్త్రం. భార్య భర్తచే పోషింపబడునది!

శ్రీ ముకుందభట్టు విద్యాశాస్త్రాదుల పాండిత్యం - శ్రీ విష్ణుపరమాత్మ సాత్రత్యం - విమోహితదాంపత్యం - వినయ, విధేయతాది సౌశీల్యత్వం - వివేక వివేచనాది సాహిత్యం (పూర్ణత) - వలన బ్రాహ్మణ వర్గంలోనే వీరియందు ప్రత్యేక అభిమానం. వీరికి భగవదనుగ్రహం తోడై కులదీపకుడైన పుత్రు డుదయించెను. కులదీపకుడనగా వంశానికి దీపజ్యోతిలా గౌరవం ప్రకాశింప చేయువాడు. శుభదర్శనుడైన పుత్రునకు = సామంగల్యమైన కుమారునకు - సౌవస్తికమైన= మేలు చేకూర్చునట్టి - సర్వోత్తమమగు విష్ణుచిత్తుడు అనెడి నామంతో శుభసంస్కారం చేయించారు. వాస్తవికత - ఉత్పలమాల!! పేరుకు సుందరీ యనుచు పిల్చిన నంతకు రూపికందముల్! చేరునె? అన్నట్టు - కృష్ణశీలుడై = దుశ్శీలుడై -వర్తించేవానికి, గుణశేఖర్, అనెడి పేరెలా సార్ధకమయి యున్నది? పుట్టిన పదియవరోజున నామకరణం జరుగుతుంది. ఇది శాస్త్రం. బిడ్డ సౌజన్యవర్తి కావలెననియే ఆశించి కదా నామకరణం జరుగుతుంది? జన్మ నక్షత్ర పాదం రీత్యా పేరు పెట్టడం - కాక తమ కభిరుచియైన పేరు పెట్టడం - ఉండవచ్చు. అ పేరు జ్యోతిశ్శాస్త్రాన్ని మీటి మాత్రం వుండదు.

అరటి క్రింద అరటియే పుట్టును. మఱ్ఱి క్రింద మఱ్ఱి ఊడలే దిగును. అలా శ్రీ ముకుందభట్టుకు శ్రీ విష్ణుచిత్తు డుదయించెను. పేరును సార్థకం చేసెడి సౌశీల్యుడై - సౌమ్యుడై - వివేక వైశాల్యుడై - బాల్యం నుండి కౌమార ప్రాయం లోపల, సకల శాస్త్రాదులు అభ్యసించారు. విద్యాభిలాషకన్నా శ్రీమన్నారాయణుడు శ్రీ కృష్ణుడై అవతరించిన సందర్భాన్ని తలచి ఆశ్చర్య పడేవారు. బాల్యంలో గోపబాలురతో చేరి గోపికల గృహంలో నవనీతచోరుడై గోపికలను వేధించుట, మన్నుతిన్నావా? అని - అడిగిన అమ్మ యశోదాదేవికి - తినలేదని నోరు తెఱచి చూపుచూ, తాను పరమాత్మ శ్రీమన్నారాయణుడని చెప్పకే చెప్పుచూ విశ్వభువనాలను దర్శింప చేసిన అనుక్రోశం = దయ, కౌమారంలో మురళి నూదుచూ గోపికా కన్యలను + గోగణమును మైమరపించిన దృశ్యమును + మధుర స్వనమును, బృందావన క్రీడలను, నైకలీలలను, తలచి తలచి తన్మయులగువారు. బాలస్నేహితులకు శ్రీకృష్ణలీలను చూపడేలాగా వర్ణించేవారు. ఆ చెలికాండ్రు +

తానూ కలిసి బాలకృష్ణునితో కలిసి ఆటలాడేలాగా ఊహా విహారం చేసి ఉల్లసిల్లేవారు. (ఆనందించేవారు). ఇలా....

యౌవనప్రాయం చేరుకున్నారు. వైవాహిక తరుణం విరిసింది. తల్లిదండ్రులు వివాహం చేశారు. ధర్మపత్ని పేరు విరజ, అనగా - వి + రంజ. విరంజ. విరజం మిక్కిలి ఆనందకరమైనది. వైకుంఠంలో ప్రవహించే పావనమైన నది. అంతటి పవిత్రమైనట్టిది ఆమె పేరు. దాంపత్య జీవితంలో సైతం శ్రీ విష్ణుచిత్తులు - స్వవశం నుండి చిత్తము వీడలేదు!

విష్ణుచిత్తు - అనగా - విష్ణువే తన చిత్తమైనవారు. విష్ణుజ్ఞానమే కలవారు. పరోక్షార్థం - ప్రత్యగాత్మ అయినవారు + పరమాత్మయే ఆత్మగా కలవారు. విలాసియైన పరమాత్మయందే నివసించువారు. విలాసి = శ్రీ విష్ణుపరమాత్మ. ఈ సత్యాన్నే ఆయన బాల్యక్రీడలు నిరూపించుచున్నవి.!

నా భక్తి ఎట్టిదో నాకు తెలియదు. నాకు తృప్తికరమైన మార్గంలో సేవించాలి. బాహ్యంగా వట్టి చేతులతో సేవించిన తృప్తి పడలేను అని యోచించసాగెను. ఒకపూజితవ్య దృశ్యం తోచినది. శ్రీ కృష్ణభగవాన్ కంససంహారానికై మధురకు వెళ్ళెను. అచ్చట రాజ (కంసుని) మాలాకారుల వద్ద పుష్పమాలను కొని ధరించెను. తాను జిష్ణువని = విజేతనని - తృప్తిపడుటకై! అలా పుష్పహారాలతో సేవించిననే సంతృప్తి కాగలదు అని నిర్ణయించు కొనెను.

ఆ నిర్ణయానికి రూపం దిద్దుటకై పూర్వీకుల సంపదతో విస్తారంగా భూమిని క్రయించెను. అందు ఆరామం రామణీయకంగా ఏర్పఱచెను. ఆ -నందవనం వారి చిత్తశుద్ధికి, భక్తివృద్ధికి మహీయ స్వరూపం! ఆ స్వరూపాన్ని సంపూర్ణంగా శృంగారించుటకై - నాగమల్లి, గుండుమల్లి మొదలైన మల్లె రకములను, సన్నజాజులు, సంపంగి వంటి పుష్పలతా లతికలను; ఎఱుపువన్నె, గులాబి వన్నె, కస్తురిపట్టియలు - నందివర్ధనం, పారిజాతం, గన్నేరు = కరవీరం వంటి సుమ తరువులను, ప్రతిష్ఠించారు! కొలను నిర్మించారు. పుండరీకమును = తెల్ల తామరను - అరవిందమును = ఎఱ్ఱతామరను - స్థాపించారు. కొలను ఒడ్డున చుట్టూ ముద్ద

మందారము, పసుపుగోరింట్ల, పొగడలు, పసుపు చేమంతుల వేశారు. మంజీరము అనగా వాసనలీను తులసి, కృష్ణ తులసీ వనమును, వేఱుగా -ప్రక్కనే లక్ష్మీతులసీ వనమును ప్రత్యేకముగా ఏర్పరిచారు. తులసీ అనగా సాదృశ్యం లేనిది! అంతటి మాహాత్మ్యం కలది. ఈ రెండు తులసీ వనములకు నడుమ - కోనేరు చుట్టూ, వనమందు నడుమ నడుమ సన్నని బాటలను వేశారు. వనమునకు నలువైపులా అశోక వృక్షములను - కోమల వర్ణ ఆకర్షక దళముల తరువులను నిక్షేపించారు. శ్రీ స్వామికి ఆరు ఋతువులందూ పుష్పించెడి బృందారవనంగా = గొప్పతోటగ సృజించారు.

తరువు = శ్రీ విష్ణువృక్షం. నాటిన వారిని ప్రకృతితీరాలను శ్రీ విష్ణు పరమాత్మ వలె తరింప చేయునది! మొదటనే శ్రీ విష్ణుదేవుని భక్తచిత్త. తోడు ఇంతటి తరువు వనం స్థాపయిత. ఏ ప్రాకృతికదోషం నిరోధించగలదు? వృక్షమనగా ఛేదించినను పునః చిగిరించునది!

ఈ కుసుమ వనం స్థాపనంలో వనమాలిని గూర్చి = ఆకులు పూవులు చేర్చి కూర్చిన మాలలు ధరించు శ్రీ విష్ణుభగవాన్ గుఱించి ఎన్ని పాశురములు = [1]భక్తి గీతములు - స్వమనస్సు కఱగిపోవ గానం చేశారో ఆ సుమంగల ధ్వనుల తరంగాలు ప్రతిలతా లతికలలో - తరువులలో - ఆ - వన తలంలో - నిండుకొని వృద్ధి పక్ష చంద్రుని వలె ప్రవృద్ధములై ద్విగుణీకృతంగ శ్రీ స్వామి సేవనమునకు పుష్పించుచుండెను! పుష్ప హాసునకు = శ్రీస్వామికి - సంవృద్ధిగా పుష్పించుట వలన నందవనమును సాక్షాత్ నందనందనుని వలె = శ్రీ కృష్ణునివలె శ్రీ విష్ణుచిత్తులు ప్రేమించుచుండెను! పుష్పహాసుడు అనగా...

పూ నవ్వుల వాడు. నగుమోము కలవాడు. నవ్వారు వాడు. నవ్వేడి వాడు కాదు! విరిసెడి పూవలె మోము కలవాడు. వెండి పుష్పహాసుడనగా -

---

1. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం జపాన్ దేశ కర్షకులు పంటపొలాలలో సౌండ్‌బాక్స్ స్థాపించి సంగీత గానం చేత రెండింతలు పంట పండించేవారు. పైరు పచ్చలకు, చెట్టు చేమలకు సైతం చిచ్ఛక్తి కలదుకనుక!

అవ్యక్తమైన ఓంకార పుష్పమును వికసింప చేసిన వాడు - విష్ణువు! ఓం ధ్వని, అ - అక్షర ధ్వని శక్తియైనట్టి సృష్టిశక్తి బ్రహ్మను, మ్ - అక్షర ధ్వని శక్తియైనట్టి లయశక్తి శివుని, ఉ - అక్షర ధ్వనిశక్తి వెండి వ్యాపకశక్తి విష్ణువు. ఓం నాద ఆకాశమును వ్యాప్తి చేయుచు - మ్ - ధ్వని శక్తితో అంత్య మొనర్చెను. వెండి - అవరోహణగతిలో = క్రింది వైపు నవవిధ శక్త్యాకాశాలుగ, ఖగోళ ఆకాశ సహితమై వికసింపచేసి వ్యక్త పఱచెను. ఓమ్ నాదం - మ్ - నాదంతో ఎలా సంపూర్ణమైనదో, విష్ణువు అలాగే ఓమ్ నాద ఆకాశాన్ని - మ్ - నాదంతోనే అంత్యమొనర్చెను. అలాగే ఖగోళ ఆకాశాన్ని సైతం అంత్యాంత్య ఆకాశముగా సమాప్తిచేసెను. అనగా లయరూపిగా వికసింపచేసి పరిపూర్తి చేసెను. వికసించిన పుష్పం? వాడి వీడి పోతున్నది! - మ్ - నాదం అయ నాదం. మృతినాదం. కనుకనే సకల భువనాల విశ్వం లయించుచున్నది. జీవాళి మృతి పొందుచున్నది.

అన్నట్టు - ఉ - అక్షర విష్ణువు ఉచ్ఛలన శీలి = వ్యాపక శీలి. అవతరణ హేతువుచే చలనశీలి. ఆర్జనకు చాలనశీలి. అగ్ని జ్వలించుటకు, వాయువు - జలము ప్రసరించుటకు, గోళాదులు భ్రమించుటకు, జీవాళి చరించుటకు, అంగములు చలించుటకు, రక్తం ప్రసరించుటకు ఇలా అనేక కారణములకు సర్వదా ఉచ్ఛలనశీలి, వెండి - స్థైర్యతకు, ప్రశాంతతకు కారణశీలి. కనుకనే - బ్రహ్మశక్తిని + శివుని శక్తిని వ్యాప్తి చేసి, స్థైర్యము కూర్చి, ప్రశాంతతము నొనర్చెను! ఇలా ఓంకార పుష్పమును వికసింప చేసి స్థూలరూప మొసగెను. నామరూపములతో వ్యక్త పఱచెను. రూపమనగా నామధేయం. సౌందర్యం. విశ్వమందలి సాకల్య సౌందర్యములు తానగుటచేత, సదా పుష్ప హాసమూర్తిగా దర్శన మగును. మనోహర రూపవంతుడై విశ్వ సర్వస్వమునకు మనోజ్ఞ రూపము లొసగెను. విధువు, అని ప్రసిద్ధనామం. అనగా - భక్త ఘనుల, నయనాలచేత సౌందర్యశోభ పానము చేయబడువాడు. విశ్వసాకల్యమునకు నామము కలిగించువా డగుటచేత విశ్వ రూపుడని, సహస్రసనాముడని అసంఖ్యాకనాముడని కీర్తి. ఓం నాదమెలా అనేక (లైట్ యియర్స్=) కాంతి సంవత్సరాల - కాలగతిలో తన అవ్యక్తస్థితి నుండి వచ్చి నవవిధ శక్త్యాకాశాలై విరియుచు ప్రాకృతిక ప్రపంచ రూపమై అలరారినదో, అలాగే

మానవుడు, మా = శబ్ద, రూప + శివుడు = నవవిధ ఆకాశ శక్తులచే కూర్చినవాడు. ఆదిలో అవ్యక్తుడై ఆటవిక జీవిగా నుండి, కాలక్రమేణ వ్యక్తుడై సంస్కారం పొంది నాగరుడై = నగర వాసుడై, బౌద్ధికత వికసించి విద్యావంతు డయ్యెను! నిశాంతం? ప్రభాతం! = వెలుగు. అలా విద్యాంతం- ప్రభాసం! = జ్ఞానం. ప్రభాసం వలన?= మిక్కిలి తెలివివలన? ప్రపంచ సౌశీల్య జీవితం! = చక్కని ప్రవర్తనం. చిక్కని స్వభావం. జ్ఞానం వలన? అధ్యాత్మ సౌవ్రత్య జీవితం! = అత్యంత భక్తి మనం. అత్యున్నత ధర్మగుణం. అలా ఆనంతాత్మతో విలీనమొందుట.

ఆధునిక విజ్ఞానంలో వెలుగు శబ్దమై, శబ్దం వెలుగగుచున్నది. ఈ పరివర్తన చలన చిత్రాలలో టి.వి.లలో చూచుచున్నాము. అధ్యాత్మ విజ్ఞానం రీత్యా, పరమాత్మ యొక్క జ్ఞానం వెలుగునుండి, ఓం శబ్దం వెలువడి, పైన అన్నట్టు ప్రాకృతిక వ్యవస్థాత్మగత మనిషై (శబ్దగుణుడై = భాషించు) ఉదయించాడు.ఆధ్యాత్మ పథికుడై మౌనిగా పయనించి జ్ఞానం వెలుగై పరిణమించుచున్నాడు = ఆనంతాత్మయై పోవుచున్నాడు. ఇలా మానవుడు వెలుగునుండి శబ్దగుణుడై పునః శబ్దం నుండి వెలుగవుచున్నాడు! ఈ క్రమమెట్టు శ్రీవిష్ణుచిత్తులు స్వామిని చేరగల అనురతి వేసిన బాటలో పయనిస్తున్నారు. ఆ పయనంలో చివరి మజిలీయే శృంగార వనం. విపులమనోజ్ఞ సుమమాలా అర్పణం. తద్ మనోహరసేవనం. అట్టి సేవకు పుష్పవనం నిత్యం సమృద్ధిగ పుష్పప్రదాయియై విరాజిల్లుచుండెను.

ఎంత భక్తి యైనను శ్రీస్వామి స్వరూప సేవనం భౌతిక విధానం. వనమాలల అర్పణం, పామాలలగానం, ఇత్యాదులు! ఇట్టి విధానంలో హృదయంలో నున్నదంతా కరగి కరగి వెలికి వచ్చి ప్రక్షాళనమై పోతుంది. అప్పుడు మనస్సు అభౌతిక స్థాయికి చేరుతుంది. మౌనమైన మానసిక ఆరాధనంతో సాగి దైవ ఆలింగనమైన అంత్యాంతస్థితి చెందుతుంది. కాని యథాపూర్వ ఆధ్యానం = స్మృతి - వీడదు. ఇది విముక్తి స్థాయి.

భక్తి మార్గంలో సైతం, ఇది సంప్రజ్ఞాతస్థితి. తెలియ బడెడి యోగమార్గం. భక్తుని మనస్సు ధ్యేయమైన శ్రీస్వామి రూపంలో సంయోగ మొందినప్పటికీ శ్రీస్వామి రూపం వేఱుగానే భాసిస్తూంటుంది. రూపమనగా తేజస్సు. శ్రీ స్వామి తేజస్సార్థం

జ్ఞానం వెలుగు!

ధ్యానమార్గంలో అసంప్రజ్ఞాతస్థితి. తెలియలేని అనగా శూన్యస్థితికి సాగెడి యోగమార్గం. ధ్యాత మనస్సు అరూపమైన= శూన్యం ఉనికిగల - పరమాత్మస్థితికి ధ్యానంలో పయనించి పయనించి తుదకు సమాధి చేరుతుంది. సమ + ఆధి = సమానమైన పరమాత్మస్థితిలో చేరిపోతుంది. అనగా సంలీన మొంది పరమాత్మ వేలుగా తాను వేరుగా భాసించు స్థితి ఉండదు. ఏకస్థితియే ప్రభాసిస్తుంటుంది! పరమాత్మార్థం జ్ఞానం వెలుగు!

అన్నట్టు శ్రీ విష్ణుచిత్తులు మాలల పుష్పప్రచయనం కోసం బ్రహ్మ ముహూర్తంలో, అనగా - సూర్యోదయానికి రెండు గంటల కాలానికి పూర్వం (అయిదు గడియలకు పూర్వం) లేచి శ్రీస్వామిని పామాలై గానంచేస్తూ స్తుతించి, అలా అంతరంగ స్నానం చేసి, పిదప బాహ్యంగ స్నానాదులు ముగించి, తిరువారాధనం = దేవతార్చనం - చేసికొని, శ్రీస్వామికి (సాలగ్రామమునకు - పటమునకు) అభివందనం చేసి చెంపలు వేసికొని పుష్పపుటిని స్వీకరించును. సాలగ్రామము అనగా శ్రీ విష్ణుదేవుని ప్రతిరూపమున్న శిల. ఈ శిలను ఒకరాగి లేక వెండి మిక్కిలి చిన్నపెట్టెలో పెట్టి దేవతార్చన = అందలి దేవుని అర్చించుట. అన్నట్టు - పుష్పపుటిని భుజాన దాల్చి పామాలై పాడుకొంటూ (శ్రీస్వామి స్మృతి నిండిన మనస్సు ఇలా వాక్కును ఆలాపింప చేయుచుండ) నందవనం చేరేవారు. ఇలా స్మరణం శ్వాసలా సాగుతుంటుంది. ఇదే కదా పరమ భక్త చిత్తుల విశిష్టత = అతిశ్రేష్ఠత!

ఇలా స్మరించుచు కోరిన పుష్ప వర్గములను చయన మొనర్చి, ద్వివిధ పుష్ప సారములైన = పుష్పములందే అతిశ్రేష్ఠములైన - తులసీదళ గుచ్ఛములను, పుష్ప రక్షక పత్రములను, ఆకర్షక పర్ణములను, సంగ్రహించి గృహమునకు బయలుదేరును. పామాలై పాడుతూ విచ్చేసి పాదప్రక్షాళనం చేసికొని పూజా మందిరమున ప్రవేశించును. శ్రీస్వామిపటం ముంగిట పుష్పపుటిని అర్పించి సాష్టాంగముగ పడి మనసున ఇలా నివేదించుకొనును. కవనరూపిణి - శ్రీ మహాశ్వేత = శ్రీసరస్వతి - ఆయనలో భాసించుచున్నది కదా! స్వకవితలైన పాశురములచే,

పామాలలచే, నివేదనాత్మక ప్రవచనములచే శ్రీస్వామిని ఆధ్యానించును, ఆరాధించును. శ్రీస్వామి రెండు పాదాంగుష్ఠములను, తన రెండు నయనాలతో హత్తుకొని, శిరము మోపినట్లు భావించి, మనసున నివేదించుకొనును. "నా సత్యాత్మా! నా సర్వము నీవే!! నీకే అర్పితం!!" (లేచి చెంపలు వేసికొనును. ప్రతి ప్రార్థనలో చెంపలు వేసికొనును. ఇలా ప్రభాతంలో పడక వీడగనే. ప్రతి కార్యంలోను, రాత్రి పడకను చేరువేళ, నివేదించుకొనును)

ఇలా ప్రార్థించి పట్టు అంగవస్త్రం దర్భచాపపై పఱచి పుష్పములను క్రుమ్మరించును. శ్రీస్వామి పటం ఎదుట పామాలై ఆలపిస్తూ పుష్పములను, పుష్ప రక్షక, ఆకర్షక, దళములను కదంబించి నయనోత్సవంగ, తోమాలై కూర్చును. వెండి, రెండురకముల తులసీ మాలలను కదంబించి లావణ్యమై కట్టును. (కదంబించి, కరంబించి = పుష్పములను మిశ్రమం చేసి) పుష్ప ధారియైన శ్రీ శేషశాయి - మధ్యందిన తిరువారాధనకు పుష్పమాలలతో వెళ్ళేవారు. (మధ్యందినము= 12, 12-30 గంటల కాలము, తోమాలై = వనమాల, పూలను కదంబించి కట్టిన మాల)

మధ్యందినకాలంలో అభిజిత్ నక్షత్ర కాంతి రేఖలు భూమిపై ప్రసరించును. సూర్యోదయ కాలమాది, నాల్గవ లగ్నం. ఆయా ప్రదేశాలలో సూర్యోదయ కాలం-మేషాది, ద్వాదశరాశుల కాలం వేరే యుండును. అభిజిత్ అనగా - సంపూర్ణంగా జయము పొందునది. జయము కలిగించునది. ఇది శ్రీవిష్ణు నక్షత్రం. ఈకాలం సర్వదేశాలలో సర్వకార్యాలకు, శుభాశుభ సంపత్తి చూడకే ఏ శుభ కార్యమైనా చేయవచ్చు! - అవి దోషాపహరం - అని జ్యోతిశ్శాస్త్రం.

శ్రీ విష్ణుచిత్తుషడ్భుజ్ఞులని ప్రసిద్ధి. ధర్మము, అర్థము, కామము, ప్రకృతి, పరమాత్మ, మోక్షము - లనెడి, ఈ ఆఱింటి రహస్యము లెఱిగినవారు. కనుకనే అభిజిల్లగ్నమెఱిగి ఆరాధనకు వెళ్ళేవారు - కాబోలు! కాలము రెండు రకములు. సమయము. కాలము. కాలం అగణ్యం. సమయం గణ్యం. హోరా = HOUR - దిన, మాస, వర్ష మాదులతో కూడినది. సమయం. ఇట్టి ప్రకృతి గత శాస్త్రాదుల విజ్ఞాని. పన్నెండుగురు ఆళ్వారులలో - ప్రాయంలో, పాండిత్యంలో, ప్రాజ్ఞత్వంలో,

ప్రపత్తిలో, ప్రవృద్ధులు, కనుక పెరియాళ్వారని = పెద్ద ఆళ్వారని సైతం ఖ్యాతి.

అన్నట్టు - ఆలయం విచ్చేసి ప్రాంగణంలో, పాదప్రక్షాళనం చేసికొని తిరుముత్తు: = మూలస్థానం - ప్రవేశించేవారు. నంబివర్గానికి అంజలి అర్పించి తిరుమాలైపుటిని అర్పించి శ్రీస్వామి తిరుపాదాల కడకు వెళ్ళి తిరువడినిలై, మీద= శ్రీస్వామి పవిత్ర పీఠంపైన -శిరం మోపి, అంగుష్ఠములను నేత్రాలకు హత్తుకొన్నట్లు భావించి, మనసున నా సత్యాత్మా! నా సర్వస్వము నీవే!! నీకే అర్పితం!! అని నివేదించి, అభివందనం చేసి, చెంపలువేసికొనును. అట నుండి శ్రీస్వామి మనోజ్ఞవదనం దర్శిస్తూ, కుడివైపు మిక్కిలి అడకువతో గర్భాలయ ద్వారం చేరువగా నిలబడే వారు. రోజూ ఈలాగే నుంచునే వారు. (సాధుతనం, సద్వర్తనం, విధేయత, ఇట్టి సౌజన్యశీలసంపత్తి శ్రీ ఆళ్వారై రూపెత్తినట్లు కనిపించేవారు) శ్రీ ఆళ్వార్‌ను వినా ఎంతటి వారిని సైతం శ్రీస్వామి సన్నిధికి రానియ్యరు. నంబివర్గం, తోమాలను + తులసీమాలను శ్రీస్వామికి చాతుబడి చేసి అలంకరించేవారు. స్తోత్ర నామఅర్చనలొనర్చి, నైవేద్య మర్పించి, హారతులెత్తు చుండగా, శ్రీ ఆళ్వార్ చేతులు శిరం పైకెత్తి అభివందన మర్పిస్తూ, తిరుప్పల్లాండు! తిరుప్పల్లాండు!! అని - మంగళాశాసనం కావించేవారు. ఆ శాసనం = ప్రార్థన.

నంబి తీర్థమియ్యగ, ఎడమ అరచేయి మీద అంగవస్త్రం కొంగు ఉంచి, (తీర్థం జారకుండ) వస్త్రం మీద కుడి అరచేయి పల్లము చేసి, బొటన వ్రేలు + చూపుడు వ్రేలు కొనలను ధ్యానముద్ర వలె చేర్చి (భగవంతుడు భక్తుడు ఐక్యమొందు సంకేతం) స్వీకరించును. నా సత్యాత్మా! నా స్వర్వస్వా! నీకే అర్పితం!! -మనసున ఇలా స్మరించి పుచ్చుకొనును. శేషించిన తీర్థాన్ని తలమీద రుద్దు కొనును. నంబి శఠగోపం శిరం మీద పెట్టగా అభివందనంతో, పై ప్రవచనాల్ని స్మరిస్తూ స్వీకరించును. నంది వర్గం తిరుకణమదు = క్షీరాన్న ప్రసాదం, లేక తిరుపణ్యార్థం = బెల్లం వేసి చేసిన నైవేద్యాన్నం, లేక ఆ దినం శ్రీస్వామికి నివేదించిన ప్రసాదం, దొన్నెలో పెట్టి పూలపుటికలో దాచి ఇచ్చేవారు.ప్రవచనం స్మరిస్తూ పుచ్చుకొనేవారు. గర్భాలయాన్ని ముమ్మాఱు ప్రదక్షించి ద్వారం ఎదుట సాష్టాంగాభివందనం చేసి చెంపలు వేసికొనేవారు. నంబివర్గమునకు అంజలి యొనర్చి - సెలవు పుచ్చుకొని

గృహమునకు వెళ్ళేవారు.

సాష్టాంగాభివందన మనగా - సహా + అష్ట + అంగ + అభివందనం = నొసలు + రొమ్ము + చేతులు + మోకాళ్ళు + పాదాలు- ఈఎనిమిది అంగములు నేలను తాకినట్లు చాగిలపడి చేయు నమస్కారం.

అభిజిన్నక్షత్రాన్ని లోగడ ఆంగ్లేయులు - Herculean Star Having great Power అనే వారు. ఆధునిక వైజ్ఞానికులు - వేగా నక్షత్రంగా చెబుతున్నారు. కాని వేగా ఒకానొక సూర్యగ్రహం - సప్తర్షి నక్షత్ర మండలం నుండి తిన్నగా మన నడినెత్తికి మీద చూచినచో ఒక నక్షత్రరాశి కనిపించును. ఇదియే అభిజిత్తను విష్ణునక్షత్రం. ఇందుండి పైకి తీగెవలె నక్షత్రాల వరుస పోతుంది. చివరలో నాలుగు నక్షత్రాలు కనిపించును. ఈ నాల్గింటినే శ్రీ విష్ణునాభి నుండి పద్మపుష్పమందు, ఉదయించిన చతుర్ముఖ బ్రహ్మ అని నాటి ఆర్యులు భావించారు. ప్రాకృతికశక్తి పాలనా విధానంలో వికేంద్రీకరణ విధానమందు భువిజుల సృష్టి - స్థితి -లయలకై, సత్వ -రజో - తమో - శీలాల స్వభావ ఆవృతి వ్యాప్తికై, సౌర కుటుంబ గ్రహాలు ఆవిర్భవించినవి. అంతవంతం లేని విశ్వాకాశం కేవలం మనం వసించు భూ లోకం + పాలక వర్గమైన సౌర గ్రహాల కోసమే లేదు. ఇట్టి భూలోకాలు + పాలక వర్గమైన సౌరకుటుంబ గ్రహాలు, విశ్వ గగనాంతరాళంలో పరస్పరం సుదూర తలంలో నవసంఖ్యలో ఉండి తీరాలి! ఆ లోకాల మేధో జీవులకు, శేముషీ పరులమైన మనకు వ్యత్యాసం ఉండవచ్చు. కొంత కాలం క్రితం (FLYING PLATES) = ఎగిరే పళ్ళాలు - ఏ భూవాసులో పంపుతున్నట్లు వైజ్ఞానికులు సైతం గుర్తించారు. వారు సైతం ఇతర భూ లోకాలున్నట్లు విశ్వసించారు. వేదవిజ్ఞానులు అయిదు భూలోకాలు + సౌర కుటుంబ సహితమై ఉన్నవని దర్శించారు.

ఎన్నో కాంతిసంవత్సరాల దూరంలో ఉన్న నక్షత్రాల శక్తి భువిపై ప్రసరించడం ఎలా సాధ్యం అని ప్రశ్నించేవారున్నారు. వైజ్ఞానికుల వివరణ. - విశ్వాకాశంలోని నక్షత్రాలు + సౌరగ్రహాలు - కాంతి, ఉష్ణం, విద్యుదయస్కాంతశక్తి, వానిలో గల వాయువులు, వాని ద్రవ్యమందు ఉత్పత్తి అయ్యే ధార్మికశక్తితో మిళితమై ప్రసరింప

చేస్తున్నవి. సుదూర నక్షత్రాల ప్రసరణం కొంతవరకే భూమి మీద వ్యాపిస్తవి. మఱి ఆయా గ్రహశక్తులకు తగినట్లు జీవులందు ప్రభావములు ప్రేచక నిర్బలములై, తేలిపోవునా? కించిత్తు తార్కాణిస్తున్నాను.

సూర్య ఉదయంతో పాటు కమలం పుష్పిస్తున్నది. అస్తమించగా ముకుళిస్తున్నది. లతా, తరువులలో కిరణ సంయోగక్రియలు జరుగుచున్నవి. సూర్యకాంతిపూవు సూర్యుని భ్రమణ మట్లు తిరుగుచున్నది. సూర్యకాంతశిల ప్రజ్వలిస్తున్నది. నీరు ఆవిరియై మేఘోత్పత్తి అవుచున్నది. తాపమునకు మనుజుల దేహంలో ఘర్మజలం = చెమట - ఘర్మ చర్చికలు = చెమట కాయలు - ఘర్మ వ్రణములు = కాక గడ్డలు - కాక = కోపము - SUN STROKE = వడదెబ్బ - పిపాస= దప్పిక మొదలైనవి - చంద్రోదయం కాగానే కలువ పూవు పూయుచున్నది. చంద్ర కిరణములు ఓషధులకు బలవర్ధకములు. చంద్రశిల = MARBLE (చంద్రకాంతం) చంద్రకిరణాలకు కఱగి, నీరు స్రవించును - చంద్రుడు నడిమిన్నుకు రాగా సముద్రం ఆటు + పోటులకు గుఱియగును. చంద్ర సంభవ= చిట్టెలుక = చిన్న జాతిఎలుక చంద్ర ప్రభావంతో ఉత్పత్తి అగునట్టిది. ఇత్యాదులు. ఇవి నగ్న సంభవాలు. నిగూఢ ప్రభావాలు జ్యోతిశ్శాస్త్రం వివరించుటలో అసత్యమెట్టగును? సూర్య, చంద్ర, బహిరంగ సంభవాలె - శేష గ్రహాల సంభవాల వివరణ విస్మృతం కాగలదు.

[1]అతి దూరమందున్న NEBULA = నెబ్యులా - బృహత్ నక్షత్ర గుచ్ఛం - 14 కోట్ల కాంతి సంవత్సరాలు. అన్నట్లు - వేగా నక్షత్ర దూరం - 26 - కాంతి సంవత్సరాలని - IRAS - SATIL - LITE - పంపిన సంగ్రహ విషయాన్ని అమెరికాలోని - జెట్‌ప్రొపల్షన్ లేబరేటరీ - లోగల శాస్త్రవేత్తలు గణించారు. వేగా - ఉత్తరార్ధ ఆకాశంలో కాంతివంతంగా ప్రకాశించే ఒకానొక సూర్యనక్షత్రం. కాంతి సంవత్సరం - ఒకసెకండుకు కాంతిప్రయాణించే వేగం - 1,86,284 మైళ్ళను ఒక సంవత్సరానికి గణించిన - మొత్తం సుమారు -6 లక్షల కోట్ల మైళ్ళు, ఇదొక

---

1. 1,86,284 మైళ్లు x 1 సెక x 60 సెక x 60 నిమి x 24 గంట x 30 రోజు x 12 నెల = ఈ మొత్తం సుమారు 6 లక్షల కోట్ల మైళ్ళు.

కాంతి సంవత్సరం. ప్రస్తుత రోదసీ నౌకల ప్రయాణ వేగంతో వేగా నక్షత్రాన్ని చేరడానికి - 2 లక్షల సంవత్సరా లవుతుందని వైజ్ఞానికులు గణించారు.

సృష్టి - స్థితి - లయల పాలనకు, సత్వ - రజో - తామస గుణముల త్రివృత్కరణ సృజనకు = త్రిగుణములు మిళిత మగుటకు, ఒక విధముగా సంకీర్ణోత్పత్తులగుటకు, విశ్వలోకాల కేంద్రపాలనంలో, బ్రహ్మ విష్ణు, నక్షత్రా లేర్పడినవి. శివునికి ప్రనవ ఆకాశాల క్రమంలో (గాయత్రిలో) - భువః ఆకాశం, అనగా జలమయ, ఆకాశం. ఇది - భూః - భూ ధూళి లేక పరమాణు ద్రవ్యాల ఆకాశానికి పైన ఉన్నట్టిది. భూః - వ్యాప్తిని భువిగా = భూలోకంగా భావిస్తున్నారు. భూః - ఆకాశం నుండి భూమిపైకి ఒకరోజుకు కొన్ని కోట్ల టన్నుల భూధూళి పడుచున్నది. ఈ భూధూళి వ్యాపించకున్న జీవా = భువి - జీవశక్తి కోల్పువును. ఈ ధూళి.....ఎచ్చటి నుండి పరివ్యాపిస్తున్నదో వైజ్ఞానికులకు అవగాహనం కాలేదు. భువః - ఆకాశం జలమయమనగా హిమగిరుల ఆకాశం. ఇదియే శివవాస కైలాసం, కొన్ని సంవత్సరాల క్రితం ఇందుండి రష్యాలో జనవాసం లేని ప్రదేశంలో ఒక గ్రామం పరిధికి బృహత్ హిమశిల పడినది.

క్రితం అన్నట్టు - విష్ణునక్షత్రాన్ని HERCULES THE DRAGEN = హెర్క్యులెస్ ది డ్రాగన్ - అని వైజ్ఞానికులు స్పష్టంగా పేర్కొన్నారు. అనగా వేదజ్ఞులన్నట్లు శేషశయనుడైన అత్యంత శక్తిసంపన్నుడైనట్టి విష్ణువని వచించారు. సర్పం వలె జ్వలించే నక్షత్రాల మీద ప్రజ్వలించే నక్షత్రం అభిజిత్. సర్ప రూప నక్షత్రశాయికి ఎన్ని వ్యాఖ్యానాలు! ఎన్ని వ్యాకృతులు!! నక్షత్ర గణములే అమర గణములు! న + క్షతము నశించనిది. అ + మర - అమరము - అమరుడు. నశించని వారు దేవతలు. సూర్యుడు గ్రహాలను, రాశి మండలాన్ని ఉత్తరాభి ముఖంగా ఆకర్షిస్తూ పోతుండగా - ఉత్తర దిశ నున్న ధ్రువనక్షత్రం, ఈ సౌరమండలాన్ని వెండి సాకల్యనక్షత్ర బృందాన్ని ఆకర్షించుకొని విష్ణునక్షత్రాన్ని ప్రదక్షిస్తున్నదని తగ దీర్ఘ పరిశోధనతో కోపర్నికస్ వైజ్ఞానికుడు ప్రకటించాడు. పురాకాల ప్రాజ్ఞులు సకల దేవతలు ఈ సత్యాన్నే శ్రీవిష్ణుదేవుని నిత్యం సేవిస్తుంటారు - అని వచించారు. ఈ నక్షత్రాలిలా అహరహం ప్రదక్షించుట

వలన విష్ణునక్షత్రానికి నక్షత్రేష్ట, నక్షత్రాలకు ఇష్టమైనది అని యశోనామం!

ఇంతటి మహీయసమైన మంగలకాంతులు విరిసే శ్రీవిష్ణునక్షత్రం కనుక, వర్షర్తువులో మేఘావృతంచే మూసిపోయి తద్ దివ్య శోభ భువిపై ప్రసరించనందున వైదికులు దోషప్రదంగా భావింతురు. ఆషాఢ మాసం శుక్ల ఏకాదశిని శయన ఏకాదశిగాను, కార్తిక మాసం మేఘాడంబరం తగ్గుముఖం పట్టుటచేత శుక్ల ఏకాదశిని ఉత్థాన ఏకాదశిగాను = మేల్కొనెడి ఏకాదశిగాను తలంచి చాతుర్మాస్యవ్రత మాచరింతురు. అనగా నాల్గు నెలలు ... శ్రీకాళిదాసు మేఘసందేశంలో, యక్షుడు తన ప్రియురాలికి ఈఉత్థాన ఏకాదశితో తన శిక్ష విముక్తి అవుతుందని వార్త పంపుతాడు.

శ్రీవిష్ణు చిత్తులు శాస్త్ర విజ్ఞానిగ, శాశ్వతుని = శ్రీ విష్ణు పరమాత్మ యొక్క - శస్త భక్తుడుగ = దేవునిపై శ్రేష్ఠుడైన ప్రేమిగ - చాదుర్మాస్య వ్రతం సైతం ఆచరించేవారు. వ్రతాచరణ కాలంలో సైతం, అహీంద్రశయనుని అనుదినం, పుష్పమాలల సేవనం విడిచేవారు కాదు. అలాగే ఆంతరధ్యానం = అంతర్గత స్మరణం అనుక్షణం వీడేవారు కాదు. అన్నట్టు - అది వారి శ్వాసలాంటిది!

అహీంద్ర శయనుడు = సర్పరాజైన ఆదిశేషునిపై పవళించిన శ్రీ విష్ణువు. ఆదిశేషుడనగా - గగన తలంలో విశ్వం ఆవిర్భవించిన ఆదికాలంలోనే నాక్షత్రికమైన = నక్ష రూపంలో - ఏర్పడిన సర్పాకారమైనవాడు. HERCULES THE DRAGON.

మహా భాగవతం ఉపోద్ఘాతానంతరం - కశ్యపుడనెడి ఆర్యునకు, కద్రువ - వినత - అను తోబుట్టువులు భార్యలు. కద్రువకు గత జన్మపాతకం (ప్రారబ్ధం) వలన నాగములు జనించెను. ఈ నాగములు మానవ రూపం దాల్చగలవి - అని చెప్పబడెను. మానవులైన తల్లిదండ్రులకు జనించుట వలన ఈ శక్తి కలిగినదేమో!

ఈనాగముల గూర్చి చరిత్ర. - ఆంధ్ర దేశ చరిత్ర కారుడు శ్రీ చిలుకూరి వీరభద్రరావు ఇలా వ్రాశాడు. ఈ నాగపురుషులు దండకారణ్య ఆదివాసులైన కిరాతకులను జయించి రాజ్యం స్థాపించి పాలించుచుండిరి! వీరు అష్టనాగులు. అనంతుడు. వాసుకి, తక్షకుడు, కర్కోటకుడు, శంఖపాలుడు, కుళికుడు, పద్మొడు,

మహాపద్మృడు - వీరిలో కర్కోటకుడే పరీక్షిత్తును మరణింప జేసెను. పరీక్షిత్తును రక్షించుటకు వచ్చుచుండిన ఆయుర్వేద వైద్యశాస్త్రకర్త ధన్వంతరికి కోరిన ధనం బహుమతిగా ఇచ్చి వెనుకకు పంపెను. కర్కోటకుడు రాజైనందుననే అంతధనం ఇయ్యగలిగెను. (బహుమతి = ఆ సందర్భంలో లంచం) ఈ నాగరాజులలోని, అనంతుడే శ్రీవిష్ణు దేవునికి శయ్య అని వ్యాఖ్యాతలు. ఈ నాగరాజులతో పోరాడి ఆర్యులు ఆంధ్రరాజ్యం స్థాపించిరి.

అనంతుడగు = బృహద్రూపుడగు - ఆదిశేష సర్పాకార నక్షత్రాల వరుసపై శ్రీవిష్ణు నక్షత్రం ప్రకాశించు చుండెడి - అన్నట్లు, ఖగోళ సత్యాన్ని అష్ట నాగరాజులలోని అనంత సర్పశాయిగా వ్యాఖ్యానించి వ్రాయుటచేత మనము అలాగే విశ్వసించు చున్నాము.

కాగా - శ్రీ విష్ణు చిత్తులు శ్రీస్వామికి అత్యంతాను వశ్యులతాగుటచేతనే అంతటి శాస్త్రవిదు లయి యుండీ, వారు సైతం అలాగే విశ్వసించి సేవించుచుండిరి! మహీయసమైన అట్టి మక్కువ వలననే అంతటి సుందర వనస్థాపనంలో ప్రవృద్ధి యొనర్చుటలో ప్రభాతంలో లేచి కదంబ మాలల కై పుష్పాలను సేకరించుటలో శృంగారమై మాలలను కూర్చుటలో అపార సహనం వారి మానస జలధిలో నిండుకొని యుండుటే కారణం! అంతేకాదు అన్నట్టు సహిష్ణువు = సహనమే తానైనవాడు, శమనవంతుడు = శాంతమే తానైనవాడు, అయినట్టి శ్రీవిష్ణు పరమాత్మే వారి హృదయ జలధిలో శయించి యుండుటే ప్రేరణం!!

శ్రీ తొండరడిప్పొడియాళ్వార్ = భక్తుల దాసుడైన ఆళ్వార్ అనగా శ్రీవిప్ర నారాయణులు సైతం ఇలాగే నందవనం స్థాపించి తోమాలలర్పిస్తూ శ్రీరంగనాథులను= శ్రీరంగంశేషశాయిని సేవించారు. కాని వారి జన్మకారణం వేఱు.

అన్నట్టు- అది పాండ్యరాజు శ్రీ వల్లభదేవన్ రాజధానీ మధుర. శ్రీవల్లభదేవన్ ధార్మికుడు=ధర్మశీలం కలవాడు. ధర్మజ్ఞుడు= ధర్మము లెఱిగినవాడు. ధర్మమనగా-సద్గుణము. ఆచారము. న్యాయము. దానము. వేదాంతము.

సత్సంగము. సత్కర్మము. పావనము. స్వభావతా ఇట్టి ధర్మబద్ధుడుగా ఉన్నందున చారుల వర్గం. అమాత్య వర్గం, విన్నపాలను విశ్వసించక స్వయంగా రాత్రిళ్లు అప్పుడప్పుడు మాఱువేషంతో నగర సంచారం చేసేవాడు. రాజుపేరు వల్లభదేవన్. అర్థం విశ్వ విభువు. విష్ణుపరమాత్మ. రాజు స్వయం శోధనతో దేశక్షేమమే తన దేహ క్షేమంగా విశ్వసించి న్యాయపాలన నెఱపుచుండెను.

ఒకరాత్రి చారుడు తిరుగుచూ రాగా ఒక ఇంటి అరుగుమీద ఎవడో నిద్రించుచుండెను. ఎలాంటి వారైనను నిద్రాభంగం చేయుట దోషం! తన ధర్మం లేపక తప్పదు. భగవంతుని స్మరించి మెల్లగ మేల్కొల్పెను. మేల్కొనిన పిదప నీవెవరు? ఇక్కడెందుకు నిద్రించుచున్నావు? అని అడిగెను.

నేను గంగానదిలో పావనస్త్రోతం =స్నానం ముగించి రామేశ్వరంలో పవిత్ర తీర్థ మాడుటకు నడిచి నడిచి రాగా పాదాలు ప్రయాణించలేక పోయినవి. రవి క్రుంకిపోయెను. రజని=రేయి - ఆవరించెను. రక్షణకై ఇటు ఆగిపోయాను. ఈ నగరం శ్రీవల్లభ దేవన్ రక్షణలోనిదని విన్నాను. ఏ అపకారం జరుగదని అన్నారు. విశ్వసించి పవళించాను. అంతే! పరిశ్రాంతితో స్వాపం గాఢంగా పట్టింది. దివారాత్రము అష్టయామములు, రాత్రి చాతుర్యామము లైనను, ప్రథమార్ధయామం, ప్రభాత అర్ధయామం, నిద్రించని కాలం. కనుక రాత్రి త్రియామమైనది. త్రియామకాలంలోనే శయనించాలి. పాంథుడనై శ్రమతో శయనించాను.

రాజు అతని మాటల పోక వలన హేవాకం వలన=వివేకం వలన- అతడొక బ్రాహ్మణ పండితుడని భావించాడు. కాని మధురై బృహత్ ఆలయ సోమలింగ మూర్తి=సుందరేశ-పరమాత్మ అని, ఎలా ఎఱుగగలడు? శ్రీ శివ పరమాత్మకు-మాయి అని పేరు. అర్జునుని పరీక్షించుటకై కిరాతక రాజయ్యాడు. కనుక మాయల రాయడనీ పేరు.

రాజు అతనితో "తమరు ప్రాజ్ఞులైన విప్రవర్యులని గ్రహించాను! లోకానుభవం తమకెంతో ఉండవచ్చు. అనుభవజ్ఞులుగా ఉన్నారు. జ్ఞానమార్గం గూర్చి చెప్పగల"రని కోరాడు.

బ్రాహ్మణుడొక శ్లోకం వచించాడు. శ్లోకహృదయం ఇది. వర్షర్తువైన నాలుగు మాసాలకు అవసరమైనవన్నీ శేషించియున్న ఎనిమిది మాసాలలో సేకరించు కోవలెను. రాత్రివేళ ఆవశ్యకమైనది పగటివేళ యందే సంగ్రహించు కోవలెను. వృద్ధవయస్సుకు వలసినదియో తన ప్రాయంలోనే ఆర్జించుకోవలెను. అలాగే సర్వదుఃఖ క్షయమైన శ్రేయస్సుకు =మోక్షమునకు సూనృత జ్ఞానమును ఈ జన్మయందే పొందవలెను!

శ్లోకం పలుకగానే రాజా తమిళంలోనే కాక సంస్కృతంలోనూ ప్రవేశము ఉన్నందున శ్లోక ఆత్మను దర్శించాడు. హర్ష వర్ధనుడై తానెవరనేది నిజం తెలిపాడు. అతనిని రాజ సౌధానికి కొంపోయాడు. కొన్ని రోజులుంచుకుని పురస్కారంతో ఆతిథ్యమిస్తూ ఆతని వలన అనేక సంగతులు విన్నాడు. కావలసినవి మిక్కిలి మన్ననతో అర్పించి రామేశ్వరం తీర్థయాత్రకు విహిత విధంగా వీడ్కోలొసగెను.

ఎంత సమర్థులై యున్నను సరే-ఏదైన ఒకటి వారి ద్వారా కాక, అందుకు అనుబంధింపబడిన వారి వలననే దైవం=విధి రూపం-అనుమతిస్తుంది. భగవంతుడు సైతం ధర్మమూర్తి, కనుక అలాగే అనుజ్ఞాపించును. పరమశివుడే సౌధంలో రాజుతో వసించియు అన్యప్రబోధములే కావించెను. కాని రాజు మనస్సను తెరపై శ్లోకాత్మ వీడక దర్శింపబడెడి నిగూఢ సంగతి మాత్రం తెర తొలగించి నిజమును దర్శింపజేయ లేదు. ధర్మమూర్తి అనగా ధర్మములే తన భగవదాకారముగ కలవాడు. ధర్మవర్తి అనగా= ధర్మరీతిగా నడచెడివాడు. ఆ ప్రబోధం పరమశివుడైన తన అవబోధం కదా! మఱి అతని అంతర్వీక్షణంలో ఎలా అంతర్నిహితమై పోగలదు= మరుగైపోగలదు?

సతతం ఇలా సంభావించ దొడగెను. కేవల-రణ ప్రాంగణంలో జయలక్ష్మిచే వరించబడవలెను. ధనాంగణంలో ఎలా ధనలక్ష్మిని స్వాగతించవలెను. ఎలా యశో లక్ష్మికైన కార్యాదులను ఉద్యమించవలెను. ఎలా రాజ్యలక్ష్మిని రక్షించవలెను. ఎలా గృహలక్ష్మిని ప్రమోదింపచేయవలెను. ఎలా రాజ్య ఉద్యోగ బృంద హృదయంలో ఆనందలక్ష్మిని అలరించవలెను. ఇలా ప్రపంచ వాంఛారూపలక్ష్మితో కాలాన్ని వ్యర్థం చేశాను. లక్ష్మి అర్థం = శోభ, ప్రకాశం. ఏది శోభయో అది అభావం. లేనిది ఏది

అభవమై యున్నదో (పుట్టుకలేనిదో) అది విభువు. పరమాత్మ. పరబ్రహ్మమని విప్రవర్యుడు ఉపదేశించిన పరబ్రహ్మమును తెలియవలెను అని నిర్ణయించుకొనెను.

పరబ్రహ్మమును ఒక్కొక్కరు ఒక్కొక్క విధముగా వివరిస్తున్నారు అని పరిపరి విధాలా చింతించాడు. ఆస్థాన గురువు శ్రీ సెల్వనంబిని కొని రమ్మని పరిచారకుని ఆదేశించాడు. సెల్వనంబి పేరుకు అర్థం, జ్ఞానమూర్తి శ్రీ విష్ణువు. సేవకుడు గురువుతో వచ్చాడు. శ్రీ సెల్వనంబి వేద శాస్త్రాదులలో, ఆధ్యాత్మ విజ్ఞాన గ్రంథాలలో విపశ్చితుడు. విజ్ఞుడు, రాజు అతనికి తన సమస్యను తెలిపెను. నంబి, ప్రభూ వేదవిజ్ఞులను, వేదాంత ప్రాజ్ఞులను ఆహ్వానించి గ్రహించుట మంచిది.

రాజు-ఆహ్వానిస్తాము. కాదనక రాగలరు. తెలిసినది ఏదో వివరించగలరు. మనం చేయగల సన్మానం స్వీకరించి పోగలరు. కాని సత్యాన్ని రుజువుగా తెలియజేయగల ప్రాజ్ఞులు కదా విచ్చేయవలయును. ఆ, నాకొక అభిప్రాయం కలిగినది .

నంబి- మంచిది ప్రభూ!

రాజు-ఆహూతులకు ప్రదానం చేయగల ధనాన్నంతా ఒక పెద్దమొత్తంగా తెల్లని పట్టువస్త్రంలో మూటకట్టి స్వర్ణకుంభంలో ఉంచి వేరొక పట్టువస్త్రంలో దాచి సింహాసనమెదుట స్తంభం ప్రతిష్ఠించి స్వర్ణకుంభాన్ని స్తంభంలో కట్టి పెట్టడం. ఎవరు పరబ్రహ్మన్ని ప్రవచిస్తారో క్రింద గల పఱుపుమీద కుంభం బంధం వీడి పడిపోవాలి. భగవంతుడే తన సత్యాన్ని వివరించి నందుకు కుంభం వలన తనను ప్రకటిస్తూ అనుగ్రహించాలి. ఈ విషయం రాజ్యమంతటా చాటించాలి.

నంబి-సంతోషంతో శ్రీకరం! మహాశుభకరం!! ఈ భావరూపభావనుడే= శ్రీ విష్ణువే- ప్రభువులవారి పవిత్ర హృదయంలో ప్రకాశింపజేశాడు. ఈ పరమ భావనం ఆ పరమేశ్వరుని యజ్ఞ స్వరూపం (శ్రీ విష్ణువుకు యజ్ఞపురుషుడని పేరు) కారణ కారణుడైన భగవంతుడే బ్రహ్మిష్ఠుని పంపగలడు. బ్రహ్మిష్ఠుడు=బ్రహ్మజ్ఞాన ప్రాజ్ఞుడు. గతంలో ఇలాగే మిథిలానగర ప్రభువులు శ్రీ జనకరాజు పరబ్రహ్మ సత్యాన్ని ప్రసన్నపఱచువారికి వేయి గోవులు ప్రదానం చేయగలనని వెల్లడించారు.

ఎందరో విజ్ఞులు విచ్చేశారు. విఫల ప్రసంగం చేశారు. కడకు శ్రీయాజ్ఞవల్క్యర్షి సత్య ప్రవచనం చేశారు. గోవులతో సత్కారం పొందారు. శ్రీ జనకులవలె ప్రభువులవారికీ హృత్కమలవాసి హృషీకేశుడే, అన్నట్టు - ఇలా ప్రభాసిల్లెను. హృషీకేశుడు= శ్రీ విష్ణుపరమాత్మ. అంతర్మయుడై హృదయకమలమందుండి సకలేంద్రియాలను ప్రవర్తింపచేయువాడు. ఇంద్రియ నియంతకు హృదయంలో సాక్షాత్తు ప్రభాసిల్లుచు ప్రాజ్ఞునిగా ప్రచోదన మొనర్చువాడు. అనగా జ్ఞానభాసం ఇట్లు ప్రబలచేయును.

రాజ-రాజ్యమంతటా ప్రోద్ఘోషణం=చాటింపు చేయించెను.

పెక్కురు-వేదాంత విజ్ఞులు విచ్చేసి వ్యర్థ వక్తలై మరలిపోవుచుండిరి.

కొందఱు- ఎవరు నిదర్శింతురో దర్శించుటకు ఆగుచుండిరి.

రాజు- ఇందఱు అరుదెంచియు తెలియజేయని వారై పోవుటవలన భగవంతుని అనన్యమై ప్రార్థించుచుండను.

శ్రీ స్వామి- ముముక్షాశయం లేకున్నను, అన్నట్టు విముక్తి పొందగల యుక్తులను=యోగులను+భక్తులను విముక్తి పథంలో ముందుండి నడిపించును! సర్వాత్మగా నిగూఢమై యుండెడి తాను ఇట్టి మనో ఘనుల తమస్సున + మనస్సున తానేయై ప్రభలీనుచుండును. ఇందువలన పరమాత్మకు పరమ పురుషుడని యశోనామం.

శ్రీ విష్ణుచిత్తులకు-అలా స్వనంయోగం =తనలో నమైకత- అనుగ్రహించుటకై ప్రాగ్ర్య ప్రపన్నునిగా - శ్రేష్ఠుడైన భక్తచిత్తునిగా స్వీకరించెను. విశిష్ట శరణాగత మానసునిగా అనుగ్రహించెను!!

అట్టి కారుణికుడై, శ్రీ పాండ్యరాజు సభలో పరబ్రహ్మ సత్యాన్ని నిదర్శింపజేయుటకై శ్రీ విష్ణుచిత్తులకు ఒకరాత్రి స్వప్నదర్శన మొసగెను. ప్రశాంతోన్నతమైన చల్లని బంగరు వెలుగులు విరియుచు సాక్షాత్కరించెను. ఆ పరమోన్నత చాంపేయ హిమసమశీతల కాంతి తాకిడికి స్పృహ కలిగి స్వప్నంలోనే మేల్కొని దర్శించెను. అనుక్షణం ఆంతర్ స్మరణంతో అంతర్గతంగా దర్శించుచున్న

భావనామూర్తి శ్రీమన్నారాయణుడు. విరియుచున్న హేమ కమల మందహాసం వలె సురుచిరోన్నత వదనంతో, జిలిబిలిపోవు జాలువా వలువలతో, అలరులు కురియు సుపేశల కౌస్తుభమాలతో, తళతళలొలుకు లవణిమల రత్నాలహారంతో, సోయగాలొలుక కదంబించిన తోమాలలతో, సొగసుగ దిద్దిన కస్తూరీ తిలకంతో, సువాసనలు పరిమళించుచుండ, సహజ సౌహార్దం చిందుచూ తియ్యని తేనె స్రవించుట వలె కమ్మని కంఠంతో, పరమానురాగమతీ! అని పలుకరించెను. (భూమిని చుట్టుకొనియున్నందున కడలికి- కుస్తుభం అని పేరు. అందు పుట్టిన మణి కౌస్తుభం).

శ్రీవిష్ణుచిత్తులు స్వప్నంలోనే తటాలున లేచి - శ్రీమన్నారాయణా నీవా, పరమాత్మా, నీవా, నా పరమపితా, ఎంతటి కరుణ తండ్రీ, ఎంతటి భాగ్యం స్వామీ, నా అంతరంగవాసా, నా హృదయపూర్వక అనురక్త్యభివందనములు. దేవాధిదేవా (పాదముల, అంగుష్ఠములు తన నయనాలను తాకునట్లు చాగిపడి అభినందన మర్పించి ఆనంద బాష్పములు కురియుచుండ పాదములను అభిషేకించి లేచి చెంపలు వేసుకొని మోకరిల్లి మహీయసానురాగంతో చేతులు జోడించి అభివందన మర్పించుచూ మహా వినమ్రతతో) సెలవు నా సత్యాత్మా, సెలవు.

శ్రీ స్వామి - రేపు నీవు ప్రయాణమై పాండ్యరాజు సౌధానికి వెళ్లవలసి యున్నది. వెడలి పరతత్త్వ సత్యాన్ని నిదర్శించవలెను. రాజు తన సింహాసనాని కెదుట ప్రతిష్ఠించిన స్తంభంలో స్వర్ణపాత్రను త్రెగజేసికొనిరావలెను.

శ్రీవిష్ణుచిత్తులు - పరమపితా! నా సర్వస్వా!! వేదశాస్త్రాదులను గురువు ముఖతః శిక్షణ పొంది అధ్యయనించలేదు. నాకు- బ్రహ్మజ్ఞాన మేమున్నది? ఏమి తెలుసు. నాకు తెలిసినది నీ చంద్రబింబ వదనం. పాదపద్మం. సర్వజ్ఞా! శాంతమూర్తీ, నా స్థితిని నివేదించిన అపచారమునకు శ్రితక్షముడవు, క్షమించగలవు.

గీత, విభూతియోగం. 10వ శ్లోకం సతతం సంపూర్ణానురాగంతో నాయందైక్యమై యజించెడి భక్తఘనులను విముక్తిచేయగల జ్ఞానమును నేనే వారి మనసున వికసింపజేయుచున్నాను అని అర్జునునికి ఉపదేశించిన శ్రీకృష్ణపరమాత్మ, సాక్షాత్ శ్రీ విష్ణుదేవుడు. ఆ విష్ణుదేవుడే విష్ణుచిత్తులకు--

నీవు సంశయించవలదు. నీవొక సాధన మాత్రుడవై రాజు ఆస్థానంలో ఆసీనుడవు కమ్ము. నేను నీలో నుండి వివరింపజేయ గలను. నీలో నిండియున్నాను కదా.

శ్రీ ఆళ్వార్-బుద్ది-బుద్ది (చెంపలు వేసికొనెను)

శ్రీ స్వామి- నీ బుద్దినై, బుద్దిలో జ్ఞానమై వాక్కునై, వాక్కున వక్తనై భాసించుదును. వాసించుచున్నాను కదా.

శ్రీ ఆళ్వార్-బుద్ది! బుద్ది!! (చెంపలు వేసికొనెను)

శ్రీ స్వామి- ఈ సత్యం నీకు తెలుసు. సరోవర నీరంలో ఒక బిందు తైలం సరోవరమంతా కలుగబాఱుతుంది. అలా నీ తామసశేషం నీ మానస సరస్సునంతా కలిగించినది!

శ్రీ ఆళ్వార్- చిత్తం తండ్రీ, (చెంపలు వేసికొనెను)

శ్రీ స్వామి- (అంతర్ధానమొందెను)

శ్రీ ఆళ్వార్- ఆహా! పరమాత్మ కాయస్థాత్మమై హృదయమాది సర్వాంగీణుడై యున్న తథ్యాన్ని- సర్వావయవములందు నిండారియున్న సత్యాన్ని, ఎంత విశదంగ ఉపదేశించాడు! ఆ కారుణ్యాన్ని ఎంతని భావించగలను ? ఏమని భావించగలను? అని - తలపోసి స్రవించుచున్న ఆనందబాష్పాలను తుడుచుకొని, శ్రీస్వామిని మెల్లగ పామాలపాడుతూ ప్రార్థించదొడగెను.

శ్రీ స్వామి - సర్వమయుడుకదా! శ్రీ విష్ణుచిత్తులకు అదే సమయంలో యోగపద్యమై శ్రీసెల్వనంబికి సైతం అలాగే, వస్త్రభూషణాదుల అలంకరణతో సాక్షాత్కరించి - సెల్వనంబీ! శ్రీవిష్ణుచిత్తుడు, రాజు సభలో పరబ్రహ్మతత్త్వం ఎఱింగించుటకై రాగలడు! అని - స్వప్నంలో తెలియజేసి అంతర్ధి అయ్యెను!

భగవత్ సాక్షాత్క్రియ, మీదుమిక్కిలి శ్రీసెల్వనంబి ఆస్థాన గురువగుటచే, కాబోవు పరమకార్యానుబంధ ముండుటచే, స్వయంగ తెలుపుటకై ప్రత్యక్ష మగుట వలన అతడు సైతం బహుళ భగవద్భక్తుడని చెప్పకయే తెలియబడుచున్నది.

శ్రీ పాండ్యరాజుసైతం ఎంత ఆరాధకుడో! స్వామి ఆతని మహౌదార్య కారకుడై అనుకంపనంతో = కరుణాళువై - తెలిపిన భక్త యుగళికి సాక్షాత్కరించి ప్రేరణ చేయుటలోనే వ్యక్తమగుచున్నది.

శ్రీ సెల్వనంబిసైతం మేల్కొని భగవంతుడు భక్తవత్సలుడని భాషారూపియై పలికే శ్రీమహాశ్వేతాంబ-శ్రీవాణీమాతృమూర్తి - వాక్కు ఎంత సత్యం! ఎంత సత్యం!! అని - చింతన చేసి, నిద్రించక ప్రార్థించుచు ప్రత్యూషం కాగానే తన నిత్యసంధ్యా వందనమాది దైవారాధనములకై, కాల్యకృత్యాదులు తీర్చుకొనుటకు వెడలెను.

దుఃస్వప్నమైనపుడు నిద్రవీడి భగవంతుని స్మరించుచు శేషరాత్రి కడపవలెనని శాస్త్రం. ఇక సుస్వప్నంలోను అంతే. అందునా దైవం సాక్షాత్కరించిన పవిత్ర స్వప్నం కలిగిన కారణంలో తప్పనిసరిగా భగవత్ప్రార్థన అరుణోదయ పర్యంతం చేస్తూండవలెను. విహితదైవసేవనాదు లున్నవారు ప్రాతః కాలం వఱకు ప్రార్థించు చుండవలెను.

శ్రీ విష్ణుచిత్తులు రోజువలె వేకువతో పడక వీడి స్నానాదులు, దేవతార్చ నాదులు ముగించి, దేవుని స్మరించు చున్నందవనం వెళ్లి పుష్పప్రచయం కావించి గృహమునకు విచ్చేసి పాదక్షాళనం చేసికొని, పూజా మందిరంలో శ్రీస్వామి ఎదుట పూలపుటిని సమర్పించి, చాగిలపడి - నా సత్యాత్మా! నా సర్వస్వాది ప్రార్థనా వచనములతో అభివందనం చేసి, లేచి చెంపలు వేసికొని, దర్భచాప + పట్టు వస్త్రం పఱచి, పామాలై ఆలపిస్తూ తోమాలై కూర్చి అభిజిల్లగ్న ఆరాధనకు ఆలయం వెళ్ళి ప్రాంగణంలో పాదక్షాళన మొనర్చుకొని, తిరుముత్తం ప్రవేశించి, నంబివర్గానికి అంజలిడి, మాలాపుటి నొసగి, శ్రీస్వామి పాద పద్మాలకడకు వెళ్ళెను.

రక్తితో స్తుతించి, రోజు వలె సేవించి చెంపలు వేసికొనెను. ఆరాధనాది హారతి సేవలో మంగళాశాసనం కావించి, తీర్థ ప్రసాదం తన అనుదిన విధానం వలె పుచ్చుకొని తన నివేదనా వచనములతో స్వీకరించి, శఠగోపం పుచ్చుకొనెను. నంబివర్గం యథారీతి ప్రసాదం పెట్టిన, పుష్ప పుటి నియ్యగా అందుకొని, తాను శ్రీ పాండ్యరాజు యొక్క సమస్య తీర్చుటకై దైవానుగ్రహంతో పోతున్నట్లు వివరించి, వారికి అంజలి అర్పించెను. తిరుముత్తం ప్రదక్షిణించి తిరుకాప్పు యెదుట చాగిలపడి

మ్రొక్కి లేచి అభివందన మర్పించి చెంపలు వేసికొని, నంబివర్గం వద్ద సెలవు పుచ్చుకొని పూలబుట్టతో గృహమునకు విచ్చేసెను.

శుద్ధి ఒనర్చుకొని, పూజామందిరంలో పుష్పపుటి నుంచి, శ్రీస్వామికి అభివందన మర్పించెను. ఆహరించి, ప్రయాణమున, కట్టు వస్త్రముల సంచి, త్రాగెడి నీరుగల పెను పెద్ద వెండి చెంబు, వెండిలోటా, పండ్ల బుట్ట, పల్లకిలో ఉంచి - పల్లకి నెక్కుటకు మునుపు, తన ప్రార్థనా సువచనములతో స్వామి మందిరంలో చాగిలపడి మ్రొక్కి లేచి అభివందన మర్పించి చెంపలు వేసికొనెను. ధర్మపత్ని వీడ్కోలియ్యు పల్లకి నెక్కుచు నీకే అర్పితం అని మనసున శ్రీస్వామి కర్పించి ప్రయాణ మయ్యెను. శ్రీస్వామిని స్మరిస్తూ ప్రయాణించెను.

రాజసౌధం ప్రధాన ద్వారం వద్దకు వెళ్ళెను. ద్వారపాలకులతో తనరాకను రాజు గారికి విన్నవించవలసిందిగా కోరెను. ద్వారపాలక యోధుడొకడు రాజు కడకు వెళ్ళి - శ్రీవిష్ణు చిత్తులు పల్లకిలో విచ్చేసి తమరిని దర్శించకోరుతున్నారు అని విన్నవించెను. వినగానే శ్రీ సెల్వనంబి, ప్రభూ! వారి వలన తమరు సత్యాన్ని దర్శించగలరు! తమకు తెలుసు మహాభక్తుడని! మనం వెళ్ళి స్వాగతించడం ఉచితం. దైవాజ్ఞగా, విచ్చేసి వుంటారు!

వేత్రహస్తుడు ముందు నడువ - రాజు, శ్రీ సెల్వనంబితో, ప్రధాన సచివునితో కలసి రాగా, వెనుక ఇరువురు అంగరక్షకులు ఖడ్గధారులై వచ్చుచుండ హజారం వద్ద కరుదెంచారు. శ్రీవిష్ణుచిత్తులు వినమ్రతతో అంజలి యర్పించారు. ముచ్వరూ ప్రణామము లర్పించారు. శ్రీవిష్ణు చిత్తుల వదనంలో మూర్తీభవించిన భగవత్ తేజస్సును, మహాభినమ్రతను గుర్తించి ... ...

రాజు - భగవదభివ్యక్తులైన తమకు వశవర్తిని, వీరు రాజగురువులు శ్రీ సెల్వనంబిగారు. వీరు మా ప్రధాన సచివులు. పరిచయము చేయగా పరస్పరం అంజలు లర్పించుకొన్నారు.

శ్రీసెల్వనంబి - తనలో, భగవంతునితో వీరు సంయోగ మొంది యుండుట వీరి వదనం సాక్ష్యం చెబుతున్నది. భగవంతుని అనుజ్ఞానంతోనే ?

విచ్చేశారు. కనుకనే వీరి రాకను స్వప్నంలో ఎఱిగించారు. భగవంతుడు భక్తవశ్యు డనుట ఎంత నిజం! అని - తలపోసి -కొన్ని నిమిషాలు వారితో ఏదో సంభాషించారు.

రాజు - తమరిని హృదయ పూర్వకంగా సభాసౌధమునకు సుస్వాగతిస్తున్నాము! అని - ఆహ్వానించెను.

వేత్రహస్తుడు ముందు నడువ, రాజు, శ్రీవిష్ణు చిత్తులు అతని వెనుకయు, వీరి వెనుక శ్రీసెల్వ నంబి ప్రధాన సచివుడు, వీరి వెనుక అంగరక్షకు లిరువురు, సభా సౌధం = ఆస్థానం చేరారు. రాజు తన సింహాసనానికి ఇంచుక దూరంలో కుడివైపు హేమాసనం మీద శ్రీవిష్ణు చిత్తులను ఆసీనులను చేసెను. అలాగే ఎడమ వైపున గల ఉచితాసనంపై శ్రీ సెల్వనంబిని సైతం ఆసీనులు కండని పలికెను. పిదప రాజు సింహాసన మలంకరించెను. సింహాసన వేదిక క్రింద కుడివైపు ప్రథమ ఆసనం మీద ప్రథమ అమాత్యుడు ఆసీనుడయ్యెను. వేత్రహస్తుడు వేదిక క్రింద ఎడమవైపు నిలబడెను. సింహాసనమున కిరువైపులా నెమలి ఈకల వీవనలతో ఇరువురు వీచుచున్నారు. అంగరక్షకు లిరువురు వేదిక కిరువైపులా ఖడ్గధారులై నిలిచారు. ఇలాగే ద్వారం కడ సదా ఇద్దరు యోధులు ఖడ్గధారులై కాపలా కాచుచున్నారు.

ఉప అమాత్యుడు ప్రధాన అమాత్యుని ప్రక్కన ఆసీను డయ్యెను. సేనాపతి, ఉప సేనాపతి - దుర్గాధిపతి, ఉపాధిపతి - సౌధపరివారాధిపతి, ఉపాధి పతి - కోశాధిపతి, ఉపాధిపతి - ఆయ, వ్యయ కార్యాలయాధిపతి, ఉపపతి సంస్థాన పండితద్వయం సంస్థాన పురోహితద్వయం, ప్రధాన వైద్యుడు, ఉప వైద్యుడు - అమాత్యుల వరుసలో క్రమంగా ఆసీనులయ్యారు. వీరే సభా సప్తాంగం వారు.

విచ్చేసిన వేద శాస్త్రాది వేత్తలు - వేదాంత విజ్ఞులు - భాషా పండితులు - కావ్య కర్తలు - ఇత్యాది వర్గం ఎడమ వైపు వేత్రహస్తుని తదుపరి ఆసనములందు క్రమంగా ఆసీనులయ్యారు.

నియతి - విధి ఘటించిన మనస్తత్వాల రీతి, వేద శాస్త్రాది పండితులలో ఇరువురు శ్రీ ఆళ్వారును గూర్చి గురుశిక్షణ లేక వేద శాస్త్రాదులు అధ్యయనించని

వాడు. మనకే అవగతం కాని పరతత్త్వాన్ని ఏమి వివరించగలడు? ఇతనికింత సభా ఆర్భాటం! అని -గుసగుస లాడుచుండిరి.

ప్రక్కన ఆసీనుడయి యుండిన విజ్ఞుడొకడు, ఆయనను గూర్చి తు.చ. తెలిసినవారి వలె మాట్లాడడం చాలా దోషం. భగవంతునితో సంవాసించే పరమభక్తుడు. విజ్ఞుడయియే విచ్చేసియుంటారు. స్వర్ణ భాండం ఆశించి మాత్రం విచ్చేసి యుండడు! అని - హితం పలికెను.

రాజు - శ్రీసెల్వనంబిని సభను ఆరంభించ వలసిందిగా కోరెను.

శ్రీసెల్వ నంబి - లేచి, మహాభక్తులు శ్రీ ఆళ్వార్ గారికి, ప్రభువర్యులకు ప్రధాన అమాత్యవర్యులకు, సమావేశమైయున్న ప్రముఖ వరీయులకు నా సవినయ ప్రణామాలు! పరమ సాత్వత్యులు శ్రీ ఆళ్వార్‌గారు పరబ్రహ్మమును ప్రవచించ ప్రార్థన! అని ఆసీనులయ్యెను. (వరీయులు = వర్యులు = శ్రేష్ఠులు. సాత్వత్యులు = పరమ భక్తులు)

శ్రీవిష్ణు చిత్తులకు - అప్పటి వఱకు ఏమి వివరించాలో తోచని స్థితిలో ... వారి హృదయాకాశంలో సవిత = సర్వకర్తయైన శ్రీ విష్ణు పరమాత్మ (సూర్యనారాయణుడు అని అర్థం) ఉషస్సును విరిసెను. మానసిక ప్రాచిలో తేజో పుంజంతో మహోదయ మొందెను. బౌద్ధిక పుండరీకమును = శ్వేత పద్మమును - విరియింప చేసెను. జ్ఞాన సౌరభాన్ని ప్రసరింపచేసెను.

ఆసనం నుండి లేచి - నా ఆత్మ అయిన శ్రీ విష్ణు పరమాత్మకు నాత్రికరణాత్మక అభివందనములు! ఆత్మానుబంధ శ్రీ ప్రభుశ్రేష్ఠులకు = శ్రీ విష్ణు సమ రాజులకు + సభయందలి ప్రాజ్ఞులైన ధర్మజ్ఞులకు, ప్రపూర్ణ హృదయరాగాంజలులు!

ఓంకారమునకు, తజ్జనిత సాకల్య స్వనములకు, తత్ స్వనగత అక్షరములకు, అక్షర సంయుత శబ్దములకు, తద్ శాబ్దిక రూప భాషకు, వైజ్ఞానిక శాబ్ద రూపవేద శాస్త్రాది సారస్వతమునకు, సామ వేద గత సంగీత శాస్త్రమునకు,

తద్ శాస్త్ర ప్రాణనాద సప్తస్వరములకు, తద్ సప్త స్వర సంగీతగానమునకు, సర్వ జీవ గణ వివిధ కంఠ రుతమునకు, పవన ప్రసారాంతర్గత ఓం నాదమునకు, పర్జన్య గర్జనలకు, వర్షధారా సంపాత ప్రణదనమునకు = శబ్దమునకు - నిర్ఝరీ ప్రణాదమునకు = సల సల ఏటి పెనుస్రోతకు, సాగర ఘోషకు, అనల జ్వాలాధ్వనమునకు, విశ్వ గత విపుల మధుర + భీకర ధ్వానములకు, ఏది ఆధారమై ఉన్నదో అదియే పరమజ్ఞానం! అనగా పరోక్ష్యం పరమసామర్థ్యం!

ప్రస్తావించిన సాకల్య శబ్దములను, ధ్వనిగుణ అంబరమును, తాను అశబ్దియై ఏది శబ్దింప వానిలో భాసించుచున్నదో అదియే పరమ జ్ఞానం! పరమాంబలో, త్రిమూర్తులలో, ఏది భాసిల్లుచున్నదో - ప్రత్యేకమై శ్రీవిష్ణు పరమాత్మలో పరిభాసిల్లు చున్నదో అదియే పరమజ్ఞానం!

ప్రధానశక్తి నుండి పరివ్యాపించిన సర్వ ఉపశక్తులలో, తజ్జనిత మాయా శక్తిలో, తచ్ఛక్తి రూపవిశ్వసాకల్యంలో ఏది తేజరిల్లు చున్నదో అదియే పరమ జ్ఞానం! చరాచర జీవకోటిలో ప్రత్యేకమై తన అభివ్యక్త మానవ కోటిలో ఏది శోభిల్లు చున్నదో అదియే పరమజ్ఞానం!

ఏది దేశ, కాలముల - ఆది - మధ్య - అంత రహితమై ప్రభాసిల్లు చున్నదో అదియే పరమజ్ఞానం! ఏది ప్రసక్తించిన సాకల్య రూపాదుల యొక్క, నా యొక్క - ఆద్యంతం లోన, వెలుపల, భ్రాజిల్లు చున్నదో అదియే పరమజ్ఞానం! ఏది ఇలా సర్వేసర్వత్ర శూన్యమై దర్శింప బడుచున్నదో అదియే పరమజ్ఞానం! తన ఉనికిలో దివి వ్యాపించి ఏది అలా శూన్యమై దర్శింప బడుచున్నదో అదియే పరమజ్ఞానం!

ఏది వెలుగునకు వెలుగై, నాశ్వాసకు శ్వాసై, నా దృష్టికి దృష్టియై, శ్రవణములకు శ్రవణమై, వాక్కునకు వాక్కై, ఈ పవనల స్పర్శకు స్పర్శయై, ఉన్నదో అదియే పరమ జ్ఞానం! అనగా పరమాత్మం! పరబ్రహ్మం! అరూపం, అగుణం, అనూహ్యం, అవాచ్యం, అనుపమేయం, అనన్యం, అనంతం!!

అట్టి పరబ్రహ్మమునకు నా త్రికరణాత్మకాభివందనములు! ఆత్మాను

బంధ సౌశీల్య ప్రభువులకు - సౌభ్రాతులైన సదస్యులకు వినమ్రతాంజలులు!! అని - చాలించారు.

తత్ తక్షణం స్తంభం వారి వైపునకు వంగినది పడిపోకుండ, ఆశ్చర్యకరంగా - సంస్కారం లేక పలికిన వారితో సహా సభ సాకల్యం. చప్పట్లు చఱచి పర బ్రహ్మజ్ఞులు శ్రీ విష్ణు చిత్తులకు జేజే! పరమ భక్త చిత్తులు శ్రీ ఆళ్వారులకు జేజే!! ధ్వానాలు చేశారు.

స్తంభం వాలగా వేత్రహస్తుడు పట్టుకొనడానికి పోయాడు. రాజు, శ్రీనంబి ఇరువురు సైతం అలాగే లేచారు. రాజు - శ్రీ నంబిని మీరాగండి! అని - వెళ్లి స్తంభాన్ని పట్టుకొని, శ్రీ ఆళ్వారుతో భగవంతుడు ప్రదాయకుడు! మేము కాదు! స్వీకరించండి స్వామీ! అన్నాడు.

శ్రీ ఆళ్వార్ లేచి శ్రీ స్వామిని పాశురంతో స్తుతించి స్తంభం నుండి ముడి విప్పి స్వీకరించగనే సౌధ రాజపరిచారకుడు స్వర్ణ పళ్ళెం పట్టాడు. శ్రీ ఆళ్వార్ అందులో ఉంచారు. మఱొక పరిజనుడు స్వర్ణ పళ్ళెంలో పుష్పహారం, పన్నీరు చెంబు, గంధపు గిన్నెతో, ప్రవేశించాడు.

రాజు - అలదుటకు పోగా ... ...

శ్రీ ఆళ్వార్ - విభువైన శ్రీ విష్ణు పరమాత్మ చిత్రానికి అలంకరించండి! మీరు ప్రభువర్యులు! నేను భగవంతుని దాసుడను!

రాజు - ఎవరు పరమాత్మతత్త్వాన్ని ఉపదేశిస్తారో, వారు గురు స్వరూపులు! వారిలో భగవంతుడు ప్రకాశిస్తుంటాడు. కనిపించే భగవద్రూపులు! - చందనం హస్తములకు, పాదములకు అలది పన్నీరు వర్షించి పుష్పహారాన్ని అలంకరించారు. పిదప చాగిలపడి పాదములంటి ప్రణమిల్లారు.

క్రమంగా శ్రీనంబి, ప్రధానామాత్యుడు, మిగిలిన అధికారులు అలాగే వచ్చి ప్రణమిల్లారు. సభాజనులు సైతం ప్రణమిల్లారు.

శ్రీ ఆళ్వార్ - రాజు పురస్కరించు చుండగా, అందఱూ నమస్కరించు

చుండగా, శ్రీస్వామిని సేవించేలాగా తనను శ్రీస్వామి రూపంలో భావిస్తూ కన్నులు మూసి శ్రీస్వామిని స్మరిస్తూండినారు.

రాజు - సౌధ పరివార అధికారిని ప్రక్కకు పిలిచి, మెల్లగ - సౌధ స్వర్ణకారునికి, బ్రహ్మాజ్ఞ, అని - చెక్కిన స్వర్ణ పథకం, కంఠహారంతో రేపు ఉదయానికి అందజేయండని చెప్పండి. రేపు ఉదయం బంగారు అంబారి సేవ ఏర్పాటు చేయించండి - శ్రీ నంబితో వారిని గూర్చి మాట్లాడమని చెప్పెను.

శ్రీనంబి - సభను ఉద్దేశించి, శ్రీవిష్ణు చిత్తులనెడి అభినామం గూర్చి రెండు మాటలు. కమలం కాంతిచే నెలయునది. సౌందర్యోపాసకులైన భాషజ్ఞులు - ఆ పుష్పంజిగిని - పరమ శోభను, రసించి, కమలం అని - అద్వైప కుసుమాన్ని పేర్కొన్నారు. కాని శ్రీ ఆళ్వారులు ఇంతటి భక్తులైన పేర్మని కాంచి శ్రీవిష్ణు చిత్తులని, తల్లితండ్రులు నామకరణం చేయలేదు. అలా కావలయుననెడి ఆశయంతో నామకరణం చేయడం వారి వాత్సల్యానికి నిదర్శనం! వారివలె కాగలరని సర్వజ్ఞుడైన భగవంతునికి తెలుసు! వారి ప్రేరణచే జరిగిన నామకరణం. పరమేశ్వర సంకేతం కనుక శ్రీవిష్ణు చిత్తులనునది, మహామహిష్ఠ నామం! అక్షరాలా ఆ మహిత నామార్థం మహాభక్తి శీలంతో ప్రకాశింప చేసి కొన్నట్టిది! కనుక అది మహామహీయసనామం!! వారన్నారు - నా వాక్కునకు వాక్కైనట్టిది పరబ్రహ్మతత్త్వం అని నిజంగానే శ్రీవిష్ణు భగవానుని ఎంతగా కౌగిలించుకొన్నారో! పరబ్రహ్మ తత్త్వాన్ని సౌలభ్యంగా నిరూపించారు విష్ణుచిత్తు లగుటచేత! కనుక, వారికి తగిన మహామహోన్నత నామం! ఆ తత్త్వాన్ని స్వానుభవంగా వారన్నట్టు అనుభవించారు. ఆ సత్యం వారి భాష్య భాషణం ప్రకటీకరించుచున్నది. వారికి నా మనఃపూర్వకప్రణామాలు! - ఆసీనుడయ్యెను - చప్పట్ల ధ్వనులతో.

రాజు - లేచి, మనం అవగాహించుకొనేలాగా సత్యదర్శనం కలిగించారు! అదే తత్త్వప్రసన్నత. ఆ ప్రసన్నతను దృఢీకరిస్తూ హేమభాండం ముడి సడలి పడిపోవుటకు మాఱు క్రింద పఱచిన పట్టు పఱుపు మీద, నిరాధారస్తంభమే వారి సన్నిధికి వ్రాలడం, పరమాత్మ వారిలో ప్రకాశిల్లుచుండుట ప్రదర్శింపబడినది.

ఇలా వంగిపోవడం మనకు అదృశ్య పరబ్రహ్మదర్శనం! ఇట్టి వీరికి, బ్రహ్మజ్ఞ, అనెడి బిరుదం హేమ పథకంతో, మన అందఱి మూలంగా ప్రదానం చేయడం ఉచితం. వారు అంగీకరించరని తెలుసు. పాండ్యదేశప్రభువైన నేను ఎన్ని సంపదలు పొంది యున్నా! వారి సర్వోన్నత భక్తి సంపదకు, సర్వోద్దీపిత జ్ఞాన భానునకు సరిపోలవు! ఇట్టి వారి పావనపదములకు పరిపూర్ణానురాగంతో ప్రణుతులిడుచున్నాను! ఆసీనుడయ్యెను - కరతాళ శబ్దాలతో.

శ్రీ ఆళ్వార్ - లేచి, ఆత్మరూప కుటుంబ సోదర సదస్యులకు సాను రాగాంజలులు! స్తుతులకు భగవంతుడు అనుకంపించడు. ఆస్తోత్రములతో సంలీనమైన భక్తికి మాత్రమే అనుగ్రహీత అగుచున్నాడు. భగవంతునికి అట్టి స్థైర్యము సహజమైనట్టిది. మానవుడు కేవల మనస్సుకు వశ్యుడు. హృదయాకర్షమైన, పరిమళ రహితమైన, సౌందర్యమైన, పుష్పంలాంటిది, వాచాగత జ్ఞానం. స్థితజ్ఞానం పరిమళించు కుసుమం వంటిది. మనస్సేకదా జనన మరణ కారకమైనది. మనస్సు స్తుతులకు భ్రమించి అహమించి అజ్ఞానాంధత్వం కలిగిస్తుందని మీకు తెలుసు! ఇప్పుడు స్ఫురిస్తున్నది! భగవంతుడే నన్నిలా శోధన చేయుచున్నాడేమోనని!

మనస్సు, బుద్ధి చిత్తము మూడూ మనస్సే. అయినప్పటికీ మనస్సు, బుద్ధి, నిద్రావస్థలో ఆత్మయందు విశ్రమించును! కాని చిత్తము జాగ్రదవస్థలో, వీక్షించునట్టి వినునట్టి విషయాలను చిత్రించుకొని తద్ విషయాలను నిద్రావస్థలో చిత్రించుకొంటూంటుంది. అనిరుద్ధమై, విశృంఖలంగా! చిత్ నుండి చిత్తము వ్యుత్పన్నమైనది. జ్ఞాన ప్రకాశమైన ఆత్మ యొక్క చేతస్సు చిత్తము. కనుకే దానికంత స్వేచ్ఛావృత్తి, ఆత్మయందు విశ్రాంతి పొందక! కన్నులకు గంతకట్టుకొని అంధత్వాన్ని ఆపాదించుకొనినా, చిత్రవృత్తు కనుక, వినెడి విషయాలను చిత్రించుకొంటుంది. బుద్ధి వలన నిరంతరం దైవ ఆరాధనంలో లేక ఆధ్యానంలో = స్మృతిలో - ఉన్నా, తన చిత్రాలను మనముందు చిత్రిస్తూ, నిరోధిస్తుంది. కనుకే చిత్తానికి దైవస్మరణం వినా, దైవేతర ప్రాపంచిక విషయాలలో చోటియ్యక, అనవరతం దైవ స్మృతియందే నియంత్రించాలి.

మనం ఏడు జన్మల క్రమంలో పునః పునః భ్రమించుచున్నాము. ఇందుకు అతిముఖ్యంగా చిత్తమే కారకం. చిత్తమునకు మనస్సనీ అర్థం. బుద్ధి అని చెప్పబడుటలేదు. బలవంతంగా అర్థం తీసినచో చైతన్యమని అర్థం చెప్పబడును. సామాన్యార్థం మనస్సనియే. ఒకే రూపంలో ఇంచుక వ్యత్యాసంతో, ఏడుగురుం టున్నారు. ఇందుకు కారణం గాయత్రీ మంత్రంలో 'భూః' వ్యాప్తి నుండి 'దేవస్య' సృష్టికర్త బ్రహ్మ సత్యలోక వ్యాప్తివఱకు ఏడులోకాల వ్యాప్తులుగా ఆరోహణ గతిలో నున్నవి. పైన ఓంకారాకాశం 'వరేణ్యం' నుండి సత్యలోకం మూడవది. భూః వ్యాప్తి తొమ్మిదవది. ఓంకారం ప్రధానాంబ. అంశాలు నవ విధ శక్తి రూపలోకాలుగా అవరోహించి వ్యాపించినవి. సత్యలోక పర్యంతం అనగా సృష్టికర్త పర్యంతం, ఏడు లోకాలు కారణమయియున్నవి! అన్నట్టు - ఏడుగురు ఒకే పోలికలతో నుండుటకు, మనకు ఏడు జన్మల క్రమం ఏర్పడుటకు హేతువయి యున్నది!

ఎందుకీ వివరం అనగా - మనం ఏడు జన్మల క్రమంలో ఎన్ని అసంఖ్యాక క్రమంలో భ్రమించినామో! వర్తమాన జన్మ ఏడు జన్మల క్రమంలో ఎన్నవ జన్మ కర్మ రూపమో మనకు తెలియదు. ఈ జన్మ సత్కర్మ ఫలం ఆగామి జన్మకు ప్రాప్తిస్తుందనే నమ్మకం లేదు! కనుక ప్రతిజన్మలో మనం బుద్ధిశక్తితో తప్పని సరిగా స్నేహిస్తూ అవిరళ భగవత్ స్మృతితో సాధనప్రాయంగా సాగిన యెడల ఆగామి జన్మలో సంపూర్ణంగా స్వామికి అంకితమై పోగలం! బహుశా అదియే అంతిమ జన్మ కావచ్చు.

విద్యకర్థం జ్ఞానం. జ్ఞానాత్మమై భగవంతుని సేవారూపంగా విద్య పరిణమించడం లేదు. అలా పరివర్తించు చున్నచో ఎందఱో వారిని అనుకరింతురు. ఎక్కడో, ఎవరో, ఒకరు అ విద్యావంతులు భక్త ఘనులయి యున్నారు. ఇట్టి ఘనులు ఏడు జన్మల క్రమం నుండి విడుదలైనవారు కావచ్చు. కాని అవిద్యావర్తులైన విద్యావంతులు ఏడు జన్మల క్రమంలో ఘోరంగా భ్రమించు చుందురు. ఇట్టి వారికొఱకే ప్రబోధాత్మక సాహిత్యాల రచనం, దేవాలయాల నిర్మాణం, ఆలయాల త్రికాలాల ఆరాధనం. ఇలా భగవత్తత్త్వం ప్రచార సత్యం. గీతలో శ్రీకృష్ణ పరమాత్మ ప్రచారోద్యమ భావంతో - నాకు చేయవలసిన కర్మ ఏదీ లేదు. నేను చేయకున్న

లోకం నన్నే అనుసరించును. అన్నట్టు - విద్యావంతులు భగవంతుని ఆరాధించక పోవుటచే అవిద్యావంతులు వారిని అనుకరించుచుందురు. ప్రభువులవారి పరబ్రహ్మ తత్త్వ నిదర్శనాత్మక సభకుసైతం దైవభక్తి ప్రేరణకు మహాదోహద మవుతుంది!

మనస్సు, బుద్ధి, చిత్తము వివరణ రీత్యా, జనించిన మానవ శిశువుకు మనస్సు రూపొందలేదు. పరబ్రహ్మానికి అమాయం, పరమానందం అని పేరు. అలా శిశువు అమాయంలో పరమానందంలో ఉంటుంది. కనుకే శిశువు దైవసమానం, అనుటకు కారణం. ఓంకార మెలా అవ్యక్తమై గాయత్రీమంత్రరూపమైన నవ విధ ఆకాశాలుగా అవరోహించి ప్రకృతిగా రూపొంది వ్యక్తాకృతి నెత్తినదో - అలాగే గర్భస్థ పిండం అవ్యక్తాకృతి నుండి శిశువుగా నవమాసాలకు రూపొంది ధరాజీవియై పూర్ణప్రకృతి ఆవరణంలోనికి అవరోహించు చున్నది. ఆవిర్భవించుచున్నది. అట్టి అమాయాశైశవ దశ నుండి, అవ్యక్త స్థితి నుండి, క్రమముగా ఆరోహణ క్రమంలో దైహికస్థితి, మానసిక స్థితి, ఆత్మస్థితి, వర్ధమానమై - మనస్సు, బుద్ధి, చిత్తము లేర్పడి నవమాసాలకు బుడి బుడి నుడువులు, తడబడు నడకలు ఏర్పడుచున్నవి. సర్వే సర్వత్రా ఆత్మావరణం. కనుక దేహం పెరిగెడి కొలది ఆత్మావరణం లోన అభివృద్ధి అవుతుంటుంది. ఈ శైశవ రూపదశలోని ఆరోహణా స్థితియే అంతిమ జన్మలో పరబ్రహ్మైక్యమునకు ఆరోహణమై పరిణమించు చున్నది!

మనస్సు - బుద్ధి - చిత్తము - మనస్సే అగుచున్నవి. జలము - హిమము - హిమఘనము, జలమే అగుచున్నవి. అలాగే - పరబ్రహ్మము - పరమాత్మ - విశ్వాత్మ - పరబ్రహ్మమే అగుచున్నవి. వాని వాని కర్తృత్వంచే ఇట్లు పేర్కొను చున్నాము. పరబ్రహ్మము పరమానందంతో నిశ్చలమై యోగరూఢంలో ఉంటున్నది. విశ్వసాకల్య స్వరూప బీజాత్మక ఓంనాదం తన ప్రగాఢ యోగోన్నత స్థితి నుండి వెలియగుటకు మూలతత్త్వమైనట్టిది పరబ్రహ్మం. తాను ప్రపూర్ణమైన జ్ఞానతత్త్వ. జ్ఞానమునకు రూప మేమున్నది? మనస్సేమున్నది? గుణ మేమున్నది? మనో గుణాదులు లేని తనకు వాంఛ లేమున్నవి? కనుక నిశ్చలమై ఉంటున్నది. అదియే తన పరమానందం!

వృక్షాదని = బదనిక - అంశ(ప్రాయమై వృక్షంపై వ్యాపించునట్లు - పర(బహ్మం యొక్క ఆనంత్యస్థితిలో విశ్వం ఒక అంశ (ప్రాయంగా మా(త్రమే వ్యాపించినది. ఆ వ్యాప్తినే అనంతమని అన్నారు. వస్త్రం మీద ఒక బొట్టు తేనెను విడిచిన, చూచుటకు రెండూ అంటుకొని యున్నట్లే తోచును. కాని తేనెలో తమశ్శీల జలం లేనందున వస్త్రం చెమ్మగిల్లదు. తేనె అంటదు. అలాగే పర(బహ్మం తామసాది శీలం లేని పరమ జ్ఞానతత్త్వమై విశ్వాన్ని అంటకయే భరిస్తున్నది. అదియే పరమజ్ఞానం యొక్క పరమ సామర్థ్యం! సాశ్చర్యం!!

ఇలా పర(బహ్మం పరమానంద తత్త్వమయి యున్నది. పరమాత్మ పరమ జ్ఞానతత్త్వమయి యున్నది. విశ్వాత్మ పరమ విజ్ఞాన తత్త్వమయి యున్నది. తన ఆవరణంలో తన విజ్ఞానంతో ఓంకార విశ్వబీజం విశ్వాకారమై వ్యాపించుటచేత విశ్వాత్మ ఐనది. ఓంకార అక్షర విష్ణుపరమాత్మ విజ్ఞానాన్ని తన వ్యాపక శీలంతో ఉపయోగ పఱచుకొని విశ్వమును వ్యాప్తివొనర్చెను!

విజ్ఞానం - వి= వ్యాపిక + జ్ఞానం = వివేకం. వ్యాపక వివేకం - విజ్ఞానం! జ్ఞానం వ్యాపకం కానట్టిది. అనాదిగా ఆనంత్యమై యున్నట్టిది. సాకల్య విజ్ఞానం అజ్ఞాన రూపం. అయినను విజ్ఞానం తెలిసిననే జ్ఞానం అవగత మవుతుంది.

జ్ఞానం - మా(త్రమే సంపూర్ణం కాబడదు. విజ్ఞాన సహిత జ్ఞానమే సంపూర్ణం కాబడును. విజ్ఞానం బోధనాత్మకం. జ్ఞానం బోధనాత్మకం కాబడదు. జ్ఞాన + విజ్ఞాన యుక్తం సంపూర్ణ జ్ఞాన పరమాత్మం! వ్యవహారణలో (త్రితత్త్వాలను పరమాత్మ అనియే వాకొనుచున్నాము. కాగా - పరమాత్మ అవతరించుటలేదు. విష్ణు పరమాత్మయే అవతరించు చుండునది. తద్ - పరమాత్మ - ఏ అవతారంలోను, ఏ మాతృ గర్భజాత కాలేదు! కాబోదు!! తల్లితం(డుల మరులు తీర్చుటకై గర్భస్థ పిండంగా + శిశువుగా + వర్ధమాన మగుచున్న పు(త్రుడుగా తోపింపచేయును. శ్రీ దత్తాత్రేయులు అ(త్రి అనసూయా దంపతులకు శిశువై లభించెను. గర్భజాతకాక! సాకల్య విశ్వం మానవాళి సహితమై మాయా రూపం కదా! మా + ఓంకార శబ్దం + యా = వ్యాప్తి. శబ్ద వ్యాప్తించేలాగు ఆకృతు లెత్తును! అదే మాయా! అబద్ధం!

కనుకే ఆకృతులన్నీ కల్పంలో ఓంకార శబ్ద ఆకాశంలో దాగిపోవుటకు కారణం!

ఓంకారం - మాయ కాబడదు. వ్యాపించిన నవ విధ శాక్తిక ఆకాశాలు + తద్గత ప్రకృతియే మాయ! నవ విధ ఆకాశాలే ప్రనవమగును! ఓంకారం ప్రనవం కాబడదు!! ఓంకార ఆదిశక్తి అనగా ప్రధాన ఆకాశం శాశ్వతం. ఆదిశక్తి పరమాత్మవలె అనాదిగా ఉన్నట్టిది. పరమాత్మ సహితమై ఉండి నట్టిది. కనుక అజయైనది.

ధ్యానంలో - ధ్యాతనుండి అనాహత శబ్దం వెలువడవలె పరమ నిశ్చల పరబ్రహ్మం యొక్క యోగారూఢ స్థితిలో వెలికరుదెంచినట్టిది. ఓంకార శబ్దం! ఈ శాబ్దిక శక్తియే విశ్వ మాతృమూర్తియైన పరాశక్తి అన్నట్లు - సాకల్య విశ్వాకార బీజాత్మకమైనట్టిది. పరాత్మ విశ్వసవిత్రుడని, తండ్రి అని + పరాశక్తి విశ్వ సవిత్రి అని, తల్లి అని - పరమ మాన్యమైనట్టి యశోనామం. విశ్వాకార బీజాత్మక మనగా - తన శబ్ద + శక్తిచేతనే విశ్వ సాకల్య రూపాలను + విశ్వ వ్యవస్థను = ఏర్పాటును - సృష్టి ఒనర్చినట్టిది! శిష్టమొనర్చినట్టిది = కావించినట్టిది!! శబ్దం లేకున్న విహాయసం లేదు. వివిధ లోకాల విశ్వమూ లేదు. కనుక ప్రధాన పరాశక్తి పరమ శాశ్వత మైనట్టిది!

సారూప విశ్వోద్భవానికై శబ్దశక్తి నుండి అత్యంత సూక్ష్మ రూప పరమాణువు ఆవిర్భవించినది. శాబ్దిక ప్రతిగా! ఉలూక ఋషి కుమారుడు కణాదఋషి వైశేషికం పేరున అణుశక్తిని గూర్చి విశేషంగా చెప్పాడు. పదార్థాలే విశ్వ ఆది మూలంగా చెబుతూ పరమాత్మ విషయంలో నాస్తికు డయ్యాడు. ఇది గత కర్మరీతి గ్రహగతిలో సృష్టి కాబడిన అతని శీలం!!

ఇతడు తద్ వైశేషిక తర్కశాస్త్రంలో పదార్థాలు అనగా ద్రవ్యాలు - పంచ భూతాలు + కాలం - వెరశి ఆఱుగా వివరించాడు. పరిగ్రహణం = ఇతరుల నుండి స్వీకరించుట - ఋణానుబంధం కాగలదని - ఉంఛ వృత్తితో అనగా కంకులు ఏరుకొనెడి జీవనంతో తపస్సొనర్చు చుండెడివాడు.

ఉపనిషత్కారులు పదార్థాల దగ్గర ఉపవిష్టులు కాక పదార్థాల కావల ఏమున్నదని అతిదీర్ఘ శోధనతో చింతన చేశారు. ఏమున్నది? శూన్యం! శూన్యంలో పదార్థాలుద్భవించవు. ఉత్పత్తి చేయుటకు జ్ఞానం కావాలి. జ్ఞానం శూన్య రూపమైన

తెలివి. అదే శూన్యావరణం - అని గ్రహించారు. అది మన జ్ఞానంకన్నా మహోన్నతమైన జ్ఞానమయి వుండాలి. కేవల గారడి వాడు ఏ పదార్థమూ తన కథలేకయే - పదార్థరూపవస్తువును తన జాలశక్తితో దర్శింపచేయునపుడు - మహోన్నతజ్ఞానానికి గత విశ్వాన్ని తన జ్ఞాన సామర్థ్యంతో ప్రదర్శింపచేయడం మహీయస మహిమయే అయి వున్నా - తనకు మాత్రం మహిష్ఠ విషయమేమీ కాదని భావించారు. మన మెటిగిన పరమాత్మ విజ్ఞానం ఉపనిషత్కారుల పరమ ప్రదానం! ఇలా పరమాత్మ చింతనకై భావించారు. కాని సత్యమేమనగా - పరాత్మ + పరాశక్తి ఆది కాలంగా యుక్తమై యుండినట్టివే!!

[1]ప్రతి పరమాణువు శబ్ద శక్తి జాత, శబ్దం పరమజ్ఞానావరణ ఆశ్రితయై నందున జ్ఞానంచే నిండియున్నది. అలాగే పరమాణువు సైతం! విశ్వసాకల్యం మానవాది జీవాళి సహితమై పరమాణు నిర్మాణ స్వరూపం. ఇలా జ్ఞానావరణంలో + జ్ఞాన పూరితలై వరలుటచే ఎందులోనైనను + ఎందైనను + ఎవరిలోనైనను ఏది జరిగినా, అలాగే కాలం సైతం జ్ఞాన సహితమై వరలుటచే - భవిష్యత్తులో జరుగనున్నది సైతం తెలియబడుటచే పరమాత్మ = పరమ జ్ఞానం - సర్వజ్ఞ అయి యున్నది! కనుక సర్వజ్ఞ పరమాత్మకు విశ్వమంతా ఒకే దృష్టి! అజ్ఞానానికే అనేక దృష్టులు. జ్ఞానం సూక్ష్మాతి సూక్ష్మ రూపశక్తి కన్నా అత్యంతాతి అత్యంత సూక్ష్మమైనట్టిది! అణువు అర్థం - శబ్దం. శబ్దాతీత పరమశివుడు. ఋగ్వేదం - పురుష సూక్తం - అణోరణీయాన్ - మహతో మహీయాన్ - అణువుకన్న సూక్ష్మ తరుడు. బృహత్తు కన్నను బృహత్తరుడు, పరమాత్మ అని ప్రవచనం.

విశ్వం ఇలా పరమ సవిత్రియొక్క భౌతిక రూపం! అంతర్గతంగా పరమ సవితయొక్క ఆత్మ స్వరూపం! కనుక విశ్వం + విశ్వగత సకల స్వరూపాలు పరమాణు వాదిగ ద్వైవిధ్య ఆకృతులు!!

---

1. ప్రప్రథమంగా పరమాణుశక్తిని దర్శించిన ఐన్‌స్టీన్ వైజ్ఞానికుడు - శక్తి ద్రవ్యంగా ఎలా పరిణమిస్తున్నదో, విజ్ఞానానికి అందడం లేదని - కడకు అంతటి వైజ్ఞానికుడు ఆస్తికుడయ్యాడు. కాని జైనమత ప్రవక్తమానుడు నాస్తికుడై దేవుని నిరాకరించాడు. పరమాణువులే విశ్వకర్తలని (కణాదునివలె) బోధించాడు.

అలాగే జీవిసైతం దేవగతంగా, జీవగతంగా, మనోగతంగా, ఇలా త్రిధాభౌతికమైన పరమ సవిత్రి స్వరూపుడు. అంతర్గతమై పరమ సవితృ ఆత్మస్వరూపుడు. ద్విధా కనగ జీవుడు, విశ్వసవిత్రీ సవితృల అనగా విశ్వం యొక్క తల్లిదండ్రుల అద్వైత స్వరూపుడు, ఇంతటి మాన్యమైన స్వరూపియై మానవుడు ఎంత పావనమైన శీలుడై లౌకికంగా కాని, ఆధ్యాత్మకంగా కాని ప్రవర్తిల్లాలి! ఈ సహజమైన రీతిలో పరస్పరం ఎంత ప్రేమానుబంధంతో మెలగాలి? చూచారా! మనమందఱం ఎంత సన్నిహితులమై యున్నామో! ఈ సన్నిహితత్వం - సామీప్యం - గ్రహణకు రాని సానుబంధం. ఈ విశ్వానుబంధం సానురాగం లేనిదై సాగుతున్నది! ప్రతి మానవుని విశ్వమాతా పితృల స్వరూపి అయినందున కనీసం మనసున నమస్కరించడం, శత్రుత్వం లేమికి + ముక్తికి మార్గమగును!

ఓంకార శబ్దం సర్వవిశ్వమై ప్రపంచించినది. తద్ శబ్దం వట్టి విశ్వాకారమై కనిపించు చున్నది. ఇట్టి నిర్మాణస్థితిని అనుమితి చేయగలమా? అనగా - ఊహించగలమా? శబ్దమేమిటి విశ్వాకృతి నెత్తుటేమిటి? ఎంత విచిత్రం! ఆశ్చర్యం! ఎంతటి సమర్థత! అదే విష్ణుపరమాత్మ ప్రజ్ఞ. ప్రజ్ఞార్థం అంతవంతం లేని చైతన్యం. సామర్థ్యం. సమర్థత చేతనే శబ్దాన్ని శాసించి విశ్వరూపంగా మార్పిడి చేయించెను. కనుకే ప్రాజ్ఞులు శబ్దశాసకుడని కీర్తించారు. కాగా విచిత్రార్థం ఆకాశం. ఆకాశాన్ని శబ్దగుణకంగా వ్యాపింప జేయుటే చిత్రము వి చిత్రము = విచిత్రము! ఆశ్చర్యము - ఆ! అనెడి చర్య! ఆ విజ్ఞానం ఎవరికి అవగతం కాగలదు? కనుకనే విజ్ఞులు విష్ణువును పరమాత్మ అని, అనగా ఆనంత్యాత్మ అని, పరమేశ్వరుడని ప్రకర్షించారు - మహోన్నతునిగా తలచారు. అలా కానిచో - కనిపించే విశ్వం వినిపించని శబ్దంగా, వినిపించిన (వినిపించే) శబ్దం కనిపించే విశ్వంగా, ఉండునా? ఇదే మాయా! వ్యాపించిన శబ్దమేమిటి యాథార్థ్యంగా అనుభూతి ఇయ్యడమేమిటి? సంగీత గానం శబ్దం. ఆ శబ్దతరంగాల మాధుర్యం అనుభవించుటలో మైమఱపు పొందుట, మేఘ మాల వర్షించుట, పాషాణశిల = కఠినమైన ఱాయి ద్రవించుట, ఈ సంభవాలు మాయా ప్రభావాలు. మనో అనుభూతిలో శబ్దజాలం సత్యమౌచున్నది. కాని అది భ్రాంతి! కాగా విశ్వాన్ని వ్యాపించినది పరమాత్మ అభివ్యక్తరూపి విష్ణుపరమాత్మ

పరమాత్మ కెట్టి కర్తృత్వం లేదు!

ఆదేయములైన గ్రహాల భ్రమరగతిలో, నిరాధార ఆకాశ అంతరంలో, పరమాత్మ ఆధారాన్ని మీరకుండుట మాయ యొక్క ప్రభావం. గొప్పతనం. కనుకే మనలో వీక్షావిభ్రమం. దృష్టి భ్రాంతి. పొరబాటు. కారణం? స్వాంతం! మనస్సు! స్వన = శబ్దం. శబ్దజాతం స్వాంతం! అట్టి స్వాంతం - వీక్షణంలో, రసనలో, శంసలో = పలుకులో, శ్రవణంలో, శ్వాసలో, స్పర్శలో, శక్తిలో కలిగించే విలాసం = ఖేలనం, విభ్రమమే! విస్మాపనయే = గారడియే!!

విశ్వం మాయచేత - అనగా శబ్దవ్యాప్తిచేత రూపొందినది - అనుటకు తుల్య తార్కాణం. అంకోల బీజములు - పిస్తాపప్పుగింజలు, చెట్టు క్రింద రాలుతవి. మేఘధ్వనికి అంకురించి చెట్టెత్తుకు పరుగెత్తుతవి. అంకోలమనగా నికోచకము. ఊడుగు చెట్టు. ఇది కొండచరియలో మొలచెడి ముండ్లచెట్టు.

ఖరాబ్దాంకురము అనగా మేఘధ్వనికి పొడమునది వైడూర్యమణి. వైదూర్యమణి అని సైతం పేరు. అనగా విదూర దేశంలో = చాలదూర ప్రదేశంలో - పుట్టునట్టిది. ఇది పిల్లికన్నువలె నుండును.

గురుముఖతః శిక్షణ పొందని విద్యార్జితత్వం నాది. భవుడు అనగా పరమాత్మ. విష్ణుపరమాత్మ హేతువుచే విశ్వం రూపొందుట వలన ఇట్టి ప్రసిద్ధ నామం. ఇట్టి భవ్యాత్మ = మంగళాత్మ - నన్ను భాషింప చేయుటచే ఇలా ప్రస్తావించు చున్నానని వినయంతో విన్నవించు చున్నాను! ఇంకా ఎంతో సాధన ప్రాయుడనై ఉన్నాను. వివరించినట్లు - అందటి వాక్కునను శబ్దబ్రహ్మ అనగా శబ్దకారకుడును + సత్యస్వరూపుడును అయినట్టి శ్రీవిష్ణుపరమాత్మయే భాసించు చున్నాడు!

ఛాందోగ్యోపనిషత్, తత్త్వ మసిసూత్రం, అనగా అదియే నీవయ్యున్నావు! అనగా పరబ్రహ్మయే! అని - వివరిస్తుంది. జీవుడు ప్రాణం వీడగా - వాక్కు మనస్సున, మనస్సు ప్రాణమున, ప్రాణము తేజస్సు ఆత్మలో లీనమగుచున్నవి. ఇలా జీవాత్మయే పరమాత్మ! అనెడి సత్యాన్ని సౌలభ్యంగా వివరిస్తుంది!

కఠోపనిషత్ ప్రథమాధ్యాయం - ఆత్మ వేదాది శాస్త్రముల అధ్యయనం వలన పొందబడదు! ఎవరు ఆత్మనే ఆధ్యానించు చుందురో వారే ఆత్మతో ఆత్మగా ఐక్యమొందు చున్నారు! కఠ అను ఋషిచే బోధింపబడినట్టిది. కఠ కర్థము కంఠమూ నగును.

గీత 11 వ.అధ్యా.54+58వ. శ్లో. శ్రీకృష్ణ భగవాన్ బోధనం. నేను వేదాధ్యయనం చేత దర్శింపబడను. శరీరాన్ని కృశింప చేయు బాధాకరములైన వ్రతములచేత దర్శింపబడను. యజ్ఞము లొనర్చుటచేత దర్శింప బడను. అనన్యభక్తి చేత మాత్రమే సందర్శించుటకు + సంలీన మొందుటకు శక్యుడనయి యున్నాను! - భక్తియోగం - ధ్యానయోగం -జ్ఞానయోగము లుండగా ఇట్టి స్వీయ హింసాత్మక వ్రతాలు అజ్ఞానమార్గాలు! శరీరం ఆద్యం ఖలు ధర్మసాధనం = శరీరం ధర్మసాధనకు అతిముఖ్య ఆధారం.

పరబ్రహ్మ తత్త్వ దర్శనానికై శ్రీ జనకరాజు మన ప్రభువుల వలె ఆహ్వానించగ ఎందరో ప్రాజ్ఞులు నిరూపణం చేయలేక పోయారు. శ్రీయాజ్ఞ వల్క్యర్షి అనేక విశదీకరణలతో నిదర్శిస్తూ - ఓ జనకరాజా- పరబ్రహ్మం దేనిచేతను ప్రమాణించి నిదర్శించుటకు అలవి కాని నిగూఢ తత్త్వం! అందుకే దానిని భూమ, అని వాకొన్నారు! ఇలా ఎంతెంత వివరించినను పరమాణువంతైనా నిదర్శించినట్టు కానబడదు! ఎంత విశదమై తెలియు చున్నామో అంతకన్నను అత్యున్నతస్థితిలో ఉన్నట్టిది! ఏ వివరణయైనను - నేతి - నేతి - ఇది కాదు! ఇది కాదు! పరబ్రహ్మము!! అగృహ్యాపి - గ్రహింపశక్యము కానిదనియే ముగించు చున్నాను! అని - సమాప్తి చేసెను.

ప్రాకృతికి విశ్వమహా సాగర తీరాన్ని అతిక్రమించుటకు నామస్మరణం మహీయసప్లావము = నావ! నిగూఢత ఏమనగా- నామ మంత్రంలో, ఓం, పరమ మాతృమూర్తి స్మరణం. తదుపరియే పరమ పితృమూర్తి పరమాత్మ నామ స్మరణం. ఓం నారాయణాయ నమః ఓం శివాయ నమః ఇలా ఏ మంత్రాలలోనైన మున్ముందుగ తల్లినే స్మరిస్తూన్నాము. మనకెఱుక లేకయే! ఏక కాలంలో, సమైక్యంగా స్మరిస్తున్నాము. మనము పరమ జననీ జనకుల సంయోగజన్మలం.

అనగా -తనువు + ప్రాణము + మనస్సు - ఈత్రైవిధ్య ద్రవ్యముల వలన పరమ జననీ రూపులం. అంతర్గత ఆత్మవలన పరమ జనకుని స్వరూపులం. ప్రతి నామస్మరణంలో ఇలా మనలో నిండియున్నందుననే -తెలియకయే స్మరిస్తున్నాము. కనుక ఈ జ్ఞప్తితో మనం స్మరించవలసి ఉన్నది! మన స్వీయ ప్రకృతి + విశ్వప్రకృతి నిరోధాలను విశ్వ మాతృమూర్తి, ఓం, శక్తి వ్యాపించి త్రెంచి వేస్తుంది. తీరం దాటిస్తుంది. పిదప పరమాత్మధామమే కదా! అందులో ఐక్యమగుచున్నాము! వివరణ - ఏమనగా, సర్వేసర్వత్ర నిండియున్న పరమాత్మను మన శరీర ప్రమాణంలో మన జన్మ కప్పుకొన్నది. మనశ్శరీరాది కృతులు తెగి వీడిపోగా, మన ఆత్మ పరమాత్మయే అగుచున్నది! కిటికీ ముందు తెరవ్రేలుటచేత శ్రీసూర్యనారాయణుని కాంతి కిరణాలు మందగిల్లినవి. తెర తొలగించిన ప్రకాశించుచున్నది యథాతథంగా! ప్రాకృతికమగు తెరలు తెగిపోవుటే విముక్తి!

దేవుని రూపమైనా, అవతారమూర్తి ఆకారమైనా, అనగా - దైహిక స్వరూపం, పరమ మాతృమూర్తి, లోన పరమ పితృమూర్తి పరమాత్మం! కనుకే మంత్ర - నామములకు ప్రథమంలో ఓం సంయుక్తమైనది. అలాగే మాతృదేవి మూర్తీభవించిన వేళ, బాహ్యాకారం మాతృదేవి + అంతరాకారం పరమాత్మ. ఆమె సైతం ద్విధా అద్వైతమూర్తియే - కేవలశక్తి రూపిణియై యుండిననూ!!

ఓంకార మాతృమూర్తి క్రిందికి అవరోహించి ప్రకృతి విశ్వంగా వ్యాపించి, మనలను సృష్టించుకొన్నది. మనం ఆమె నామనాదం ఓంకారాన్ని ఊర్ధ్వగతిలో స్మరిస్తూ ఆరోహిస్తున్నాము - ప్రాకృతిక శక్తి వ్యాపకాలను త్రెంచి విముక్తి పొందుటకే! ఓం నాదరహస్యమిదే! కాగా ఓంకార గత సాకల్య శక్తులు + దైవములు మనలో వ్యాపించి యున్నవి. కనుక మనము ఓంకార ప్రతి రూపులము!!

మనం మృత్తికారూప భువిలోని వారం. భువి జీవశక్తి కలది. జీవశక్తిచే జనించు చున్నాము. జనించుట వలన స్మరించు చున్నాము. అనగా - మృత్తికా ద్రవ్యదేహశక్తి క్షీణించగా మృతి పొందుచున్నాము. మృత్తికచే మృతి కలుగుచున్నది. మర్త్యము - భువి. కనుక మర్త్యులం. మృ - ప్రాణము త్యజించువారం దేవతలు

దివిలోని వారు. కనుక దేవతలయ్యారు. దివి. వెలుగు కలది. వారు సైతం జ్యోతిస్స్వరూపులు. దివి అనగా గగనం. శూన్య ప్రదేశం. శూన్యమై కనిపించినా, వివిధ శక్తుల పరాశక్తి + పరమాత్మ ఆవరణంతో, దేవతలలో, మనలో వ్యాపిస్తున్నది. అందుచే వారు క్రాంతిల్లుచున్నారు. మనం క్రాలుచున్నాము. ఆ - వ్యాపకస్పృహ లేక! వారు దేహధారులు కారు. విడివిడిగా దివిలో క్రాంతిల్లు కాంతి స్వకరూపులు. అందుచే దివి వాసులయ్యారు. మనం కేవల దేహధారులమై ఒక గోళమైన భువిలో క్రాలుచున్నందున, భువి - దివిలో క్రాంతిల్లినా - భువి వాసులమయ్యాము. శూన్యంలా కనిపించే దివి వ్యాప్తి మన అందఱి ఎదుట - చుట్టూ - వస్త్రాలకు దేహానికి మధ్య - వ్రేళ్ళకు వ్రేళ్లకు నడుమ - ప్రతివస్తువుకు వస్తువుకూ గల వ్యవధి, సందు - శూన్యమై తోచే, దివితలమే! మాయా ప్రభావం వలన మనస్సుకు తోపడుటలేదు. కాని దేహధారులమై మాటి మాటికి మరణించుట జనించుట వలన విముక్తి పొందగల అవకాశం మనకే కలదు. వారు జరామరణములు లేని వారైనందున ఒకే పరి కల్పాంతంలో వెల పోవుచున్నారు. నూత్న కల్పంలో అలరారుచున్నారు. వారు విముక్తి పొందదలచిన భువిపై జనించి పరమాత్మ ధ్యాతలు కావాలి! జ్ఞాపకార్థం పునః నివేదించుచున్నాను. మనము పరమాత్మ ఓంకార అభివ్యక్తి రూపులం!! ఇట్టి స్మృతి మనలో, అవిచ్ఛిన్నమై సాగాలి.

పరమాత్మతత్త్వం పూర్తిగా అబద్ధతత్త్వం. అనగా - అసత్యమైనదని కాదు. దేనికీ కట్టుబడనట్టిది. ఆది - మధ్య - అంతములనెడి బద్ధం = మేరలేనిది. అత్యంత సత్యమైనట్టిది. స్వతంత్రమైనట్టిది. స్వైరికాదు. ధర్మి. స్వ అధీనంలోనిది. స్వవశం కలది. అట్టి మహోత్తిష్ఠతత్త్వం భక్తి ఉన్నతికి మాత్రమే బద్ధమగునట్టిది. పరాశక్తి శక్తులకు ఆదిశక్తి. అంతటి ఆమె సబద్ధం. భక్తి ఉత్తమమైన మతికి మాత్రమే బద్ధం కాగలది. సబద్ధం అనగా అనంత వ్యాప్తిలో అంతవంతమైనట్టిది. దేవునిచే, నియమింప బడినట్టిది. దేవుని అధీనమైనట్టిది. ఇలా సబద్ధ. అనగా కట్టుబడినట్టిది. పరాశక్తి అనగా - పర, వెనుకటిది. దేవునికి వెనుక యైనట్టిది. దైవధామమునకు తదుపరి ఉన్నట్టిది. అదియే ఆమె వ్యాపక ప్రధానాకాశం. వింత ఏమనగా, ఆమె ప్రధానాంబయై ప్రధానాంబరమై పిదప ప్రకృతియై వ్యాపించి పరమాత్మకు

తెరవేసినది. పరమాత్మ తెరకు వెనుకటి వాడయ్యెను. ఇందువలన, పర, మీదిది, పరమాత్మకు ముందున్నదిగా పరిణమించినది. కాబట్టి సైతం, ఓం అని దైవనామమునకు, సాకల్యమంత్రాలకు ప్రథమంలో స్మరించుచున్నాము!

ప్రస్తావించిన భ్రాంతులకు గుఱికాక సమ్యక్ జ్ఞానంతో సమ్యక్ దృష్టితో దైవరాగులమై లేక యోగులమై దురంతమైన ప్రాకృతిక అనంతసాగర కల్లోలాలనుండి విముక్తులవడం బౌద్ధికులమైన మన ధర్మం! ధ్యేయం!! పాపం! అమాయ మైన మహిషమునకు మాలిన్యమైన పంకం ఎంతటి హాయియో - అజ్ఞాన మనిషియైన నాకు కాలుష్య ప్రపంచకం అంతటి హ్లాదకరం!!

పరాయణులైన = మోక్ష ప్రదాతలైన - మాతృమూర్తి జ్ఞానాంబకు + పితృమూర్తి జ్ఞానాత్మకు, నా ప్రపన్నాత్మక అభివందనలు! ద్వైవిధ్య అద్వైత బంధువులైన శ్రీరాజవర్యులకు శ్రీసెల్వనంబివరేణ్యులకు, సదస్యులైన సాకల్య వరిష్ఠులకు నా అనురాగాత్మక అంజలులు! ఆసీనులయ్యారు. సంతోషోన్నతితో సదస్యులు కరతాళధ్వనులు చేశారు.

రాజు - లేచి ఆస్థానగురువులు ప్రస్తావించగలరని కోరుచున్నాను! అని పలికి ఆసీనుడయ్యెను.

శ్రీనంబి - లేచి, అనురాగ హృదయులు, శ్రీవిష్ణుదేవుల అభినామ ధ్యేయులైన శ్రీరాజవరేణ్యులకు - శ్రీవిష్ణు భగవాన్ కౌగిలి పొందిన శ్రీ ఆళ్వార్ మాన్యులకు - సాకల్యసభిక భక్తసౌజన్యులకు - నా పూర్ణానురాగ ప్రణామాలు! శ్రీ ఆళ్వారుగారు భగవదనురతిలో, భగవదవగతిలో, ఎంతటి వారో వారి ప్రస్తావం, ప్రతిఫలిస్తున్నది! తేనె ఎంత తియ్యన! అనుట ఎట్టిదో - మనం వారిని మాన్యంగా మాటలాడుట అట్టిది! హేమభాండం విషయం సందర్భించుకొని పరతత్త్వాన్ని అతి సౌలభ్యంగా అవగాహించుకొనునట్లు సంక్షిప్తంగా వ్యక్తీకరించారు. ఈ సమయాన్ని సావకాశంగా చేసికొని సవివరంగా ప్రసంగించారు. పరాశక్తిని + పరాత్మను నగ్నదర్శనం చేయించారు. ప్రాపంచిక ప్రజ లందరూ రెండు రూపులా అద్వైతానుబంధంలో, భ్రాతలం అని - ఎనయించుట ఎంత సత్యం! ఎంత

సూనృతం!! జగజ్జనులందరినీ మూటలో ముడివేసేశారు.

లోకధర్మం ప్రథమంలో తల్లి, పిదప తండ్రి, ఇరువురిని ప్రేమతోనే సేవిస్తున్నాం. అధ్యాత్మక ధర్మంలో సైతం, ఓం అని విశ్వజననిని స్మరిస్తూ పిదప విశ్వజనకుని స్మరిస్తూన్నామనెడి పరమ సత్యాన్ని మూసిపోయిన మనస్సును తెఱచి దర్శింపచేశారు. శేముషీజీవులం. సప్తజన్మల క్రమంలో భ్రమించడం శీలవంచనం. సప్తజన్మలందే త్వరగా శ్రీమన్నారాయణుని చేరిపోవు చురుకుదనం కలవారమైన మన ధర్మమని ఎంత వ్యక్తీకరించి బోధించారు! అంతేకాక లౌకిక పథంలోకాని, అధ్యాత్మ పద్ధతిలో కాని, ధర్మ పథికులమై, దైవభక్తి పథికులమై సాగాలని ఎంత చక్కని ఉపాయం సూచించారు!

అతి నూత్నమైన మరో సత్యం నగ్నం చేసి తెలిపారు. ఓంకారానికి మనము (పిడీ) భూతరూపులమని స్పష్టం చేశారు! పరమాత్మకు + ఓంకారానికి అభివ్యక్తుల మన్న స్మృతిని మేల్కొలిపారు!

మాయ అంటె విష్ణుదేవుని యోగమాయ అని, విశ్వసృష్టికి విష్ణుదేవుని శక్తియని, విష్ణుదేవునితో అవినాభావము గల శక్తియని భావించే వాళ్లం. మాయా శాబ్దిక వ్యాప్తి అని, ప్రపంచమంతా శాబ్దిక సృష్టి అని, జగత్తంతా దానిలో పరిమితమయి యున్నదని, తేలికగా వివరిస్తూ - శబ్ద వ్యాప్తిలోని రూపమైన సంగీతగాన మాధుర్యానికి ఉఱ్ఱూతలూగే లోకాన్ని తార్కాణించారు. ఎంతనైజాన్ని దర్శింప చేశారు! మనం ధార్మిక పథగాములంకావడం మన సహజ ధర్మం! ప్రసంగించుట వాచోయుక్తి. ప్రసంగించినట్లు ప్రవర్తించుటే స్థితప్రజ్ఞ. స్థిత ప్రజ్ఞ శ్రీఆళ్వారై రూపెత్తినది! వారన్నట్టు మనస్సుతో స్నేహించక బౌద్ధికతతో మైత్రి పొందుట మనవిధి! సౌధర్మ్య శ్రీ ప్రభువులకు - సౌవ్రత్యశ్రీ ఆళ్వారులకు - సౌశీల్య సదస్యులకు వినయ పూర్వక ప్రణామాలు! సదస్యుల హస్త తాళములతో ఆసీనుడయ్యెను!

ఒక పరిజనుడు త్రాగేనీరు నింపిన వెండి లోటాలు వెండి పళ్లెంతో రాగా, రాజు అందరికియ్యమనెను. అతడు అందరికి సమర్పించెను. మఱొక పరిజనుడు తఱిగిన పండ్లముక్కలు, పాలు, నాటు చక్కెర, మిశ్రమం - కొనివచ్చెను. రాజు

తీసి శ్రీఆళ్వారుకు, శ్రీనంబికి సమర్పించి తానొకటి పుచ్చుకొని అందరికీ సమర్పించవుడని చెప్పెను. ఇరువురు, అధికార వర్గమున కొకరు, సదస్య వర్గమున కొకరు పరిచరించారు. షాడబం, లవణం కొద్దిగా కలిపిన పండ్ల రసం తీసికొని రాగా - రాజు మునుపటి వలె, శ్రీఆళ్వారుకు, శ్రీ నంబికి, సమర్పించి తానొకటి స్వీకరించెను. ఇరువురు పరిజనులు సభలో ఇరువైపుల వారికి అర్పించారు.

రాజు -లేచి రేపు ఉదయం ప్రథమ యామం మధ్యలో మన అందరిద్వారా శ్రీ ఆళ్వార్ స్వాములకు, బ్రహ్మజ్ఞ, పథకం ప్రదానం, తదనంతరం వారికి అంబారి సవారి జరుగును. తామెల్లరు విచ్చేయగలరని సాదరంగ సుస్వాగతిస్తున్నాను. అందరికి నా ప్రేమ పూర్వక వందనాలు.

ఎడమవైపు ఆసీనులైయున్న వేదజ్ఞులాదివర్గం లేచి రాజకు నమస్కరించి వెళ్లిపోయారు.

అధికార వర్గం లేచి రాజును సమీపించారు.

రాజు - ప్రధాన అమాత్యునితో, రేపు అంబారి సవారికి అన్ని ఏర్పాట్లు చేయించండి. శ్రీనంబితో మీరు రేపు నిర్వహించవలసి యున్నది. అందరూ ముందుగా రాగలరు. అని - చెప్పగా, అందరూ నమస్కరించి వెళ్ళగా -

శ్రీ నంబి - శ్రీ ఆళ్వార్‌తో , చాలరాత్రైనది విశ్రమించగలరు. అని నమస్కరించి - సెలవు! అని - బయలుదేరెను.

రాజు - శ్రీఆళ్వారును సౌధంలోని సకల వసతులు గల చక్కని గదికి కొనిపోయెను. స్వాములు ఈ గదిలో శయనించగలరు. అని - నమస్కరించి,సెలవు! అని - అంతఃపురమునకు వెడలెను.

పరిజనుడు - శ్రీ ఆళ్వార్ బట్టల సంచి, శేషమైన పండ్ల బుట్ట, నీళ్ల వెండిపాత్ర, రాజు పంపిన చిన్న పండ్లబుట్ట స్వర్ణకుంభం గదిలో ఉంచెను. గదిలో ఎక్కడెక్కడ స్నానాది కాల్య కృత్యాల వసతు లున్నవో అవన్నీ చూపెట్టెను. పిదప - నేనీ ద్వారంవద్దనే వెలుపల ఉంటాను. స్వాములు అవసరమైనప్పుడు పిలువగలరు.

అని - గదివిడిచెను.

శ్రీ ఆళ్వార్ - పిలిచి పల్లకి బోయలకు ... ...

అతడు - వసతి, భోజనం, అన్నీ ఏర్పాటైనది! అని -చెప్పి వెలికి చనెను.

అంతః పురపరిజన మహిళ - వెండి పళ్లెంలో పాలు, వేచిన ఉద్దుల పిండి, నేయి, నాటు చక్కెర కలిపి చేసిన చిఱు చిఱు ఉండలు గల వెండిగిన్నె + పాల లోటాతో ప్రవేశించి శ్రీ ఆళ్వారుకు పరిచరించి వెడలెను.

శ్రీఆళ్వార్ - చాలసేపు దేవుని ప్రార్థించి శయనించెను. ప్రభాతంలో లేచి శయ్యపై - నిత్య విధి యట్లు దైవప్రార్థన చేసికొని, స్నానాది కాలకృత్యాలు ముగించి పునః దైవప్రార్థన చేసికొనెను. సూర్యోదయ మయ్యెను.

పరిజనుడు పాలు వెండిలోటా నిండుగా తెచ్చి సమర్పించెను.

శ్రీఆళ్వార్ - పుచ్చుకొని - దైవస్మరణలో, నిమగ్నుమయ్యెను.

రాజు - అరుదెంచి స్వాములకు నా వినయ పూర్వక నమస్కృతులు! అని - పాదములు స్పృశించి నమస్కరించెను. సభా భవనమునకు వెళ్ళగలమా? అని - పలికెను.

శ్రీ ఆళ్వార్ - వెళ్ళవచ్చు ప్రభు!

రాజు - శ్రీ ఆళ్వారుతో సభా వేదికను ప్రవేశించెను. శ్రీనంబి తన ఆసీనం నుండి లేవగా, సభామందిరంలోని ఇరువైపుల వారు లేచి నమస్కరించారు. రాజు ప్రతి వందనము లర్పించెను. శ్రీనంబితో, శ్రీఆళ్వారుతో, ఆసీనులు కండి అని - వారు ఆసీనులైన పిదప తాను సింహాసనమందాసీను డయ్యెను.

పరిజను లిద్దరు ఒకరు పూలమాల, బంగారు గొలుసు + పథకం, గంధం గిన్నె పన్నీరు చెంబు గల బంగారు పళ్ళెంతో ప్రవేశించెను. వేఱొక పరిజనుడు, బంగారు పళ్లెంలో జరీ పట్టు వస్త్రములతో ప్రవేశించెను.

రాజు - శ్రీనంబితో, ప్రదాన కార్యక్రమం ప్రారంభించగలరు! (ప్రదానం

= పారితోషికం)

శ్రీనంబి -లేచి, మన అందఱి సత్కారంగా, బ్రహ్మజ్ఞ, బిరుదు ప్రదాన కార్యం ఆరంభించగలము! అని - సదస్యులకు నమస్కరించెను.

రాజు - ఇది మా సన్మానం కాదు. సదస్యుల కార్యం. పండిత వర్గంలో లిద్దిరు రాగలరు. అని - ఆహ్వానించెను.

వారిలో వారు ఇద్దరిని ఎన్నుకొన్నారు. ఆ ఇద్దఱు వేదికపైకి విచ్చేశారు. రాజు - గంధం అలది, పన్నీరు ప్రోక్షించగలరు. అని - వివరించెను. వారు ఒకరి పిదప ఒకరు అలదుచుండగా -

శ్రీ ఆళ్వార్ - తనను శ్రీ విష్ణుదేవుని మూర్తిగా భావించి - ఆస్వామికి జరుగుచున్నట్లు తలంచుచూ, కన్నులు మూసికొని స్మరిస్తూ వక్షముపై రెండు హస్తము లుంచుకొనెను.

వారు - హస్తములకు, పాదములకు అలది, పన్నీరు చల్లి పాదములకు నమస్కరించి వెళ్ళి ఆసీనులయిరి.

రాజు - అమాత్యులు, సేనాధిపతి రాగలరు అని - ఆహ్వానించెను.

ఇరువురూ - విచ్చేసి అలాగే కావించి పాదములకు నమస్కరించి వెళ్ళి ఆసీనులయ్యారు.

రాజు - విద్యావేత్తలు రాగలరు అని ఆహ్వానించెను. విద్యావేత్తలొకరు -విచ్చేసి, అలది నమస్కరించి వెళ్ళెను.

రాజు - పురోహితులు రాగలరు అని - ఆహ్వానించెను.

పురోహితులొకరు - విచ్చేసి అలది పాదములకు నమస్కరించెను.

రాజు - పురోహితుని - ఇక్కడే ఆగండి! అని - పలికెను. పిదప - శ్రీనంబిని విచ్చేయండి! అని -స్వాగతించెను.

శ్రీనంబి - లేచివచ్చి అలది పాదములకు నమస్కరించెను.

రాజు - మీరే వారికి అలంకరించాలి! అనగా - అక్కడే ఆగెను. పిదప తాను అలది పాదములకు నమస్కరించెను. పిదప పురోహితుని పథకం, పట్టు పళ్లెం పుచ్చుకొని ఆశీర్వదించి - వారిచేతి కియ్యండి అనెను. శ్రీనంబితో పుష్పహారం, పథకం - అలంకరించగలరని చెప్పెను.

పురో - ఆశీర్వదించి శ్రీ ఆళ్వార్ గారికి సమర్పించెను.

శ్రీనంబి - పుష్పహారం అలంకరించి, పిదప పథకమును హవణించు చుండగా సదస్యులు - కరతాళ ధ్వనులొనర్చిరి. పరిజనుడు వ్రేలాడు కుచ్చును లాగెను. పైనుండి శ్రీ ఆళ్వార్‌పై పూలవాన కురిసినది.

రాజు - స్వాములు వస్త్రములు ధరించగలరనెను.

పరిజనుడు - శ్రీ ఆళ్వారును ప్రక్కన గదికి కొనిపోయెను. శ్రీఆళ్వార్ పట్టువస్త్రములు ధరించి విచ్చేసెను. పరిజనుడు విప్పిన వస్త్రములను, రాత్రి శయనించిన గదిలోగల బట్టల సంచిలో దాచి వేదికకు అరుదెంచెను. వెండి గిన్నెలలో జున్ను + తేనె, నింపి పెట్టిన వానిని ఇరువురు పరిజనులు పళ్లెములలో పెట్టి రాజు సన్నిధికి అరుదెంచిరి.

రాజు - శ్రీఆళ్వార్‌కు, శ్రీనంబికి, సమర్పించి తానొకటి పుచ్చుకొనెను. ఇరువురు సభలో ఇరువైపు వారికి పరిచరించారు. వేఱొకరు త్రాగెడి నీళ్లలోటాలను అందటికి అందజేసెను. అందఱూ ఆరగించిన పిదప - సౌధ పరిజనాధికారిని పిలిచి, అంబారిసవారి ఏర్పాట్లన్నీ సంసిద్ధమైనవా? అని - విచారించెను. అతడు - ప్రభువుల వారు విచ్చేయగలరనెను.

శ్రీ ఆళ్వార్ - లేచి శ్రీస్వామిని ప్రార్థిస్తూ పాశురం పాడెను.

వేత్రహస్తుడు ముందు నడువ - రాజు, శ్రీ ఆళ్వారుతో అతనిని అనుసరించెను. వెనుక అంగరక్షకు లిద్దరు - వారి వెనుక శ్రీనంబి, ప్రధాన మంత్రి - క్రమముగ అధికార వర్గం - చతురస్రమైగల సౌధమునకు మధ్యగల విశాల

బహిఃప్రదేశం చేరారు. సర్వాలంకృత భద్రగజముపైన బంగారు అంబారిలో శ్రీ ఆళ్వారును, అలాగే అలంకరింపబడి అంబారి లేని గజముపై శ్రీనంబిని రాజు దగ్గరుండి అధిరోహింపజేసెను. రాజు సకల శృంగారిత పంచకల్యాణి అశ్వమును అధిరోహించెను. ఈ అశ్వము [1]ఆస్కందితము. ధౌరితకము వంటి నడకలు కాక నర్తన వంటి నడక కలది. అంగరక్షకులు అశ్వారూఢులై ఇరువురు రాజాన కిరువైపులా కరవాలములతో అనుసరించారు. ఉత్సవము వివరించు క్రమం వలె బయలుదేరెను.

సర్వప్రథమమై అశ్వం మీద ఇరుచిఱు ఢక్కాల వాదకుడు. వెనుక మకరబ్బి + మకర తోరణం. పిదప అశ్వారూఢుడైన పాండ్య దేశపు పతాకధారి. అశ్వారూఢుడై కరవాలము దాల్చిన సేనాపతి - వెనుక అలాగే ఉపసేనాపతి, ఇరుగుజ్జములు లాగుచున్న ఆరడుగుల వెడల్పు × పన్నెండడుగుల పొడవున బల్లపఱుపుగ గల ఉన్నత శకటం చందువా కట్టబడి అందు జత జతలుగ డుంగల వాద్యములు. శ్రీఆళ్వార్ అంబారి ఏనుగు. శ్రీనంబి అధిరోహిత జగము. నర్తించుచు నడుచు పంచకల్యాణి అను భద్రాశ్వముపై రాజు. ఇరువైపులా అశ్వారూఢులై ఖడ్గ ధారులైన అంగరక్షకులు. అశ్వారూఢుడైన ప్రధాన సచివుడు. ఈ రీతి అధికార వర్గం అశ్వారూఢులై అనుసరించుచుండ - ఇరుగుజ్జములు లాగుచున్న మంగల మేళం శకటం లాంటి శకటం చందువా కట్టబడి అందు ఆస్థానవిద్యావేత్తలు ఆస్థాన పురోహితులు + సభకు విచ్చేసిన ప్రాజ్ఞవర్గం. వెనుక గున్న ఏనుగుపై ఇరుపెద్ద ఢక్కాలవాదకుడు. పిదప అశ్వారూఢులై ఖడ్గములు పట్టిన ఐదుగురు సైనిక మహాయోధులు. ఇలా బ్రహ్మోండోత్సవమై సాగుచుండెను.

శ్రీఆళ్వార్ - ఒకచోట మావటిని ఆగమనెను.

శ్రీమన్నారాయణుడు - గగన తలంలో తూర్పున ప్రశాంత కాంతులతో పద్మహాసుడై దర్శనమొసగెను.

శ్రీ ఆళ్వార్ - అత్యంతాభినమ్రతతో + పరమ ప్రగాఢానురాగంతో +

1. ఆస్కందితము = సమమైన గుజ్జపు నడక. ధౌరితకము = జోడన. రాపులుగు వలె కొంచెము వేగముగా నడుచు నడక. రాపులుగు = రాబందు. రామబంధు జటాయువు జాతి గ్రద్దల రాజు.

పాశురం పాడి ప్రార్థించి + అభివందన మర్పించి + చెంపలు వేసికొనెను. కారుతున్న కన్నీరు తుడుచుకొనెను.

శ్రీనంబి + రాజు + ప్రధాన అమాత్యుడు + సర్వులు - మహాధిక విస్మయంతో + మహీయస వినమ్రతతో + మహా మహిష్ఠ వికసిత హృదయంతో + ప్రార్థించి ప్రణుతు లర్పించారు. శ్రీ ఆల్వార్ మహామహిత భక్తిశీలం వలన భగవద్దర్శన మహాభాగ్యం లభించినదని మనసున కొనియాడారు.

శాస్త్రం - ఒకరి పావన సంపత్తి ఎంత ప్రబలమై యుండునో - అలాగే పాతక సంపత్తి ఎంత అభీలమై యుండునో - తత్ఫల ప్రాప్తి అంతగా అనేకానేకుల వఱకు వ్యాపించును!

ఉత్సవం - నలు వీథులూ ఊరేగి, నగరి మధ్యగల విశాల ప్రదేశం చేరినది.

రాజు - అశ్వం అవరోహించి - శ్రీఆళ్వారును + శ్రీనంబిని దగ్గరుండి అవరోహింపచేసెను.

అందఱూ అవరోహించారు.

ముఖ్యమైన అధికారి - ఆయా వాహనాలను ఆయా శాలలకు చేర్పించెను.

అందఱూ - శ్రీ ఆళ్వార్ చుట్టూ చేరి - మీ ప్రగాఢ భక్తిసంపత్తి వలన మాకు భగవద్దర్శన మహాభాగ్యం లభించినది. ఇట్టి ప్రాప్తం మా జన్మ జన్మాంతరాలకైనా లభించునా? అని - చాగిలపడి మ్రొక్కారు.

శ్రీ ఆళ్వారు - వెంటనే చాగిలపడి మ్రొక్కెను.

రాజు - స్వర్ణకుంభం మీ సన్నిధికి వంగి నందుకే మాకు దైవాన్ని పరోక్షంగా .. ... చూపినారు.

శ్రీనంబి దర్శింప చేశారు!

రాజు - ప్రస్తుతం ప్రత్యక్షంగానే దర్శింప చేశారు!

శ్రీనంబి - మీరు అంగీకరించకున్నా విన్నవిస్తున్నాను. పావనుడు = శ్రీవిష్ణు

పరమాత్మ సాక్షాత్కతరించడం మీరు పావనులైనారని = సిద్ధి పొందారని - నిదర్శిస్తున్నది!

శ్రీ ఆళ్వార్ - మీ ప్రశంసలకు ఏ ప్రత్యుత్తర మియ్యాలో తెలియక మూగపోతున్నది నా వాక్కు!

ప్రధాన సచివుడు - దైవసాక్షాత్కారం తమరి అసామాన్య భక్తికి సాక్ష్యం. మహనీయులు తమను చిన్న వారుగానే భావిస్తుంటారు!

రాజు - అనునిత్యం మా మనసున దైవంలా స్ఫురిస్తుంటారు.

శ్రీఆళ్వార్ - మీ ఆదరాభిమానాలు మఱపురానివి! - రాజుతో, నాకు సెలవియ్యగలరు.

రాజు - పరిజనునితో - వారి వస్తువులు పల్లకిలో అమర్చుమనెను. రాజు + శ్రీనంబి+ మంత్రి శ్రీ ఆళ్వారుతో సంభాషించు చుండిరి.

పరిజనుడు - వారి బట్టల సంచి + నీళ్ల పాత్ర + పెద్ద పండ్ల బుట్ట + స్వర్ణకుంభం+ పట్టు వస్త్రములు కొని వచ్చి పల్లకిలో అమర్చెను.

శ్రీఆళ్వార్ - సౌమ్యులైన ద్వైవిద్యానుబంధ సహోదరులకు నా సౌహార్దాంజలులు! నమస్కరించి - దేవుని స్మరించి పల్లకి నెక్కెను.

అందఱు - వందనాలతో వీడ్కొలిపారు.

బోయలు - పల్లకితో కదలారు.

శ్రీ ఆళ్వార్ - శ్రీస్వామిని స్మరిస్తూ సాగుచుండెను. మధ్యదూరంలో ఆగి పండ్లను దైవార్పణంగ బోయల కొసగెను. దేవుని కర్పించి తానూ స్వీకరించెను. జలం వారి కొసగి, తానూ స్వీకరించెను. మెల్లగ బయలుదేరి విల్లిపుత్తూరు చేరెను. ఆలయం వద్దకు వెళ్ళి బోయలమోత దైవార్పణం చేసి పల్లకి దిగెను. పండ్ల బుట్టను వారిని స్వీకరించమనెను. నీళ్ల పాత్ర + బట్టల సంచి గృహంలో అప్పగించుమనెను. స్వర్ణభాండం స్వీకరించెను.

బోయలు - పల్లకితో వెడలిరి.

శ్రీ ఆళ్వార్ - ఆలయ ప్రాకారంలోనికి వెళ్ళి పాదప్రక్షాళనం చేసికొని తిరుకాప్పువద్ద = గర్భాలయ ద్వారం వద్ద - శ్రీ స్వామికి అభివందన మర్పించి చెంపలు వేసికొనెను.

అర్చకవర్గం - సుస్వాగతం పలుకుచు నమస్కరించారు.

శ్రీ ఆళ్వార్ - ప్రత్యంజలి అర్పించి ప్రవేశించెను.

అర్చకులు - స్వాములు! వారు విజయంతో విచ్చేసి ఉంటారు!

శ్రీఆళ్వార్ - మనజన్మలు శ్రీస్వామి అధీనంలోనివి!

అర్చకులు - అంతేకదా స్వాములు!

శ్రీఆళ్వార్ - శ్రీస్వామి అపరాజితుడు! తన ఆధీనులను
అపరాజితులుగానే కద పాలించు!

అర్చకులు - సత్యం స్వాములు! సత్యం!!

శ్రీ ఆళ్వార్ - శ్రీస్వామి పాదపద్మముల కడకు వెళ్ళి స్వర్ణపాత్రను శయ్యా పీఠమునకు చివరలో అర్పించి - ఓ పరమ అనంతా! నీ ఉనికిలోని విశ్వ సర్వస్వము నీవే! నీవే పరమ పితా!! తత్ ప్రతియైన ఈ జీవిత సర్వస్వమందు అణువణువున + క్షణ క్షణమున నీవే! నీవే ఓ పరమ పితా!! నీకే అర్పితం!!! పాద అంగుష్ఠాలను కనుంగవకు హత్తుకొన్నట్లు భావించి - ఇలా మనసున స్మరించి అభివందన మర్పించి - తిరుముఖ మండలం సన్నిధికి విచ్చేసెను.

కంఠంలోని పథకహారాన్ని చేతబట్టి, ఓ విశ్వతోముఖా! = అనంతాతి అనంతమై ఆవరణ గొనియున్న ఓ పరబ్రహ్మప్రతిరూపా! నీవు ద్విధావిశ్వ సుందరుడవు! పాలవెలుగు లొలుకు ప్రజ్ఞాన తేజస్సు చేతను - శ్రీలు తొణుకు పద్మ జాసౌందర్య తేజస్సుచేతను - మనోహార పరబ్రహ్మం నీవు! బ్రహ్మజ్ఞ బిరుదం నీవు! నీ పరమ పాదారవింద ప్రపన్నుడను, ప్రకృతి ఆవరణ ప్రబద్ధుడను, నాకే

విధంగా తగును!

పద్మదళం వంటి నీ పద అంగుష్టాగ్రంతో నన్ను చాలన చేసిన చాలు! అలాగేకదా పాండ్య దేశ ప్రభువు కడకు పోవ ఆజ్ఞాపించితివి! సభలో నాలో ప్రభాసించి ప్రభాషించితివి! బ్రహ్మజ్ఞ బిరుదం ప్రదానం చేసితివి! ఇది నా కేవిధంగా తగును? సర్వసకల విధాలా నీకే తగినట్టిది! అని హారాన్ని శ్రీస్వామి కంఠమం దలంకరించెను!!

జగదభిరూపుడవు! జగదధినాథుడవు! వేడుకలు ఉత్సవములు - వివిధ వాహనములు ఊరేగింపులు నీకే ప్రయుక్తములైనవి. నీ పదప్రపన్నుడను! నాకెట్లు అంబారిసేవయుక్తమగును? దైహికంగా, నానఖ శిఖ పర్యంతం నిండియున్న పరమ మాతృమూర్తి రమాదేవితో - అంతర్గతంగా నా ఆపాదమస్తకం నింపారియున్న పితృమూర్తి శ్రీ రమాపత్తి ఐన నీవే ఊరేగినది! ఊరేగినది నీవే తండ్రి!!

భౌతిక లోకమైన వైకుంఠేశ్వరుడవై ఊరేగినా - అభౌతికమైన అలోకేశ్వరుడవు! పరతత్త్వమవు! పరమాత్మవు!! మానసికమైన ఉత్సంగత్వస్థితియే నీ తత్త్వం! అనగా మానసికమైన నా సర్వసంగ పరిత్యాగస్థితియే నీ ఆత్మం! పాశురంతో కాక, మనోభాషణంతో పరమోన్నతానురాగరసం అశ్రువులై స్రవించగా చేతులు శీర్షంపైకెత్తి చిదాకాశరూపా! ఈ ప్రపన్నుని పరమాభినమ్రతాభి వందనములు! అన్ని సాష్టాంగ దండాభివందన మర్పించి లేచి చెంపలు వేసికొనెను. స్రవించే అశ్రువులను తుడుచుకొనెను.

అర్చకులు శ్రీస్వామికి హారతిచ్చారు. శ్రీ ఆళ్వార్ తిరుపల్లాండు మంగళా శాసనం పాడారు. హారతి కళ్ళకు హత్తుకొన్నారు. తీర్థం పుచ్చుకొని, శేషతీర్థాన్ని శీర్షం పై అద్దుకొన్నారు - మనసును దేవుని కర్పిస్తూ!

అర్చకులు విచారించారు. శ్రీ ఆళ్వార్ సవిస్తరంగా వివరించారు. మాయా శక్తి మూసిన ఆత్మలం. నిగూఢ చోదకుడై అధోక్షజుడు ఎదలో ఉండగ మనదంటూ ఏమున్నది? కనుకే ఆస్వామికి అర్పించు కొన్నాను. అధోక్షజుడు = ఎవరిని ఎఱుగుటకు ఇంద్రియ రాజేంద్రం మనోనేత్రం అశక్తమై యున్నదో ఆసత్య

నారాయణుడు! పరమాత్మ!!

తిరుప్పణి పిళ్లైకి = గుడి కార్యాధికారికి + తిరుముడినంబి వర్గమునకు - స్వర్ణపాత్రలోని నిధిని తిరుకోవెలవ్యయమునకు, పాత్ర తిరుమజ్జనమునకు = అభిషేకమునకు - హేమ పథకం శ్రీస్వామి అలంకరణకు, పట్టు వస్త్రములు తిరుపుట్టమునకు = శ్రీస్వామి ధరించ గల పవిత్ర వస్త్రమునకు - ఉపయోగించ గలరు అని - అంజలి అర్పించి, సెలవు! కదలుచుండ - వారు ప్రతినమస్కారా లర్పించారు.

శ్రీ ఆళ్వార్ గర్భాలయం ప్రదక్షించి, తిరుకాప్పు ఎదుట చాగిలపడి మ్రొక్కి లేచి చెంపలు వేసికొని, గుడి నుండి గృహానికి వెళ్ళి - ప్రక్షాళనం కావించుకొని పూజ గదికి వెళ్ళెను. శ్రీస్వామికి చాగిలపడి మ్రొక్కి లేచి చెంపలు వేసికొనెను. శయ్యకు పోవుచుండ ధర్మపత్ని భోజనం చేసి పడుకొండనెను. శ్రీ స్వామికి నివేదించి ఆహరించారు. వెళ్ళి శయ్యపై కూర్చున్నారు. ఆమె విచారించెను. సాకల్యంగా వివరించారు. రోజువలె కొంతసేపు శ్రీస్వామిని స్మరించి చెంపలు వేసికొని శయనించారు. లోన శ్రీస్వామి స్మృతి మాత్రం అవిచ్ఛిన్నంగా ప్రవర్తిల్లుచుండును.

రోజువలె వేకువతో లేచి శయ్యపై శ్రీస్వామిని స్తుతించి, కాలకృత్యములు తీర్చుకొని తిరువారాధనం కావించి, పూలపుట్టికతో పామాలై పాడుతూ పుష్పవనం చేరారు. పుష్పచయం పూర్తియైనను ఉషోదయ రేఖలు సైతం కానరాలేదు. ఒక వేళ రాత్రి త్వరగా నిద్రించుటచేత ఉషోదయ కాలమని మేల్కొంటిమా? అని - తలంచుచు ప్రాగ్దిశగా వీక్షించుచుండెను.

ప్రశాంత కాంతిపుంజం అతినూతనంగా వెలుగు లీనినది. ఈ అపురూపమైన వెలుగు అరుణుని వెలుగు వెల్లివిరియుట కాదు. ప్రాతఃకాలమే కాలేదు అని యోచించుచుండ, ఆ - సురుచిర కాంతి తనపై ప్రసరించి స్వాగతిస్తున్నట్లు మనసును కదిపినది. ఆస్వాధీనముగా కాంతి క్రాలెడివైపు కదలెను. లక్ష్మీ తులసీ వనంలోనికి ఆ కాంతి ఆహ్వానిస్తూ కొంపోయినది.

తులసి మొక్కల మధ్య తాను లోడిన మెత్తటి మన్ను మీద అప్పుడే పూచిన పద్మంవలె మిలమిల లాడే పాలబుగ్గలతో ఒక స్త్రీ శిశువు చిఱునవ్వులు చిందుచూ - దివ్య తేజస్సు లొలుకుచు ఆవనమంతా తన వెలుగుతో అలరులు కురియుచు కాళ్లు చేతులు కదలిస్తూ ఆడుకొనుచు ప్రత్యక్షమైనది.

శ్రీ ఆళ్వార్ - పచ్చి కసుగందు ఆకస్మికంగా వనమందుండుట ఎంత చిత్రం! నవప్రసూత అతివినూత్నకాంతి విరియుట ఎంత విచిత్రం! అమాయిక శిశువు, లేనగవులు చిందుట విచిత్రాతివిచిత్రం! అవగాహన కాక వింతగా వీక్షిస్తున్నారు.

అంతరాత్మ - సాక్షాత్ శ్రీ రమాదేవి. సౌమంగల్య మూర్తియైన శ్రీలక్ష్మి మాతృక! మానుషీశిశువైనచో దివ్యతేజస్సు, దివ్యమూర్తి, దివ్యహాసం, పద్మకుసుమ కోమలత్వం రాజిల్లునా? సంతాన లక్ష్మి ఈ శిశువై మూర్తీభవించి సమర్పణ మైనది!

శ్రీఆళ్వార్ - అంతర్గతంగా సంతానం కావలెనని, తల్లి శ్రీదేవిని కాని - తండ్రి శ్రీ కాంతుని కాని కోరలేదు! శ్రీ అత్రి మహర్షి పరమాత్మను గూర్చి తపస్సొనర్చి త్రిమూర్తి అధిపతివైన నీవు పుత్రుడవై నన్ననుగ్రహించుము! అని -కోరుటచే పరమాత్మ అలాగే శిశువై లభించెను!

అంతరాత్మ - నీవు గత జన్మలలో స్త్రీ శిశువు నపేక్షతో నోము నోచి యుండవచ్చు. ఈ జన్మ ఆ మహామతల్లికకు పవిత్రవంతంగా ఉన్నందున కావచ్చు! అత్రి మహర్షివలె ఈ జన్మలో కోరకపోవచ్చు!

శ్రీ ఆళ్వార్ - శ్రీ జనకరాజు నాలాగే తపోవ్రతాదు లాచరించలేదు. యజ్ఞ వాటికకొఱకు సౌధప్రాంగణ బహిఃప్రదేశం దున్నగా శ్రీ సీతాదేవి లభించినది. శ్రీరామభద్రులకై అవతరించినది. భగవత్ సేవనమున కెట్టి ప్రతిబంధకాలుండ కూడదని సంతానాపేక్షే ఆ మూలంగా త్యజించాను. శ్రీ జనకులు విదేహదేశపు మిథిలానగర ప్రభువులు - ఎందఱో పరిజనులు? నేనేపాటి? ఒంటరిని! నిర్నిరోధంగా దైవసేవ సాగునా?

అంతరాత్మ - ఎంత మాయామతివి! దైవనామంతో దేవిని సైతం ఏకకాలంలో స్మరిస్తున్నావు కదా! అలా మానసికంగా జరిగే స్తుతి సేవాదులు - ప్రత్యక్షంగా శిశురూప జననిసేవ జరుపబోవుచున్నావు. ప్రతిమా రూపసేవ కాక ప్రత్యక్ష రూపసేవ ఎంతటి వారికి ప్రాప్తించగలదు? నీవెంత భాగ్యశాలివి! నీ దైవ సేవ అనిరుద్ధంగ, అరం అరం సాగి శ్రీస్వామిలో శాశ్వతంగా సంయోగింపచేస్తుంది!

కృతయుగాంతంలో ఒకఋషిపుత్రికకు కల్యాణమే కానందున శ్రీ శివపరమాత్మను గూర్చి తీవ్ర తపమాచరించినది. పరమశివం ప్రత్యక్షం కాగా వివాహం జరుగని వేదనతో - భర్త భర్త - అని అయిదు మార్లు అస్వాధీనంగా వాక్కుల ప్రార్థించినది. అలాగే అయిదుగురు భర్తలు లభింతురుగాక! అని - వరమిచ్చెను. ద్వాపర యుగాంతంలో ద్రుపదునికి తపశ్శక్తి సంపన్నుయైన ఋషికన్య జ్వాలారూపయజ్ఞకుండంలో ఆవిర్భవమై లభించినది గర్భజాత కాక. తాపసి యైనంతనే గర్భమం దుదయించలేదు. తపోమయి = విశ్వమును గూర్చి విశేషమైన యోచన కలిగిన విశ్వజన నీగర్భజాతగాకాక స్వయంభువు అగుట నీకేమి విచిత్రము? ద్రుపదునిచే ద్రౌపది - అని పేరైనది. కృతయుగమెక్కడ? ద్వాపరయుగ మెక్కడ? విధియొక్క గణితాగతానుబంధం దైవానికే ఎఱుక! విధికే తగును!

శ్రీ ఆళ్వార్ - ప్రబోధం ఆలించి = శ్రద్ధతో విని - దేవుని ప్రార్థిస్తూ పాశురం పాడి, ఓ వాసుదేవా! = భక్తులచే యజింపబడు వాడా! వసుదేవునికి పుత్రుడైన వాడా! ఈ రూపంతో అభివ్యక్తమైతివా స్వామీ! నాకు సంతానచింత లేదని నీకు తెలుసు! ఓ శతధామా = అన్నిటా, అంతటా, భాసించువాడా! సర్వమయా! అని - ప్రార్థించి అభివందన మర్పించి చెంపలు వేసికొని - పల్లవము కన్నను పరమ కోమలమై అలరారుచున్న - దివ్య శిశువును ఎత్తుకొనుటకై పుష్పపుటిని భుజకక్షలో వ్రేలాడదాల్చెను. ఎత్తుకొని ముద్దాడెను. భుజముపై దాల్చి తన తిరుపుట్టంతో శిశువు వీపును తుడిచి ఆ వస్త్రముతో కప్పి స్వామి ఆలయాభిముఖుడై కదలెను.

అప్పటికి కాలజ్ఞయైన కుక్కుటం కూయుచున్నది. ఆలయంలో

ప్రాతర్గేయుడు ప్రభాతగీతాలాపం చేయుచున్నాడు. ఉషఃకాలరేఖలు పొడము చున్నవి. చంద్రుడు పశ్చిమాంతంలో నున్నాడు. [1]శిశువు అవతరించిన పంచ అంగకాలం.

నళవరుషం - ఆషాఢ మాసం 23 తేది శుక్ల చతుర్దశి - మంగళవారం - పూర్వఫల్గునీ - (పుబ్బ) నక్షత్రం.

శ్రీ ఆళ్వార్ - శ్రీపతి సన్నిధికి పోవుచు వివేచించుకొనుచున్నారు. ఏదైవమునకు ఏదేవికీ లింగ భేదము లేదు. అశరీరులైనందున! మన భావిత శరీరాకృతులతో ప్రత్యక్షమగుట వలన! అవతార మూర్తులు సైతం మాయా విలాసు లగుట వలన! ఇట్టి పోకలో పరమ పితయే నాడు మోహినీ రూపమెత్తినారట. అలా తానే ఈ పరమ ప్రసూతియై నన్ను కరుణించారా? లేక పరమ జననియే నాయందనుకంపతో = జాలితో - అభివ్యక్తమైనదా? అంతరాత్మ సందేశమే సూనృతం కావచ్చు. శ్రీ పాండ్యరాజు సభలో నామస్మరణం వలన ఏకకాలంలో విశ్వజననీ జనకులను సేవించు చున్నామని - నా చేత ప్రస్తావింప చేసినట్లు - నన్ను అనుగ్రహించినట్లున్నది - ప్రత్యక్షంగా సేవ చేయుటకై!

దృఢంగ గ్రహించారు శ్రీలక్ష్మీమాతృమూర్తి అని. మెల్లగ ఆలయ మహాద్వారం చేరారు. అప్పటికి ప్రాతర్గేయుని సుప్రభాతగానం ముగిసింది. ప్రాగ్దిశలో ప్రభాకరుని అరుణ రాగాలు అలముకొనినవి. ప్రాణయోనికి ప్రాంజలి అర్పించు చున్నట్లు ప్రద్యోతనుడు ఉదయిస్తున్నాడు. (ప్రాణయోని ప్రాణప్రదాయి పరమేశ్వరుడు. వాయువు. ప్రభాకరుడు - విశ్వజీవాళికి ప్రాణాత్మకారకుడు. పరమేశ్వరుడు ప్రభాకరాది సాకల్య విశ్వ చలాచల జీవాళికి ప్రాణదాయి)

ప్రాకారంలో పాదప్రక్షాళనం చేసికొని గర్భాలయం ప్రవేశించారు శ్రీ ఆళ్వార్. నంబివర్గం ఈ సమయంలోని, రాకకు ప్రశ్నార్థకంగా వీక్షిస్తూ ప్రణామాలతో

1. శిశుజననం - జ్యోతిషసంక్షిప్తవివరం - మంగళవారం వలన - స్త్రీ జననం శుభప్రదం. పూర్వఫల్గునీ నక్షత్రం శుక్రుని నక్షత్రం. శుక్రుడు విద్యా, కళా, లక్ష్మీ కారకుడు. సింహరాశి జననం వలన నిశ్చలమైనబుద్ధి తల్లిదండ్రుల యెడ ప్రేమ విధేయత పూజ్య ప్రియభాషిణి మధురభాషిణి.

ఆహ్వానించారు. వీరి రాకకా, అన్నట్లు - ఇంచుక ఆగిన ప్రభాత తిరువారాధనం నంబియార్లు ప్రారంభించి శ్రీస్వామికి పంచప్రదీపాది హారతులిచ్చారు. శ్రీ ఆళ్వార్ తిరుపల్లాండు పల్లాండు మంగళాశాసనం పాడారు. నంబియాన్‌లు భుజాన ఏమిటా? అని వీక్షిస్తున్నారు.

పరమపవిత్ర ప్రసవమును = శిశువును - నంబిరాన్ తిరువడి క్రింద = శ్రీస్వామి పవిత్ర పాదారవిందాల క్రింద - అర్పణగా పరుండబెట్టారు ఈ పరమ ప్రశాంత జ్యోతి ప్రదాయి. నీ ప్రాసాదిక పావనసూనా నీకే అర్పితం! (అప్పటికి నంబియాన్లకు చంటి పాప అని తెలిసినది. అయినా అర్థం కాక ఆలోకిస్తున్నారు.)

శ్రీఆళ్వార్ - అలా అర్పించి చిత్తం అనురాగం తీర స్వామిని పామాలైతో స్తుతిస్తూ ఉల్లము ఉప్పొంగి ఉప్పొంగి అశ్రువులు ధారాసంపాతంగా కురియ కురియ వేడారు! పాడారు! అశ్రువులు తుడుచుకొన్నారు.

తిరువడి = శ్రీవారి అర్చకులు, విచారించి సర్వం తెలుసుకొన్నారు. వారి ఆశ్చర్యానికి తీరాలు లేవు! శ్రీ ఆళ్వారును శ్రీస్వామి సాక్షాత్ సాదృశ్య స్వరూపిగా భావించారు. వారు సైతం శ్రీపతిపై గల తమ మహానురాగానికి ప్రతిమూర్తిగా శ్రీదేవిని అనుగ్రహించారు! ఈ మాతృశ్రీ వలన ధర్మశాస్త్రంలో చెప్పబడిన నిరయం = పాపం - మిమ్మంటకున్నా - జయంతుడైన శ్రీస్వామి తిరుఉళ్ళం తమరిని తరింప చేసింది! (జయంతుడు = భక్తులకు జయ మొసగువాడు. తిరుఉళ్లం = పవిత్ర అనురాగం) అని - సాదరంతో వివరించారు. పునః శ్రీవారికి హారతిచ్చి పరమ శిశువుకు హారతి స్పృశించి అర్పించండి! అని - అన్నారు.

శ్రీ విష్ణుచిత్తులు - తమ హస్తములతో స్పృశించి, నివాళి పవిత్రతను - పవిత్ర శిశు (తిరు)ముఖ మండలం నుండి పాదాల పర్యంతం నివిరి పవిత్రీకరించారు.

అర్చక ఘనులు - శ్రీవారికి ఏకొఅతా విన్నవించగా మేము వినలేదు. భగవంతుని చిదాత్మయే భక్తగణ్యుల చైతన్యాత్మ! ఇరువురికీ భేదం లేనందున

కొంతలు తోచవు! నివేదించరు! అవసరమైనవి భగవంతుడే భక్తులకు సమకూర్చునని ప్రాజ్ఞులచే విన్నాము. శ్రీస్వామికి అనేకులు తమకొంతలు నివేదిస్తుంటారు. శ్రీవారిపై అమృత పాశురముల స్తుతులనే వింటున్నాము. మా శ్రవణములు పావనము లగుచున్నవి. అంతకు ఏనా అన్య నివేదనలు విని ఎఱుగము. కనుకే కావచ్చు ఈ లక్ష్మిని ప్రసాదించారు!

శ్రీఆళ్వార్ - శ్రీరామావతారంలో వారధి బంధనమందు, ఉడుత భక్తిలో చేసిన సేవతో నా స్వామి సేవ తార్కాణించుటకు సైతం సరిపోలదు! మీ అభిమానానికి కృతజ్ఞుడను! మీకు నా ప్రాంజలులు! మిరన్నట్టు - శ్రీస్వామి యొక్క అనుగ్రహం చెతనే సర్వమంగళ శ్రీదేవి అవతరించినది! శ్రీస్వామికి ఏ విధంగా అభివందన లర్పించగలను అని - శ్రీస్వామి తిరువడి క్రింద నేలను తాకి అభివందన మర్పించారు. శిశువును ఎత్తి భుజాలపై వేసికొని తిరుపుట్టం కప్పి, పూలపుట్టికతో శ్రీస్వామిని స్మరిస్తూ గృహానికి బయల్దేరారు.

అర్చకులు - ఎవరైనా విడిచి పెట్టిన శిశువు మాత్రం కాదు! లక్ష్మి తులసీ వనంలోనే ఉండుటే కాక - ప్రధానంగా ఆమె నుండి వింతైన వెలుగు వనమంతా ప్రసరించుట వలన శ్రీజ్యోతిర్లక్ష్మియేనని తెలుపుచున్నది! స్కంభుడు = విశ్వానికి ఊతగా గత శ్రీస్వామి, స్కంధజం = బోదెవంటి ఊడలచే వృక్షశాఖలకంతా ఊతగా గల మఱ్ఱి చెట్టు క్రింద స్వయంభువుగ మహోదయ మయ్యారు. అలాగే తులసీ వనంలో = సామ్యంలేని ప్రభావం కలిగిన వనంలో, సర్వమంగలా = సర్వశుభములు కలిగించునట్టి - శ్రీలక్ష్మి సైతం - ఇలా స్వయంజాతగ మంగలోదయ మవడంలో ఈమన్ను పరమ పవిత్రమైన ధరాతలంగా ఉన్నది! నాడు అరణ్యమైన ఈ మన్నులోనే కదా శ్రీస్వామి శేషశాయియై ప్రభవించారు!

మృత్స్న = మట్టి - యొక్క శుభ సంపత్తికి తార్కాణం - ద్వారక జలధిలో మునిగిపోతున్నది. శ్రీకృష్ణ పరమాత్మ తాను సేవిస్తుండిన శ్రీ విష్ణువిగ్రహాన్ని -గురువును = బృహస్పతిని - వాయువును రప్పించి పవిత్ర ప్రదేశంలో ప్రతిష్ఠించుమని కోరెను. వారిరువురూ శోధించుచు పోవుచుండ - శ్రీ ఈశ్వరుడు తన ఆలయంలో ప్రతిష్ఠించుమని ఆలయాన్ని విడిచి పెట్టెను. ఆ ఆలయంలో

ప్రతిష్ఠించారు. అందుకే గురువాయూరు - అని ఆ స్థలానికి ప్రసిద్ధ నామం. (స్థల పురాణం)

ద్వారక లేక ద్వారవతి. గుజరాత్ పశ్చిమ సముద్ర తీరంలోని నగరం. శ్రీకృష్ణుడు నిర్మించుకొన్న ముఖ్య నగరం. బలీయమైన ద్వారములు కలది. సప్త పవిత్ర నగరములలో ఒకటి. పవిత్ర పట్టణములు - ద్వారక - అయోధ్య - కాశి - మాయ లేక గయ - అవంతిక ఇది మాలవదేశ ముఖ్య పట్టణం, ఉజ్జయిని - కాంచీవరం - మధుర.

దాదాపు ఏబది - ఏబది అయిదు ఏండ్ల క్రితం పత్రికలో ఒక వ్యాసం చదివాను. తిరుమల = సప్తగిరి - మృత్స్నలో (మన్నులో) పరమాణువున ఎలక్ట్రాన్‌లు అధికంగా ఉన్నందున, విద్యుదయస్కాంత శక్త్యాకర్షణకు యాత్రికులు అసంఖ్యాకంగా వచ్చుటకు కారణం. పరమాణు ఖండమైన ఎలక్ట్రాన్ విద్యుదావేశక కణం. ప్రోటాన్‌లు - న్యూట్రానులు - కేంద్రకంలో ఉండగా న్యూట్రాన్‌లు వాని చుట్టూ పరిభ్రమిస్తుంటాయి. కనుకే గ్రహాలు పరిభ్రమించుచున్నవి. పరస్పరం ఆకర్షించుకొని ఆకాశాంతర తలంలో కక్ష్యలను అతిక్రమించకున్నవి.

పరమాణువు ఓంకార అంబరమునకు = ప్రధాన ఆకాశమునకు - అభివ్యక్తి. ఓంనాదమందలి - అ + ఉ +మ్ - ధ్వనులు క్రమంగా -బ్రహ్మ + విష్ణు + శివ - స్వరూప శక్తులు, అలాగే పరమాణువులోని - ప్రోటాన్ శక్తి బ్రహ్మకు + న్యూట్రాన్ శక్తి శివునికి + ఎలక్ట్రాన్ శక్తి విష్ణువుకు - ప్రతీకలు. విష్ణుశక్తి ఎలా పరివ్యాపక శీలియో, అలాగే ఎలక్ట్రాన్ పరిప్రసార శక్తి. కనుకే విష్ణువెలా శతధాముడో + విశ్వమందు సర్వే సర్వత్రా దీపించు చున్నాడో - విష్ణువే లేనిచో విశ్వమే ఎలా చలించదో, అలాగే ఎలక్ట్రాన్ పరిప్రసారకశక్తి. ఈనాడు ఎలక్ట్రాన్ శక్తి విశ్వంలో అన్నిటా అంతటా ప్రభాసిల్లు చున్నది. ఎలక్ట్రాన్ శక్తియే లేనిచో ఈనాడు విశ్వమే ప్రచలించదు. కనుకే తిరుమల శ్రీవిష్ణువైన శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధికి నిరంతరం యాత్రిక బృందం యాదృచ్ఛికంగా = తనంతట తాను - విచ్చేయుచున్నది. ఇచ్చగొని దర్శించు చున్నది! ఆకర్షక దైవం శ్రీ విష్ణు వట్టి శక్తి అధినేత!

శ్రీవిష్ణుదేవునికి ఉపేంద్రుడని యశోనామం. దేవేంద్రుడనగా దేవతా శక్తులకంతా రాజైన విద్యుచ్ఛక్తి. అనగా ఇంద్రాగ్ని. బృహదగ్ని. ఉపేంద్రుడు = ఉప = ఆధిక్యమైన, మహీయసమైన + ఇంద్రుడు = పరమాత్మ - మహీయస శ్రీవిష్ణు పరమాత్మ. మహీయసము = అన్నిటికంటే గొప్పది. అలాగే ఇంద్రావరజుడు - ఇంద్ర = పరమాత్మ అయిన శ్రీవిష్ణు + అవర = పశ్చాత్, పిదప + జ = జనించినవాడు ఇంద్రుడు. శ్రీవిష్ణువు పిదప ఆవిర్భవించినవాడు ఇంద్రుడు. ఇట్లుండగా - ఉపేంద్రుడు, అవరజుడు, పదములకర్థం ఇంద్రుని తమ్ముడని భగవాన్ శ్రీవిష్ణువును పేర్కొన్నారు.

విజ్ఞానం - ఓం నాదగత - ఉ - అక్షర శక్తిపతి శ్రీవిష్ణునే, అన్నట్టు - ప్రధాన ఆకాశాన్ని, ఆ పిదప క్రమంగా అవరోహగతిలో - నవవిధ ఆకాశాలలో అనగా గాయత్రీ సూత్రంలోని - భర్గ్ - (పైనుండి నాల్గవది) విద్యుచ్ఛక్తి ఆకాశాన్ని (ఇంద్రాగ్ని వ్యాపక ఆకాశాన్ని - స్వర్గాన్ని - అనగా దేవేంద్రుని) వ్యాపింప చేశాడు. శ్రీవిష్ణువుచే ఆవిర్భవించినవాడు.

ఇంద్రులు ఎందరో మారిపోయారు. శ్రీవిష్ణువు ఏ ఇంద్రునికి తమ్ముడు? పురాణాలలో దేవేంద్ర పదవికి ఆపద ఏర్పడగా శ్రీవిష్ణు భగవానునికి మొఱపెట్టుకొనునట్లు వ్రాయబడి యున్నది. తాపసులు తపశ్శక్తిచే = విద్యుచ్ఛక్తిచే - ఇంద్రుని భ్రష్టుని చేసి పదవి ఆక్రమింతురని విహ్వలుడై సురేశుడు = ఇంద్రుడు - తపస్సును భంగపఱచుచుండును. కాని పరేశుడు = శ్రీవిష్ణు భగవాన్ - ప్రహ్లాదుడై వారిని భరించుచుండును. ప్రోచుచుండును. శ్రీవిష్ణువు భగవంతుడు.

భగవంతుడు - భూతముల ఉత్పత్తి, వినాశములు - రాకపోకలు - విద్యావిద్యలు - ఎఱిగినవాడు. సంపూర్ణ ఐశ్వర్యము - వీర్యము = తేజస్సు - యశము - శ్రీ - వైరాగ్యము జ్ఞానము - లను షడ్గుణ సంపన్నుడు. పరమ పూజ్యుడు.

ఓంకారమెలా త్ర్యక్షర శబ్దశక్తియో - అలాగే శ్రీకారం సైతం త్ర్యక్షర శబ్దశక్తి. క్రమంగా - శ్, శ = ర్, ర+ ఈ - ఇవి శారదా = సరస్వతీ, ర=రమా, లక్ష్మి, ఈ =ఈశ్వరి. ఓంకారాకాశ కేంద్రకంలో ఉన్నట్టిది - ఓంశక్తి లేక శ్రీశక్తి.

ఓంశక్తి ఎలా ప్రాణశక్తి, ప్రాణశబ్దమో అలాగే శ్రీశక్తి మహాశుభశక్తి, మహాశుభధ్వని!

త్రిమూర్తులకు, త్రిమాతృకలకు భేదం లేదు. అందఱూ శాక్తిక స్వరూపులే. ఓంకారశాబ్దిక శక్తిని విశ్వాన్ని కల్పించుకొనుటచేత, అందుండియే సాకల్యం వ్యక్తాకారంతో అరుదెంచుట చేత విశ్వజననిగ పేర్కొన్నారు. ఇట్లంతయు ఆమె నుండి వివిధ శాక్తిక శాఖలు విశ్వాన్ని చోదన చేయుటచేత విశ్వేశ్వరి, పరమేశ్వరి అని పేర్కొన్నారు.

శబ్దంవలన కలుగు అర్థ జ్ఞానం చేత, అనగా - శాబ్దబోధం వలన భాషా కారులు శబ్దాలందే -స్త్రీ -పుం -నపుంసక లింగాలుగా, విభజించి పేర్కొన్నారు. శక్తి - స్త్రీలింగమన్నారు. తచ్ఛక్తి స్వరూపులైన - బ్రహ్మ - విష్ణు - శివు -లను పుంలింగముగా, సరస్వతీ - లక్ష్మి - ఈశ్వరి -వీరిని స్త్రీ లింగముగా పేర్కొన్నారు. ఓంకారం - పుంలింగముగా, ఓంకృతి -స్త్రీ లింగముగా పేర్కొన్నారు - రెండూ ఒకే అర్థధ్వనులై యుండగా! అలాగే పరమాత్మ - పుంలింగముగా - పరబ్రహ్మం - నపుంసకలింగముగా పేర్కొన్నారు ఒకే అర్థ శబ్దాలను!

అలా మన భావనలందే స్త్రీ - పురుష స్వరూపాలను కల్పించుకొన్నాము. ఏకంగా అందఱూ శక్తులే. కనుకే స్త్రీత్వాన్ని - పురుషత్వాన్ని - తెలిపే చిహ్నాలైన లింగములు లేవు. ప్రపంచ ప్రాకృతిక సృజన వ్యవస్థలో - స్త్రీ - పురుష - నపుంసక - పననము లున్నందున, శాబ్ద బోధములందు లింగాల భేదం పేర్కొన్నారు. శక్తులను విభాగించి తమవలె వస్త్ర భూషణాది హవణింపులను దిద్దుకొన్నారు. దాంపత్య యుగళమును కూర్చారు. బ్రహ్మ, సరస్వతి - విష్ణు, లక్ష్మి - శివం, ఈశ్వరి - పరస్పరం సతీపతుల జంటగా కల్పించుకొన్నారు. ఉన్నది త్రిశక్తులే!!

పరబ్రహ్మ - పరమాత్మ - విశ్వాత్మలకు, బ్రహ్మ - విష్ణు - శివులు - ప్రతిరూపులు. ఆముప్పురూ పరమాత్మయే! ఈ ముప్పురూ విష్ణువే! వారు తత్త్వ రూపులు. వీరు శక్తి స్వరూపులు. శ్రీవిష్ణువు, నారాయణుడు - శివుడు, ఈశ్వరుడు - ఇత్యాది సామాన్య నామములు, శక్తి రూప శ్రీవిష్ణు! ఆదివిష్ణు, సత్యనారాయణుడు - పరమశివుడు, పరమేశ్వరుడు - ఇత్యాది విశేషణములు గల నామాలు -తత్త్వ

రూపపరమాత్మ!

ప్రలయంలో పరమేశ్వరి అయిన పరాశక్తి - విశ్వమంతా భీషణజ్వాలా రూపిణియై దహించగా - పరమాత్మ పరమ శివుడై అత్యంత ధారాపాత జలరూపియై చల్లార్చుచున్నాడు. మఱెవ్వరికీ అంతటి మహోన్నత శక్తి లేదు. శివం అనగా జలం. కనుక పరమేశ్వరిని పరమేశ్వరునికి, సతిగా కల్పించు కొన్నారు. అన్నట్టు - అందఱూ శక్తి రూపులై యున్నందున - గీతావచనం వలె ఎవరిని ఆరాధించినా పరమేశ్వరుడే తద్ భగవతీ భగవద్రూపాలతో అనుగ్రహించు ననుట తప్పైనతలంపు! వర్షం లేమికి వరుణుని గూర్చి యాగాదు లొనర్తురు. వర్షం కాక వహ్ని కురియునా?

శ్రీవిష్ణువు మోహినియై రూపెత్తియుండిన, మన భావనల వలె భ్రాంతి కల్పించుటే! కాని అంతర్గతంగా - ప్రసారణ - స్థితి - సౌందర్య - కారకశక్తి యైన శ్రీవిష్ణు శక్తియే శ్రీలక్ష్మి శక్తి! కాని - శక్తికి క్రియయే = చేష్టయే - కాని లింగమే మున్నది?

తులసీవనంలో శ్రీ ఆళ్వారుకు ప్రత్యక్షమైన శిశువు శ్రీవిష్ణువు కావచ్చు. శ్రీలక్ష్మి కావచ్చు. ఒకే క్రియారూపిణియైన తద్ శోభాశక్తియే!

శ్రీఆళ్వార్ - గృహానికి వెడలి ప్రక్షాళనం చేసికొని లోనికి పోగానే శిశువుపైగల తిరుపుట్టం తొలగించారు.

ధర్మపత్ని - మహాశ్చర్య, ఆహ్లాదాలతో - ఎవరండీ బిడ్డ? అని - తీసికొన్నది. బిడ్డను చూచి - నా తల్లి ! అంతా లక్ష్మీదేవిలా ఉన్నావే! అని - బుగ్గలపై త్రిప్పి త్రిప్పి ముద్దాడి ఎందుకింత ఆలస్యం? ఇంత చిన్నారి పాపెవరు? తెల్ల తామర రేకుల్లాగా కన్నులెంత పెద్దవండి!

శ్రీ ఆళ్వార్ - అంతా వివరించారు.

ధర్మపత్ని - ఆనందంతో పొంగిపోయినది!

పాప - పాలబుగ్గలు విరియ విరియ నవ్వులొలుకు చున్నది నిశ్శబ్దంగా! మహాశుభలక్షణములతో సౌగ్యమై, అతికోమలమై, అమాయకమై, నవ్వుకొనుచున్నది.

శుభలక్షణములు ఏడు అంగాలలో శోభిల్లు చుండును. ఒడలు, లేత ఎఱ్ఱదనమై - నాలుక -పెదవులు - బుగ్గలు - క్రేగన్నులు = కడగన్నులు - గోళ్ళు - అఱచేతులు - అఱకాళ్ళు - రక్తవర్ణంతో కాంతిల్లుట. శిశువిట్టి శుభ లక్షణాలతో శోభిల్లుచున్నది.

ధర్మపత్ని - ఆసౌందర్యానికి అనురాగంతో మాటికి వక్షానికి హత్తు కొంటున్నది. ఏమండి ఇంతసేపు పాలు లేక బిడ్డకు గొంతు ఎండి పోయి యుంటుంది! వెళ్ళి పాలు తీసికొనిరండి. శ్రీస్వామి మీరు కోరకపోయినా ఎలా అనుగ్రహించారో చూడండి! మీకు స్వామిని కొనయాడటానికే కాలం చాలడం లేదు. సంతాన మెందుకు?

శ్రీ ఆళ్వార్ - పూజామందిరం వెళ్ళి పుష్పపుటిని శ్రీస్వామి కడ అర్పించి నా సర్వస్వమా! సర్వమూ నీకే అర్పితం! చాగిలపడి మ్రొక్కి చెంపలు వేసికొనెను. వెళ్ళి పరిశుద్ధమైన పాలు ఏర్పాటు చేసి, పాలు కొనివచ్చారు.

తల్లి - హృదయంతో కూడినది. సంతతిపై మరులుతో హృదయం ద్రవించి - స్రవిస్తుంది. వారి మమతతో తప్పొప్పులు చూడక అనురాగిస్తుంది. వారి సంతోషమే తన జీవిత లక్ష్యంగా భావిస్తుంది! ఆహార మాదులు తనకు లేకున్నా వారికే అర్పిస్తుంది.

తండ్రి - మతితో కూడిన వాడు. సంతతిని క్రమశిక్షణతో పెంచుటే తన ధర్మంగా భావించును. తప్పులొనర్చిన బోధించును. పునః పునః చేసిన దండించును. వారి బంగరు లాంటి భవిష్యత్ జీవితానికి బాటను వేసి నడిపించును. హృదయం వెల్లడించక కాఠిన్యం చూపుతూ సంస్కరించుచుండును. వారి విద్యార్జనకు వారి జీవిత ఆవశ్యకాలకు తన అవసరాలను మానుకొని వ్యయించును. అన్ని విధాలా తనకన్న ఉన్నతు లగుటకై తన శక్తి కొలది అన్ని కోణములందును శ్రమించును. ఆర్జించును. లక్షించును. అలా తన అనురాగాన్ని వెల్లడించును.

శ్రీ ఆళ్వార్ - కనుకనే తులసీ వనంలో పచ్చికసుగందును వీక్షిస్తూ అంతసేపు వివేచించుకొనెను - తటాలున ఎత్తుకొనక!

ధర్మపత్ని - అబల. అపత్యం = సంతానం కావలెననెడి కోరిక కలది.

అందుకే శిశువును చూడగనే హృదయం రసరూపంతో = అనురాగంతో ద్రవించింది. ఎత్తుకొన్నది. పదే పదే ముద్దాడినది. వక్షానికి హత్తుకొన్నది - పాలు వెంటనే కాచి చనుబాలుకు సమానంగా నీరు కలిపి - వెచ్చదనంగా చల్లార్చినది. కొద్ది కొద్దిగా వెండి పాలడతో పోసి త్రాగించినది.

సంతానం - చనువుగా తల్లి వద్దే సదా చేరుతుంటారు. తండ్రి వద్ద భయం గౌరవాల వలన అంతగా చొచ్చుకోరు. అవసరాలను తల్లికే చెప్పుకొంటారు.

ధర్మపత్ని - పాలు త్రాగించి - మనకు సంతానం లేదని అనుకోలేదు. శ్రీస్వామికి ఏనాడూ నివేదించుకోలేదు. సర్వజ్ఞుడు. మన గతిని నడిపించేవాడు. మన మీద ఎంతో అనుగ్రహంతో ప్రసాదించాడు. వారి ప్రసాదం ఎంతటి పవిత్రమో మనం ఊహించగలమా! అని - ఆనందాశ్రువులను తుడుచుకొని, బిడ్డను పూజా మందిరంలో దేవుని ఎదుట పరుండబెట్టి ప్రార్థించినది.

శ్రీ ఆళ్వార్ - గతంలో తన తండ్రి తనకు చేయించిన ఊయల + ఉపకరణములను - ఊచుటకు వసతిగా కూర్చి - శుభ్రపఱచి, పట్టు చీర పఱచి శ్రీస్వామిని మనసార ప్రార్థించి శిశువును పరుండజేసెను.

ధర్మపత్ని - శ్రీస్వామిని గూర్చిన జోల పాడుచూ ఊచు చుండెను. శిశువు నిదురించగా ఊచుట మాని ఈవలకు వచ్చుచుండెను.

శ్రీ ఆళ్వార్ - ఒక ఆసనం మీద కూర్చొని యుండెను. ఆమె వచ్చుచుండ విరజా! అని పిలిచెను.

శ్రీ విరజ - ఏమండి!

శ్రీ ఆళ్వార్ - ఇలా కూర్చో! ప్రక్కన ఆసనం చూపెను.

శ్రీవిరజ - కూర్చొనెను.

శ్రీ ఆళ్వార్ - శ్రీ స్వామిని ప్రార్థించుటకే నిజంగా నాకు కాలం చాలడం లేదు. మేదస్సు మహాప్రధానమైన అంగం కావచ్చు. కాని అతి సున్నితమైనట్టిది. దానికి విశ్రాంతి అవసరం. అందుకు సృష్టిలోనే నిద్రావస్థ కూర్చబడినది. ఒక రోజుకు

ఎనిమిది జాములు. నిద్రావస్థ వలన రాత్రి మూడు జాములు చెల్లుచున్నవి. లేకున్న ఆకాలాన్ని సైతం దైవస్తుతిలో గడప వచ్చు.

శ్రీవిరజ - పూర్వం ఋషులు కొందఱు సదా తపస్సులో ఉండేవారు.

శ్రీఆళ్వార్ - తపస్సు మనస్సుకు చెందినది. తపస్సుచే ఆనాడు తాపశక్తి అనగా విద్యుచ్ఛక్తిగా మారేవారు. భక్తి హృదయానికి చెందినది. హృదయం ద్రవించి శ్రీస్వామిని ద్రవింప చేయునట్టిది. తపస్సును గూర్చిన వివరం విషయాంతరం. అంఘ్రిపర్ణి -

శ్రీవిరజ - అంటే ఏమిటండి?

శ్రీఆళ్వార్ - కోలపొన్న చెట్టు. దీని ఆకులు పొడవు విచిత్ర మేమిటంటే, ఈ చెట్టుకు వేరులలో నుండియే ఆకులుండును.

శ్రీవిరజ - సృష్టివిచిత్రం చూచారా!

శ్రీ ఆళ్వార్ - జగజ్జననీ జనకులను అడిగితే ఆ మర్మం చెప్పగలరు!

శ్రీవిరజ - మీ మాట మఱీ విచిత్రం! వారు కనిపించే వారా? అండి?

శ్రీ ఆళ్వార్ - దర్శించడానికే అనన్యమైన భక్తి కావాలన్నది! అంఘ్రిపర్ణి - పైన శాఖలలో నున్న అన్ని ఆకులే కాక వేరులలో నున్న ఆకులు సైతం వృక్షానికి జడమైనట్టివి అహోరాత్రం ప్రక్రియ లొనర్చి తమవంతు ధర్మాన్ని నిర్వర్తించుచున్నవి. మనీష కలిగిన నేను నన్ను సంపూర్తిగా ఓవానిశం శ్రీస్వామికి ఉపయోగించలేక పోతున్నాను.

శ్రీవిరజ - దాని సృష్టి అలాగున్నది!

శ్రీఆళ్వార్ - నేనంటున్నదీ అదే! దైవాన్ని ఏదో ఒక స్వప్రయోజనార్థం ప్రేమించడం తప్పు. సంతానాన్ని ఎలా అవ్యాజమై, ప్రేమించు చున్నామో - అలాగే సహజంగా ప్రేమించాలి. దైవం మీద అపేక్ష చూపలేని వారు - తల్లితండ్రులపైన సోదరాది బంధుజనం పైన మానవాది సర్వజీవజాలంపైన ఎలా అనురతి చూపగలరు? సకల జీవకోటి మొదలు విశ్వసర్వస్వం జగజ్జనని రూపం. లోపల

జనకుడైన పరమాత్మ స్వరూపం. ఇక ఎలా మనం విశ్వంతో వేర్రై విడివడి ఉన్నాము? పరమాత్మ, మన ఆత్మ ఒకటే. మన ఆత్మను మనం ప్రేమించకుంటే విశ్వంలో ఎవరిని ప్రేమించగలం?

శ్రవిరజ - అనేకులు ఆధ్యాత్మ విజ్ఞానం ఉన్న వారుసైతం ఒకే కుటుంబ మనే భావనం విస్మరించి సాగుతున్నారు!

శ్రీ ఆళ్వార్ - అదే ! మన మనస్సు వేసుకొన్న ఉక్కులాంటి మాయా ముసుగు! దానిని తెగటార్చటానికే దైవానుగ్రహం కావాలి! కనుకే నిరంతరం ఆయన స్మరణం అవసరం. విషయ మర్మాలను విశదీకరించు కొనుటచే స్థితప్రజ్ఞ చేకూరును.

శ్రీ విరజ - మీరు బోధించేవి, ఇంటి పనులు చేసికొంటూ మననం చేస్తుంటాను!

శ్రీఆళ్వార్ - మర్రిచెట్టును పరమ పిత పరమ మాత నుండి ప్రబోధ రూపంగా మానవులకై సృష్టి చేయించాడు. విశాల విశ్వమంతా మర్రిచెట్టువలె ఉన్నదని! ప్రతి వేరు -బోదె - ఊడలు - కొమ్మలు - రెమ్మలు - ఆకులు - ఎలా చెట్టు నుండి వేఱుగా విడిపోవక కు[illegible]రం ఏకంగా కూర్చబడి యున్నవో - అలా మనం విశ్వ జననీ జనకులనుండి సకల మానవులాది జడా జడము లందంతటా సంయుక్తులమై [illegible]టి అవగాహించు కొనుటకై మర్రి చెట్టును సృజించాడు. లేకుంటే అలా వ్యాపింప చేయడు. ఒక్క మర్రి చెట్టేమిటి? ప్రతి చెట్టూ ఉదాహరణమే! ఇక అన్యులపైన అన్య జీవులపైన అనంత జగజ్జననీ జనకులపైన ఎలా ఆసక్తి చూపకుండా ఉండగలం శేముషీ పరులమై?

శ్రీవిరజ - శేముషీ శక్తిని ఉపయోగించుకొనే వారెందఱండి?

శ్రీ ఆళ్వార్ - - శేముషీ శక్తి మాయను, భ్రమను తొలగించగలది. కనుకే శేముషీ పరుడని మానవునికి ప్రసిద్ధ నామం. శేముషీ శక్తి అనగా బుద్ధి శక్తి అంతటి సమర్థత కలది కనుకే జ్ఞానమును విరియుచున్నది!

శ్రీవిరజా - నిజంగా మనిషి రూపంలో ఉన్నవారికే!

శ్రీ ఆళ్వార్ - సింహ - శార్దూల - చిత్రక -వృకాది, క్రూర మృగాల + పక్షుల - తల్లుల తను పిల్లలను మాత్రం మిక్కిలి ముద్దుగా ప్రేమించి పోషిస్తవి. అంతటి ప్రీతి - దయ - ప్రేమ రూప, సచ్ఛీలం, ఇతర కూనలను - జీవులను - చూడగనే భీతిగొలిపే దుశ్శీలంగా మాఱిపోయి పైబడి చంపక కబళిస్తున్నది. వీని క్రౌర్యానికి కారణం? సంపూర్తిగా తామసశక్తితో సృష్టికావడం! మనిషి అలా సృష్టి కాబడలేదే. సత్వం సైతం అతనిలో కూర్పు ఐయున్నది! కనుక అతడు శేముషీ జీవియై యున్నాడు. తన దురభిలాషల కొఱకు శేముషిని నిరాదరిస్తున్నాడు. నిరాకరిస్తున్నాడు.

శ్రీ విరజా - బుద్ధినే కాదు అంతరాత్మనే నిర్లక్ష్యం చేసి క్రూరమృగాల కన్నా భయంకరంగా తమ దురాశల కొఱకు హత్యలు చేస్తున్నారు. ఇలాంటి వారికి వెనుకటికి రానున్న ఘోర దండన గూర్చిన చింతనే ఉండదు.

శ్రీ ఆళ్వార్ - బుద్ధి మంచీ చెడులను అవగాహించుకొనగల సత్వశీల సంపత్తి. అట్టి అవగాహనను, అంతరాత్మ ప్రబోధమును నిర్లక్షించి దుర్వర్తించువారు క్రూరమృగశీలురు కాదు. అఘోరపైశాచిక స్వభావులు. కొందరు ఎవరికో ఎందుకో భయపడి దుష్కర్మలు చేయరు. మనిషి ధర్మవర్తి. అదే అతని స్వభావం. సౌమ్య వర్తనం, సద్ధర్మాచరణం - అతని తోబుట్టువులు! కీర్తికోసం, పుణ్యం కోసం, దైవప్రీతికోసం, సత్కార్యాలొనర్చువారు- మేడిపండు = రేగు పండు వంటి వారు! అవి, లోన వికృతమైన పురుగులతో కూడినట్టివి!

శ్రీ విరజా - స్త్రీ భర్తచే భరింపబడెడి భార్యగా పురుషుని ఆధారంపై జీవించు చున్నది?

శ్రీ ఆళ్వార్ - దురభిప్రాయంతో స్వతంత్రత లేక అణచి పెట్టి యుండవచ్చు. మర్మమేమనగా, విశ్వజననియే జనకుడైన పరమాత్మ ఆధారం పైన ఆధేయమై ఉన్నది. విశ్వమే విశ్వేశ్వరుని వలన భరింపబడుచున్నది. ఆమె కారణం వలన సృష్టిలోనే ఆధార ఆధేయా లేర్పడి యున్నవి. ఒకవేళ పురుషులవలె

స్త్రీలు బలసంపన్నలై యుండినా, బలాఢ్యులైన పురుషుల ఆధారంపైన ఆధేయులే! ఏ శక్తికి మించిన ఇతరమైన శక్తియే లేదో అట్టి పరాశక్తి ప్రళయ కాల కాలాభ్రమై ఆవృతించి భీకర బృహత్ ఝరీ సంపాతంగా - భీషణ అశనిగర్జనలతో వర్షాకృతి నెత్తినచో - [1]సదాగతుడైన పరమేశ్వరుడు అత్యంత ఘోరమారుతమై హోరెత్తి కకావికలు చేసి వేయును! నా కాల్పనిక వివరం కాదు! విశ్వేశ్వరీ విశ్వేశ్వరుల సత్యస్థితి!

శ్రీ విరజా - అంతటి పరాశక్తిగా ఉండినా పరమేశ్వరుని ఆధీనమే!

శ్రీఆళ్వార్ - ప్రాగ్జ్యోతిషపురం పాలించుచుండిన నరకుడు, బ్రహ్మచే వరము పొంది అసురశీలుడై దర్పించి - ప్రజను హింసించసాగెను. వీని సంహారానికి శ్రీకృష్ణపరమాత్మ పోవుచుండగా దేవి సత్యభామ శ్రీస్వామితో వెడలెను. శ్రీస్వామి చక్రసంహారం చేయక, ధనుర్యుద్ధం సాగించెను. నరకుని బాణఘాతం తగిలి శ్రీస్వామి మూర్ఛిల్లెను. తల్లి సత్య, శ్రీస్వామి ధనుస్సుతో వానిని సంహరించెను. ఇంతటి పరాక్రమియైన తల్లి సత్య, శ్రీస్వామిపై ఆధేయ మయ్యేకదా ఉండెను! ధర్మశాస్త్రం స్త్రీకి పతివ్రతా ధర్మమెట్లు పురుషునికి సైతం సతీవ్రతం బోధించుచున్నది!

శ్రీ విరజా - స్త్రీ భార్య కావలసిన పుట్టువు. బానిసగా చేయడం ఎంత ఘోరం!

శ్రీ ఆళ్వార్ - అట్టి పురుషునికి - స్త్రీ ధవుడని పేరు! భార్యపై అధికారం చలాయించువాడు - అని! చూడు విరజా! తెలిసి చేసినా తెలియక చేసినా వెనుకటికి దండన విడువదు. అగ్నిజ్వాలనొపై తెలిసి చేయిపెట్టినా, తెలియక చేయి పడినా కాలియే తీరుతుంది!

శ్రీ విరజా - ఆమె మనిషి, మహిషి కాదు!

శ్రీ ఆళ్వార్ - మనిషి కనుకే సహనం వహించాలి. పాపం! భర్త చండమైన అజ్ఞానియై వేధిస్తాడు. అందుకు కారణం ఆమె గత కర్మ కావచ్చు. సహనంతో

1. సదాగతి = గాలి, పరమేశ్వరుడు, గాలి ఎల్లప్పుడు చలనము కలిగినట్లు పరమేశ్వరుడు సదా ఉన్నట్టి వాడు. ప్రాగ్జ్యోతిషపురం ఈనాటి అస్సామ్ పశ్చిమదిశ

ఉండుట వలన కర్మ క్షయించి పోతుంది! భర్త, కర్మను ఆర్జించుకొనుచున్నాడు. ఇరువురూ దెబ్బలాడుకొన్న అట్టి అకర్మప్రాప్తం ఇరువురికీ తప్పదు. అదే విధిగతి! విధి గతిని పొడిగించనియ్యక నిరోధించాలంటే బాధితులు సహనం మౌనం వహించాలి! ఒక చేయి మాత్రమే శబ్దించదు. రెండవ చేయి కలసినప్పుడే! మన తల్లికి ఏ సౌమ్యుడైన భర్త ...

శ్రీ విరజ - ఆచింత ఇప్పుడే మీకెందుకు? పెళ్లి బిడ్డకు మంచి దుస్తులు కొనిరండి!

శ్రీ ఆళ్వార్ - ఇప్పటికే ఆలస్యమైనది. మాలలు కట్టాలి. ఇలాంటి కారణం మీదే ఇంత సంభాషణ జరిగినది. వెళ్ళి నీకిష్టమైన బట్టలు తెచ్చుకో!

లేచి పూజా మందిరం లోనికి వెళ్లెను. శ్రీస్వామికి నమస్కరించి దర్భచాప పట్టు వస్త్రం పఱచి పూలను క్రుమ్మరించి పామాలై పాడుతూ పూలు కూర్చసాగెను.

శ్రీ విరజ - తొమ్మిది పట్టుబట్టలు, ఊయలలోనికి రెండు పఱుపులు మొదలైనవి కొని తెచ్చి భర్తతో తొమ్మిది ఉడుపులు తెచ్చానండి! అనెను.

శ్రీ ఆళ్వార్ - చిఱునవ్వుతో - తొమ్మిదా! బాగుంది! .. ఆలయానికి వెళ్తున్నాను! అని - పుష్పమాలల పుట్టికతో బయల్దేరెను. దేవుని స్మరిస్తూ ప్రాంగణంలో పాద ప్రక్షాళణం చేసికొని తిరుముత్తం ప్రవేశిస్తూ నంబివర్గానికి అంజలి ఘటించి మాలలను వారికిచ్చెను. వారు శ్రీస్వామికి అలంకరించుచుండ రోజువలె తిరువడిని సేవించుకొని తిరుముఖ మండలం ఎదుట తిరుకాప్పు వద్ద నమస్కరిస్తూ రోజు వలె నిలబడెను. నంబియాన్‌లు ఆరాధనాది సేవలొనర్చి హారతులెత్తు చుండగా మంగళాశాసనం కావించెను. తీర్థ ప్రసాదాదులు పుచ్చుకొని అర్చకుల సెలవుపుచ్చుకొని తిరుముత్తం ప్రదక్షణించి తిరుకాప్పు ఎదుట చాగిలపడి మ్రొక్కి గృహాభిముఖు డయ్యెను శ్రీస్వామిని స్మరిస్తూ.

శ్రీ విరజ - దుస్తులు మొదలైన వానిని పూజా మందిరంలో శ్రీస్వామికి అర్పించి కర్పూరహారతిచ్చెను. వంటపనులలో నుండగా .. .. ..

శ్రీ ఆళ్వార్ - విచ్చేసి ప్రక్షాళనం చేసికొని పూజామందిరం వెళ్ళి పుష్పపుటిని ఉంచి శ్రీస్వామికి మ్రొక్కి ప్రసాదమున్న దొన్నెను రోజువలె శ్రీ విరజకిచ్చెను.

శ్రీ ఆళ్వార్ - ఆసనంపై కూర్చొని కన్నులు మూసికొని శ్రీస్వామిని స్మరించు చుండెను.

శ్రీ విరజ - భోజనానికి రండి! అని - భోజనం వడ్డిస్తూ, దుస్తులు తొమ్మిదా? అని - చిఱునవ్వు నవ్వారు?

శ్రీ ఆళ్వార్ - ఇంటి వెలుపల అన్నం పెట్టి రాకుండా నాకు వడ్డిస్తున్నావెందుకు? అని - అన్నారు.

శ్రీ విరజ - మీ చిఱునవ్వు ధ్యానంతో మఱచాను. ఒక పళ్లెం నిండా అన్నం ఇంటి వెలుపల రోజువలె పెట్టి వచ్చెను. శ్రీ ఆళ్వార్ తండ్రిగారు ముకుంద భట్టు అన్నారట. అన్నం పెట్టి ఏ ప్రాణినీ పిలువరాదు. ప్రతిప్రాణి ఆహారం అన్వేషించేవే! అని ! ఇలా భోజనాలకు మునుపు పెట్టి రావడం అలవాటు - స్వామి కర్పితంగ.

శ్రీ ఆళ్వార్ - శ్రీ స్వామిని స్మరించి భుజిస్తూ తొమ్మిది ఏమిటని జ్ఞప్తికి రాలేదా?

శ్రీ విరజ - ఓ హోహో! శ్రీస్వామి లోకజననిని ఊర్ధ్వస్థితి నుండి అధోముఖంగా గాయత్రీ మాతగా నవవిధ ఆకాశాలై వ్యాపింప చేసి ప్రకృతి వ్యవస్థగా ఆమెను పరిణమింప చేసెను. ఆమె, మానవులు మొదలు జీవరాశిని సృష్టించు కొనెను. ఆ గుర్తుగా కొనలేదండి! అందుకా చిఱునవ్వు?

శ్రీ ఆళ్వార్ - తల్లిగాయత్రి కొనిపింపచేసినది! జీవకోటిలో మనలో మనస్మృతి లేకుండానే తల్లి మనలను రోజుకు తొమ్మిది మార్లు శ్వాసనిశ్వాసలతో శ్రీస్వామిని స్మరింప చేస్తున్నది!

శ్రీ విరజ - తొమ్మిది మార్లేనా మనం రోజుకు శ్వాసిస్తున్నాము?

శ్రీ ఆళ్వార్ - **21600** మార్లు! ఈ సంఖ్యను కలుపు!

శ్రీ విరజ - తొమ్మిది! గాయత్రీమంత్ర మైనది!

శ్రీ ఆళ్వార్ - ఈ ఒకే ఒక్క తార్కాణమే చాలు బౌద్ధికుడైన మనిషికి! ఎలా మనం జగజ్జననీ జనకులతో బంధింపబడియున్నా మనుటకు గుర్తు లేక పోయినా - తొమ్మిది దుస్తులే కొన్నావు -

భోజనం పూర్తి చేసి చేయి శుభ్రపఱచుకొని పాదక్షాళనం గావించి వచ్చి ఆసీనులయ్యెను.

శ్రీ విరజ - తానూ భుజించి చేయి పాదాలు శుభ్రపఱచుకొని అన్నిటినీ చక్కబఱచెను! లోన గదిలో బిడ్డ మేల్కొనగా వెళ్ళి ఎత్తుకొని ముద్దాడి పాలు త్రాగించెను.

శ్రీ ఆళ్వార్ - ఏదైనా ఒక ఉడుపును ఆమెకు ధరించు!

ఇలా ఇరువురూ అల్లారు ముద్దుగా పెంచుకొంటున్నారు. ఒక శుభదినం అభ్యంగ స్నానం = తలంటు స్నానం - చేయించి, వేద బ్రాహ్మణులను పిలిపించి హోమ మాది కార్యములు చేయించి బిడ్డను పూజామందిరంలో పరుండబెట్టి ఇరువురూ మంగళ హారతు లెత్తారు.

శ్రీ ఆళ్వార్ - మంగళాశాసనం కావించెను.

ఇరువురూ - చాగిలపడి మ్రొక్కి చెంపలు వేసికొన్నారు.

శ్రీ ఆళ్వార్ - మనసున, నా సత్యాత్మా! నా సర్వస్వా! సర్వమూ నీవే. నీకే అర్పితం! అని - స్మరించి, వేద బ్రాహ్మణులచేత మంత్ర పురస్సరంగా -[1]గోదాదేవి - అని నామనిర్దేశం చేయించెను. వేద బ్రాహ్మణులైన హోతకు = హోమము చేయించు బ్రాహ్మణునకు, హోతకు = సహాయ బ్రాహ్మణునకు - వస్త్ర దక్షిణాదులు - మనసున శ్రీస్వామికి అర్పిస్తున్నట్లు తలచి - సమర్పించెను. పాదాలకు నమస్కరించెను. బిడ్డను ఊయలలో పరుండజేసెను.

శ్రీవిరజ - తొమ్మండుగురు బ్రాహ్మణ సౌభాగ్య స్త్రీలను = ముత్తైదువలను పాదాలు కడిగి పసుపు కుంకుమ అలది పువ్వులుంచి, నమస్కరించెను. వాయనము - శ్రీస్వామికి అర్పితంగా - సమర్పించెను. తొమ్మిది మంది పేదలకు పంచభక్ష్య

పరమాన్నములతో శ్రీస్వామి కర్పితంగా భోజనమిచ్చి నమస్కరించెను. ఊరిలో అనేక స్త్రీలు బిడ్డను వీక్షించుటకై విచ్చేశారు. వారందఱికీ తాంబూలము అరటి పండుతో శ్రీస్వామి కర్పితంగా సత్కరించెను.

వేదబ్రాహ్మణులాఁడి సకల స్త్రీలు, బిడ్డ సాక్షాత్ లక్ష్మీదేవియే! అని - కొనియాడారు!

శ్రీ విరజ - బిడ్డకు కార్యానంతరం ఎఱ్ఱ నీళ్ళు కర్పూరజ్యోతితో దృష్టి = దిష్టి తీసివేసెను.

సాయంకాలం ప్రదోష ఆరాధనకు ఆలయానికి బిడ్డను తీసికొని పోదలచారు. అందుకు పూజా మందిరంలో దీపారాధన చేసి రోజువలె శ్రీ విరజ శ్రీస్వామిని ప్రార్థించెను.

బిడ్డను శ్రీస్వామిపటం ముంగిట పరుండబెట్టి ఇరువురూ ప్రార్థించి చెంపలు వేసికొన్నారు. శ్రీ విరజ బిడ్డను ఎత్తుకొనెను. కొబ్బరి కాయ, పూలసరం, కర్పూరం, దీపాలకు తైలం, ఉంచిన వెండి పళ్లెం - శ్రీ అళ్వార్ స్వీకరించెను. ఇంటి తలుపులు తాళాలు వేసికొని ఆలయానికి వెళ్ళారు. పాద ప్రక్షాళనం చేసికొన్నారు. అర్చకులకు అంజలి అర్పించారు. వారు ప్రత్యంజలులర్పించి స్వాగతించారు. తిరుముత్తం ప్రవేశించి శ్రీస్వామికి అభివందన లర్పించారు. శ్రీ విరజ బిడ్డను శ్రీస్వామితిరువడి క్రింద పరుండబెట్టెను. శ్రీ ఆళ్వార్ పళ్ళాన్ని అర్చకుల వద్ద అప్పగించి శ్రీస్వామి తిరువడి వద్దకు వచ్చి పాశురం పాడారు. ఇరువురు చాగిలపడి మ్రొక్కి లేచి చెంపలు వేసుకొన్నారు. శ్రీ విరజ దీపాలకు తైలమర్పించి బిడ్డను ఎత్తుకొనెను. ఇరువురూ శ్రీస్వామి తిరుముఖం సన్నిధి వద్ద తిరుకాప్పు ప్రక్కగా నుంచున్నారు. అర్చకులు శ్రీస్వామి ప్రదోష ఆరాధన కావించారు. శ్రీ విరజ బిడ్డనక్షత్రం పూర్వ ఫల్గుని (పుబ్బా - తమిళం - పూరం) [1]గోదాదేవి పేర అర్చన చేయించెను.

---

1. గోదాదేవి - అగని = ప్రశాంతమైన వెలుగు + దా = ఇచ్చు నట్టి + దేవి = శ్రీ లక్ష్మి ప్రశాంతమైన వెలుగు నిచ్చిన శ్రీ లక్ష్మి.

పిమ్మట అర్చకులు కొబ్బరికాయ కొట్టి కర్పూరహారతి నిచ్చుచుండ శ్రీ ఆళ్వార్ మంగళా శాసనం కావించారు. అర్చకులు శ్రీస్వామికి అలంకరించబడిన ఒక చిన్న పూలసరం బిడ్డకు హారంగావేసి హారతి, నిమిరారు. ముప్పురికీ శఠగోపమర్పించారు. తీర్థం స్వీకరించి అర్చకుల సెలవు పుచ్చుకొని వెండి పళ్లెం వగైరాలు తీసికొని తిరుముత్తం ప్రదక్షణించి తిరుకాప్పు వద్దకు వచ్చి శ్రీస్వామికి అభివందన మర్పించి గృహానికి విచ్చేశారు.

శ్రీగోదాదేవి - వృద్ధి పక్ష చంద్రబింబం వలె ప్రవర్ధిల్లు చున్నది. విద్యాభ్యాసం వయసు రాగనే పూజా పురస్కారాల అనుష్ఠేయ క్రమంలో శ్రీస్వామిని ఆరాధించి, శ్రీ సరస్వతీ పూజలొనర్చి గురువు వద్ద విద్యారంభం చేయించారు.

విద్యయే శ్రీ కదా! గురువు ఒకింత నేర్పగా ఆమె రెండింతలు విద్యార్జన చేయసాగినది. భాషలో సకల శాస్త్రాదులలో విదుషీమణియై విద్యోతించినది. పితుశ్శత గుణీయై = తండ్రి కంటే వంద రెట్లెక్కువ సౌశీల్యమై వర్ధమాన మొందినది. శత బంధువై = అందఱికీ అత్యంత ప్రియబంధువై వర్తిల్లుచున్నది. అందఱినీ ప్రీతితో పలుకరించుట వలన, మధురముగా సంభాషించుట వలన ఆమెతో అందఱు మాట్లాడుటకు ప్రియపడెడివారు. ఆమె నిజంగా లక్ష్మీదేవియేనని సంపూర్ణ విశ్వాసంతో గారవించేవారు. నిజంగా శ్రీలక్ష్మియే కదా! అలాగే సర్వసౌష్ఠవంతో - సౌందర్యంతో - సౌమ్యత్వంతో - మూర్తీభవించిన సౌమంగల్య లక్ష్మీదేవియై శోభిల్లుచున్నది. (సౌమ్యత్వం = ఋజుత్వం - సాధుత్వం - దయాళుత్వం)

శ్రీ ఆళ్వారుతో ప్రభాతంలోనే లేచి ప్రక్కన కూర్చొని ఆయన ప్రార్థనల పాశురములను వింటూ ఆయనవలె తన్మయ యగును. ఆయన వలె ఆ బాల్యంలోనే స్నానాదులు ముగించి పూజామందిరంలో దేవతార్చనాది ప్రార్థనలో కూర్చొనును. పూల పుట్టిక దాల్చి శ్రీస్వామిని స్మరిస్తూ పోతున్న తండ్రి వలె - స్మరిస్తూ పుష్పవనం ప్రవేశించును. తండ్రి శ్రీస్వామిని ప్రార్థిస్తూ పాడే పామాలై వింటూ వనమాలికి = శ్రీవిష్ణువునకు - ఎలా మనోహరంగా మాలను కదంబించి కట్టాలో - అందుకు అనువైన పూలరకములను సేకరించి పుష్పపుటిలో చేర్చుకొని తండ్రి వెంట గృహమునకు విచ్చేయును. తండ్రితోపాటు పాదక్షాళనం చేసికొని

పూజా మందిరంలోనికి వెళ్లును. తండ్రి పామాలై ప్రార్థనతో మాలలు కూర్చుచుండ వింటూ రకరకాలుగా పూలను అందించుచుండును.

అనంతరం తండ్రితో కలిసి ఆలయం వెళ్ళి తండ్రి ఎలా శ్రీస్వామి పాదముల కడ భక్తితో పాశురం పాడి ప్రార్థించి పరవశించునో, అలాగే ఆమె సైతం వింటూ పారవశ్య మొందును. తండ్రితో కలిసి చెంపలు వేసికొనును. అర్చకులు ఆరాధనాది పూజలు పూర్తిచేసి తీర్థ ప్రసాదాలు ఇయ్యగా తండ్రివలె పరికిణి = గాగరా - ఉంచి, పుచ్చుకొనును. కన్నులకు హత్తుకొని స్వీకరించును. శేషతీర్థాన్ని శిరమున అలదుకొనును. పుష్పపుటిని స్వీకరించి తండ్రితో కలిసి గర్భాలయం ప్రదక్షణించి గర్భాలయం పవిత్ర ద్వారం ఎదుట తండ్రితో చాగిలపడి మ్రొక్కి చెంపలు వేసికొనును. తండ్రితో కలిసి అర్చకులకు నమస్కరించి గృహానికి విచ్చేయును.

అర్చకులు - అంతా తండ్రిలా అనువర్తిస్తున్నది. తండ్రి శిక్షణ! అని - పరస్పరం మాట్లాడుకొన్నారు.

రోజూ సాయంత్రం తండ్రితో వెళ్ళి ముందు చిన్న బుంగతో నీళ్ళు తెచ్చి తులసీ వనానికి పోసి,పిదప పూల మొక్కలకు, తదితర చెట్లకు పోయును.

గృహమునకు వచ్చి కాళ్లు చేతులు ముఖము కడుగుకొనును. తల్లి శ్రీ విరజ - రోజూ. ఉదయం = సాయంత్రం పూజా మందిరంలో దీపారాధనం చేసి శ్రీస్వామి పటమునకు పూదండ అర్పించి అరటి పండు నివేదించి హారతిచ్చును. ఉదయం వేళ తండ్రితో కలసి పుష్పప్రచయనానికి వెళ్లుట వలన సాయంకాల పూజలో కలసికొనును. అలా ప్రక్షాళనం చేసికొని తల్లితో కలసి హారతిచ్చుచు తండ్రి చేయు మంగళాశాసనం కావించును. తల్లితో కలసి ఆసీనురాలై కొంతసేపు శ్రీస్వామి స్తోత్రం పఠించి తల్లితో చాగిలపడి మ్రొక్కి చెంపలు వేసికొనును.

శ్రీ గోదాదేవి - ఒకరోజు తండ్రిని తిరుపుట్టం పెట్టి ధ్యానముద్రతో తీర్థం పుచ్చుకొను విధానాలను గూర్చి శిరంపై అలదుకొనుటను గూర్చి, చెంపలు వేసికొనుట గూర్చి వివరం విచారించెను.

తీర్థం పుచ్చుకొను విధానాలనుగూర్చి క్రితం తెలిపిన వివరణలను విశదీకరించెను. చెంపలు వేసికొనుట గూర్చి -

శ్రీ ఆళ్వార్ - ఇలా వివరించెను. అణు వణువున క్షణ క్షణమున మన కెఱుకలేక ఎన్నో దోషాలు అంటుకొనుచుండును. ప్రకృతి యొక్క వ్యవస్థ అలాంటిది. మనలను తన వ్యవస్థాగతిలో బంధించి సాగించు కొనుటలో మనసా, వాచా - కర్మణా - మన అనవధానతలో = ఏమఱిపాటున - నిగూఢ దోషాలు ఆపాదిల్లు చుండును. మనం భగవత్ స్తుతితో = స్మృతితో సర్వదా సాగుచుండవలెను. ఆలయంలో దైవసమక్షంలో, పరోక్షంలోను, జీవిత సర్వస్వం దైవమే అని - నివేదిస్తూ చెంపలు వేసికొనుట వలన - తెలిసి, తెలియక జరిగిన సకల దోషాల నుండి దైహికంగా మానసికంగా పరిశుద్ధి జరుగును.

సూర్యవంశం అనగా శ్రీ రాములవారి వంశం. ఆ వంశంలో ఒకానొక రాజుకు సంతానం కలుగలేదు. కులగురువు శ్రీ వసిష్ఠుల వారికి తన కొఱతను విన్నవించెను. ఆ ఋషి - గత జన్మలో నీవు రాజువు. సాయంవేళ అశ్వారూఢుడవై వస్తున్నావు. నీ ఎదుట ఒక లేగ = చిన్న ఆవుదూడ - అంబా! అని అరుస్తూ ఎదురైనది. ఎందుకలా ఒంటరియై తల్లి ఆవును వెతుకుచున్నది? దాని తల్లి ఆవుకు ఏ ప్రమాదం = ఉపద్రవం - కలిగినది? అనెడి పరిస్థితులను గూర్చి విచారించక ప్రమత్తుడవై = ఏమఱిపాటు గలిగి - అనాలోచనగా సౌధం చేరుకొన్నావు. ఈ కారణాన సంతతి కలుగలేదు. పశుశాలలో రాణితో కలిసి ఆరు మాసాలు పశుశాలను శుభ్రపఱచుచు అచ్చటే ఆహరిస్తూ రేయింబవలు అచ్చటే వసించు చుండిన సంతతి కలుగునని బోధించెను. చూశావా తల్లి! తెలియక ఆపాదిల్లిన దోషం?

గృహంలో - [1]చీపురుతో పైన బూజు దులుపుట వలన, నేలను చిమ్ముటవలన - [2]ఱోలు వద్ద - నూఱు[3] కొనెడి ఱాయి వద్ద - [4]నీళ్ల బుంగల వద్ద - [5]వంట పొయి వద్ద - ఇలా మన కెఱుకలేక సూనము = హింస - జరుగుట

1. వాక్యూం క్లీనర్ వలన, 2. గ్రైండర్ వలన, 3. మిక్సీ వలన, 4. వాటర్ ఫిల్టర్ వలన, 5 స్టౌవ్ వలన (గ్యాస్ స్టౌ) ఇట్టి నేటి విధానాల వలన.

వలన దోషం మనపై బడుచుండును.

మనం వాసానికై గృహం నిర్మించు కొంటాము. కాని గృహంలో బలవంతంగా చీమలు - దోమలు - నల్లులు - ఈగలు - చిమ్మటలు - సాలె పురుగులు -బల్లులు - బొద్దింకలు - ఎలుకలు - పంది కొక్కులు - గబ్బిలములు - పేల్లులు - తేళ్ళు - పాములు - చెవిలో దూచ్చే పాములాంటి సన్నని చిన్న పురుగులు - ఇలా నానావిధాలైన జీవులు, సూక్ష్మ క్రిములు - చేరిపోతవి. ఇదే ప్రాకృతిక వ్యవస్థలో జవాళియొక్క పోక. మనమేమి చేయగలం? చూడు తల్లీ! ఇట్టి వధాత్మక ప్రాకృతిక వ్యవస్థలో జీవించవలనా? లేక ప్రముదాత్మక జీవితం కావలెనా? జన్మ మహిష్ఠత ఏమిటి? కేవల అజ్ఞానం! మనం అజ్ఞానులం కాము! జ్ఞానాత్మలం. ఆత్మతో ఆత్మం మవ్వాలి!!

జీవం మనుగడకే ఈ అఘోర ప్రకృతిలో పూచీ లేదు. అథవా ఎన్నెన్నో సూక్ష్మ విష క్రిమి కీటకాలతో పోరాడి మొండితనం దాల్చి జీవం జన్మనెత్తినా, శత్రుజీవుల హింస. భయంకర వ్యాధుల హింస. ఆయువు కాల పర్యంతం బ్రతుకుటకు సైతం రక్షణ లేదు. ఇలాంటి నానా విధ ఆపదలలో జీవం మానవులై వివిధ జీవవర్గాలైన జన్మలను పొంది బ్రతుకు సాగిస్తున్నది.

పుష్పాల సేకరణలో సూక్ష్మ జీవులెన్నో నశించగలవు. మనము బాగా పూచిన పువ్వులనే గిల్లుకోవాలి. మొగ్గలను, అరవిరి పుష్పాలను కోయకూడదు. అవి తల్లి ఒడిలో చంటి పాపల్లాంటివి. అందువలన ఎంతో దోషం. పూర్ణంగా పుష్పించినవి ఎటూ వాడిపోయి రాలిపోగలవు. అలాంటి వానిని సైతం గిల్లుకొనుటలో చెట్లు బాధపడ్తుంటవి. చెట్లను నాటి పెంచుట వఱకే మనిషికి అధికారం. నఱికివేయుటకు అధికారం లేదు. ధర్మమూ కాదు. చెట్టుకు తరువు అని పేరెందుకనగా పెట్టి పెంచిన వారిని ఇట్టి భయంకర ప్రకృతి విశ్వం నుండి తరింప చేయునట్టిది.

మన వలననే ప్రాణానికి, ప్రాణులకు - ఆపద వాటిల్లునపుడు - విశాల విశ్వ ప్రకృతి వ్యవస్థలో ఎన్నెన్ని గండాలు! కనుకే చెంపలు వేసికోవడం! కొందరైతే

గుంజిల్లు రెండు చెవులూ పట్టుకొని పెట్టుంటారు! వారెంతటి భక్తులో!

ఇలా విన్నప్పటి నుండి ఆమె తండ్రి వలె నడువ ఆరంభించినది. అంతేకాక శ్రీస్వామి స్మృతితో సతతం సంయోగ మొందియుండును. శ్రీ ఆళ్వార్ పసితనంలో శ్రీ బాలకృష్ణునితో కలిసి మానసిక విహార భూమిలో క్రీడించుచూ ఆయన లీలల వినోదించినట్లే - శ్రీగోదాదేవి సైతం ఊహా విహ్వాత భూమిలో బాలకృష్ణునితో గోపికల బృందంతో తానూ కలిసి హేలలు ఖేలలు ఆడుచూ ఉల్లాసమొందినట్లు ఊహించుచూ ఊగిపోవును. నిత్యనిరంతరం ఇలా శ్రీ కృష్ణుని తలపోయుచూ మానసికానందంతో మలయు చుండును.

శ్రీ కృష్ణుని గూర్చి ఇలా భావానందంతో బాల్యము కౌమారముల నుండి తుదకు తరుణ ప్రాయం చేరుకొన్నది. ఈ తారుణ్యంలో శ్రీకృష్ణ ప్రేమ తారాస్థాయికి చేరుకొన్నది.. తారాపథంలో రోహిణీ నక్షత్రాన్ని తత్పతి చంద్రుడు ప్రక్కగొనినప్పుడు - తారారోహిణి, చంద్రునితో జంటగొనినట్లు, శ్రీస్వామితో తాను జంటగొనిన భావన పొందుచుండును.

మామిడి చెట్టున కోకిల పాడుచుండ - ఆ, కలకంఠమును శ్రీకృష్ణుడు పంచమస్వరంలో మురళిని మేళవించి మధుర మధురంగా గానమొనర్చినట్లు వేడుక పొందును.

పుష్పవనం వెళ్ళినపుడు మంజిమ పుష్పనికుంజము, చాటున = సొగసైన పూపొద మాటున - బృందావన క్రీడి శ్రీకృష్ణమూర్తి తనను పట్టుకొనుటకై దాగి ఉన్నట్లు భ్రమించును.

చాంపేయలత = సంపంగి పూతీగ - బాలఅశ్వత్థ వృక్షమును సరళయాయినియై జంటగా ఉండుట కాంచి, ఆ - వాతరంగ స్వనమును = ఆ చెట్టు గాలికి గలగల లాడు శబ్దమును - అశ్వత్థుడు = శ్రీకృష్ణమూర్తి - ఆ చెట్టు ఆకుల మధ్య దాగి తనను ఆ చాంపేయలతవలె జంటగొనుము! అని - పలుకరించు చున్నట్లు భావించుకొని ఆ తరువు ముంగిట ఆగి వినుచుండును. (సరళయాయినియై = చుట్టుకొని ఆలంబనము పొంది ప్రాకునట్టిదై)

పుష్పవనం కొలనులో సూర్యోదయమందు విరియుచున్న పద్మములను కాంచి పద్మహాసుడు = తామర పూవులా నగుమోము కలిగిన శ్రీకృష్ణమూర్తి లీలా వంతుడై ప్రతిపద్మంలో నుండి తనను చూచి నవ్వుచున్నట్లు వానిని గిల్లు కొనక సిగ్గిల్లి వెనుకకు పరుగిడి వచ్చును.

పూర్ణ చంద్రుని నీలాంకం = మచ్చ చూచి పూర్ణ సుందరుడు = లోకుల చిత్తమును దోచెడి వాడైన శ్రీకృష్ణమూర్తి - అందుండి తనతో దాగుడు మూతలాడుచున్నట్లు తలచి తటాలున సిగ్గుపడి పయ్యెటతో ముఖము మూసికొనును.

కన్ను మూసినా కన్ను తెరిచినా కనుంగవలో శ్రీకృష్ణమూర్తి తనను జంటగొనుచున్నట్లే తోచుట వలన నిర్భరోత్కంఠితయై - శ్రీకృష్ణా! హృదయేశా! అని -గళమెత్తి పిలుచును.

తల్లి - పరుగిడివచ్చి - ఏమైనది తల్లీ! అని - అడిగెను.

శ్రీ గోదా - చూడమ్మా! స్వామి! పలకడం లేదు!

తల్లి - పిచ్చి తల్లీ! స్వామి పలుకుతాడా!! అమ్మ?

తండ్రి - తన ఆత్మజ శ్రీస్వామినే సదా సంభావించుచు సంపూర్ణ భక్త హృదయయై యుండుట చూచి మిక్కిలి సంతుష్టు డగుచుండెను.

పరస్పరం ప్రేమికుల అనురాగం త్రివిధాలని మనస్తత్వ ప్రాజ్ఞులు ఇలా తార్కాణించారు.

మంజిష్ఠారాగం- ఈ అనురాగం బాహ్యాంతరములందు అత్యంత ప్రగాఢమై కనిపించుచు జీవితాంతం అక్షయంగా నుండునట్టిది. ఇది మంజిష్ఠ అనెడి లత నుండి రసము పిండి వస్త్రానికి అద్దిన ఈ వన్నె శాశ్వతమై యుండును. ఈ రాగంవలె ప్రేమికుల రాగం ద్యోతిల్లు చుండును. రాగం = ప్రేమ, వన్నె, ఎఱుపు, సంగీత రాగం. - శ్రీ గోదాదేవి హృదయాంతరంలో గల రాగం ఇట్టిదే!

నీలిరాగం - ఈ అనురాగం బాహ్యమై అంతగా ప్రకటం కాదు. కాని

హృదయాంతరంలో నిండుకొని అత్యంత గాఢంగా పాదుకొని యుండును. నీలిచెట్టు ఆకుల నుండి తీసిన పసరుతో నీలిమందు కాచి బట్టలకు అద్దుదురు. ఈ నీలి రాగం వీడని యట్లు ప్రేమికుల రాగం శాశ్వతమై శోభిల్లు చుండును.

కుసుంభరాగం - ఈ అనురాగం బాహ్యమై మిక్కిలిగా వ్యక్తమగును. కాని ఆ సమయానికే అది ప్రకటింపబడును. కుసుంభం అనగా కుంకుమ పూవు చెంగావివలె చూపట్టి - పేలవమై తీసి పోవునట్లు ప్రేమికుల రాగం ఆభాసై పోవును.

శ్రీకృష్ణానురాగం మానస సరస్సున ఇట్లు నిండుకొని తొణికిసలాడుట వలన పితామహి కాలిమెట్లు నగలు - తల్లి నగలు, వీనిలో తనకు తగినవి తొడిగి పట్టుచీర కట్టి, ఒక దినం చక్కగా శృంగారించుకొని శ్రీస్వామికి తగిన వధువునా? అని దర్పణం ముందు = చూపుటద్దం ఎదుట - దర్పంగా నిలచి = పోలికగా నిలబడి చూచుకొనెను. వాస్తవమై వాంశిక = మురళి వాయించు - శ్రీకృష్ణమూర్తి జంటగొని దర్శనమిచ్చెను.

శ్రీ ఆళ్వార్ - ఆమె అనురతి స్థితిని పాశురంగా పాడి అశ్రువులు స్రవించ శ్రీస్వామికి నివేదించుకొనెను. పితృమూర్తి కదా!

శ్రీగోదాదేవి - పితృ హృదయం జాలిపొంది నివేదించుకొన్న సంగతులు తన చెవులలో ప్రతిధ్వనించుచు శ్రీస్వామి పై అనురస తర్షమును మఱి మఱి పెంపుగ పెంచుకొనసాగెను. (అనురస తర్షమును = ప్రేమదప్పికను)

శ్రీ ఆళ్వార్ - ఆమె విషయమై అంతగా కంపించి పోవుటకు కారణం? ఆమె మానవాత్మయై ఉన్నది. శ్రీస్వామి పరమాత్మయై యున్నాడు. [1]సౌవ్రత్య శీలయై యుండి తుదకు సౌభాగ్య శీలగా పరిణమించినది. ఆమె అసంభావిత అభిలాషిణియగుట గుర్తించి తానే అభితాప మొంది అనుకూల మార్గమును అనుగ్రహింపుమని అంతరంగేశుని అర్థించు చుండెను. తనకై నివేదించుకొన్న ఆచూకి చరిత్రలో కానరాలేదు. అదేకదా పరమేశ్వరునికి ప్రపూర్ణంగా ప్రపన్నులైన వారి ప్రశ్రితశీలం!

---

1. సౌవ్రత్యశీలయై = మహాభక్తురాలై. సౌభాగ్యశీలగా = గాఢదాంపత్యప్రేమగా

మఱి ఆత్మజితయైన శ్రీ గోదాకై మాత్రం? తను విశిష్టతమ దమన మానసిక నిగ్రహం సంపూర్ణంగా సడలించుకొనుటే ఇది! మమత మహార్మిలనే మరులు గొలిపి - హ్లాద విషాదములందు మనో నిశ్చలత్వ పునాదులనే - బీటలు వాఱ్చి గడగడలాడించి బలహీనం చేస్తుంది.

వ్యాసాయ విష్ణు రూపాయ - అని ప్రసిద్ధి. అంతటి వ్యాసుల వారే తన శిశువై ఆవిర్భవించి పాఱిపోవు శ్రీశుకునికై తన స్థితిని మఱచి మాలిమితో = వాత్సల్యంతో వత్సా! వత్సా!! అని - పిలుచుచు పరుగెత్తెను.

ఆది మనీషియై బ్రహ్మ నుండి ప్రభవించితినని యోగవాసిష్ఠంలో వచించిన మహాద్రష్ట - బ్రహ్మర్షి - అయినట్టి శ్రీ వసిష్ఠులు తన నూర్గురు కుమారులను శ్రీ విశ్వామిత్రుడు అమానుషత్వంతో మారణ మొనర్చినందుకు - వంశమే క్షయించి పోయినది, హృదయ విరోధంతో కన్నీరు కార్చుచు ప్రాణత్యాగానికి పర్వతోన్నత మందుండి దొర్లిపడెను.

ఋషభదేవుని కుమారుడు భరతుడు - కారుణికుడై లేడి కూనను రక్షించి పెంచుటచే మమకారం కలిగి మరులు = అనురాగం - పెంచుకొనెను. లేడి కూన వయసు వచ్చి అరణ్యములోనికి మగలేడికై వెడలిపోయెను. పాఱిపోయిన లేడి వ్యామోహముతోనే శరీరము విడిచెను. పునః రెండు జన్మలెత్తి జన్మ ఘోరాలను అనుభవించెను. ఘోర బాధలలో నోరు కదపనందున జడభరతుడని పేరయ్యెను.

కనిన మోహం కన్న పెంచిన వ్యామోహమే పెనగొనును. రాజైన భరతుడు మాయాత్మక విశ్వం నుండి విముక్తుడై నిర్మలాత్మగా నిశ్చలించి పోవుటకై వానప్రస్థాశ్రమ పరమలక్ష్యాన్ని మరచిపోయెను. కారుణ్యంతో లేడి కూనను పెంచెను. నిర్మలాత్మ అనగా కాఠిన్యమే కాదు కారుణ్యం సైతం లేనట్టిది. నైర్గుణ్యం= సద్గుణం = హేయగుణం లేమి.

శ్రీ ఆళ్వార్ యొక్క మాయాత్మక మనస్సు శ్రీ గోదాదేవి అవతారమూర్తి భగవతి శ్రీ మహాలక్ష్మి అనెడి సత్యాన్ని విస్మృతింపచేసినది. పెంచిన వాత్సల్యంతో మనిషిగా భావించి ఆమె భగవంతుని పతిగా వాంఛించుట అసంభవమని తలచి

బాధపడసాగెను.

నది సాగిసాగి నదీశునే = సాగరాన్నే - చేరుకొంటుంది! అలా హరిణి = లేడి - జవ్వనం కాగా హరిణం కొఱకు అరణ్యానికి పాఱిపోయెను. ఈ స్వాభావిక సత్యాన్ని శ్రీ ఆళ్వార్ మరులుతో మఱపు చెందక, జరుగ నున్నది జరిగియే తీరుతుందనెడి స్మృతితో = జ్ఞప్తితో - నుండిన హృదయ వ్యథకు ఆస్కారమే లేకుండును!

కాని - మహర్షుల మనో భూమిలోనే మాయా శీల వృక్షం దృఢతరంగా వేర్లూనుకొంటుంది. అందుకే శ్రీ వ్యాసర్షి - శ్లో॥ బలవానింద్రియగ్రామో విద్వాంస మపి కర్షతి - అని వ్రాశారు. అనగా - అరణ్యంలో కొండ గుహలో ఇనుప గోచులు కట్టుకొని తపస్సొనర్చు మహర్షులే - బలీయమైన ఇంద్రియాలకు లోబడిపోతారు!

శ్రీ గోదాదేవి శ్రీస్వామికి తానూ తండ్రీ కూర్చిన మాలలను శ్రీస్వామిపై గల అత్యనురాగంతో ధరించి శ్రీస్వామికి సామ్యమై ఉన్నానా? అని ముకురంలో చూచుకొని పొందిక కలిగియున్నట్లు తృప్తి చెందును. తండ్రి రాకకు పూర్వమే మాలలు పుటిలో దాచివేయును. ఇలా ప్రతిదినం తాను వధువుగా శ్రీస్వామి వరుడుగా తలచి అద్దం ముంగిట చూచుకొనును.

అట్టి ఆముక్త మాల్యములను, అనగా ఆమె ధరించి తీసిన పుష్పమాలలను శ్రీ ఆళ్వార్ తాజా మాలలుగానే శ్రీస్వామికి సమర్పించి సేవించు చుండును. గత దినముల కన్న అత్యంత సౌందర్యం సౌరభం, కలిగి మాలలు శోభిల్ల తొడగెను. శ్రీస్వామి తిరుముఖ మండలం సైతం వినూత్న లావణ్యంతో వెలుగు లీన ప్రవర్తిల్లెను!

• అర్చకవర్గం ఈ దివ్యత్వాన్ని కాంచి అమిత విచిత్ర మొందుచుండిరి.

శ్రీ గోదాదేవి - రోజువలె తోమాలలు దాల్చి అద్దం ముందు శ్రీ స్వామిని జతకొన్నట్లు భావించి చూచు చుండెను. శ్రీ ఆళ్వార్ రాకను సైతం తెలియని స్థితిలోని మగ్నయై యుండెను.

శ్రీ ఆళ్వార్ - ఆమెను చూచి అతి విచిత్రమైన ప్రవర్తనగా, అతి చాపల్యమైన వాంఛగా, శ్రీస్వామికి అతి అపచారమైన చేష్టగా తలచి గుండె దడదడలాడినది. ఎట్లో తమాయించుకొని పొడి దగ్గు నటించెను. అప్పుడు సైతం ---

శ్రీ గోదాదేవి - మగ్నురాలై పోయిన అనురాగ మానస సరోవర అగాధం నుండి తేలి రాలేదు.

శ్రీ ఆళ్వార్ - అనురాగ ఆత్మజ! ఏమి అనుటకూ మనసు రాక ఎదుట వెళ్ళి మెల్లగ - అమ్మా బిడ్డా! రోజూ ఇలాగే చేస్తున్నావా? పరమాత్మకు అర్పించు మాలలు నీవు ధరించవచ్చా? అపచారం కదా తల్లీ! పసితనంలోనే భక్తితో ఉండిన నీవు ఇలా చేయవచ్చా? ఈ సాహసచర్య తగదు మా అమ్మా! పరంధామునికి పరమ భయభక్తులతో సేవ చేయాలి! అని - ప్రశాంతంగా హితవచనాలు పలికారు.

శ్రీ గోదాదేవి - శ్రీస్వామితో జంటగొని మానస సరోవరంలో మునిగిపోయి ఉన్నది. బాహ్యావరణలోనికి రాలేదు. అవేవీ ఆమెకు వినిపించలేదు. తండ్రి సైతం కనిపించలేదు.

శ్రీ ఆళ్వార్ - కాస్త బిగ్గరగా - అమ్మా గోదా!

శ్రీ విరజ - ఆ కంఠం విని వేగంగా వచ్చిన గోదాను చూచి అమిత ఆశ్చర్యంతో - ఇదేమిటండీ! స్వామి మాలలు ... ...

శ్రీ ఆళ్వార్ - నువ్వు చూడడమే లేదా?

శ్రీ విరజ - చూస్తే విడుస్తానా? నేనేదో దైవధ్యాసతో పనుల్లో ఉంటాను. - కాస్త ఎలుగెత్తి -గోదా! అని పిలిచెను.

శ్రీ గోదాదేవి - బాహ్యస్థితికి రాలేదు.

ఇద్దఱూ - బిగ్గరగా - గోదా! అని - పిలిచారు.

శ్రీ గోదాదేవి - తటాలున - ఆ! అని - కంపిస్తూ బాహ్యస్థితికి వచ్చి - ఎదుట ఉన్న తండ్రిని చూచింది. సదా ప్రశాంతంగా ఉన్న ముఖం ఏదో బాధతో

కంది యుండుట చూచి - ఏనాడూ ఇలా చూడని ముఖం చూచి పెద్దగా ఏడుస్తూ తండ్రిని కౌగిలించుకొని వెక్కి వెక్కి ఏడ్వనారంభించినది!

శ్రీ ఆళ్వార్ - ఏనాడూ చిన్నగానైనా ఏడ్వని ఆత్మజ ఇలా ఏడవడం చూచి - నేనేమన్నాను మా అమ్మా! ఏడవకు తల్లీ ఏడవకు! వీపు తట్టుతూ ఓదార్చెను. ముఖం పట్టి చూచి -కన్నీరు తిరుపుట్టంతో తుడిచి చాలాసేపు ఓదార్చెను.

శ్రీ గోదాదేవి - తండ్రి మోము ప్రశాంత స్థితి పొందిన పిదప శాంతించినది. ఇంతకూ ముఖ్య విషయమేదో అర్థం కాలేదు - ఆమెకు!

శ్రీ ఆళ్వార్ - ఆమె వినిపించుకొన్నదని అపోహ పడెను ఆమె చిబుకం పట్టుకొని - ఈవిషయాన్నే మాటికి తలపోస్తూ విచారించకు తల్లీ!

శ్రీ విరజ - ఆ మాలలు పరమేశ్వరునికి కదా తల్లీ! రోజా ఇలాగే చేస్తున్నావా అమ్మా! వానిని మనం ధరించరాదు తల్లీ!

శ్రీ ఆళ్వార్ - నువ్వు పసిబిడ్డవు. మనస్సింకా పెరుగలేదు. కావలిస్తే నీకొక మాల కట్టుకొందాము.

శ్రీ విరజ - అలా చెయి తల్లీ!

శ్రీగోదాదేవి - అమాయకంగా - క్రింద కాలిబొటన వ్రేలు రాచుతూ తల వంచుకొని - మెల్లగా, నేను నేను స్వామి ప్రణయిని కదా అమ్మా!

ఇద్దఱూ - కంపించి పోయారు.

శ్రీ ఆళ్వార్ - మాఱు పలుకక పూలపుట్టిక స్వీకరించి శ్రీస్వామికి నమస్కరించి చెంపలు వేసికొని, శ్రీస్వామిపై పామాలై పాడుకొంటూ పుష్పవనం వెళ్ళారు.

శ్రీ విరజ - వెళ్లు తల్లీ! వెళ్ళి ముఖం కడుక్కో! అని - వంటింటికి వెళ్ళెను.

శ్రీ ఆళ్వార్ - పూలు సేకరించుకొని ఇంటికి వచ్చి పూజా మందిరంలో

పామాలై పాడుతూ మాలలు కూర్చుచుండెను - కన్నీరు పుష్పాలపై పడకుండా తుడుచుకొనుచూ!

శ్రీ గోదాదేవి - తాను సైతం అశ్రువులు తుడుచుకొనుచూ తండ్రితో కలిసి మాలలు కూర్చుచుండెను. తండ్రిని - ఎందుకు నాన్నా దుఃఖిస్తున్నారు?

శ్రీ ఆళ్వార్ - శ్రీస్వామిని తప్పును మన్నించుమని ప్రార్థిస్తున్నారు. కాని శ్రీస్వామిని ప్రార్థిస్తున్నానని - మరుగు పుచ్చి చెప్పి, నువ్వెందుకమ్మా! కన్నీరు విడుస్తున్నావు? తప్పును తెలుసుకొన్నదేమోనని.

శ్రీగోదాదేవి - శ్రీస్వామి పరమ వైకుంఠ ధామంనుండి విశ్వతలరంగంపై శ్రీరంగనాథులై తన ప్రేమికులతో క్రీడించుట తలచి - మీరు శ్రీవారిపై పాడ్తున్న పామాలై విని సంతోషంతో వస్తున్న కన్నీరు అని - తుడుచుకొనెను.

శ్రీ ఆళ్వార్ - తోమాలై ముగించి మెల్లగ పామాలై కీర్తిస్తూనే పుష్పపుటితో ఆలయానికి నడుస్తున్నారు శ్రీ గోదాచేష్టకు బరువెక్కిన గుండెతో! ఆలయ ప్రాంగణం చేరి పూల పుట్టికను భుజాన దాల్చి - కప్పుకొన్న తిరుపుట్టం నడుమున బిగించి పాదక్షాళనం చేసికొని తిరుముత్తం కేగారు. రోజులాగా అర్చకాళికి ప్రాంజలి ఘటించి పుటికను అందిచ్చారు.

వారు - ప్రత్యంజలితో స్వీకరించారు కందియున్న శ్రీ ఆళ్వార్ ముఖం ఆలోకిస్తూ ..

శ్రీఆళ్వార్ - శ్రీస్వామి తిరువడికడకు వెళ్ళి - శత సహస్ర బంధూ! అని -చేతులు శిరంపైకెత్తి పాశురం పాడారు. చాగిలపడి మ్రొక్కి చెంపలు వేసికొని కారే కన్నీరును తిరుపుట్టి కొంగుతో తుడుచుకొన్నారు. (శత సహస్ర బంధు = అనేకానేక భక్తులను అనుగ్రహంతో బంధించుకొనువాడు) తిరుముఖ సన్నిధికి విచ్చేశారు.

అర్చకాళి - తోమాలలు వనమాలలు హేమాంబరుడైన శ్రీస్వామికి హావణించి అర్చన ఆరాధనాది సకల సేవలు చేసి హేమరశ్మి = కర్పూర హారతిచ్చారు.

శ్రీఆళ్వార్ - మంగళాశాసనం చేశారు. అభివందన మర్పించారు.

అర్చకాళి- హారతి,శఠగోపం తీర్థ ప్రసాదాలు శ్రీ ఆళ్వారుకు సమర్పించారు.

శ్రీస్వామి -ఈనాడు హేమాంభోరుహ తిరుముఖ మండలం నీలోత్పలం వలె - కదంబ తిరుమాలలు విష్ణు క్రాంత సుమములవలె = నల్లదింటెనపూలులాగా శోభా సౌరభ రహితములై తోచుచుండెను.

అర్చకాళి - శ్రీ ఆళ్వార్ వదనం సైతం మంగళకరంగా కళకళ లాడు చుండినట్టిది కందిపోయి ఉండుటకు కారణం అడుగలేక మౌనం వహించారు!

శ్రీ ఆళ్వార్ - రోజువలె శ్రీవారికి అభివందన మర్పించి - నంబివర్గానికి వినయాంజలి ఘటించి పుష్పపుటి దాల్చి సెలవు పుచ్చుకొని గర్భాలయం ప్రదక్షణించి తిరుకాప్పు ఎదుట చాగిలపడి మ్రొక్కి చెంపలు వేసికొని, గృహానికి వెళ్ళారు.

పాదప్రక్షాళనం చేసికొని మౌనంగా లోనికి వెళ్ళి పుటిని పూజా మందిరంలో పెట్టి శ్రీస్వామికి నమస్కరించి ఆహరించక పడుకొన్నారు శ్రీస్వామిని స్మరిస్తూ! మూడవ జాము ముగియగనే పుష్ప వనానికి వెళ్ళి శ్రీస్వామి పామాలై పాడుతూ చెట్లకు నీళ్ళు పోసి నాల్గవ జాము కడపట గృహానికి విచ్చేసి ముఖము పాదములు ప్రక్షాళనం చేసికొని లోనికి వెళ్ళారు. తల్లీ కుమార్తెలు పూజా మందిరంలో సాయంకాలం ఆరాధన చేసి హారతిచ్చారు. శ్రీ గోదా మంగళా శాసనం చేస్తున్నది. శ్రీస్వామికి అభివందన మర్పించి చెంపలు వేసికొని మౌనంగా వెళ్ళి పడుకొన్నారు శ్రీస్వామిని స్మరిస్తూ!

శ్రీ విరజ - మధ్యాహ్నం ఇప్పుడు భోజనం చేయకుండానే పడుకొన్నారు. వచ్చి భోజనం చేయండి!

శ్రీ ఆళ్వార్ - బాగుండలేదు. మీరు భోజనం చేయండి!

శ్రీ విరజ - భోజనానికేమైంది? లేచిరండి?

శ్రీ ఆళ్వార్ - ఏమీ బాగుండలేదు! మళ్ళీ నన్ను పిలువవద్దు! ... నిద్రపట్టలేదు. శ్రీస్వామిని స్మరిస్తున్నారు.. తన కుమార్తెగా విశ్వసించి పొరపడ్డారు.

శ్రీగోదా ప్రవర్తనను అవగాహించుకొనక - పొరలి పొరలి పడుకొంటున్నారు. ఆహారించకుంటే సులభంగా నిద్ర రాదుకదా! ఆహారించని దైహిక కారణం + ఆవేదన పడే మానసిక కారణం - నిద్ర పట్టలేదు!

ఏ విషయంలో నైనా సమగ్ర అవగాహన లేనపుడు అపార్థం కలగడం మనస్సు స్వభావం! తానే స్వయంగా చూచినది - వినినది అసత్యం. సమగ్రంగా అన్వేషించి తెలుసుకొన్నదే సత్యం! అన్నారు ప్రాజ్ఞులు. సమగ్ర అవగాహన లేని పామరులలో పరస్పరం శత్రుత్వం - కలహాలు - కుటుంబ ఛిద్రాలు - జీవిత నష్టాలు - మొదలైన బాధలు క్రయించి తెచ్చుకొంటారు. ఛిద్రాన్వేషణం = తప్పులు వెతకుట - వలన తనకు తానే సంకెల బంధించుకోవడమే! తమిళంలో -కుర్టం పార్తాల్ సుర్టం ఇల్లై = తప్పులు పట్టిన నెయ్యము పట్టదు - అని సుభాషితం!

పరమాత్మ -అఘోర శీలమైన ప్రాకృతిక విశ్వాన్ని భరించు చున్నాడు. దౌష్ట్యులందు సైతం ఆత్మగా భాసించు చున్నాడు. (నెపములు తలచక)

ధరిత్రీ గోళం - విసర్జనలను విభీషణ కృత్యాలను జరిపెడి మానవాది సాకల్య జీవాళిని సహనయై భరించు చున్నది! (నెపములు తలచక)

సమగ్ర అవగాహన ఎంతైనా అవసరం! సమైక్యతానుబంధం అంతకన్నా అత్యంత ఆవశ్యకం!

శ్రీ ఆళ్వార్ - శ్రీ లక్ష్మీదేవియైన శ్రీ గోదాదేవిని స్వయంజాతగా మఱచి - స్వాత్మజగ, తలచి - ఆమె చేసిన కార్యం శ్రీస్వామికి అపచారంగా భావించి - వేదనతో నిద్రించకుండెను. తాను తెలియక సైతం ఏ జీవియందును - ఎవరియందును -ఏకగమ్యునియందును = పరమేశ్వరుని యందున్ను - ఎలప్రాయం నుండి చిన్నతప్పైనా చేసి ఎఱుగడు. అది స్వభావ మగుటయే ఇలా విచార పడుటకు కారణం!

చంద్రుడు - నిశీథినీ అంధకారాన్ని పాఱద్రోలినది మింటి నుండి మెల్లగ పడమట లోయవైపు దిగుచున్నాడు.

శ్రీ ఆళ్వార్ - ఆవేదన పొందిన మనస్సు అలసిపోయి కునుకు

పట్టతొడగెను.

ఒక మేధావి - ధ్యానయోగంలో చెదరిపోవుచున్న మనసును బలవంతంగా ధ్యానంలో, నిలుపుటకు నిరోధించవద్దు. అది కట్టుకు ఆగదు. తనకు తానై నిశ్చలించి పోవును అలసి అలసి! ఓరిమిగా వేచి ధ్యానంలో మగ్నమొనర్పుము! ఈ అభ్యాసం వలన ఇక చరించదు! చలించదు! అని - వ్రాసెను.

శ్రీ ఆళ్వార్ - మనస్సు అలా పాటునబడి నిద్రావస్థను చేరినది. అలసిపోయి గాఢనిద్ర. నిద్రలో కల, కలలో....

కలిమిసామి - అనగా లక్ష్మీపతి - అయిన పరమాత్మ. హేమవర్ణం కాంతిల్లే సురుచిర రూపదేహియై, హేమాంబరధారియై, వక్షః స్థలంలో శ్రీ వత్సంపై = తెల్లని రోమముల సుడిపైన - మణిమాణిక్యాలహారం. తిరుమాల, వనమాల, అలంకరణలతో -ప్రత్యక్ష మయ్యెను.

శ్రీ ఆళ్వార్ - పరమాత్మను దర్శించగనే - నడిమిన్నున పూర్ణచంద్రుని కాంచిన కడలి ఉవ్వెత్తున పొంగిపోయేలా, ఉల్లం ఉద్ధర్షంతో = మహోన్నతానందంతో కలలోనే శ్రీస్వామి పాదములపై చాగిలపడి, వదనాన్ని పాదముల కానిచి రెండు కన్నులతో రెండు పాదాంగుళులను హత్తుకొని, రెండు చేతులతో పాదాలను కౌగిలించుకొని హృదయం ద్రవించి మహోన్నతానందబాష్పములై కురియ అభిషేకించుచు పాశురం పాడి లేచి చెంపలు వేసికొని అత్యంత అభిరతి మతితో అభినమ్రుడై మోకరిల్లి అభివందన మర్పించుచుండ కరగిపోయిన గుండె భక్తి రూపకన్నీరై కారిపారుతున్నది.

పరమాత్మ - [1]భవచ్ఛేదియై - జాలికురియు పలుకులతో, ఆళ్వార్!గోదా

భవచ్ఛేదియై = జన్మబంధం త్రెంచువాడై, మమకారం = నాది అనెడి అభిమానం, మరులు = వ్యామోహం, అజ్ఞానం. ఋజురూపప్రాజ్ఞత్వం = యథార్థమైన జ్ఞానం, స్థిత ప్రాజ్ఞత్వం = ఏవాంఛలు లేని స్థితి, చలించని మనఃస్థితి. ఆముక్తమాల్యదార్పణం = ధరించిన మాలనొసంగుట- ఆండాల్ = భగవతి. ఆండాన్ = భగవంతుడు పసిమిగల మాలలు = సౌందర్యమైన పుష్పహారాలు, కౌశేయ చేలములు = పట్టుబట్టలు. సమ్యక్కు = సరియైన నిజమైన

ఎవరనే సత్యాన్నే మమకారంతో మఱచి పోయావు! నీ కుమార్తెగా మరులు పొందుచున్నావు! నీ ఋజు రూప ప్రాజ్ఞత్వం, స్థిత ప్రాజ్ఞత్వం, ఆమె అభిమాన అజ్ఞత్వంతో మూసి పోయినదా? ప్రమితి గత భక్తునికి ప్రపంచ గతరక్తునికీ వ్యత్యాస మేమిటి? మమ్మల్ని స్తుతించే పామాలై ఆలకిస్తూ నీతో కలిసి తిరుమాలై, తులసీ వనమాలై కూర్చి నముక్కు సూడి కొడుక్క వందచుడర్ కొడి, = అమందాను రాగంతో, మాకు ఆముక్త మాల్యార్పణకై అవతరించిన జ్యోతిర్ లక్ష్మి! విశ్వజనని! జ్ఞప్తికి వచ్చినదా ఆమె ఎవరని?

శ్రీ ఆళ్వార్ - బుద్ధి! బుద్ధి!! చెంపలు వేసికొనెను.

పరమాత్మ - ఆమె ఆండాళ్! పసిమిగల మాలలు + కౌశేయ చేలములు మా కేవిధంగా హ్లాద దాయకం? వాని అలంకరణలో + అర్పణలో - సంయోగ మొందిన సమ్యక్ భక్తి + సమ్యక్ ప్రవృత్తి మాకు ప్రహ్లాద ప్రదం! అట్టి ఆమె ఆముక్త మాల్యములే మాకు పురస్కరించగలవు! అని పలికి అంతర్ధాన మయ్యెను.

శ్రీస్వామికి అకృష్ణుడు అని యశోనామం. అనగా - నల్లని వన్నెలేని వాడు! అని. పూర్ణమైన హేమవర్ణాంగుడు అని ప్రతీతి. అనగా - జ్ఞానమే ప్రశాంత కాంతి రూపమై కలవాడు అని. అలా శ్రీస్వామి స్వప్నంలో శ్రీ ఆళ్వారుకు బుద్ధిని చిలికి జ్ఞాన నవనీతాన్ని విభాగించిన పిదప తటాలున నిద్రలోని కలనుండి కలదూపైన జాగ్రదవస్థకు మేల్కొన్నాడు.

శ్రీ ఆళ్వార్ - మేల్కాంచి చూడగా, నేత్రాలు అశ్రు బిందువులను రాల్చు చున్నవి. వక్ష స్థలంపైన నున్న తిరుపుట్టం తడియై యున్నది. లేచి స్వామి పటం ముంగిట పాశురం పాడి రోజు వలె ప్రార్థించుకొని (అంతరంగస్నానం చేసికొని) బాహ్యాంగ స్నానాదులకై వెడలెను.

పూర్తి చేసికొని దేవతార్చన లాది పూజ లొనర్చి చాగిపడి మ్రొక్కి లేచి చెంపలు వేసుకొనెను. పుష్పపుట్టి భుజాన దాల్చి పామాలై పాడుకుంటూ పుష్పవనం చేరెను. పుష్పాలు సేకరించుకొని గృహానికి విచ్చేసి పూజా మందిరంలో శ్రీ గోదా తానూ హారాలు కూర్చి పుష్పపుటిలో ఉంచెను. పుష్పహారం కట్టుటకు నారకొఱకు

వెలికి వెళ్లెను. శ్రీస్వామిని స్మరిస్తూ.

శ్రీ గోదాదేవి - రోజు వలె మాలలు ధరించి తన ప్రక్కన శ్రీస్వామిని భావించి ముకురంలో చూచుకొని పరవశించెను. తండ్రి రాకమునుపే పుటిలో పెట్టుటకై మాలలు తీయుచుండ...

శ్రీ విరజ - ఏదో పనిమీద వచ్చెను. చూచి - ఇంకా ఇలా చేస్తున్నావే మమ్మా!

శ్రీ గోదాదేవి - మాఱు పలకక నవ్వుచూ పుటిలో ఉంచెను.

శ్రీ ఆళ్వార్ - పూలనారతో విచ్చేసెను.

శ్రీ విరజ - ప్రక్కకు పిలిచి జరిగినది చెప్పెను. మళ్లీ క్రొత్త మాలలు...

శ్రీ ఆళ్వార్ - ప్రక్కకు పిలిచి స్వప్న విషయం వివరించెను.

శ్రీ విరజ - అలాగాండి! చూచారా! మనం మఱచిపోయి ఎంత పొరబడ్డామో! మన తల్లి సాక్షాత్ లక్ష్మీదేవి! ఎంత భాగ్యమండీ! మహానందంతో నవ్వుతూ వంటింటికి వెళ్ళెను.

శ్రీ ఆళ్వార్ - రోజూ ఆమె ధరించిన మాలలనే అత్యంతం అభినమ్రతతో - శ్రీస్వామికి సమర్పించు చుండెను.

తిరుమాలలు - పరమ సౌందర్యమై + మహాసౌరభమై పరిశోభిల్లుచు - శ్రీస్వామి తిరుముఖ మండలం మహీయస సౌభగమై = అత్యంత మనోహరమై - అలరారుచుండెను.

నంబియాన్లు - మినుమిక్కిలి ఆశ్చర్యంతో శ్రీ ఆళ్వార్ పాదాలకు మ్రొక్కి - స్వామి! మీరు తిరుగాడే శ్రీరంగనాథులు! ఇంతటి మనోరంజకమైన తిరుమాలలు మీ వలననే అగును! మీకు తగును! ఇందుకు మీ ఉత్తిష్ఠ భక్తియే కారణం కాగలదు.

శ్రీ ఆళ్వార్ - వారి పాదాలకు మ్రొక్కి, తిరుముడిగళే! = శ్రీ స్వామి భక్తజనులారా! నమ్రతతో పూర్ణము అనగానే నిండు తనమని అర్థం. పరిపూర్ణము - పూర్తిగా నిండుతనమైనట్టిది. ఈ వ్యత్యాస మెట్టిదో - పూతము, పరిపూతముల

కున్న వ్యత్యాసం అట్టిదే! ఈ పరిపూర్ణము, పరిపూతము లెట్టివో - అట్టిదే ఉత్తిష్ఠోత్తిష్ఠ పరమేశ అని శ్రీస్వామిని కీర్తించుటలోగల రహస్యం.

అలాగే గాఢమైన భక్తి, ప్రగాఢమైన భక్తి కున్న భేదం. ఇట్టి ప్రగాఢమైన భక్తిని నేను పొందలేకున్నాను. పొంది ఉంటే ఇప్పటివలె మాలలు లావణ్యాన్వితమై + పరిమళాధిక్యమై - శ్రీస్వామి తిరుముఖ మండలం మనోజ్ఞ ఉదీర్ణమై అలరులొలుకు చుండును. (ఉదీర్ణమై = అతిశయించినదై)

శ్రీ గోదాదేవి జన్మతః అంతటి మహిష్ఠ భక్తితో అవతరించినది. మీరే అన్నారు ఆమె శ్రీలక్ష్మి! అని. ఆమె ప్రతిదినం మాలలను ధరించి నాకు తెలియక పుటిలో పెట్టుచుండెను. ఎఱుగక వానిని సమర్పించుకొనుచుంటిని. ఒక దినం చూచి క్రొత్త మాలలు కూర్చి అర్పించుకొన్నాను. ఆదినం శ్రీస్వామి స్వప్న దర్శనమిచ్చి - ఆమె ఆండాళ్! చూడికొడుత్త వందాళ్ = ఆముక్త మాల్యము లర్పించుటకై అవతరించెను! ఆ మాలలే నాకు సమర్పించాలని ఆదేశించెను. అలా శ్రీస్వామి ఆజ్ఞానుసారం ఆమె ధరించిన మాలలే సమర్పించుకొనుచున్నాను. ఆమె పవిత్ర ప్రగాఢానురాగానికి రూపములై మహిమతో శోభిల్లుచున్నవి! కాగా ఆమె భక్తి స్వభావ సిద్ధం! నా భక్తి అభ్యాస ప్రదం. ఆమె ఆండాళ్! నేనా - అతి సామాన్యమైన ఆణవన్ = పురుష జన్మను. చూచారా! నా మీద అభిమానంతో - నడచే శ్రీస్వామిగా వాకొన్నారు!

మీరు వేద పండితులు. మీకు తెలియని దేమున్నది? సందర్భించినందు వలన సంగతి వివరించాను. స్వామిగళ్ మన్నించాలి!

నంబిగళ్ - మీ ముందు మేము ఏ పాటి వాళ్ళం?

శ్రీ ఆళ్వార్ - తప్పు! తప్పు - స్వామిగళుక్కు వణక్కం! అని అంజలి అర్పించి పుష్పపుటిని స్వీకరించెను.

నంబిగళ్ - పుటిని అందిస్తూ ప్రత్యంజలి అర్పించారు.

శ్రీ ఆళ్వార్ - గర్భాలయం ప్రదక్షణించి తిరుకాప్పు ఎదుట చాగిలపడి మ్రొక్కి లేచి చెంపలు వేసికొని పుష్పపుటిని భుజాన దాల్చి గృహానికి వెళ్లారు

శ్రీస్వామిని స్మరిస్తూ.

నంబిగళ్ - పరస్పరం ఇలా సంభాషించుకొన్నారు. వీరు సంగీతం నేర్చుకున్నా వీరి ఆశు కవిత్వానికి + శ్రీస్వామిభక్తి కతిచక్కని స్వరం సహజంగా ప్రాప్తించినది! ప్రాప్తజన్ములు!

సగీతం - అనగా సగీత. స +గీతం. స = సహార్థ్యర్థమైనట్టిది. సహ = కూడా జనించినట్టిది. గీతం = గానం, కూడా జనించినట్టిది గానం. మానవునికే కాదు కోకిలకు, పాశ్చాత్య దేశ నైటింగేలుకు సహజాతం. ఇట్టి సగీతం సంగీతమైనది. చక్కగా పాడబడినది. శాస్త్రబద్ధమైనది. సర్గంలో =కంఠధ్వనిలో - సప్తధ్వనులు తద్ ప్రాజ్ఞులు గుర్తించారు. గాన శాస్త్రాన్ని భరతుడు - హనుమంతుడు - సోమేశ్వరుడు మొదలైన వారు రచించారు. స్వరానికి మూలం ఓం నాదం.

ఈ నాదం మానవ స్వరంలో -అన్నట్టు - సప్త విధములై యున్నది. అవి - స -రి- గ- మ- ప-ద- ని- ఇది క్రమముగా స - షడ్జము. ఇది నెమలికేక వలె నుండును. ఇది ఉరము, కంఠము, నాసిక, జిహ్వా, తాలువు, దంతములు అను ఆఱు స్థలములను తాకుచు జనించుట వలన షడ్జ మనబడును. రి - వృషభము - గోవు అంబా అనురవమువలె - నుండును. గ - గాంధారము. మేకస్వరము వలె నుండును. మ - మధ్యమము. కొంగ కంఠము వలె నుండును. ప- పంచమము. కోకిల కంఠము వలె నుండును. ద - దైవతము. మేఘ ధ్వని వలె నుండును. ని- నిషాదము. ఏనుగు ఘీంకారము వలె నుండును. (రాగ తాళ చింతామణి, 64 వ పేజీ) పోలూరి శ్రీ గోవింద కవి ఈ స్వరములకు జంతువుల కంఠ వివరములు తెలిపెను.

రాగములు మూడు విధములు, ఔడవము - ఇది - స -రి- గ-మ- ప - ఈ అయిదు స్వరము లుపయోగించి పాడుట. షాడవము - ఇది - స-రి-గ-మ -ద - ఈ ఆఱు స్వరము లుపయోగించి పాడుట, సంపూర్ణము ఏడు స్వరములు ఉపయోగించి పాడుట. సగీతము ఇలా సంగీతమైనది. సంగీత శాస్త్రం సభారంజనీ గ్రంథం, జనక రాగములు - 72 -అనియు, వీనినుండి జనించిన జన్య రాగములు

- 484 - అనియు, ఇంకా విస్తృతంగా వివరించుచున్నది. ప్రస్తరించుట వలన ఈ సంక్షిప్త వివరణలు చెప్పబడినవి. విస్తృత వివరణలు అప్రస్తుతం.

సంగీత శాస్త్రంలో - 72జనక రాగములు వివరించబడినవి. భరత ఋషి పేరున -వ్రాయబడిన నాట్యశాస్త్రంలో నాట్యభంగిమలు - 108 - చిత్రించి వివరించబడినది. 72- రాగములు మూలాంకము - 7+2 = (9). అలాగే 108 - భంగిమల మూలాంకము - 1+8= (9). ఈనవాంకము ఓంనాదశక్తి వ్యాపించిన ప్రణవమును సంకేతించుచున్నది.

జనక రాగము లెందుకు - 72 - సంఖ్యను - అలాగే నర్తన భంగిమలు - 108 - సంఖ్యను మీఱ లేదు? శాస్త్ర కర్తలు ఆ సంఖ్యకే దైవస్తోత్రం వలె పరిమితం చేయుటకు వీలు లేదు. అవి కళా రూప ఆవిర్భావాలు. ఆవిర్భావాన్ని ఆజ్ఞప్తి చేయలేరు. ఆవిర్భావాని కెంతవఱకు ఆస్కార మున్నదో అంత వఱకూ గణించక తప్పదు. లేనందుననే ఆ సంఖ్యలకే పరిమితమైనది. కారణం? విశ్వ సర్వ ఆకారం ఓంనాద సాకారం! విశ్వాకారసాకల్యం ఓంకారశక్తి ప్రాబల్యం.

ఓంకార శక్తి ప్రణవమై వ్యాపించి పొందినదో తద్ అంత్యస్థితి అలా ఆశక్తియొక్క ప్రవణస్థితి వఱకే తచ్ఛక్తి ఆవిర్భావాలకు సైతం పరిమితి. ఉదాహృతి - భువిలోని మానవుని హృదయం ఒక రోజుకు 1,00,800 మార్లు స్పందించు చున్నది. ఈ మూలాంకం - 1+8 (9). అలాగే దివిలోని దుగ్ధపథం ఒక రోజుకు 3,45,60,000 - మైళ్ల వేగంతో ఆకాశయానం చేస్తున్నది. ఈ మూలాంకం - 3+4+5+6=18 - 1+8 =(9).

రాగాలను, నాట్యాలను. నవాంకమునకై శాస్త్రకారులు నిబంధించి ఉన్నచో - ఈ ద్వివిధ రూపాల కెవరు నవాంకమునకై ఇలా నియోగించారు? శేముషీపరులమైన మనము ఈ సత్యాన్ని గుర్తించి సత్యవర్తనులం కాగలము! అనేకానేకములందు ఇలా నవాంకమును గుర్తించవచ్చు.

ఓంకారాంబయే త్రైరూప్య మాతృ మూర్తులైన - సరస్వతి - లక్ష్మి - మహేశ్వరీ స్వరూపి. శ్రీ + భగవతి - అనగా త్రైరూప్య మాతృమూర్తులు. మఱియు

ఓంకారాంబ యగును ఈ రెండు శబ్దముల కర్థము. అట్టి శ్రీయు + భగవతియు అయిన ఆండాళ్ విశాల విశ్వంలో - భారత దేశంలో - తమిళనాడులో - శ్రీవిల్లిపుత్తూరులో - శ్రీ విష్ణుచిత్తుల తులసీ వనంలో మాత్రమే అవతరించ వలెనా?

భారత దేశంలో జనించినంత మంది ఋషిపుంగవులు విశాల ప్రపంచకంలో ఏ దేశంలోనూ జనించలేదు. కాని చెదురు మదురుగా జనించి యున్నారు. అలాగే తమిళ దేశంలో పన్నెండుగురు ఆళ్వారులు + అరువది ముప్పరు నాయన్‌మార్లు - ఇంతటి సంఖ్యలో భారతదేశం ఏ రాష్ట్రంలోనూ భక్త ఘనులు ఉదయించలేదు. కాని అక్కడక్కడ ఉదయించియున్నారు.

ఇలా పరమాత్మ విభవముల - ఋషుల + యోగుల + రాగుల ప్రభవముల + ఆధ్యాత్మిక ప్రబోధముల వలన ఈ దేశం దైవభూమి అని కీర్తి. కాని నేడీ దైవదేశంలో విపుల హింసాత్మక ప్రజాసంఖ్య విపుల అయిన ప్రపంచక దేశాలలో పై స్థాయి నుండి దిగువ స్థాయి వఱకు లేరేమో?

గోదావలె, ఫ్రాన్స్ దేశంలో ఫాతిమా అనెడి గ్రామంలో గొఱ్ఱెలు మేపుకొనెడి పిల్లలకు వారు మేపెడి ప్రదేశంలో కొన్ని రోజులు వరుసగా ఒక పావన వనితా మూర్తి దర్శనమిచ్చు చుండెను. వారు పెద్దలకు చెప్పగా వారు చర్చి ఫాదర్ వద్ద వివరించారు. ఫాదర్ కొన్ని మహిళా మణుల చిత్రాలను వ్రాయించి పిల్లలకు చూపెట్టి ఆమె ఎవరో గుర్తించమని చెప్పెను. వారు ఒక పవిత్ర సౌమ్యవతి చిత్రాన్ని చూపారు.

ఆమె ఎవరో కాదు. మహా కారుణ్య మూర్తి. విశ్వయశో విశాల మహామతి - శ్రీ ఏసుక్రీస్తు తల్లి మేరీమాత! పిమ్మట ఆ ప్రదేశంలో ఆమె చర్చి నిర్మించారు. ఆ పరమ మాతృమూర్తి ఉత్సవ ప్రతిమను ప్రపంచ దేశాలలో ఏయే పట్టణాలలో ఆమె చర్చి ఉన్నదో ఆ చర్చి కన్నిటా ఉత్సవ ప్రతిమను ఉత్సవంతో కొనిపోయి పూజలు జరుపుచున్నారు. అలా ఆ చర్చికి మఱొక మారు పోవుటకు ఏబదేండ్లు పట్టుచున్నది. ఆ క్రమంలో బెంగళూరు కంటోన్మెంటులో ఉన్న మేరీమాత చర్చికి విచేసి సుమారు - 15 - సంవత్సరాలు కావచ్చు.

శ్రీ విశ్వజనని ఆండాళ్ శ్రీవిల్లి పుత్తూరులో అవతరించినట్లు, శ్రీ మేరీ మాత ఫాతిమా గ్రామంలోనే ఎందుకు ఆవిర్భవించాలి? అందునా రెండువేల సంవత్సరాల వ్యవధిలో ఎక్కడెక్కడో ఉదయించి ఉండవచ్చుకదా! అలాగే శ్రీ ఆండాళ్ సైతం అవతరించి ఉండవచ్చుకదా! అందకు TIME and SPACE - దేశ కాలాలు కలసి రావలెనని విజ్ఞులంటారు.

శ్రీ ఆళ్వార్ - తిరువిష్ణు పెరుమానుక్కు చూడికొడుత్త ఎన్ని ఆండాళ్. శ్రీ విష్ణు పరమాత్మకు తాను ధరించిన మాలలర్పించి నన్ను ఏలుకొన్న పరమేశ్వరి! అని విశ్వసించెను. ఆ దినం మొదలు ఆమెకు - చూడికొడుత్తనాచ్చియార్ అని ఆండాళ్ అని నామధేయాలైనవి! నాచ్చియార్ అనగా పరమేశ్వరి.

శ్రీ గోదాదేవి - రాగము కలిగి యుండుటను వలపు అని తలంచవచ్చు. వలపునకర్థం వాంఛ. విశ్వేశ్వరియైన ఈమెకు విశ్వేశ్వరుడైన శ్రీస్వామికి క్రితం వివరించినట్లు లింగమే లేనపుడు, దేహమే లేనపుడు (ప్రస్తుత దేహం మాయ) వాంఛ ఏముండు .

ఈమె ధ్వని యాపి. మహాశ్వేత. సరస్వతి. సరస్వత్ = రసాస్వాది. శ్రీ విష్ణు చిత్తులు [illegible]పై అనన్య భక్తి భావంతో పామాలై పాడుచు ఆరాధించుటను స్వయంగా ఆస్వా[illegible]టకు + తన పరిపూర్ణానురాగాన్ని శ్రీస్వామికి నివేదించుటకు - అవతరించి నట్టిది.

అంతేకాక శ్రీవిష్ణు పరమాత్మవలె సంబోధనాత్మక అవతార రూపిణియై - మాతృ వర్గ కన్యలు శీఘ్రమై వివాహ మాడుటకై - ఆనాడు గోపకన్యకలు శ్రీ కృష్ణ పరమాత్మను చేరుటకై గౌరీ వ్రతమెట్లు ఆచరించిరో ఆవ్రత బోధనకై సైతం అవతరించినట్టిది.

అలాగే ధనుర్మాసం ప్రభాత కాలంలో లేచి - సహకన్యకలను ప్రబోధించి వారిని తన వెంటకొని చని జలఘట్టంలో స్నానమాడుచూ ఆ ముప్పది రోజులును తిరుప్పావై - పాశురములు సాయించుచు = బోధించుచు - వ్రత మాచరించి వారిని ఆచరింప చేసినది! తిరుప్పావై ఆమె స్వయంగా పాడినది - ముప్పది.

ఆ తిరుప్పావైగళ్ ఆమె శ్రీలక్ష్మి అనుటకు సాక్షాత్ సాక్ష్యాలు. నేటికీ శీఘ్ర వైవాహిక ప్రాప్తికై కన్యకలు తమిళనాడున ధనుర్మాసం ముప్పది రోజులూ శ్రీ ఆండాళ్ తిరుప్పావైగళ్ ప్రార్థనాత్మకంగా పాడుచు ప్రభాతంలో స్నానఘట్టాలందు స్నానం చేసి శ్రీ గౌరీ దేవిని ఆరాధింతురు!

విశ్వజననియైన ఆమె ఆచరించ వలసిన వ్రతాదులేమున్నవి? వాని ఆవశ్యకత ఆమె కేమున్నది? అవివాహిత కన్యలను తన అవతార కారణమున ప్రవర్తింపజేయుటకై ప్రబోధించుచున్నది!

యోగ వాసిష్ఠం - ఉత్తరార్ధం - 2319 - వ-పేజి ప్రథమ శ్లోకం + 2320 - వ - పే- 15వ.శ్లోకం - హృదయం - శ్రీకృష్ణ పరమాత్మ - అర్జునా! నా సమ్యక్ జ్ఞాన ప్రబోధాలు అనన్యోన్నత శ్రేయస్కరములు! విశ్వసాకల్యం నా ఉనికిలో ప్రబలు చున్నది! జనన మరణములు లేని వాడను. రూపగుణాదులు విరహితమైన వాడను. శాశ్వత స్థితి కన్నను పరమ శాశ్వతస్థితి కలవాడను. శాశ్వతమై అలరారు వానికి శశ్వద్గతి నొసగిన వాడను. ఏ వాంఛలును లేని వాడను. అనన్య పరమేశ్వరుడను. ఇట్టి నన్ను లోకం ఆరాధించి శ్రేయస్సునందునని అవతరించు చుందును. నీవు నన్ను రాగించి అనుకరించుము! అలా నా పరాయణ = ఆశ్రయం - పొంది జయశీలుడవు కమ్ము!

అన్నట్లు - అలా విశ్వేశ్వరి శ్రీ గోదాదేవి అవతరించినది. శ్రీస్వామిని సేవిస్తూ + గౌరీ వ్రతమాచరిస్తూ సన్మార్గ ప్రచోదకులారైనది!

నిష్క్రమం

నిష్క్రమం

శ్రీగోదాదేవి - ఆండాళ్ = భగవతి - అయి యుండి కేవల మానుష స్త్రీ వలె చరిత్ర, లౌకిక దృష్టితో చూచినది. ప్రియుని పొందుటకై బాధపడునట్లు భావించినది. కాని ఆమె శ్రీ లక్ష్మి అయినందున విరహోత్కంఠిత అనగా దేవుని విడనాడి యుండు స్థితి నుండి ఐక్యమందుటకై వేగిరపడునట్టిది - అని, అంతరార్థం!

కాని అందుకు వ్యతిరిక్తంగా - మన్మథునికి, కోకిలకు, తన వేదనను శ్రీస్వామికి నివేదింపుమని పాశురములతో మొరలిడునట్లు చరిత్ర అభిప్రాయ పడినది. మన్మథుడు ఊహా కల్పన రూపి. కామోద్రేకమైన స్వభావశక్తిని మన్మథుడను పేర కల్పన చేశారు. మన్ + మథ్ = మనస్సును చిలికి వేయునట్టి స్వభావం కామశక్తి. ఈ మన్మథులు + కోకిలం భౌతికములు. ఇవి శ్రీ భగవతి సృష్టి వ్యవస్థాంతర రూపాలు. ఈ అల్ప్రియసభౌతికములా - సర్వస్థైన + సర్వజ్ఞుడైన - పరమాత్మకు నివేదించగలవి? (వేదనము = వివేకము + సుఖదుఃఖాదుల అనుభవం)

అన్నట్టు - సర్వస్థితి వలన + సర్వజ్ఞత్వం వలన శ్రీస్వామి శ్రీ ఆళ్వారుకు స్వప్నదర్శన మొసగి ఆమె ఎవరు? ఆమె ఎట్టి ఉత్కంఠ కలిగి ఉన్నదని తెలియ బఱచ గలిగెను! ఆమె నివేదన అవిచారితలోకగతి! పైకి లౌకిక పక్షంగాను, విచారించి చూడగా అధ్యాత్మలక్ష్యంగాను నున్నట్టిది. లోతుల్లోకి దిగి పోయి అంతరంగంలో దాగిన స్థితిని వెలికి గొని రాక, పై పై వీక్షణతో చరిత్ర అలా సామాన్య భావంతో రచించుకొన్నది!

ఆమె అమాయయైన పరబ్రహ్మం నుండి వెలువడిన భగవతీరూపిణి. శ్రీ స్వరూపిణి. అనగా - బౌద్ధిక స్వభావి. అయియుండియు అమాయికగా దేవుని అత్యనురాగంతో ప్రవర్తిల్లుచున్నది!

క్రితం అన్నట్టు - ఆమెచే వ్యాపింపబడిన బుద్ధి రూప ఆకాశం విశ్వము

నకంతటికీ బౌద్ధిక శక్తి అయి యున్నది. అనగా మేదశ్శక్తి. విశ్వ మనశ్శక్తి. మేదస్సు శీర్షతలంలోనిది. శీర్షం నుండి వెన్నెముక వ్యాపించు చున్నది తొండము వలె. కనుక ఈ అధిశక్తిని గజముఖ గణపతి అని పేర్కొన్నారు. తన ఆకాశానికి క్రింద ఖగోళ ఆకాశ పర్యంతమున్న సకల దైవగణమాదులకు బుద్ధిదాయి అయినందున - సర్వమునకు బుద్ధియే ప్రధానమై యున్నందున - అది దైవమని పేర్కొన్నారు. ఇట్టి సాకల్య దైవగణములకు పతి (గణపతి) అన్నారు - సృష్టికర్త బ్రహ్మ సహితం!

ఈ విశ్వ మనస్సు - దివిచరజీవులలో - భువిచర జీవులలో - భువస్సు = జల - చరజీవులలో - ఎన్నెన్ని చిత్ర విచిత్ర జీవవర్గాలను సృజింప చేస్తున్నది! తద్ జీవాళిలో ఒక్కొక్క వర్గానికి ఒక్కొక్క కంఠధ్వని. మానవ వర్గంలో ఒకే తల్లితండ్రుల సంతానానికి ముఖ చిహ్నాలలో - కంఠస్వరాలలో - మనస్తత్వాలలో - ఆహార విహారాదులలో - గమన గతిలో = నడచుటలో - ఎంతెంత వ్యత్యాసం! ఇట్టి అనూహ్యాతి అనూహ్య చిత్ర సృష్టికి + అగణేయ జీవాళి అనగా పరమాణువుకన్నను శతాంశ అల్ప రూపక్రిమి పర్యంత సృష్టికి విశ్వతల్లి కర్తవ్య మేమిటి? ఆ తల్లియే సమాధానం చెప్పలేదు!!

కాగా జలధులలో - ఒకే రవిరశ్మిచే ఆవిరియై మేఘాలై రూపొందిన వానిలో జల సంపత్తియందు ఎంతెంత వ్యత్యాసం! జలము - రవిరశ్మి - ఆవిరి - వాయువు - ఈ నాల్గు విధానాలే మేఘోత్పత్తికి కారణాలు. కాన మేఘాలు వ్యత్యాసాలై ఉత్పత్తి అగుచున్నవి! పైన వివరించిన వింతలకు, మేఘాల విచిత్ర భేదమునకు -అమాయమైన శ్రీ యొక్క శక్తుల మాయారూపం కారణం. కాని శ్రీ మాత్రం మాయ కాదు. విశ్వ మనస్సు యొక్క జాలం! ప్రభావం! మాహాత్మ్యం! మాహాత్మ్యం మాయా రూపగొప్పతనం!

మేఘ వర్గాలు - ఆవర్తము = అనావృష్టి మేఘం. ఇది వట్టిగా సుడులతో పోతుంటుంది. సంవర్తము = అతివృష్టి మేఘం. దుష్కరము = అతి స్వల్ప వృష్టి మేఘం. ద్రోణము = సానుకూల వృష్టి మేఘం. ప్రలయము = జలోపద్రవ మేఘం. ప్రవాహాలలో ముంచి వేయు నట్టి మేఘం. ప్రతి సంవత్సర పంచాంగములో - ఏ మేఘ ప్రభావముండునో తెలుపబడును.

మేఘాలందు మరో వింత - ఋణ + ధన - మేఘాలు -PLUS and MINUS -CLOUDS ఉత్పత్తి అందే ఇలా మార్పు పొందుచున్నవి. ఈ రెండు మేఘాల ఒరయిక వలన గర్జన వంటి విద్యుత్తు పొడమి ఒక్కొక్కప్పుడు అశని పాత మేర్పడుచున్నది. ఈ ఋణ + ధన - మేఘాలెలా ఆవిర్భవించు చున్నవో అత్యంతమై పురోగమించిన ఆధునిక విజ్ఞానానికి అవగాహన కాలేదు.

విద్యుత్ కాంతి ఐనా, నక్షత్ర కాంతి ఐనా, సగటున కాంతి రెండు రకాలు. కణ స్వభావము + తరంగ స్వభావము. ఏకాంతి అయిననూ గంటకు - 67,06,22,400 - మైళ్ళ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ సంఖ్య మూలాంకం - (9) ఆధునిక విజ్ఞానాన్ని నవాంకరీతి గణింప ఎవరు ఆదేశించారు? నవాంకం నవయనిధై నారాయణుని సంకేతించును! విశ్వాంబ ఆండాళ్ - తన శక్తులను ప్రనవముగా వ్యాపింప చేసిన విశ్వేశ్వరునికి కృతజ్ఞతను ప్రకృతిలో అనేకముల వలన ప్రకటించుకొనుచున్నది.!

మేఘాలిలా వ్యత్యస్తమై ఏర్పడుటకు గల మర్మము - తమిళంలో - వానంసురుంగినాల్ తానుం సురుంగుం - ఆకసం ఉడుకెత్తి పోయిన అహంభావం ఉడిగి పోవును! (గర్వం ఉడిగి పోవును) అని - నానుడి. అనావృష్టి (అతి వృష్టి సైతం) ఏర్పడుట వలన ప్రజానీకంలో ఏకొందరైనా ఆత్మపరిశీలనం కలిగి సచ్ఛీల సద్వర్తనులు కాగలరు!

మేఘగర్జన + విద్యుత్ - వలన ప్రకృతిలో కొన్ని అపురూప వస్తువులు ఆవిర్భవించుటకు దోహద మగుచున్నది. ఉదాహృతి - క్రితం అన్నట్టు - వైడూర్యమణి. మృగముల + వృక్ష జాలముల ఉత్పత్తికి సైతం దోహద మగుచున్నది. [1]గజము - గ + జ = శబ్ద జాత - ఏనుగు. అంకోలా బీజాంకురములు - అపుష్ప ఫలదములు = పూలు పూయకే పండ్ల నొసగునవి - అత్తి, పనస మొదలైనవి. కాగా, కొన్ని వృక్షములలో ఆయా వానికి ఆయా దోహద క్రియలు స్త్రీలచే కావించిన

1. గజము - గ = ధ్వని + జ = జనిత - ధ్వని వలన పుట్టినది ఏనుగు. ఏనుగును వేదండమనుదురు. అనగా సామవేదము వలన పుట్టినట్టిదని ప్రతీతి. సామము = గానము. రెండవ వేదమను గానయుక్తముగా పఠింతురు.

అవి అభివృద్ధి అగునని చెప్పబడినది.. వివరం అప్రస్తుతం!

అన్నట్టు - 17వ శతాబ్దంలో గెలీలియో విజ్ఞాని, యాంత్రిక దృష్టిని అసగా దూరదర్శినిని కనుగొన్నాడు. దూర దర్శినితో ఆకాశంలో ఎన్ని నక్షత్రాలున్నవో అన్ని మృత నక్షత్రాలున్నట్లు వైజ్ఞానికులు గుర్తించారు. వీనిని కాలనక్షత్రాలంటారు. ప్రకాశం కోల్పోయిన నక్షత్రాలు. సూర్య కుటుంబ గ్రహాలు ఇట్టివేనని అంటారు. ఈ మృత నక్షత్రాల కాంతి అంతము లేని గోళాకార విశ్వ ఆకాశంలో (నక్షత్రాకాశంలో) కోటానుకోట్ల సంవత్సరాల పర్యంతం పైన వివరించిన వేగంతో ప్రయాణిస్తూ ద్యోతిల్లుతూనే వుంటుంది. అవి, తమ తమ యథాస్థానములందున్నట్లే నేడు - రేపూ మన దృష్టికి గోచరిస్తూంటవి. ఈ కారణాన కాలానికి భూత - వర్తమాన - భవిష్యత్ అనెడి త్రివిధగతులు లేవు అని విజ్ఞానులంటారు. అధ్యాత్మ ప్రాజ్ఞులు పరమాత్మ కాలగతులు లేని అమృత తత్త్వమని - అన్నట్లు! - మృత నక్షత్రాలు తమ స్థానంలోనే ఉన్నట్లు మన దృష్టికి తోచుట మాయా మానసిక వీక్షా విభ్రమం!

తొలి జీవ కణం - 3 బిలియన్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిందని ఆధునిక వైజ్ఞానికుల విశ్వాసం. సూర్యుడేర్పడి - 5 వందల కోట్ల సంవత్సరాలైనవని - ఇక -6 వందల కోట్ల సంవత్సరాలు మాత్రమే ఆయువు శేషించి ఉందని వేరొకవైపు విజ్ఞానులంటున్నారు. జ్యోతిశ్శాస్త్రం సూర్యుడు జీవాత్మకారకుడని అంటుంది.

వివరించిన రెండు కాలాలలో ఏకాలం మధ్యలో మానవులమై జన్మించి ఇంద్రియ రాజేంద్రియమైన మానసేంద్రియమును పోసుకొన్నామో. ఆకాల మాదిగా అది చేసిన పాపముల నద్దుకొని ఏ ఏ జన్మలనెత్తుచూ వచ్చామో! ఆ - క్రమంలో గత జన్మ ఎంతటి పుణ్య జన్మయో! ఇంచుక పాపకృత అజ్ఞానం ప్రక్షాళనమై ఇంచుక బుద్ధి గత మనస్సుతో దేవుని ఆరాధించు చున్నాము. పాప రూపమగు తలంపులకు - కార్యములకు సుదూరమై సాగుచూ ఎన్ని జన్మలందు మనస్సు హత్తుకొన్న అజ్ఞానం పూర్తిగా కడుగబడునో, ఏ జన్మలో పావనులమై ఆళ్వార్ వలె జనించి భద్రాత్మలమై అవిరళ దైవ ధ్యానంతో అజ్ఞాన రూప ప్రాకృతిక అనంత విశ్వ తీరాలను అతిక్రమించి - ఆనంత్య దైవధామంలో ఐక్యమై పోగలమో!

లేక వివేచనాత్మక బౌద్ధికత కలవారమై - నైతికత, ధారికృత గల సౌశీల్యులమై మానవత్వంతో నిజమైన ప్రపంచ పౌరులమై విశ్వ జనులాది జీవాళిని ప్రేమించుచు ప్రాపంచికులమై సాగగలమో!

ఏ దైవావతార ప్రబోధనం కాని - సద్గురువుల ఏ సంబోధనం కాని - ఏ ఆధ్యాత్మ సాహిత్య ప్రచోదనం కాని - సన్న్యాసులై ప్రపంచకాన్ని పరిత్యజించుమని పురికొల్పుటలేదు ! అధ్యాత్మము అనగా - అధి = యథార్థ్యమైన + అత్మము = జ్ఞానము. సూన్భతమైన (ప్రమితియైన) జ్ఞానం కలుగుటకైన బోధనం! మనం అలా ప్రమితితో లోకజీవితంలో ప్రవర్తిల్లుట. కాకున్న పారమార్థిక జీవితంలో సాగుట! ఏ జీవితం అభిలషణీయమో ఆ జీవిత పథంలో జ్ఞానంతో సాగుమని సుహితం బోధించుటే ఆధ్యాత్మం! తద్ యాథార్థ్య బోధనాత్మకం!!

భక్తులు + యతులు - సంపూర్ణ జ్ఞానాత్ములగుట చేత - తద్ జ్ఞానం వలన తమ శారీరక మానసిక కాలుష్యం సర్వం కాలిపోయి కేవల నిష్ప్రపంచకులై యుండురు. వీరు మహాప్రస్థానం పొంది శ్రేయస్సును చేరగా - వీరి తనువును అగ్నిసంస్కారం చేయక సమాధి చేయుదురు. కారణం? జ్ఞానదగ్ధ దేహులగుట వలన!

శ్రీ ఆళ్వార్ - అలా జ్ఞాన తేజంతో సాగుట వలన, తనువు + మనస్సు దగ్ధం కాబడుచు దీపిల్లుచున్నారు!

విశ్వం సాకల్యం తమస్సుతో నిండారియున్నది. వివిధ వర్గాల అచేతన సమూహములు తమస్సునకు పరిపూర్ణమై సంశ్రయమై యున్నవి. ఉనికి పట్టియున్నవి! అచలజీవాళి, అనగా - తరులతాదులు చేతనము కలవియై యున్నను - జీవము కలవియై యున్నను - ప్రపూర్ణముగా తమస్సుకు సంస్థితియై యున్నవి - ఉనికియై యున్నవి! చలజీవాళి అనగా - మృగ +పక్షి ఆది ప్రాణి జాలములు సైతము తమస్సునకు సంపూర్ణ సంవాసములై యున్నవి - ఉనికి గలవై యున్నవి!

తరులతాదులకు + మృగ పక్షి ఆదులకు మనస్సు తరతమ భేదములతో నున్నది. అందుచే తమస్సు యొక్క స్వరూపమైన భేదమును - శోకమును -

బాధింపబడిన వేళ తరతమమై పొందుచున్నవి.

మనిషి చేతనుడే కాదు - ప్రాణము కలవాడే కాదు, చైతన్యవంతుడై యున్నాడు - మనస్సు కలవాడై యున్నాడు. అనగా పరిపూర్ణమై కలిగియున్నాడు. అందువలన తమస్సు శీలమైన క్లేశమును - ఖేదమును ప్రపూర్ణమై పొందుచున్నాడు. మనస్సు సత్వమని చెప్పబడినా జన్మాంతర అకర్మ కృతములచే, తమస్సు అత్యధికమై సత్వము స్వల్పమై కూడిన మనస్సుచే, క్లేశకారణమందలి కష్ట నష్టములను ఊహాకల్పనలు చేసి అధికమై శోకించు చున్నాడు - ఇతని మనస్సు మనీషావంతమై యుండుటచేతనూ, బుద్ధి కలవాడైనందుననూ! బుద్ధి - తామస - రాజస - సాత్వికములని త్రివిధములు. కాని తామస బౌద్ధికులే అత్యంతాధికులై యున్నారు. సత్యమేమనగా మనస్సు నైజమై సత్వమైనందున సత్వము శేషించి యుండును.

తమ తమికోసం - వలపు కోసం + మోహం కోసం + వాంఛ కోసం అనేకానేకులను హతమార్చే వారి శాతం విపరీతమై పెరిగి పోతున్నది. నీవే అతి సాత్వికత + అత్యంత బౌద్ధికత కలవాడవై నీవెన్ని క్రొంగ్రొత్తవైన ఘోర దుష్కృత్యములు తామసశీలురు చేయగలరో అన్నిటిని ఊహించిననూ, అంతకు సహస్రాధికములైన వివిధ రీతులతో చేయుచున్నారు

ఇక ఏ ప్రాణి సహప్రాణిని హతమార్చి గతుకుట లేదు? ప్రాణికి ప్రాణియే ఆహారమైయున్న స్థితి నిండినట్టిది ఈ ప్రకృతి వ్యవస్థ! తుదకు చిఱు చీమలు పెనుపామునే చుట్టుముట్టి పీకి పీకి చప్పరించి వేస్తున్నవి.

ఆఫ్రికా విపినంలో ఒక వింతైన చిన్న చెట్టుకు శుక్తికవంటి - ముత్తెపు చిప్పవంటి శాఖ. ఆ శుక్తికతఱచుకొని యుండును. అందులో కీటకములు పోగానే శుక్తిక మూసికొనును. రసాయనము ఉత్పత్తి అయి ఆ జీవిని రస రూప మొనర్చి పీల్చి వేయును. పునః శుక్తిక తెఱచుకొనును. ఇలా - పేరుకు చెట్టుగా గల ఆ విచిత్రమైనట్టి తామస ప్రాణి ప్రాణులను కబళించుచుండును.

సాధుస్వభావ జంతువులైన - హరిణములు + కాననగోవులు +

మహిషములు + ఘృష్టులాది - వరాహములాదీ - వర్గములు, మేయుచుండగా - సింహ + శార్దూల + చిత్రకమాది - చిఱుతపులి మొదలైన - దుష్ట జంతువులు - వానిని తమ కోసమై తామే పెంచినట్లు తరిమి తరిమి - 112 - కి.మీ. వేగంతో వెన్నంటి వెనుకబడిన ప్రాణిని తన పదునైన పంచనఖములతో శక్తిమంతముగా ఘాతించి పట్టుకొని వాడియైన కోరలు గల పంచాస్యముతో - విశాలమైన నోటితో - కుత్తుకను కఱకఱ కొఱికి రక్తం పీల్చి ప్రాణాన్ని గెంటివేసి క్షణంలో కండలను పీకి పొట్టన పెట్టుకొని వట్టి కంకాళముగా చేసివేయును.

దక్షిణధ్రువంలోని సాగరంలో WHALE - వేల్, రెండి KILLER - WHALE - కిల్లర్ వేల్ - మత్స్యములు - 1829 C.M. పొడవైనవి కలవు. కిల్లర్‌వేల్ మత్స్యములు నాలుగు ఏకమై వేల్ మత్స్యమును దాదాపు ఆరు గంటల కాలం పోరాడి కాని - చిక్కించుకొనలేవు.

చిక్కిన వెంటనే నాలుగు తుండములుగా ఖండించి అంతటి సాగర జలాన్నే రక్తసిక్తం చేసి మ్రింగివేయుచున్నవి. ప్రాణికోటిలో తమశ్శీల ప్రవర్తన ఇట్లు భీకరాకృతితో నుండగా - వివేకవంతు లనబడు మానవులలో - పైన అన్నట్లు - ఎవరు అంతో ఇంతో ఎదుటి మానవులను ఏదో ఒక విధానంలో - పరోక్షంగానో లేక అపరోక్షంగానో - ప్రత్యక్షంగానో - హింసించక జీవించుచున్నారు?

తనకై శ్రమించే శ్రామికులకు తన కుటుంబ విలాస జీవిత వ్యయం నియంత్రించి - లాభించెడి రాబడిని, ఏ యజమాని శ్రామికులకు పంపకం చేస్తున్నాడు? అట్టడుగున గల అమాయక నిమ్న ప్రజయే సదా తామస రూప ఖేదంతో కుమిలి పోతున్నాడు! కృశించి పోతున్నాడు!!

నిమ్న స్థితికి + ఉన్నత స్థితికి మూల కారణం - వేద ధర్మమైనా - వేదాంత ధర్మమైనా కర్మ సిద్ధాంతాన్ని వివరిస్తుంది. గతజన్మ శుభాశుభ కర్మ ఫల ప్రాప్తమే వర్తమాన జీవిత విధానం. సంపన్నుడైనను ఆగామి జన్మలో - పునర్జన్మలో - కలిమి కలవాడుగనే లేక లేమి కలవాడుగా - జన్మించుట అతని వర్తమాన శుభా శుభ కర్మ వర్తనలే కారణం! ఈ నగ్న సత్యాన్ని ఎవరు వినుచున్నారు?

నిజం చెప్పవస్తే - డెబ్బది ఏండ్లు సాగిన కమ్యూనిజం రష్యాలో పతనమగుటకు విధి, విధానమే సత్యమైన కారణం!!

జీవునికి పరిపూర్ణ తోషకరమైన లౌకిక జీవితం కదా అత్యంత ఆవశ్యకం! అందుకోసమే కదా విశ్వం ఉద్భవించి ఉండాలి! కాని తద్ వ్యతిరిక్తమై ప్రపూర్ణక్లేశకరమై భారజీవితం మోయగల విశ్వమై ఉద్భూత మొందినది!!

ఇట్టి విశ్వంయొక్క మహోన్నత లక్ష్యం ఏమిటి?? ఇట్లు పీడనములతో క్రుంగి క్రుంగి కడకు విరాగి యై దైవాన్ని చేరిపోవుటయా? విశ్వ ప్రజా మహా ఘనం సాకల్యం ఎన్నికోట్ల సంవత్సరాలకైనా + ఎన్ని జగాలు మారినా దైవసమైక్యం పొందగలరా? అసంభవం! అసద్భావం!!

చెదురు మదురుగా చేరి పోగలరేకాని, సర్వవిశ్వ ప్రజాకోటి విముక్తి కాబోదు! అట్లయిన వేళ విశ్వమే లేదు. అన్నట్టు - ఎంతటి మహామహిష్ఠ శేముషీమతి కలవానికే అనూహ్యముగా గల ఈ విశ్వ వ్యవస్థ - కేవలమానవునికై తదితర భూగోళ వాసులకై మాత్రమే వ్యాకృత మైనట్టిది! వారు సైతం ఇట్టి తమోరూప ప్రాకృతిక వ్యవస్థాంతర భువివాసులే! కాని దివి వాసులు కారు!

అతి నిగూఢ సత్యం ఏమనగా - క్రితం అన్నట్టు - పరబ్రహ్మం తన పరమజ్ఞాన స్థితికి వ్యతిరిక్తమైన తామస స్థితి గల వెండి తనపరమ అభౌతిక స్థితికి వ్యతిరేకమైన భౌతిక స్థితిగల ప్రధానాంబను తన సహితస్య స్థితినుండి నిర్గమింప చేయగా, హిమసహితగిరి - హిమగిరియై పరిణమించునట్లు, జ్ఞాన పరమాత్మతో సహిత మొందిన ప్రధానాంబ జ్ఞానాంబగా రూపాంతర మొందినది!!

ఆమెతో ఆగమించిన పరమాత్మ అభివ్యక్త శ్రీ విష్ణు పరమాత్మ - క్రితం వివరించినట్లు ఓంకార శాబ్దిక శక్తిని + శాబ్దికగత బ్రహ్మసృష్టి శక్తిని + స్వీయస్థితిశక్తిని + శివుని లయ శక్తిని, విశ్వరూపమై వ్యాకృత మొనర్చుటలో, ఓం నాదం -మ్ - ధ్వనియై తామస వ్యాప్తితో విశ్వమందంతటా నిండి లయించినది!!

తామసశక్తి వివిధ బీజాకృతులలో నిండి పల్లవించి వివిధ చరాచర జీవజాలములందంతట నిబిడీకృతమొంది పోయినది. నిక్షిప్తమొంది ఆవిర్భవించు

చున్నది. ప్రధానాంబ + బ్రహ్మ + విష్ణు + శివులు - సత్యవంతులై రాజిల్లు చున్నారు. మిరియం నశించినను కారశేషం కలిగియే యుండుననెడి - నానుడి వలె - ప్రధానాంబ + విష్ణు + శివులందు వారి శీలాంశములు శేషించియే యున్నవి!

ఇట్లు తమస్సు వ్యాకృత మొందగా - వికేంద్రీకరణ పాలనలోని, భువిగత నవగ్రహాలలో క్షపాకరుడు - శీతల కిరణాల చంద్రుడు - మేదస్సు + తనుస్సు + మనస్సు కారకుడై పూర్ణిమ నాడు వినా శేష ద్విపక్షములందును ప్రతిదినం క్షయ రూపియై క్షీణ బింబ కాంతులను ప్రసరించు హేతువున మఱీ జీవవర్గాలలో, అందు ప్రముఖ జీవులు మానవ గణంలో తమశ్శక్తి ద్విధాప్రకల్పితమై, పునః శీతల కిరణాల తమశ్శక్తి త్రిథా ప్రగాఢ మొంది పోయినది! సంఘాత కఠినమై రూపెత్తినది!! - శిలా కఠినమైన రూపం దాల్చినది!

శమదమముల తీవ్ర సాధనా + ధ్యానయోగముల వలన పరిణమించిన పరమ ప్రాజ్ఞులు తామసి రూపక్లేశములను అవగాహించుకొని పీడింపబడెడి జీవాత్మకు శాశ్వత దుఃఖ నివారణోపాయమైన ఆధ్యాత్మిక విజ్ఞానంతో మోక్షప్రాప్తి విధానమును - బోధించారు.

ఇంతకు వినా దైవము లైన విష్ణు పరమాత్మకాని + శివ పరమాత్మకాని + విశ్వాంబకాని + పరమాత్మకాని - ఈతమశ్శీల విశ్వాన్ని పరివర్తింప చేయలేరు! అందు అఘోరమై చేష్టించెడి చిత్ర విచిత్ర హింసలను పరిభ్రష్ట మొనర్చలేరు!! కాగా - ఇట్టి తామస పీడిత కన్యకల ఉద్ధరణకై అవతరించినట్టిది గోదాదేవి!

శ్రీ గోదాదేవి - తన అవతార హేతువట్లు కన్యకలచే ధనుర్మాసం గౌరీవ్రతం పూర్తి చేయించినది. అవతార పవిత్ర కార్యములు పూర్తి ఐనవి! తన అనురతికై స్వామి అనుకంపనను నిరీక్షించుచున్నది!

శ్రీ ఆళ్వార్ - ఆమె ఉత్కంఠతను గ్రహించి, ఆకస్మికంగా స్వామి క్షేత్రాలకు తీసికొని పోనెంచి కోవలెకు వెళ్ళి నివేదించుకొన్నారు. తొలుత అళగర్ మలైకి వెళ్ళి పిదప, తిరుమలైకి విచ్చేశారు. అటనుండి శ్రీరంగానికి అరుదెంచారు. శ్రీరంగ స్వామి సాక్షాత్ మానవ ప్రమాణంలో అత్యంత సుందరుడై

దర్శనమిస్తుంటారు!

శ్రీఆండాళ్ - స్వామిని దర్శించగనే నిశ్చేష్ట యైనది! శ్రీ దశరథుడు + పూర్వీకులు + శ్రీరాముడూ + సీతయై యుండిన గోదాదేవి పతితో కలసి సేవించిన వంశదైవ మైనందున! అనగా - శ్రీరంగనాథులే శ్రీరాము డైనందున!!

శ్రీ విభీషణునికి శ్రీరాముడు శ్రీరంగనాథులను పురస్కృతిగా బహూకరించెను - తానే శ్రీరంగ నాథులై ఆ వంశమున అవతరించినందున తదుపరి వారు తనను సేవించగలరని!

శ్రీ విభీషణుడు - పుష్పక విమానంలో కొనిపోవుచుండెను.

శ్రీ గణపతి - శ్రీ రంగనాథులను భవిష్యత్తులో ఎందరెందరో భక్తాగ్రగణ్యులు సేవించి తరించగల పరమ కారణం తన సర్వజ్ఞాల వలన తెలిసి శ్రీ విభీషణునికి అడ్డు తగిలి పుష్పక విమానంతో కావేరీనదీ తీరంలో దించి వేసెను. అంతే!

శ్రీ స్వామి - ప్రతిష్ఠింపబడిపోయెను. శ్రీరంగనాథస్వామి స్థాపన అయినందున ఆ ప్రదేశానికి శ్రీరంగం అనెడి ఖ్యాతాభినామం కలిగినది! శ్రీ స్వామి పశ్చిమ దిశగా శీర్షముంచి - ప్రాగ్దిశగా పాదాలు చాచి - దక్షిణ దిశగా గల వదనంతో శ్రీలంకను వీక్షిస్తూ శయనించియున్నాడు - విభీషణునిపై అనుకంపితుడై కాబోలు!

కావేరి నది - శ్రీ స్వామి ఆలయాన్ని కాకోదరంవలె = వంకరగా చుట్టుకొనిన సర్పం వలె వలయించి ప్రవహిస్తూంటూంది. కవేరుడు అనెడి ఋషిచే ఏర్పడిన దగుటచే కవేరజా అనెడి యశోనామ మేర్పడినది. వాడుకలో కావేరిగా మారిపోయినది. వైకుంఠంలో విరజా అంతటి పవిత్రమైనది శ్రీ వైకుంఠేశ్వరుడైన శ్రీరంగనాథుల వలన ఈ కవేరజ!

శ్రీ గణపతి - స్వామిచే శ్రీరంగనాథుడు ప్రతిష్ఠింపబడుటవలన - శ్రీరంగానికి అత్యంత సామీప్యమున తిరుచిరాపల్లి (ట్రిచ్చి)లో నిటారుగా ఆకాశాన్ని తాకునట్టి గిరితలంపై శ్రీ గణపతికి ఆలయం నిర్మించి - ఉచ్చి పిళ్ళైయార్ =

శిఖరాగ్ర పుత్రుడు (గణపతి) అనెడి పేరున సేవించు చున్నారు. పుత్రుడనగా మహేశ్వరికి, శిఖరాగ్రమనగా - అన్నట్టు, ప్ర నవ ఆకాశాలలో ధీయో = మహత్తత్త్వమైన = భౌద్ధిక శక్త్యాకాశమైన గణపతి నిలయం. ఇందుండియే మాయా, వ్యాప్తి.

[1]పాంచ భౌతిక లింగాలు - పృథ్వీలింగం - కంచి, ఈ లింగానికి వెండి కవచంపైన అభిషేకం జరుగును. జలలింగం - శ్రీ రంగం కావేరి నదీ తీరంలో (చిఱు) చిన్నగుడిలో జంబులింగం మీద నదీజలం ప్రవహిస్తుంటుంది. తేజో లింగం - తిరువణ్ణామలై. పరమేశ్వరుడు తేజఃస్వారూపంతో శ్రీ విష్ణు + శ్రీబ్రహ్మ దేవులకు దర్శన మొసగెనట. కనుక కార్తిక మాసం పౌర్ణమి, కృత్తికా నక్షత్రంలో పర్వతంపై బృహద్దీపం వెలిగింపబడును. వాయులింగం - శ్రీకాళహస్తి. గాలి చొరడానికే లేని మూలస్థానంలోని దీపాలు రెప రెపలాడుచుండును. ఆకాశ లింగం - చిదంబరం. మూలస్థానం చీకటి మూసి వుంటుంది. స్వర్ణహారం చీకటిలో వ్రేలుచుండును. ఆ - హారానికే కర్పూర హారతి నివాళించబడును.

శ్రీ ఆండాళ్ - శ్రీ విష్ణువైన శ్రీరాముడే శ్రీరంగనాథస్వామి. ఆనాడు భూమిజా శ్రీ సీతాదేవి అన్నట్టు - శ్రీరాముని వివాహమాడెను. నేడు సైతం భూమిజ శ్రీ ఆండాళ్ ఆనాటి ఆరాధనానురాగంతో ఆత్మానుబంధం కలిగి పొంగి పరవశించి శిలావిగ్రహంలా నిలబడి పోయింది!

శ్రీ ఆళ్వార్ - ఏమీ తోచక శ్రీస్వామి పాదాల కడకు వెళ్ళి పాశురం పాడి, చాగిలపడి మ్రొక్కి అభివందన మర్పించి చెంపలు వేసికొన్నారు.

అర్చకులు - కర్పూర హారతి నివాళించి - చూపెట్టారు. తీర్థ ప్రసాద మొసగి శఠగోపం అర్పించారు.

శ్రీ ఆళ్వార్ - శ్రీ ఆండాళ్‌తో శ్రీ విల్లి పుత్తూరు చేరారు. శ్రీస్వామి ఆలయానికి వెళ్ళి దర్శించుకొని గృహానికి విచ్చేశారు.

1. కావేరి నదీజలంలో జలలింగం ప్రతిష్ఠింపబడియున్నందున- పాంచభౌతిక లింగాలు

శ్రీ ఆండాళ్ - యథారీతి నిత్యనిరంతరం శ్రీస్వామిపై అత్యంతాను రాగంతో వేదన కలదియై సాగుచున్నది. ఒక దినం రాత్రి ఇట్టి చింతనతో మనస్సు అలిసిపోయి తనను తాను మఱచి నిద్రించినది. నిద్రలో స్వప్నం. స్వప్నంలో యాథార్థముగా శ్రీవారు వరుడై తాను వధువై తన చెట్టపట్టుకొన్నాడు. ఇరువురు పెండ్లి మండపంలో పీఠంపై కూర్చొన్నారు. పేరంటాండ్రు పురోహితులు పెండ్లి తంతు జరిపించారు. ఇరువురూ మండపం ప్రదక్షణించారు. ఇలా దర్శనమైనది. ఉదయం నెచ్చెలితో వివాహ స్వప్నసంగతి పద్మహాసములు విరియ పాశురం పాడి వినిపించినది.

శ్రీ ఆళ్వార్ - చెవిలో స్వప్నం సంగతి పడినది. ఏమీ తోచలేదు. కుమార్తెతో - తల్లీ! నువ్వెవరిని వివాహమాడ నున్నావు? అని అడిగెను.

శ్రీ ఆండాళ్ - తలవంచుకొని, సిగ్గిల్లుచూ - గౌరాంగుని! గౌరాంగుడు, శ్రీ మహా విష్ణువు. హేమవర్ణం కలవాడు. అనగా - జ్ఞానతేజస్సే రూపమైనవాడు!

శ్రీ ఆళ్వార్ - ఆస్వామి తిరునామం?

శ్రీ ఆండాళ్ - వారికి ఒకటా రెండా! లెక్క లేనన్ని పేర్లు తండ్రీ!

శ్రీ ఆళ్వార్ - ఏ దేవదేవుడని ఎఱుగ గలనమ్మా! శ్రీ స్వామి నైకరూపుడు! నీస్వప్నంలో ఏ స్వామి విజయం చేశారు తల్లీ! వారికి - 108- తిరుకోవెలలున్నవి.

శ్రీ ఆండాళ్ - ఆస్వామి తిరునామములు...?

శ్రీ ఆళ్వార్ - తిరువేంకటాచలపతి - తిరు అళగర్ స్వామి - కాంచి తిరువరదరాజస్వామి - చెన్నై తిరుపార్థసారథిస్వామి - మహాబలిపురం తిరు అనంతశయన స్వామి - శ్రీ రంగం తిరురంగనాథస్వామి....................

శ్రీ ఆండాళ్ - ఆ, తిరునామం పలుకగనే ఆలయంలో శ్రీస్వామిని దర్శించగనే పొందిన తత్పరత్వంతో తల వంచుకొన్నది!

శ్రీ ఆళ్వార్ - అర్థం చేసికొన్నారు.

శ్రీ ఆండాళ్ - లోనికి వెళ్ళినది!

శ్రీ విరజ - అంతా వినుచుండి పనిని విడిచి శ్రీ ఆళ్వారును సమీపించినది.

శ్రీ ఆళ్వార్ - పూజా మందిరంలోకి వెళ్ళారు!

శ్రీ విరజ - వెంట వెళ్ళినది!

శ్రీ ఆళ్వార్ - దేవునికి నమస్కరిస్తూ - ఈమె జగజ్జనని శ్రీ లక్ష్మీదేవి కావచ్చు! ఆ విధంగా శ్రీలక్ష్మీ నారాయణులు జగన్మాతా పితరులే! శ్రీస్వామి ఆలయంలో ప్రతిష్ఠితు లయియున్నారు. ఇది వైకుంఠ లోకం కాదు! కేవలం వికుంఠలోకం! అజ్ఞానంతో అవరోధాలు నిండిన లోకం. ఈ మహేచ్ఛ ఎలా నెరవేరగలదు?

శ్రీ విరజ - అంతా శ్రీ స్వామి నెరవేర్చగలడు! శ్రీస్వామికి సాధ్యం కానిది...

శ్రీ ఆళ్వార్ - ఏమున్నది! అంతా ఆయన కారుణ్య పాలనయే!

శ్రీ విరజా - అదేనండి! వారికే అర్పిస్తే వారే నిర్వర్తిస్తారు! మనమెందుకండీ వ్యాకులపడడం?

శ్రీ ఆళ్వార్ - నిజం! అదే నేనూ అనుకొన్నాను! అని - నివేదిస్తున్నారు.

శ్రీ విరజ - భర్త నివేదనలను మనసున పలుకుతున్నది.

శ్రీ ఆళ్వార్ - సర్వేశ్వరా! మా సర్వస్వా! మా జీవితంలో అణువణువునా + క్షణ క్షణమునా సర్వమూ నీవే కదా! నీవే కదా పరమ తండ్రీ! నీకే అర్పితం!

ఇరువురూ - చాగిలపడి మ్రొక్కి లేచి చెంపలు వేసికొన్నారు!

శ్రీ ఆళ్వార్ - ఈ చింతనతోనే రాత్రి శయనించారు. గాఢనిద్ర. నిద్రలో కల. కలలో ....

శ్రీ రంగంస్వామి - ప్రత్యక్షమై - ఆళ్వార్! గోదై ఉళ్ళంపడి = గోదా హృదయం వలె నేనే రేపు, ఆమెను చేసుకొంటాను! ఆమెను వధువుగా అలంకరించి

శ్రీరంగం నా సన్నిధికి కొని రావలెను! అని - అనుజ్ఞాపించెను! .. ... ఆ సమయంలోనే - నంబిగళుక్కు + తిరుముడిగళుక్కు = వైష్ణవ ఋత్విజులాదిగా వేద పండితులకు + తిరుప్పనిపిళ్ళై గళుక్కు = ఆలయ కార్యాకర్తలాదిగా పరిజనులకు - ఆలయ వాద్యాలతో, మంగళమేళాలతో, ఛత్ర చామరాది ఆలయ సర్వ మర్యాదలతో - విల్లిపుత్తూరు ఆళ్వార్ పుత్రిక వధువై యున్న ఆండాళ్‌ను మా సన్నిధికి తీసికొని రావలెను! అని - ఆజ్ఞాపించెను.

శ్రీ ఆళ్వార్ - ప్రభాతంలో లేచి మానసిక పూజ పూర్తిచేసి కాలకృత్యాదులు కావించారు. దేవతార్చనాదులు చేసికొన్నారు. శ్రీస్వామికి మ్రొక్కి పుష్పపుటి దాల్చి వెలికి రాగా పుత్రిక ఎదురైనది. ఆమెతో - ఈ దినం మనము శ్రీ రంగనాథుల సన్నిధికి వెళ్ళాలమ్మా! వారితో నీకు వివాహం. పెళ్ళి అలంకారాలు వేసికో తల్లీ! అని - ఆనందోద్వేగంతో అంటున్నారు.

శ్రీ విరజ - ఈ మాటలు విని వచ్చినది.

శ్రీ ఆళ్వార్ - ఈ దినం విప్రులకు చాలా మందికి పెళ్ళి విందు జరపాలి! వంట మనుష్యులు వస్తారు!

శ్రీ విరజ - తటాలున ఏమిటండి ఈ సన్నాహం?

శ్రీఆళ్వార్ - ఆ! మఱచాను! మన తల్లికి ఈ దినం పెండ్లి! రాత్రి స్వప్నంలో శ్రీరంగంస్వామి తల్లిని చేకొంటానన్నారు! పెండ్లి కూతురుని చేసి శృంగారించి తమ సన్నిధికి తీసికొని రావలసిందిగా ఆదేశించారు! తల్లి అభీష్టం నెరవేరింది. తల్లికి మంగళ స్నానం చేయించు!

శ్రీ విరజ - ఎంత చల్లని మాటండి! చూచారా! శ్రీస్వామికి ఎంతదయయో! శ్రీస్వామి చేపట్టితే తల్లి మన వద్దే ఉంటుంది! ఎంత భాగ్యమండీ!

శ్రీ ఆళ్వార్ - శ్రీరంగం స్వామికి + తల్లికి, కోవెలకు మాలలు కూర్చాలి! పూలు సేకరించుకొని వస్తాను! వెళ్లారు.

శ్రీ విరజ - ముత్తైదువులైన బ్రాహ్మణ స్త్రీలను ఆహ్వానించెను. పుత్రికకు

· ఇరువురు ముత్తైదువు లరుదెంచగా, తాను + ముప్వురూ కలిసి మంగళ స్నానాదులు చేయించారు. ఆ ఇరువురికీ పసుపు కుంకుమ తాంబూలములిచ్చి సత్కరించినది. వాసన ద్రవ్యమైన మడ్డిపాలు అగ్నిలో వేసి శ్రీ ఆండాళ్ శిరోజములకు ధూపం వేసినది. వెళ్ళి బ్రాహ్మణ సుమంగళులు నలుగురిని + శ్రీ గోదాదేవి స్నేహితులు నలుగురిని ఆహ్వానించినది. వారితో + తాను కలసి తొమ్మండుగురు, శ్రీ గోదాదేవికి నలుగు పెట్టారు.

శ్రీ గోదాదేవి - స్నేహితులూ నవ్వులాడుకొన్నారు. వారిని తప్పక విందుకు రావలెనని ఆహ్మానించినది.

శ్రీ విరజ - అందటినీ సత్కరించి పంపినది.

శ్రీ ఆళ్వార్ - త్వరత్వరగా పుష్పాలతో విచ్చేశారు. పూజామందిరంలో శ్రీ గోదాదేవితో కలిసి తిరుమాలలు కూర్చారు. బజారుకు వెళ్ళి వంట సామగ్రి ఏర్పాటు చేశారు. వంటవారినీ ఏర్పాటు చేశారు. తమ వర్గం విప్రులను, శ్రీ గోదాదేవి స్నేహితులను, తొమ్మండుగురు పేదలను, ఆలయ నంబివర్గాన్నీ, విందుకు ఆహ్వానించారు.

వంటలవారు - వంట పాత్రలతో, బంతి చాపలతో, అరటి ఆకులతో, వంట చెఱకులతో, శాకములతో, తమలపాకులు వక్కలతో, కొబ్బరి కాయలతో వచ్చారు.

చిల్లర వెచ్చములవారు - అన్ని వంట సామానులు, అరటి దొన్నెలు తెచ్చి దించారు. ... . వంటలు జరుగు చున్నవి.

శ్రీ గోదాదేవి - శ్రీస్వామికి కట్టిన మాలలు ధరించి అద్దంలో శ్రీస్వామిని పోల్చి చూచుకొని నవ్వుకొంటూ మాలలు తీసి పుటిలో ఉంచినది.

శ్రీ ఆళ్వార్ - తమ విధానమట్లు, మంగళ సూత్రం + పుస్తె, కాలి వ్రేలి వెండి మెట్టెలు తెచ్చారు.

శ్రీ విరజ - పుత్రికతో కలిసి, పుస్తెకు + సూత్రానికి, పసుపు కుంకుమం

పెట్టి పూజామందిరంలో శ్రీస్వామి ఎదుట పెట్టి, పుత్రికచేత పూలసరం శ్రీస్వామికి అలంకరింప చేసి, కర్పూర హారతి నివాళింప చేసినది. నివాళిస్తూ శ్రీ గోదాదేవి మంగళాశాసనం కావించినది. ఇద్దరూ చాగిలపడి మ్రొక్కి చెంపలు వేసికొన్నారు.

శ్రీ రంగం నంబిగళ్ - సర్వులూ సకల సన్నాహాలతో విచ్చేశారు.

శ్రీ ఆళ్వార్ - పురస్కృతితో స్వాగతించారు.

నంబిగళ్ - శ్రీస్వామి తిరుకట్టళి శ్రీ ఆళ్వారుకు విన్నవించారు.

శ్రీ ఆళ్వార్ - వరుడైన తన సన్నిధికి ఆమెను వధువుగా కొనిరమ్మని నన్నూ ఆదేశించారు!

నంబిగళ్ - కనుకే పెళ్ళి వంటలు చేయిస్తున్నారు. చిఱునవ్వులతో స్నానాదులు ముగించుకొని వస్తాము!

శ్రీ ఆళ్వార్ - పుత్రికతో ఆలయానికి వెళ్ళి మాలలు అర్పించి, ఇరువురూ శ్రీస్వామి తిరువడి కడకు విచ్చేసి, శ్రీ ఆళ్వార్ పాశురంతో ప్రార్థించి - శ్రీరంగం ప్రయాణం విన్నవించుకొని, చాగిలపడి మ్రొక్కి చెంపలు వేసికొన్నారు. తీర్థ ప్రసాదం పుచ్చుకొని, పుష్పపుటితో తిరుముత్తం ప్రదక్షణించి - నంబివర్గంతో గృహానికి విచ్చేశారు.

నంబిగళ్ - మేము సత్యాన్నే విన్నవిస్తున్నాము స్వామి! తమకు ఆండాళే పుత్రిక కావడం + ఆండవరే వరుడవడం - మీరెంతటి పునీతాత్మలంటే - నడచే దైవమే తమరు!

వంటవాళ్ళు - వంటలు ఘనంగా చేశారు. అందఱికీ వడ్డించారు.

శ్రీ ఆళ్వార్ - పేదలకు దగ్గరుండి వడ్డింపు చేశారు. వంట వారు వడ్డిస్తుండగా అందఱినీ పురస్కారంతో విచారిస్తూ వచ్చారు.

శ్రీ విరజా - అలాగే దగ్గరుండి శ్రీ గోదాదేవి స్నేహితులను విచారించినది.

అందఱూ - విందారగించి తాంబూలాలు పుచ్చుకొన్నారు.

వంటవాళ్ళు - శ్రీ ఆళ్వార్ + సతీ + సుతలకు వడ్డించారు. వారూ ఆరగించారు.

విశ్వంలో ఏ అణువున ఏ అల్పీయస కణమున ఏ పరమ స్వచ్ఛమైన కోణమున - సౌందర్యం దాగియుండినా సర్వం లక్ష్మీదేవి మనోహర శిల్ప శోభయే! ఎట్టి ఆధునిక అలంకరణలైనా సాకల్యం లక్ష్మీదేవి మనోజ్ఞ కళా సౌభగమే! లక్ష్మి అనగానే స్ఫురించునది అభిరామదర్శనీయములు! అభిరూప దృశ్యములు!! అట్టి లక్ష్మియైన ... శ్రీ ఆండాళ్ - తన గదికి వెళ్ళి వధువు ధరించి వస్త్ర భూషణాదికమైన అతిలోకమైన హవణింపులు దిద్దుకొన్నది. స్వర్ణకాంతులు చిమ్మే కౌశేయ చేలం కట్టినది. ప్రశాంతమైన సురభీకరించే పుండరీక మాల ధరించినది. ముత్యాలు పొదిగిన హేమమాల దాల్చినది. పుష్యరాగములు చెక్కి చంద్రాంశువు లొలికే బంగారు చేతి మురుగులు తొడిగినది. తాను లక్ష్మియని తన ప్రత్యేకత తెలుపుచూ - నేటి వఱకు విశ్వంలో వేయనట్టి అత్యధునాతనమైన కబరి - అనగా, శిరోజములను శీర్షం వామభాగమందు వంగిన కొప్పు ముడిచినది. అంతరార్థం శీర్షాగ్రతలంలో శ్రీమన్నారాయణుని పరంధామం. తద్ధామమునకు వామభాగంలో అనగా అధస్స్థలంలో తన ప్రధాన ఆకాశం. కనుకే వామ భాగంలో కొప్పు ముడుచుకొన్నది - తన స్థితిని ప్రకటించుకొనుచూ!

కొప్పుకు చుట్టూ లేబంగరు వన్నె సంపంగి సరం చుట్టినది. కొప్పుకు వామ భాగంలో హేమాంగదమును = బంగారు గుబ్బను - కూర్చినది. అందుండి నెత్తిపైన శిరస్స్థలంలో ఇటూ అటూ సన్నని ముత్యాల దండ చంద్రవంకలా వ్రేలునట్లు చెక్కినది. బంగారు గుబ్బకు సన్నని ముత్యాల పేరు చుట్టినది. నొసటి నడుమ పైభాగం నుండి పాపటపైన తురాయి వలె బంగారు పతకంలో ఎఱ్ఱగా జ్వలించే మేలిమి కెంపురాళ్ళు పొదిగి చుట్టూ జాడి తెల్లఱాళ్ళు కట్టిన ఆభరణం అలంకరించుకొన్నది. చెవులకు వజ్రాలు పెట్టిన బంగారు కమ్మలు వేసుకొన్నది. కమ్మల నుండి చెవులపైన తలనీలాలకు చిఱు చిఱు ముత్యాల సరం జంటగా చెక్కినది. నొసట కస్తూరీ తిలకం దిద్దుకొన్నది. కనుబొమ్మలపై తెల్ల నామం చుక్కలు పెట్టినది.

కౌనున (= నడుమున) - బంగారు ఒడ్డాణము దాల్చినది. కురంటక + గోరింట -రేఖలు హస్తములకు - గోరింట రంగు పాదములకు + రేఖలూ చిత్రించుకొన్నది. పాదములకు బంగారు మలాము వేసిన వెండి లలంతికలు + గొలుసులు + అందెలు ధరించినది. సన్నని.శరీరంతో లతాంగియై ఘల్లు ఘల్లుమని అందెల సవ్వడితో తల్లిదండ్రుల వద్దకరుదెంచినది.

శ్రీ విరజ - ఆమెను చూచి పొంగిపోయినది. మా తల్లి లోకసుందరి! అందాల రాణి లక్ష్మీదేవియే! అని - గడ్డం తడిమి, ఆ చేతిని ముద్దాడినది.

శ్రీ ఆళ్వార్ - చిఱునవ్వుతో ఆనందిస్తున్నారు!

శ్రీ ఆండాళ్ - తల్లిదండ్రులకు పాదాభివందనం చేసినది.

ఇరువురూ - భగవంతుని స్మరిస్తూ మిక్కిలి వాత్సల్యంతో భగవదాశీస్సులుగా మనస్సులోనే ఆశీర్వదించారు. పూజా మందిరం లోనికి వెళ్ళారు.

శ్రీ ఆండాళ్ - శ్రీస్వామికి కర్పూర హారతినిస్తూ మంగళాశాసనం కావించినది.

ముగ్గురూ - మ్రొక్కి చెంపలు వేసికొన్నారు.

శ్రీ ఆండాళ్ - ఇరువురినీ కన్నీటితో కౌగిలించుకొన్నది.

శ్రీ విరజ - ఎందుకు తల్లీ కన్నీరు? నువ్వు మాతోనే కదా ఉంటావు!

శ్రీ ఆళ్వార్ - ఈ సమయంలో కన్నీరు పెట్టరాదమ్మా! అంతా నీ ఇష్టప్రకారమే కదా తల్లి జరుగుతున్నది!

ఇరువురూ - ఆమెను ఇరువైపులా పట్టుకొని వస్తున్నారు. ఆమె అందెల సవ్వడితో వెలికి వచ్చారు. పాలబిందువుల వలె తెల్లగా సొగసులు కురిసే శ్రీస్వామి ముత్యాల ఉత్సవ పల్లకి వద్దకు వచ్చారు.

శ్రీ ఆండాళ్ - దేవుని స్మరించి అంజలి అర్పించి ఆసీనురాలైనది. స్నేహితురాండ్రు గుంపుగా వచ్చి నమస్కరించారు. వారికి ప్రత్యంజలి అర్పించి -

మీరు అనుదినం దేవుని ఆరాధించండి! ధనుర్మాసం తప్పకుండా గౌరీవ్రతం చేస్తూ రండి! సదా దైవస్మరణం అభ్యాసం కావించండి!

అందఱూ - మా హృదయపూర్వకమైన వీడ్కోలు! అని - పలికారు!

శ్రీరంగం నంబియాన్‌లు - ఆశీర్వాదం చేశారు. గాజువంటి తెరలు దించారు.

శ్రీ విరజ - గృహ ద్వారాలు తాళాలు వేసి వచ్చినది.

శ్రీ ఆళ్వార్ - ఆమె -ఇరువురూ దేవుని స్మరించి అంజలు లర్పించి తమ పల్లకిలో - ఆసీనులయ్యారు.

బోయలు - పల్లకీలను భుజాలపై దాల్చారు. ముందు శ్రీ ఆండాళ్ పల్లకి - వెనుక తల్లితండ్రుల పల్లకి. ఆండాళ్ పల్లకికి ఇరువైపులా శ్వేతచ్ఛత్రం పట్టారు. వీరికి ముందు అయిదుగురు వెండి కరదీపికలు పట్టుకున్నారు. వీరికెదుట శ్రీస్వామి గరుడ పతాకం - గున్న ఏనుగుపై ఒక పరిజనుడు పట్టుకొన్నాడు.

పతాకం ముందు చదరంగా బల్లలు తార్చిన చతుశ్చక్రశకటంపై చందువా కట్టబడి అందు నలుగురు నంబిఘనులు శ్రీనమ్మాళ్వార్ పాయించిన ద్రవిడ వేదం వేయిపాశురములు గానం చేస్తూ సాగుతున్నారు. వీరి ముందు ఇట్టి శకటంపైన శ్రీరంగం + శ్రీ విల్లి పుత్తూర్ నంబిగళ్ ఆసీనులై సాగుచున్నారు. వీరికి ముందు ఇట్టి శకటంపై మంగల మేళాలు. ఇట్టి శకటంపై ఆలయ తిరుణాము + తూర్యం మొదలైన వాద్యాలు. ఆ ముందు అశ్వంపై చిఱు ఢంకాలు ఇరువైపులా మ్రోగిస్తూ సాగుచున్నాడు. ఉత్సవమిలా సాగుచున్నది.

ఇరువైపులా ఊరిజనం బారులు తీరి పూలను శ్రీ ఆండాళ్ పల్లకిపై వర్షించుచుకర్పూర హారతి నెత్తుచూ కొబ్బరి కాయలు టపా టపా - అనెడి ధ్వనులతో దారి వెంట చూఱ విడుస్తూ పగులగొట్టున్నారు.

హ్లాదోన్నతి గూర్చే నేత్రోత్సవంగా, అనన్య శోభాయమానంగా, లోక జనని శ్రీలక్ష్మీదేవి వైకుంఠంలో ఊరేగునట్లు తరలి తరలి శ్రీరంగాలయంలోని, విశ్వపరమ

మనోహరుని సుందర మంటపంలో బోయలు భయ భక్తులతో దించారు.

వైష్ణవ ఆగమ విధులరీతి వైష్ణవ ఋత్విజులు హోమ మంటపంలో ఋక్కులు పఠిస్తూ హోమ మొనర్చుచున్నారు. తిరుమత్తంలో అర్చక నంబిగళ్ హస్తంలో అవిరళంగా సుధామోదకం = కర్పూర హారతి పరిమళం ప్రసరిస్తూ దీప్తితో వెలుగుచున్నది.

సుధాకరుడు పట్టపగలు వలె, వెలుగొందుతూ వెన్నెల విరుస్తున్నాడు. ఊరిజనం కర్పూరం వెలిగిస్తూ టపాటపా అని కొబ్బరి కాయల, చూఱ, విడుస్తూ పగులగొట్టున్నారు. ఆలయ పరిజనులు పసుపు వన్నె పట్టువస్త్రాలను తిరుముత్తం వఱకు పఱచుచుండ - కొందఱు వైష్ణవ ఋత్విజులు పద్మదళాలు వర్షిస్తూ శుభ మంత్రాలు పఠిస్తుండగా... ...

శ్రీ విరజ - పట్టుకొని రాగా,..

శ్రీ ఆండాళ్ - తన కోమలాంగముతో మందగమనయై పాదాల మంజీరాలు కింకిణీ స్వనము లొనర్ప పీతవర్ణ వస్త్రాలపై నడచి రాగా -

మేళ తాళాలు - కోవెల దుందుభీలు - తూర్యాలు - ఘనతాళాలు - మంగళ ధ్వనులు చేయుచుండ - కోవెల గంటలు గణగణ మ్రోగుచుండ - శ్రీ వైకుంఠ మహామహోన్నత వరుడైన శ్రీరంగనాథుల పరమ సన్నిధికి వైష్ణవ నంబిగళ్ ఘనసారపుహారతులతో మంగళకరంగా కొనివచ్చారు!

శ్రీ ఆండాళ్ - చూడికొడుత్తనాచ్చియార్. కమలహాసం కురుస్తున్న చిత్తేశుని తిరుముఖ మండలం + తిరుమేను దర్శించగనే పద్మ దళముల వంటి శ్వేత అరుణకాంతి చిమ్మే చేవ్రేళ్ళను చాచి భయభక్తులతో అంజలి అర్పించినది. ఇంద్రనీలము పోలిన నేత్రతారకలనుండి - తారాపథం నుండి వర్షించే స్వామి ముత్యాల వంటి చినుకులవలె మహీయస హర్షంతో అశ్రుబిందువులు బొట బొట రాలుచున్నవి.

శ్రీ విరజ - ఆమె ప్రక్కలోనుండి శ్రీస్వామిని మ్రొక్కి ఆనందాశ్రువు

లొలుకుచున్నది.

శ్రీ ఆళ్వార్ - అత్యంత వినమ్రతతో తలవంచి అభివందన మర్పించెను. వధువు శ్రీ ఆండాళ్ కొకతిరుమాల నొసగి వేఱొక తిరుమాల పరమ వరుడైన శ్రీస్వామికి అలంకరించారు.

శ్రీ ఆండాళ్ - తన చేతి తిరుమాలను పరమోన్నత పతికి పరమ [1]యోషోన్నతయై అత్యంతోన్నతానురాగంతో హవణించినది!

ప్రధాన ఋత్విక్కు - శ్రీస్వామి తిరుమాలను తీసి శ్రీ ఆండాళ్‌కిచ్చెను.

శ్రీ ఆండాళ్ -ఉన్నతోన్నతమైన ఉల్లాసంతో ఉల్లం ఉప్పొంగ ధరించినది. తాను ధరించిన మాలలే ఇప్పటి వఱకూ శ్రీస్వామి ధరించుచుండెను. ఇప్పుడే శ్రీస్వామి దాల్చిన మాలను శ్రీమతియై ధరించినది. మహా మహోన్నతానురాగంతో శ్రీస్వామి తిరువడి వద్దకేగి తన తిరువదనము పాదార విందములపై వాల్చి తన పద్మదళనేత్రాలను పాదకమల అంగుష్ఠములను స్పృశించ పాదపద్మములను రెండు చేతులతో ఆలింగించుకొని మౌనయై స్తుతించుచున్నది.

ఊరిజనం - కర్పూరం వెలిగిస్తూ చూఱ కాయలు కొట్తూనే ఉన్నారు.

మంగళ వాద్య ధ్వనులు మ్రోగుచునే యున్నవి. మంటపంలో హోమం వ్రేల్చుచూ మంత్రాలు పఠిస్తూనే ఉన్నారు.

ప్రధాన ఋత్విక్కు - శ్రీ విరజాను తాలిబొట్టు మంగళ సూత్రం ఇటు తే అమ్మా! అని అడిగెను.

శ్రీ విరజ - పూజా మందిరంలోనే విడిచి వచ్చేశానండి! ఎంత పొరబాటు చేశాను!

ఉపఋత్విక్కు - తమవద్ద ఇందుకని తెచ్చిన పసుపు అలదిన మంగళసూత్రాన్ని అందిచ్చెను.

---

1. యోష = పతిని సేవించునది. మఱియు సేవింపబడునది. శ్రీమతియై= సతియై

ప్రధాన ఋత్విక్కు - శ్రీస్వామి తిరుకరములందు స్పృశింపచేసి తల్లి వద్ద శ్రీ ఆండాళ్ మెడలో మూడు ముడులు వేయుమని ఇచ్చెను.

శ్రీ ఆళ్వార్ - రెండు చేతులు శిరముపైకెత్తి అభివందన మర్పిస్తూ పాశురంతో ప్రార్థిస్తున్నారు.

ఋత్విక్కులు - వైవాహిక వైదిక మంత్రాలు పఠిస్తున్నారు. మంగళ సూత్రం కట్టించుటకు శ్రీ ఆండాళ్‌ను ఎదురు చూస్తున్నారు!

వెలుగు - అతివినూత్న తేజస్సు తటాలున తళుక్కని తటిత్తులాగా మెఱసినది! అంతే!

అందఱూ - ఆ మహాలక్ష్మివైపు అత్యాసక్తితో ఆలోకించారు. అదృశ్యమై యున్నది. పరమపావనకల్యాణ'ం జరిపించుటకై శ్రీస్వామి సన్నిధిలో ప్రతీక్షించు చుండిన ఋత్విజులు కల్యాణానంతరం ఆరాధన చేయ నిరీక్షించుచుండిన తిరునంబిగళ్ అతి ముఖ్యంగా మాతాపితలు - అత్యంత విభ్రాంతు లయ్యారు = మిక్కిలి పొరబాటు పడినవారయ్యారు!

శ్రీవిరజ - ఇలా కావడానికేనేమో తాలిబొట్టు మఱచి వచ్చాను! ఇందుకే మా తల్లి కన్నీరు విడుస్తూ కౌగలించుకొన్నది! అని - ఆపుకొన్నా ఆగని దుఃఖంతో పలవరించినది!

వినూత్న కాంతి - గర్భాలయాన్ని + శ్రీస్వామిని, ఆవరించినది.

శ్రీ విల్లి పుత్తూర్ - నంబిగళ్, నాడు శ్రీ విష్ణుచిత్తుల తులసీ వనంలో జ్యోతిశ్శిశువుగ అవతరించినది! నేడు శ్రీ విష్ణు పరమాత్మ సన్నిధిలో జ్యోతిశ్రీగా ఐక్యమొందినది!! అని పరస్పరం సింహావలోకనంగా సంభాషించుకొన్నారు.

హేమకాంతి - శ్రీస్వామి యందు + సన్నిధాన ఆలయమందు భాసిల్లి మెల్లన విలీనమైనది.

అర్చకులు - కర్పూరహారతి కావించారు!

శ్రీఆళ్వార్ - మంగళాశాసనం కావించి శ్రీవారి తిరువడి కడకు వెడలెను.

శ్రీ విరజ - అనుసరించి వెడలినది.

శ్రీ ఆళ్వార్ - పాశురంతో స్తుతించారు. ఇరువురూ చాగిలపడి మ్రొక్కి చెంపలు వేసికొన్నారు.

శ్రీ విరజ - నెచ్చెలి నీరం, నీ రూపమై ఇంకిపోగా - పాలు అత్యధిక తాపంతో అగ్నిలో పడి తానూ ఆహుతైపోవుటకు పైకి పొంగిపోయినట్లు - అనితర అనురాగ ఆత్మజ అదృశ్యమైపోయినందుకు అత్యంత శోకం అణచుకొన్నా ఆగక పైకి పొంగి పొంగి వస్తున్నందున తానూ అసువులు వీడుతుందా అన్నట్లు అశ్రువులు కారుస్తున్నది!!

హేమకాంతి - పరమాత్మ యొక్క పరమ జ్ఞానమునకు సంకేతమైనట్టిది. పరమాత్మకే సంజ్ఞాత్మక మైనట్టిది. పరమ జ్ఞానమునకైనను + పరమాత్మకైనను రూపం రహితమై యుండగా, రూప సహిత హేమ కాంతి ఎలా వెలువడగలదు? వెలుగొందగలదు? దిగువ వివరణంలో తెలియగలము!

హేమార్థం? హ్లాదమొసంగునది! సువర్ణ మగుట చేత!! అనగా సౌందర్యమైన వన్నెతో శోభిల్లుటచేత!! శుద్ధ సువర్ణ సుందర లోహం వన్నెలో ఎంతటి ఉత్కృష్టమైనట్టిదో, హేమాంగుడు + జ్ఞాన ప్రకాశమే అంగముగ కలిగిన పరమాత్మ అంతటి ఔత్కృష్ట్యమైన వాడు. అనగా - జ్ఞానం ప్రశస్తి ఉన్నత శాంతవంతమైన కాంతి విరియు స్వభావుడు! పరమాత్మ = శాంతవంతమైన కాంతి పూచుతత్త్వభాస్వంతుడు. అనగా చంద్రుడు. ఎలా మనోహరమైన శీతల కాంతి కలిగిన వాడగుచున్నాడో - ప్రభాస్వంతుడు. అనగా పరమాత్మ. అలా మనోజ్ఞమైన శీతాంశుమంత జ్ఞానమైన హేమాంగు డగుచున్నాడు.

జ్ఞానము - ఎలా అట్టి కాంతిని విరియగలదు? విద్యుద్దీపం ఆరిపోయినది. యమర్జన్సీలైట్ లేదు. క్రొవ్వువత్తి వెలిగించాలి. అగ్గిపెట్టె ఉన్నచోటికి చీకటింటిలో అడ్డుకొనెడి వస్తువుల మధ్య వెడలి అగ్గిపెట్టెను తీసికొని క్రొవ్వువత్తిని వెలిగించు చున్నాము.

మనలను - ఏది అంధకారంలో నడిపించినదో అదియే శీతలోన్నత జ్ఞాన కాంతి! ఏది అంధులకు దృష్టియై నడిపించు చున్నదో అదియే హిమసమోన్నత జ్ఞాన భాస్వంతం!

పరమాణువుల సంఘటిత సూర్యాది బృహత్ నక్షత్రాలలో, నక్షత్ర గుచ్ఛాలలో, స్విరల్సులలో, నెబ్యులాలలో, గెలాక్సీలలో, నింపారి - ఉజ్జ్వలనము + రామణీయకము, అయిన కాంతిని ఏది తాను సుశీలవంత జ్ఞానపు ప్రకాశియై దీపింప చేయుచున్నదో అదియే హేమాంగమైన పరమాత్మ!

విద్యుదగ్నిని + విద్యుజ్జ్యోతిని, ఏది ఉజ్జ్వలవంతమై ఉద్దీపింప చేయుచున్నదో అదియే, అత్యంత సుషమానంత జ్ఞాన భాస్వంత హేమాంగ పరమాత్మ!

చీకటిని - పారద్రోలి, చక్షుష్మంతులకు నిమ్నోన్నతాది ప్రమాదా ప్రమాద సాకల్యమును దర్శింప చేయుచు అప్రమత్తతతో అనుగమింప చోదన మొనర్చుచు, తనను సైతం ప్రదర్శించుకొనుచు శోభలొలుకుచున్న సుధాంగ చంద్రుని వలె, ఏది బుద్ధిమంతులకు జ్ఞానాజ్ఞాన విషయ సర్వస్వమును సందర్శింప చేయుచు వివేచనంతో అజ్ఞానాన్ని పిండి వేసి జ్ఞానాన్ని స్వీకరింప జేసి వైధవత్వ గతిలో ప్రచోదనం చేయుచున్న ఆత్మగా గల తన ఉనికిని సైతం అవగాహింప చేయుచున్నదో, అదియే సుశైత్యవంతభాస్వంత హేమాంగ పరమాత్మం! (వైధవత్వం + శాస్త్రాదులచే విధింపబడినట్టిది. అవైధవత్వం + తద్ వ్యతిరేక మైనట్టిది)

ప్రభాతమున కంత్యం? ప్రభాకరోదయం! సద్వివేచనమున కంత్యం సమ్యక్ జ్ఞానోదయం! = సత్యమైన జ్ఞాన సందర్శనం! స్వాత్మయైన హేమాంగపరమాత్మ సందర్శనం!

అందుకే అనన్య మహీయసతత్త్వమని, అప్రమేయ అభిఖ్యాత అభిధ + పేరు? అన్నట్టు - కాంతి కాకున్నను కాంతిని కలిగించునది యైనందున, జ్ఞానాన్ని సుప్రశాంత సువర్ణకాంతికి అభివ్యక్తిగా సంకేతించుకొనుచున్నాము.

పరమాత్మం - రూప, గుణాది విరహిత తత్త్వం అయి యున్నను కేవల

ఎఱుగగల + ఎఱుకగల సర్వజ్ఞస్థితి కలది. కనుక, తన అనురాగులు + ధీయాన యోగులు, అచంచలముగ తనపై మనస్సును నియమించుటచేత, అనుకంపితయై వారి సద్భావిత సాలంకృత సారూపియై - ఎలా సాక్షాత్కరించు చున్నదో - అలా, సంభావిత సౌశీత్య సౌవర్ణ సౌదామని వలె సద్భాసమై అలరులు కురియు చున్నది! అలా తన - అషులమూలాలయంలో హిమసమహేమ కాంతిని హిందన మొనరించి హేల (విభ్రమం) కూర్చినది!

ఇట్టి అనవగాహతత్త్వ మైనందున + సందిగ్ధమైన (తెలియని స్థితి కలదై యున్నందున) తన దత్తాత్రేయ అవతారమైన అవధూత గీతలో - ప్రకృతిలో ఉన్నవాడను కాను × లేని వాడను కాను. రూప గుణాదు లున్నవాడను × లేని వాడను కాను అని వచించిన, వ్యక్తావ్యక్త స్థితిచే, అలా సౌవ్రత్యశ్రేష్ఠ్యులకు + స్వసంవిత్తు వైశిష్ట్యులకు అభిమత సౌమంగల్య సాకారంతో + సౌవర్ణ ప్రాకాశ్యంతో సాక్షాత్కరిస్తున్నాడు! తన ప్రవచనమునకు సాక్షియగుచున్నాడు!! (పరమాత్మకు సాక్షి అని సైతం పేరు కారణం? సాకల్యాత్మ అగుట వలన! సౌవ్రత్య శ్రేష్ఠ్యులు + భక్తశ్రేష్ఠులు, స్వసంవిత్తు వైశిష్ట్యులు + ఆత్మజ్ఞానమున్న మిక్కిలి శ్రేష్ఠులైన యోగులు)

జ్ఞానమనగ - (1)వేదశాస్త్రాదుల వాస్తవిక విజ్ఞానం, (2)తాత్త్వికత అనగా- సరియైన తెలివి. (3)ఆత్మ + పరమాత్మ వివేచనం. (4)ఆత్మదర్శనం.

దత్తాత్రేయ - అవతారాలలో కడపటి అవతారం శిరిడి సాయి - ప్రవచనం. జ్ఞానం బోధింప బడునది కాదు! అనగా ఆత్మ దర్శించ వలసినట్టిదే? ఎలా? స్వానుభావంచేత! ప్రసన్నత్వానుభూతిచేత!!

పైన - జ్ఞానార్థంలో, విజ్ఞానమునకు అంత్యం? సరియైన తెలివి! తెలివితో? ఆత్మ + పరమాత్మ వివేచనం.

వివేచనంతో? ఆత్మదర్శనం!

భర్తృహరి - సుభాషిత రచయిత భూమా స్థితిని (ఆనంత్య పరమాత్మ పరిస్థితిని) సమ్యక్ జ్ఞానంతో సంక్షిప్తంగాశ్లోకించాడు. స్తుతించాడు - తన సుభాషిత

గ్రంథ ఆరంభంలో ఈ గ్రంథ ప్రారంభంలో స్తవమొనరించబడినది!

శ్లో - దిక్కాలాద్యనవచ్ఛిన్నానంత చిన్మాత్ర మూర్తయే ।
స్వానుభూత్యేక మానాయ నమశ్శాంతాయ తేజసే!!

దేశ - కాల - వస్తువుల, మేరయును + పరిమితియును, లేని జ్ఞాన మాత్రా స్వరూపమై యుండు + అనుభవించియే తెలిసికొనతగినదై ప్రసన్నమై యుండు - పరంజ్యోతీరూప పరబ్రహ్మమునకు (పరమాత్మకు) ప్రణామం!! ఇలా ఎంతటి మహత్తర ప్రాజ్ఞుడై స్తుతించాడు!

శ్రీ గోదాదేవి - అవతారమును, ఇట్టి ప్రశంసిత ప్రశాంత వంతజ్ఞానకాంతి ఆ క్రాంత అంతరంలో పరమాత్మ నిష్క్రాంతముగా జేసెను ఆమె జ్ఞానాంబ అని - నిదర్శించెను!! ఆమె అదృశ్యస్థితిని తన ఆనంత్యాత్మలో ఐక్యమొందించు కొనుట కాదని - తత్ ప్రకాశ ప్రదర్శనంతో ప్రకటించెను!!!

ఈ ప్రగాఢ నిగూఢ ప్రస్థానం అంతమందిలో ఎంతమందికి అవగాహనం కాగలదు?అఖిలలోకైక అంబికామూర్తి ఇలా అవతార కారణాలు పూర్తి చేసికొని తన ప్రధాన ఆకాశంలో చేరిపోవడం లేదని అవగతం కాగలదు?

పరమాత్మ - శ్రీ ఆళ్వారులకు తానే ఔపదేశికుడైనందున తద్ ఆళ్వారు కొక్కరికే అవగతమయి యుండును! అందుకే అందరి వలె భ్రాంతి పొందక, అంతర్ముఖంగా అత్యంత మౌనమై స్థైర్యంతో ఓటమిలేని ఓరిమి కలిగి, నోరు కదపక, ఆశాపాశమునకు బంది కాకుండెను! పాశురంతో స్వామిని ప్రార్థించెను!!

అన్నట్టు - శ్రీ గోదాదేవి మహాలక్ష్మియే అయియు మహేశ్వరియే ఆమె మహాశక్తియై సర్వవ్యాపియై కదా ఉన్నది! ప్రధాన ఆకాశంలో ఎలా చేరిపోగలదు; అవతరించి నందున ప్రధాన ఆకాశంలో లేకపోలేదు. రవి దివిలో రాజిల్లు చున్నను రశ్మి సర్వేసర్వత్రా రంజిల్లు చున్నట్లే, ఆమె ప్రధానాంబరంలో ప్రభాసిల్లు చున్నను, ఆమె శక్తి - సర్వసాకల్యమందు సంరూఢమై + పాదుకొని - కదా ఉన్నది! తద్ సంరూఢశక్తియే కదా సంస్పృష్ట శక్తులై సమైక్యమొంది సర్వమును స్పృషించుకొనును! శ్రీవిష్ణు పరమాత్మ అవతారం చాలించినను పరమ ప్రధానంచేరి పోవడంలేదు.

పరమ ప్రధానమే అవతీర్ణ మవడంలేదు = దిగి రావడంలేదు! అనంత, తరత్ ప్రధాన మాది అఖిల లోకాల అమేయ విశ్వమంతటా శ్రీ విష్ణు పరమాత్మైకదా పరిభాసిల్లు చుండుట! తద్ ఆనంతంలోనే కదా అనంత విశ్వసర్వ సాకల్యం పరిఢవిల్లుట (= ప్రవర్తిల్లుట!!)

ఆమె మనస్సు చేసిన జన్మ కాదు! కనుక మోక్షం పొందు టేమున్నది? ఆనంత్య - పరమాత్మ ఆవరణంలో మనస్సు ప్రాణాది శక్తుల సహిత శరీరంచేత, తద్ శారీరక ప్రమాణంలో పరమాత్మాంశమును కప్పుకొని జన్మించి యుండినచో అట్టి శారీరక గత పరమాత్మకు విముక్తి! విమోచనం! మోక్షం!

ప్రాపంచికులుమాయచే విభ్రాంతి పొంది లౌకిక జన్మయని భావించి విముక్తి పొందినదని భాషింతురు! ఆ మహాజననీమతల్లిక పరమాణు ఖండాంతరముమొదలు నిఖిల లోకాల విశ్వసర్వస్వమందు నిండారియున్నట్టిది. అట్లు నెలకొన్న ఆ సర్వవ్యాప్త సవిత్రీమతల్లికకు విముక్తి ఎట్లున్నది?

కనుక అక్కడి కక్కడే తాను దాల్చిన కన్యకామణి రూపమును అప్పటికప్పుడే సంసర్జనం - విసర్జనం కావించగలదు!

శ్రీ విష్ణువు మొదలైన త్రిమూర్తులు ఓంకారాంబ నుండి ఆవిర్భవించి నందున - ఓంకారాంబ విశ్వజననీమతల్లిక అగుటయే కాక, త్రిమూర్తులకు సైతం జననియగు చున్నది. కాని శ్రీ విష్ణుతద్ జగజ్జననీమతల్లిక యొక్క ఓంకార రూపమును విశ్వస్వరూపిగా వ్యాప్తి ఒనర్చిన హేతువున విశ్వేశ్వరునిగా + తద్ మాతృమూర్తిని విశ్వేశ్వరిగా పౌరాణిక ప్రాజ్ఞులు పేర్కొన్నారు!

జ్ఞానాంబ అని తద్ మాతృమూర్తికి యశోనామమట్లు ముముక్షువులు -దైవనామ సహితమైన తద్ మాతృ నామమైన ఓంకారమును స్మరించెడి హేతువున మోక్షద్వారములను తెరచి మోక్ష మొందుటకు అనుగ్రహించుచున్నది! ఇట్టి జ్ఞానాంబకు విముక్తి ఏమున్నది? ఆ పరమాంబయే మోక్ష ప్రదాయి అయ్యుండగా!

ఒక పక్షంలో శ్రీ విష్ణువుకు జనని యవగా, వేఱొక పక్షంలో సతియై సంభవించు చున్నది! శ్రీరామునికి సీతగా + శ్రీకృష్ణునికి రుక్మిణిగా! క్షపాకరుడు

- చంద్రుడు, వృద్ధి పక్ష + క్షయపక్షములను పొందునట్లు వెండి సంతానవతియు అగుచున్నది!

క్షపము - శీతలము, క్షపాకరుడు - శీతలకాంతి కురియువాడు - చంద్రుడు! శుక్ల పక్ష + కృష్ణపక్షములే మానవుల సౌశీల్య + దౌశ్శీల్యములకు హేతువగుచున్నవి! కారణం చంద్రుడే మేదస్సుకు + మనస్సుకు కారకుడగుట వలన !! తద్ శీలముల ప్రాప్తమట్లు కలిమి లేములు పొందుచున్నారు.

అన్నట్లు - శ్రీ విష్ణువెలా శ్రీరామాది అవతారములలో తల్లిదండ్రులకు పుత్రుడై జనించి వారి మరులు తీర్చుచున్నాడో, అలాగే విశ్వజననీమణి సైతం శ్రీ సీతాదిస్వరూపాలలో శ్రీరామాదులకు సతిగా + సంతానవతిగా భ్రమలు గొలుపుటే అగును!

తుదకు శిశువుగా శ్రీవిష్ణు చిత్తులకు లభించుట సైతం భ్రమాత్మక స్వరూపమే! ఇలా మానవ + మానవీయ వేషాంతరములతో అవతరించుట + విశ్వమునే ఒక అనంతరంగస్థలముగా జేసి మానవాళిని ప్రవేశ × నిష్క్రమములతో చోదన చేయుట వలన శ్రీ విశ్వేశ్వరీ విశ్వేశ్వరులకు రంగనాయకీరంగనాథులని యశోనామధేయాలు సంభవించినవి!

శ్రీ విష్ణువు ఓంకారమును అమేయమైన + అసదృశమైన + మాయామయ మైన - విశ్వస్వరూపంగా వ్యాప్తి ఒనర్చినందున - వ్యాపకశీలి + వ్యాకృత శీలి అని వ్యాపృత శీలి అనియు ప్రశస్తాభిధానములు! వ్యాపృతశీలి అనగా - స్వతహా స్థితి కారకడయి సర్వకార్యాదులందు + వణిజాది జీవిత వృత్తులయందు, ఉద్యమింపచేయు వాడు! ముమ్మూర్తులయందు - ఇలా సర్వోన్నతస్థాయిలో వ్యవహరించుట వలన విశ్వేశ్వరు డయ్యెను!!

అవ్యక్త పరబ్రహ్మం రీత్యా - పరబ్రహ్మం + పరమాత్మ + విజ్ఞానాత్మ - ఈ త్రైవిధ్య తాత్త్విక భావములకు సంకేతముగా, అవ్యక్త ఓంకారం రీత్యా త్రైగుణ్యాత్మక త్రిమూర్తులు సంయుతులై వెలువడిరి! వివరించిన త్రైవిధ్య తాత్త్వికులలో పరమాత్మయే సర్వమును వహించకయే వహించుచున్నది!!

అలాగే - త్రైవిధ్యదైవములందు శ్రీ విష్ణు పరమాత్మయే కర్తృత్వం వహించు చుండును! కనుక పరమాత్మ అభివ్యక్తి కాబడెను! పరమాత్మ ఎలా పరమాణు ఖండాంతరములాదిగా విశ్వసర్వసాకల్యములందు ఉనికి కలిగియుండెనో, శ్రీ విష్ణు పరమాత్మ సైతం అట్లే ఉనికి గొనెను!

శ్రీమన్నారాయణునికే త్వరితవంతమై వ్యాపించగల స్వభావం! బ్రహ్మ సత్వశక్తుడైనందున + శివం తామసశక్తు డైనందున - ఆలస్య గమనము కలవారగును! కనుకనే శ్రీమన్నారాయణునికే విష్ణు వనెడి కీర్తినామం. విష్ అనగా వేగవంతమై సాగుట.

విశ్వజనని శాబ్దిక శక్తి. శబ్ద రూపియగు జగజ్జననికి సాత్వికి అని సైతం నామధేయం! అనగా సత్వగుణ సంపన్న. శబ్దం వేగవంతమై వ్యాపించదు. వెలుగు వేగంతో వ్యాపించునట్టిది. ఈ సత్యాన్ని మేఘాడంబరమందు దర్శించ వచ్చు. మేఘం ఒరయికలో ముందు విద్యుత్తే వ్యాపించును. తదుపరి గర్జన వినిపించును, ఏకకాలికమై వెలుగు + శబ్దము లుద్భవించియు, కనుక సత్వగుణ సంపన్న అయ్యు శీఘ్రశీలి కానట్టిది శాబ్దికజనని.

కనుక - జ్ఞానకాంతి గల శ్రీ విష్ణువు వేగవంతమై వ్యాపించును! అందుచే శీఘ్రియుడు + ప్రభాస్వంతుడు - జ్ఞానకాంతియైన వాడు - అని ప్రఖ్యాతి. అన్నట్టు - స్థితి కర్తృత్వం కలవాడు. అనగా - జీవిత వృత్తికి + సంపత్తికి - అధినాథుడు, ఈ రెండూ లభించుట అంత సౌలభ్య విషయం కాదు. వ్యాపకమందెంత శీఘ్రీయుడో, స్వభావతః అనుకంపించుటయందు అంత ఆలస్యమైనవాడు.

కనుకనే అభయహస్తం చిత్రించక ప్రాజ్ఞులు శ్రీ విష్ణు స్వభావం వలె పాదారవిందములను దర్శింపించు హస్తం చిత్రీకరించారు - ఇది ప్రపన్నులై సేవించుటకే! తదితర దైవాకారములందు అభయ హస్తములే లిఖించారు!!

కాగా - ఇంత చరిత్ర మనము అధ్యయనించి గ్రహించిన పిండితార్థం? శ్రీ గోదాదేవి + శ్రీ విష్ణుచిత్తులు నడచిన బాటలో - నిష్ప్రపంచక మానసులమై + ప్రపంచాధిదైవమందపన్యాసురాగ సౌశ్రీయులమై - నడవాలి కదా!

ఇంతటి వ్యవస్థాంతర్గత నైకదైవములచే + అనేక శక్తులచే, నిండి నిర్భర భార రూపమై + దుర్భర బాధా రూపమై, జన్మనుండి శాశ్వతంగా విముక్తి చెంది దుఃఖరహితమైన శాశ్వతుని ఆనంత్యం చేరిపోగల అఖండ జ్ఞానం సముపార్జించుట న్యాయం!!

శ్లో॥ అభేద దర్శనం జ్ఞానం ధ్యానం నిర్విషయం మనః ।
స్నానం మనోమల త్యాగః శౌచమింద్రియ నిగ్రహః !!

భేదరహిత మనఃస్థితియే జ్ఞానం. విషయ రహిత మనఃస్థితియే ధ్యానం. రాగ ద్వేషాది మలరహితమనఃస్థితియే స్నానం. ఇంద్రియ నిగ్రహ మనఃస్థితియే శౌచం.

(శౌచం - పరిశుద్ధత నిర్మలత --- మైత్రేయ్యుపనిషత్. ద్వితీయాధ్యాయం -2వ - శ్లోకం).

ఓం సాయి!

గోదాదేవి

జననం - ఉత్సవతేదీలు

శ్రీ విష్ణుచిత్తుల + గోదాదెవి జనన + ఆరాధన దినములు

జననం

శ్రీ విష్ణుచిత్తుల జననం -

క్రోధనసంవత్సరం - తమిళ మాసం ఆణి (మిథునం) 4.వ తేది శుక్ల ఏకాదశి స్వాతి నక్షత్రం. (స్వాతి మహానక్షత్రమని జ్యోతిశ్శాస్త్రం)

శ్రీ గోదాదేవి జననం -

నళసంవత్సరం - తమిళమాసం ఆడి(ఆషాఢం) 23వ. తే. శుక్ల చతుర్దశి - పుబ్బా (పూర్వ ఫల్గుణి - తమిళం పూరా) నక్షత్రం.

ఆరాధనం

శ్రీ విష్ణు చిత్తుల ఉత్సవం -

ఆనిమాసం - 4-వ తే.దీ. (మిథునం లేక జ్యేష్ఠమాసం)

శ్రీ గోదాదేవి ఉత్సవం - ఆడిమాసం - 23వ తేది. (ఆషాఢ మాసం)

" రథోత్సవం - ఆడిమాస్ -1. వ తేది.

" స్నానాలు - మార్గశీర్ష లేక ధనుర్మాసం

శ్రీ గోదాదేవి చరిత్ర సమాప్తం

-ఓం సాయి-

అనుబంధ రచనం ఒకటి

అనుబంధ రచనం - ఒకటి

ఓం షిరిడి సాయి!

రచయిత

పాఠక భ్రాతలకు ప్రణామం!

శ్రీ గోదాదేవి - మనస్సు చేసిన జన్మ కాదని వ్రాయబడినది. మనస్సెలా జన్మను చేసికోగలదో దిగువ వివరణలలో తెలియగలము.

ప్రణవాకాశాలలో, అనగా - తొమ్మిది విధాలుగా ఓంకార గర్భశక్తులు వ్యాపించిన ఆకాశాలలో ప్రధాన ఆకాశానికి క్రింద నున్నట్టిది మహత్తాకాశం. మహత్తనగా మాహాత్మ్యం + గొప్పతనం. ఇది విశ్వ మనస్సు. ఇదియే విశ్వాన్ని మాయాశక్తి చేత సృష్టిచేయించినది!

విశ్వప్రాణం ప్రధాన ఆకాశ పరాశక్తి. విశ్వ మనస్సు మహత్తాకాశ మహాశక్తి. పరాశక్తి విశ్వేశ్వరి. మహాశక్తి వినాయకుడు. ఈ దేవుని శక్తియైన మనస్సే మాహాత్మ్యాలను ప్రదర్శించునట్టిది. విశ్వసృష్టియే అత్యంత మాహాత్మ్య మైనట్టిది. అనగా - మహాద్భుతమైనట్టిది. మిక్కిలి వింతయైనట్టిది. వింత - ఆశ్చర్యకరం. విశ్వ మనస్సుచే సృష్టి కర్త బ్రహ్మ సృష్టిని చేసెను.

విశ్వ మనస్సు సృజనం మహాగారడీ విధానం, అన్నట్టు - ఆశ్చర్యకరం. ఆశ్చర్యమనియే ప్రవచనమట్లు - ఆశ్చర్యం క్షణికం! క్షరణం!! - క్షణికం + క్షణకాలం. క్షరణం = నశించుట. అలా గారడీ సృజనం + ప్రదర్శనం - అలతికాలం. అలాగే జీవాళికి బ్రహ్మ సృజనం ఆయువు పర్వతం. విశ్వం కల్పాంత పర్వతం.

విశ్వేశ్వరి ప్రాణశక్తి వలన జీవికి చలనం కలుగగా - వినాయకుని మనశ్శక్తి వలన, విఘ్ననివారణంతోచరణం కలుగుచున్నది. చరణం = తిరుగుట + ప్రవర్తించుట. మనస్సు లేనిదే విశ్వమే లేదు. ఏ జీవీ లేదు. చూచారా! విశ్వ మనస్సైన గణపతి ఎంత ప్రధానదైవమో! విశ్వం + మనస్సు మాయయే అయినా, గణపతి

లేనిదే విశ్వమే లేదు!

జీవి అనగా ముఖ్యమై మనిషి. మనస్సు వలన + మనస్సు గతమనీష = తెలివి, బౌద్ధికత - వలన మనిషి అయ్యాము మనస్సు కర్థం - మన్ + అస్ = తెలియగల + తెలివిగల, ప్రాణశక్తి. ప్రాణశక్తికి సారథియైన ఉపప్రాణశక్తి. అనగా ఆధిక్యమైన ప్రాణశక్తి, ప్రాణశక్తి అవ్యక్తం + మౌఢ్యం + యాంత్రికం.

ఇంతటి మహీయస మనః పతనంతో కర్మను పొంది భ్రంశమొందిన మనస్సు కలవారుగ ఆకలి దప్పులు + విసర్జనాదులు + చరించుట మొదులు - తెలివి లేమిచే, పీనుగై పడియుండును. మనిషి మానసావతంసుడు. శ్రేష్ఠమైన మనస్సు కలవాడు. ఇట్టి మనస్సు కలవాడైనందున మనస్వి అనబడుచున్నాడు. జీవజాలంలో బౌద్ధిక జన్మాళియైన సాకల్య మానవుల నిజస్వాభావాదిక మనఃస్థితికి చెందిన సహజ సువచస్సు!

వంశమువలె = వెదురువలె - గుబురు కొనిన = దట్టమైన - సౌ మనస్యం కలవారమై - మనుగడ నడపాలి! మన్నియలం కావాలి. (మనుగడ = సజ్జీవితం. మన్నియలం = శ్రేష్ఠులం)

పార్థునకు శ్రీకృష్ణుని వలె మనస్సునకు హితకారియై సారథ్యం వహింపచేసికొన్న ఎడల ద్విధా ప్రాపంచికంగా + పారమార్థికంగా జయిష్ణులం కాగలం. జన్మ విరహితులం కాగలం! పార్థుడ - పృథా = కుంతీదేవి కుమారుడు. పృథా అనునది కుంతీదేవి పేరు. కుంతల అనునది ఒక దేశము. తత్ కుంతీ భోజరాజు పెంపుడు కుమార్తె కుంతి. పాండు రాజా ధర్మపత్ని. ప్రథమ సతి. అసలు పేరు పృథ పార్థుడు = అర్జునుడు.)

మనస్సు + బుద్ధి + మనజన్మలు, మాయాత్మకములే. ఖడ్గము అయస్సు = ఇనుము. అయస్సుచేతనే ఖడ్గము రూపొందబడునట్లు - మాయా రూపులమైన మనమే మాయాత్మక బుద్ధిని మనవశం చేసికోవాలి.

కర్ణునికి - శల్యుని వలె మనస్సునకు హితవైరియై సారథ్యం వహించిన సర్వ విధాలపతితులం కాగలం. కనుకనే ప్రాజ్ఞులు గతంలో ఏకాలంలోనో - తన

మనస్సే తనకు శత్రువు, మిత్రము అని - వాకొన్నారు!

నేత్రాలు పటలం క్రమ్మినచో, దృశ్యములన్నీ మబ్బై కన్పడును. అలా మనస్సు మలినం పట్టిన వారు సర్వులతో వృథా శత్రుత్వం వహించి, వేటిమితో జీవింతురు!

నేత్రాలు పాటవంతో నున్నచో, చూపుచక్కగా కాన్పించును. అట్లే మనస్సు అమలినమై యున్నవారు అందరితో మైత్రి వహించి పేరిమితో జీవింతురు.

పైన పేర్కొనిన శల్యుడు - మద్రదేశం - రాజు. ఆనాడు - విరాట - పాండ్య - దేశముల మధ్యగల దేశము - మద్రము. ఈ మూడు దేశములు దక్షిణ భారతంలోనివి. మద్రరాజు కుమార్తె మాద్రి. శల్యుడు ఈమె సోదరుడు. పాండురాజు ద్వితీయ భార్య. ధర్మనిర్వహణమున సహాయకారియగు కళత్రం ధర్మపత్ని! కామ క్రీడార్థమైన కళత్రం రతివర్ధిని! అని - శాస్త్రం.

పక్షపాత మనస్సుతో చేసిన న్యాయాలను శాస్త్రం పేరున సమాజంపై, రుద్ది ఆజ్ఞాపించిన శాసకులేమిటి? శ్రీ విష్ణు పరమాత్మ తన = సంహారక అవతరణలందు, నేపథ్యంలోనైన అపరాధం చేయుటవలన, తదనంతర విభవములందు (= అవతారములందు) శిక్ష పొందక పోవుటలేదు!! అన్నట్లు శ్రీ విష్ణుపరమాత్మ అనంత విశ్వవ్యాప్తితో అక్కడికక్కడే ప్రభవించుచున్నాడు! అవతరించెను అని వ్రాయుట మన అలవాటు.

శ్రీ విష్ణ్వాత్మకెలా సర్వేసర్వత్రా ఏకదృష్టియో, అలా తద్రూపధర్మమునకు సైతం ఏకన్యాయమే! వివిధ ధార్మిక న్యాయాలు తనకు లేవు! తెలియవు!! మానవ సమాజంలో తమ వంటి మానవుల ఎడ వివిధ ధర్మములను శాసించారు. అట్టి ధర్మములందు అన్యాయములకై శాసకులు దైవధర్మ మెదుట గుండె మీద చేయివేసి ఏమి సమాధానం చెప్పియుందురు? స్వయం చాలిత - తద్ ధర్మగతి వట్టిగానే విడిచిపుచ్చియుండునా?? నేడు తద్ శాసనములనే అమలు పఱుచు వారిని సైతం విడిచిపుచ్చునా? ఇట్టి వారు మనసు చేసిన జన్మలు కారా? మనస్సు చేసిన జన్మలలో పడరా? మనస్సు చేయని అవతీర్ణ దేహమును దాల్చిన శ్రీ విష్ణు పరమాత్మనే

విడువని న్యాయం వలన! దైవ ధార్మిక న్యాయ ప్రవాహాన్ని ఎవ్వరూ ఆపలేరు! అని - శిరిడి సాయి ప్రవచనం!!

కాగా - ఏ అపరాధియైనను సరే పశ్చాత్తాపం చెందినంత మాత్రాన చిత్తంలో అంటుకొన్న దోషగతమాలిన్యం కొంత మాత్రమే వీడుతుంది! ఎట్లనగా - చేలమునకు అంటిన వర్ణమును క్షారముతో పులిమిన పైపై రంగు మాత్రమే వివర్ణమగును!

కాని ఇందుకొక ధర్మ విధానం కలదు! చిత్తను వేఱు. చేలము వేఱు. ఈ చరిత్ర లోని శ్రీవిష్ణుచిత్తుల వలె ప్రభాతంలో శయనం వీడి + రాత్రి శయనించునపుడు, ఇష్ట దైవమును + నామమును, సర్వసంపూర్ణముగా భావించి మననం చేసికొనుచు = తలపోయుచు - వీలైనంత కాలం వఱకు స్తుతించుచుండిన, తద్ సాధన సాంద్రత రీతి చిత్తము సంపూర్తిగ జీవితమందు ఒకానొక కాలపరిమితిలో ధావళ్యం కాగలదు! ధర్మిష్ఠుడైన భగవంతుడు = ధర్మమే తానైన నట్టిదేవుడు - సాక్షాత్కరించగలడు!! నిష్కృతి పొందనగును!

కాని, పునః పునః అపరాధము లొనర్చుచు పశ్చాత్తాపం పొందుచుండుట + పరమేశ్వరుని ఆశ్రయించు చుండుట - ఎట్టిదనగా? పదిమందిలో దూషించి, మందిరంలో = గృహంలో భూషించిన న్యాయం వంటిది! ఇట్టి వానికే సాధుపోకిరి అని పేరు! ఇట్టిదే, మహాపరాధ మనబడును! పునర్జన్మలో పాపయోనియందు - అనగా, దౌష్ట్య మృగ + పక్ష్యాది జన్మలందు హేయమైన పరంపరా జన్మలెత్తుచు పరిభ్రమించుచుండును! ఏ పాపకృత్యమునకు ఏ దుష్ప్రాప్తియో, గురుచరిత్రలో ఇంచుక తెలియగలము. కాగా - జీవిత వృత్తి వేఱు, జీవనుడు - వేఱు కాదు. జీవనుడు = జీవింపచేయు వాడైన + జీవనమొసగు వాడైన భగవంతుడు.

కాగా - దేవాలయంలో అర్చకులు దైవ నామావళిని వేవేగ స్తోత్ర మొనర్చుటవలె - మనము దైవనామమును స్తుతించిన ఎన్ని జన్మలంకైనను దోషకృత పాపం - వీడదు! అర్చకులు జీవిత పర్యంతం కోవెలలలో స్తోత్ర మొనర్చుచుందురు. అయినను - పావనులగు చున్నారా? పావనుని సరూప

సంయోగ మొందుచున్నారా? = భగవంతునిలో విలీన మగుచున్నారా? - మనము సమ్యక్ ప్రవర్తనతో భగవన్నామ మనన స్మరణములతో, లీనులమై + మందగమనంతో =AT A SLOWER SPEED - మెల్లగా, స్తుతించవలెను !! అర్చకులు తమ (జీవన వృత్తి=) వేఱుగా జీవనుని ప్రపత్తి = దైవభక్తి వేఱుగా తలంచి స్తోత్ర మొనర్చుచుందురు. రెండూ అవినాభావము కలిగినట్టివి = రెండు విచ్ఛిత్తియే లేని సంబంధం కలిగినట్టివి. .

నా లాక్షణికులు రచనలలో శాఖాచంక్రమణ దోషం గూర్చి విమర్శించ వచ్చు. (వృక్షంలో ఒక శాఖనుండి మఱియొక శాఖకు ఎగిరెడివలె ప్రధాన విషయం విడిచి ఏవేవో విషయాలను వివరింపింప చేయుటను గూర్చి.)

పాఠక భ్రాతలకు సవివరంగా తెలియ జేయవలెననెడి ఆశయము లేదా = అభిప్రాయమే అందుకు కారణం! - ఇట్టి పునరుక్తి దోషాలు (ప్రబోధాత్మక) అధ్యాత్మక రచనలందు దోషాలు కావని - సద్గురు శ్రీమలయాళస్వాముల వారు వాకొనిరి.

సుమారు అరువది ఏండ్లకు పైబడి కావచ్చు - అభ్యుదయ రచయితల సమావేశం మద్రాసులో (చెన్నయ్‌లో) JUSTICE, P.V.రాజమన్నార్‌గారి అధ్యక్షతన జరిగినది. ఆ సందర్భంలో వారు - ప్రాత క్రొత్తల మేలు కలయిక, అభ్యుదయ భాష - అని వాకొన్నారు. అనగా - గ్రాంథిక గ్రామ్య భాషల చక్కని కలయిక పెంపగు భాష అని! భాషపోకడే మాఱిపోయిన వేళ ఇట్టి పాటింపులా? అని జ్ఞాపకం వచ్చుచున్నది! అన్నట్టు - విశ్వజనని శ్రీ గోదాదేవి మనస్సు చేసిన జన్మ కాదు! పరమాత్మను అనన్య ప్రపన్నయై ధ్యానించి మనఃకృతమును ప్రక్షాళనం కావించుకొని ప్రసాధనం = సిద్ధి, మోక్షం - కలిగి పోవుటకు, స్వయం జాత + స్వయం త్యక్త - అయినట్టి - మాయాత్మక మనోహర తారుణ్య తన్వి! తారణ తల్లి = కృతార్థులను చేయు విశ్వజనని!! ఆమె కైనను మనోహరదైహిక లావణ్యం? మాయాశక్తి కల్పనయే!

బౌద్ధికాత్మలమైన మనము మనస్సుతో విహరించక, బుద్ధితో విలసిల్లు చుండిన మనస్సులోని కాలుష్యాన్ని కడిగివేసి జన్మను త్రెంచుకొని పరమాత్మతో

ఐక్యమొందగలము!

తన లేగను బంధించి ఉంచిన ఎడల, తల్లియైన గోవు ఎలా లేగను విడిచి పోజాలదో - ఆలా బుద్ధిని, నిబంధించినచో, మనస్సు నిర్బద్ధమై పోవును! (యోగవాసిష్ఠం)

సర్వశక్తి సంపన్నులయ్యును విష్ణుదేవుడు శాంతమూర్తిని మహాదేవుడు సర్వయోగి అని, ఖ్యాతాభిధానంతో (కీర్తిగల పేరుతో) అభినందింపబడుచున్నారు.

బుద్ధుడు సౌధాంతరవాసియైన రాజకుమారుడు. అష్టభోగాలతో తులతూగుచుండిన వాడు. అంతేకాదు. యౌవనుడు. అర్ధాంగి జవరాలు. ఆత్మజుడు పచ్చికసుగందు. ఇంతటి ప్రబల పరిస్థితులను విరాగియై పరిత్యజించాడు. విపినం చేరాడు. వానప్రస్థుని వలె వసించాడు. ఇంద్రియ విజేత అయ్యాడు. విష్ణుదేవునికున్న జినుడు అనెడి మహీయసనామంతో యశస్వియై కొనియాడబడుచున్నాడు. జినుడనగాజయశీలుడు. బౌద్ధమత గ్రంథాలలో బుద్ధునికిగల అతిప్రసిద్ధ నామములు జిష్ణువైన = జయస్వభావియైన. విష్ణుదేవునికి సైతం లేవేమో. బౌద్ధమునకు బుద్ధుడు మూలపురుషు డగుటచే, తీర్థంకరుడని పేరు!

జైనమతం బౌద్ధ మతమునకు ప్రాచీనమైనట్టిది. జైనమత కడపటి ప్రవక్త ప్రవర్తిల్లినది. ఇతనికి పూర్వం ఈ మతం వరుసగా ఇరువది ముగ్గురు ప్రవక్తలచే ప్రవర్తించినది. వర్ధమానుడు సైతం రాజకుమారుడు. యువకవోష్ణరక్తం ఉరుకుచుండిన ప్రాయంలో, రాజనగరిలో, అంతర్వర్తియై సర్వసుఖ భోగ కరమైనట్టి రాజోన్నతస్థితిని సాకల్యముగా పరిత్యజించెను.

అవివాహితుడై ఇరువది ఎనిమిదవ వయస్సున వైరాగ్యంతో మనోవిజేతయై పూర్వ మత ప్రవక్తలకన్న మిన్నయైన జ్ఞాని యయ్యెను. తన జ్ఞానవిధానాలతో విస్తృతంగా వర్ణించి తద్ మతమునకు వర్ధమానుని వలె (= విష్ణుదేవుని వలె) - పూజనీయు డయ్యెను. ఇతడు గత తీర్థంకరులవలె కాక, తాను దిసమొలవాడై, పరివ్రాజకులకు (సన్న్యాసులకు) - దిగంబర విధానం అలవరచెను. స్త్రీయోగినులకు

అనుమతించలేదు.

ఇందువలన ఇంద్రియ గ్రామమైన శారీరకాభిమానం అభికాంక్ష అభిజ్ఞ (= స్మృతి -) అతిజాతము లగును అనగా మిక్కిలి ఓడింపబడును. హృదయ గ్రంథి(= సాంసారిక) ప్రాపంచికబంధమైన అజ్ఞానం నాశం - కాబడును. అని - ప్రబోధించెను. మతంలో ఇతని అనుచరులు ఇతనిని జినుడని కీర్తించారు. ఇతడు బుద్ధుని సమకాలికుడు. ఇందువలన జైన మతమనెడి పేరు ప్రసిద్ధి చెందినది. కాని వివస్త్రులు సవస్త్రులు అని రెండుగా జైనులు విడివడిపోయారు. సమ్యక్ జ్ఞానికి ఏ మతమూ లేదు.! ప్రాపంచికులకే మతము! పరమాత్మకు అనగా పరమ పురుషుడైన శ్రీ విష్ణుదేవునికి గుణ రహితమై జ్ఞానమాత్రా రూపమై యుండగా, మత మేమున్నది?

పై వివరణల పిండితార్థం - సర్వశక్తి సంపన్నులైన విష్ణుదేవుడు మహాదేవుడు - పరమాత్మకు సర్వ ప్రతీక మూర్తులై, సర్వయోగులై - సంస్తవం పొంది ఆరాధింపబడుచున్నారు.

[1]బుద్ధుడు, వర్ధమానుడు, రాజపుత్రుల, నవయువకులయును, సర్వ సంపదలతో రాజభోగ మనుభవించగల వారయ్యూ, శ్రమణులయ్యారు! అనగా - సర్వశ్రమలను ఓర్చెడి యతిశేఖరులయ్యారు!

ఆ విధముగా - మనము సన్న్యాసులం - కానవసరం లేదు. ప్రాయపుకాలము నుండియే క్రితం అన్నట్టు - శేముషీశక్తితో (భ్రమను తొలగించు బుద్ధిశక్తితో) - పొరబాటు తలంపులను పోజేయు తెలివిబలంతో -క్రమముగా విరాగం సాధించుచు రావలెను. భగవంతుని ప్రగాఢానురాగంతో ప్రపత్తి ఒనర్చు చుండవలెను. ఇంద్రియాళిని నియంత్రించు చుండవలెను. రాజేంద్రియమైన మనస్సును - మన అధీనంలో నియమించవలెను.

బెరడును = బెరడు క్రిందగల తెల్లని చెక్కను - చెక్కితీసిన శేషించునది

1. బుద్ధుడు - 29 ఏ. ఏు పరిత్యాగి యయ్యెను. బుద్ధుడు దేవుని విషయమై ఏదియు చెప్పకుండుటను వినియోగించుకొని అనుచరుడు నాగసేనుడు నాస్తికతను ప్రచార మొనర్చెను.

రక్త చందనం! అలా - మనసును, జీవమును, తనువును - ముముక్షువులమై త్యజించిన పరమాత్మయై శేషించు చున్నాము! వివరించిన త్రైవిధ్య కారణమున జీవాత్మలమగున్నాము.

ఇలా - పరమాత్మయైన మన మీద మనకు అనురాగ ముండుట మన హక్కు కాదా?! మనకు గాక మనలను మహామాయలో మత్తెక్కించి అకర్మలో వరింపచేయు మనస్సుకా, మనపై మక్కువ? ఇట్టి మనస్సును, ప్రేమించాలి? పరమాత్మయైన మనకే అది బానిస కావలెను! దాని మాయ లెఱుగక దానికి దాసుల మగుట వలననే దాని యిష్టకర్మ లొనరింప జేయుచు మనలను పరంపరాగతజన్మలలో పరిభ్రమింప చేసి తన వెంట బలిపశువునువలె కొనిపోవుచున్నది!

ఎప్పుడు మాయాత్మక నవవిధ ఆకాశాలు విష్ణువుచే వ్యాపించి తద్ విష్ణు పరమాత్మస్థితికే తెరవేసి ప్రకృతియై మనలను సృష్టించుకొనినవో అప్పుడే తత్ పరమాత్మ అయిన యూపబంధిత = పరమ జ్ఞానమనెడి గూటమున కట్టబడి - సత్య న్యాయ ధర్మాచారములు నీతి అవినీతి మొదలగు ద్వంద్వములతో కప్పివేయబడినవి! కనుక ఈ ఆచ్ఛన్న అసత్యాదులకు - అణకువ లేకపోయినది. పరమాత్మ ఐన శ్రీవిష్ణువునకు ధర్మయూపుడని యశోనామం. అనగా - యూపస్తంభమునకు పశువుల వలె సర్వధర్మములును శ్రీ విష్ణుపరమాత్మను ఆశ్రయించియుండును.

ఇట్టి పరమ రహస్యములను శోధించి మన ఎదుట ప్రబోధాత్మక సాహిత్య రూపాలను సమర్పించి పోయిన ప్రాజ్ఞులు మనవంటి వారే వారు. తమ శేముషీశక్తిని వృథా పఱచక ఉపయోగించుకొన్నప్పుడు, మనము కనీసము బుద్ధిశక్తితో కనువిప్పు కలిగి సత్యమును గ్రహించి దైవమార్గంలో చనవలెను కదా! మేధోజీవుల మనుటకు సాక్షులమై ధర్మపథంలో మనవలెను కదా!

వృద్ధాప్యంలో బలముడిగిపోవుట వలన ఇంద్రియాళి అశక్తములై పోవును. అప్పుడు మనస్సు ఆడించునట్లు (శక్తి హీనమనస్సు) శరీరము - ఆడజాలదు. ఆ

స్థితిలో పరమాత్మ స్వరూపులమై యున్న మనలను మనం ప్రేమించి భక్తుల మగుట నిర్వ్యక్తికయత్నము. అనగా = అర్హత లేని పూనిక! అయిదు నిమిషాలపాటు కూర్చొని ప్రార్థించ జాలము. వెన్నముక బాధించును. నడుము నొప్పి వేయును. కనీసం పడుకొని అయినా స్మరించుటకు కన్నులు కునుకుతో కూరుకుపోతవి. OLD AGE IS AN HARBOUR FOR DISEASES - వృద్ధాప్యం రోగాల ఓడరేవు అనెడి సత్యసూక్తి వలె - రోగాలు బాధించును. ప్రాయంలోని యోగసాధకులకే చిత్తవిక్షేపం = చిత్తమును లక్ష్యం నుండి చెదరగొట్టెడి తొమ్మిది విధాలైన పాపకృత్యాలు చెలరేగి నిరోధిస్తవి. చిత్తవిక్షేపము కేవల జడరూపమాయాశక్తియై యున్నచో ధ్యానయోగమందు అదెలా నిరోధించగలదు? అది అత్యంత చైతన్యాత్మక మాయాశక్తి అయినందుననే నిరోధించుచున్నది!

కనుక - ప్రాయమున్నప్పుడే పరమాత్మ ప్రపన్నులమైనను మనస్సు చేసికొన్న జన్మాంతరాల కాలుష్యం కడుగ బడుట లేదు! అట్లు అనురాగించు చుండినచో బుద్ధి మన వశం కాగలదు! ప్రాపంచికంగా నైనా ధర్మవర్తనులం కాగలము! జీవిత పథంలో పతనం కాకుండా నైనా పయనం సాగించవచ్చు - మాయాశక్తి నిరోధింపబడి!!

ఆనాడు ఋషులు కుటుంబ సహితులై పరమాత్మను గూర్చి తపస్సొనర్చుచుండెడివారు. ఋషి అనగా జ్ఞాన వంతుడై సంసార మొనర్చువాడు. అలా తపస్సును సాగించి క్రమతః తపోనిధులై జ్ఞానం వెలుగుగా పరిణమించి పోవువారు. అనగా జ్ఞానం వెలుగైన తపోమయుని చేరిపోయెడివారు. తపోమయుడనగా - సదా ప్రపంచ పాలనా బాధ్యతకు లోనై యున్న పరమేశ్వరుడగు శ్రీవిష్ణువు! అన్నట్టు - అయిదువందల జన్మల నుండి సాధన ప్రాయుడై అంతిమజన్మగా బుద్ధ యోగియైనట్లు, ఆ జన్మలను గూర్చిన బుద్ధుని గాథలున్నవి.

వృద్ధ శార్దూలం సాధువర్తిః పెనుకోరల పెద్దపులి. మిక్కిలి క్రూరమైనది. అది వృద్ధాప్యంలో శారీరకశక్తి నశించిపోగా సాధువై పోయిన - రీతిగా, ప్రాయంలో మనస్సు పోయిన పోకడలలో ప్రవర్తించి, బలముడిగి మూడు కాళ్ళ ముసలితనంలో శాంత శీలురుగా + వీతరాగులముగా (విరాగులముగా) దైవభక్తులముగా మాటిన

పైన వివరించినట్లు ప్రయోజనమేమి? ఉడుకు నెత్తురు ఉరకలెత్తు ప్రాయం నుండి బుద్ధి పూర్వకంగా మార్పు చెంది ఉండాలి! పండిపోయి ఉండాలి! అలా పండిపోయి నిండుకొనియున్న పరమాత్మ ఉన్నట్టిది మన జన్మము! కనుకనే ప్రత్యగాత్మ అని పరమాత్మకు పేరు! ప్రత్యక్ = సాటియైన ఆత్మ = ప్రత్యగాత్మ.

మనము చేసిన దుష్కృత్యములకు దైవదండన (= విధిశిక్ష -తద్) ఆ జన్మయందే ఏర్పడుట లేదు. కారణం? అట్లు కలిగిన ఎడల మేదోజీవులం కనుక, ఇంచుమించు సంఖ్యాకులం నేరాన్ని గుర్తించగలం! అందుచే భవిష్యత్ జీవితంలో బౌద్ధికతతో ప్రవర్తిల్లగలం! క్రమతః జ్ఞాన తేజస్సుతో శ్రేయస్సు పొందగలం!!

శిరిడి సాయి పాదపద్మాల కడకు ఒక మహిళ, బాల్య మరణం పొందిన తన ఒకే ఒక కుమారుని మృతదేహాన్ని కొని వచ్చి బ్రతికించుమని బోరున - శోకిస్తూ ప్రార్థిస్తున్నది. స్వామి నిర్లిప్తుడై యున్నాడు. భక్త చిత్తుడైన - దీక్షిత్ - సన్నిధిలో నున్నాడు. ఆమె శోకారవం విని ఓర్వలేక - స్వామితో, మీరు పరమాత్ములు! ఇంతకు మునుపు క్షయ వ్యాధితో మరణించిన యువతిని బ్రతికించారు. ఆ విశ్వాసంతో మీ పాదపద్మాలను ఆశ్రయించినది. బిడ్డను బ్రతికించగలరని ప్రార్థిస్తున్నాను! అన్నాడు. అప్పుడు సాయి - దీక్షిత్! నీ మాట కాదనక బ్రతికిస్తాను. ఈ బిడ్డడి ప్రాణం మఱొక శరీరంలో ప్రవేశించినది. ఆ శరీరానికి నీవు బాధ్యుడవైతే బ్రతికిస్తాను! క్షయవ్యాధియువతి అకాలగండంతో మరణించినది. నేను బ్రతికించకుండిన - ఆ యువతి ప్రాణం ఏ శరీరంలోను ప్రవేశించజాలదు! అని - వచించారు.

జ్యోతిశ్శాస్త్రం - పూర్ణాయుర్దాయం ఉన్నవారు సైతం, ఆకస్మికంగా కలిగే గ్రహచేష్టల వలన అకాల గండంతో మరణిస్తారు! అని - వివరిస్తుంది.

పిండితార్థం - అనుభవించవలసిన పరంపరాజన్మలు ఎలా రద్దు కాగలవు? కనుక పునర్జన్మలో అకార్యమునకు శిక్ష పొందిన ఎడల మాయావశులమై తత్కకర్మ కారణమైన దండన అని తలపోయజాలము! అలా - అకృత్యము లొనర్చుచు పరంపరాజన్మలలో పరిభ్రమించుచుండగలము! అదే మాయాత్మక శక్తిలక్ష్యం!

లేకున్న జన్మలనెందుకు సృష్టించుకొంటుంది?

పరాశరమహర్షి - ప్రతిప్రాణికి ఒకానొక అంతిమ జన్మ కలదు! ఆ జన్మ పర్యంతం ప్రాణి, జన్మలలో సాగుచుండవలసినదే! అని - ప్రవచించినట్లు, అంతిమ జన్మలలో జ్ఞానోదయం అనగా మహోదయం పొంద గలం!!

పరమాత్మకే కాదు - తద్ ప్రత్యగాత్మగా గల జ్ఞానికి సామాన్యమనిషికి సైతం మతం ఎక్కడున్నది? అన్ని మతాలు విశ్వైకపరమాత్మనే ఆశ్రయిస్తున్నవి! మనస్సు వశవర్తి జీవియైన నేను ఈ జన్మలో హైందవుడను. గత జన్మలలో జైనుడను, బౌద్ధుడను, క్రైస్తవుడను, ముహమ్మదీయుడను, తుదకు నాస్తికుడను. ఇలా మనస్సు చేసిన జన్మల నెత్తుచు వచ్చిన వాడనయి యుండినచో - ఇట్టి జీవియైన నాకు ఏమతం మాతృమతమై యున్నది?

అలాగే గతంలో ఏ ఏ దేశాలలో ఏ ఏ రాష్ట్రాలలో జన్మలెత్తుచూ వచ్చి - ప్రస్తుతం ఆంధ్రావనిలో జనించినవాడనైన నాకు ఏ దేశం - ఏ రాష్ట్రం, మాతృదేశం - మాతృరాష్ట్రమై యున్నది?

విపుల భూషణములు మూల లోహమైన సువర్ణముచే రూపొందుచున్నట్లు - వివిధ భాషలు ప్రాణశబ్దమైన - ఓంకార - వాణిచే కూర్చబడియుండగా, ఏ భాషమాతృభాష అయి యున్నది? అలాగని, జన్మ నిచ్చిన జననీ జనకులను భూషించరాదని కాదు! విశ్వ విశాలధైర్య్య భావం విభాజ్యం కాబడరాదు! విమలమై వైశాల్యమై - వెలుగు నీనవలెను! విరియ బాఱవలెను!!

పరమాత్మకెలా భూప్రపంచకమే కాదు - ప్రపంచించిన అమేయ విశ్వసాకల్యమంతా స్వీయ ఆవరణచే నిండుకొని యున్నదో - అలాగే జ్ఞానికి సైతం సర్వవిశ్వ ప్రదేశమంతా - స్వీయ వాసమై + అనంత విశ్వమంతా స్వాత్మయై వీక్షింవబడును! అలాగే సామాన్యజీవికి సైతం ప్రాపంచిక దేశాలు స్వదేశములైయున్నవి! జనగణం స్వజను లయి యున్నారు!

యుగాలు తిరిగినా జగాలు మాఱినా - సత్యమింతే! సత్యమై ఇంతే!! స్వార్థకుటిల శీలమనస్సు వేఱిమితో వేషాలు కట్టి - మతం వేఱు - రాష్ట్రం వేఱు

- భాష వేఱు - దేశం వేఱుగా భావింపచేసి పాలిస్తూ తాండవ మాడుచున్నది! ఇదియే మాయ!!

[1]ఈ చరిత్ర రచనం -

చిత్తువ్రాత ప్రతి క్రీ.శ.12-10-2003వ తేదీన పూర్తి చేశాను. సంస్కరించిన శుద్ధ వ్రాత ప్రతి క్రీ.శ.25-5-2005వ తేదీన పూర్తి చేశాను. తొంభై పేజీల చరిత్రకు దాదాపు నలుబది అయిదు రోజులు పట్టినది. ఈ తేదికి నాకు ఎనుబది రెండు సంవత్సరాలు పూర్తవడానికి పది రోజులున్నవి.

శేషించిన సంచితం నిశ్శేషంగా మనస్సు చేసిన ఈజన్మలో ప్రారబ్ధమై ఆవరించినది! ఇలా ఆవరించిన వ్యాధుల ప్రగాఢ పీడనం, పరమాత్మయైన శిరిడి సాయికి నాకూ మధ్యగల నిగూఢ కారణం!

కర్మ త్రివిధాలు. సంచితం. ప్రారబ్ధం. ఆగామి. సంచితం జన్మాంతరాలలో కూడిన కర్మం. ప్రారబ్ధం తప్పనిసరిగా అనుభవించవలసిన కర్మం. ఇది సంచితం నుండి విభజితమై ఆయువురీత్యా మనతో వెన్నంటి వచ్చెడి కర్మ స్వరూపం. ఆగామి ఈ జన్మకనంతర జన్మలో ఆవరించెడి కర్మరూపం. శేషించిన సంచితం సర్వం నిశ్శేషంగా ప్రారబ్ధమై, ఆగామి సైతం ప్రయుక్తమై అనుభవింపబడుచున్నాను! చూచుటకు నేటి వఱకు ఆరోగ్యవంతునిగా కనిపించడం మనస్సు గణనాశ్లేషం. సాయి ఘృణావిశేషం!

కర్మ భావం అధిక భారం జన్మభావం అల్ప రూపం. మనస్సు మన వలన క్షణంలో అఘోరకృత్యం చేయిస్తుంది. అట్టి క్షణ అకర్మకు ఒక జీవిత కాలపర్యంతం దండన ప్రాప్తిస్తుంది. ఇలా జన్మపరంపరలలో చేసిన అకార్య ఫల ప్రాప్తిని విధి సంచితంగా చేరుస్తూ ఆయువురీత్యా అనుభవించుటకు శక్తిగల రీత్యా

క్రీ.శ.5-6-2005వ తేదీకి నాకు ఎనుబది మూడవ సంవత్సరం ప్రారంభిస్తుంది. మనస్సు చేసిన జన్మయొక్క వృద్ధాప్యానికి తోడు, చిత్తు ప్రతి పూర్తి చేసిన నాటి నుండి ఈ తేదికి సైతం అనారోగ్యం కారణమై, శుద్ధ ప్రతి వ్రాయ పూనినపుడు, అన్నట్టు - రోజుకు ఒకటి రెండు పేజీలు సైతం వ్రాయలేక పోయేవాణ్ణి.

అధర్మ ఫలప్రాప్తిని ప్రారబ్ధంగా విభాగించి విడుదల చేస్తుంది. ఇలా విభాగ - సంయోగ, కర్మరూపమే సంచిత మైనది. తుదకు విముక్తి పొందగల అంతిమ జన్మలో సంచితం నిశ్శేషంగా విడుదలై ప్రారబ్ధంగా ఆవరిస్తుంది! చూచారా! మాయ ఎన్ని విధాలుగా రూపొంది ఆడుతుందో?

శ్రీ గోదాదేవి చరిత్రలో అన్య విషయాలు కొన్ని, సద్గురు వాణి - తిరుపతి - అధ్యాత్మ సమాచార త్రైమాసిక పత్రికలో [2]నాయన్ మార్ల - చారిత్రక రచనలలో వ్రాయబడియున్నవి. ఆ చరిత్రలు వ్రాసిన కారణాలే విశ్వజనని శ్రీ గోదాదేవి చరిత్రలైనవి. వ్రాయుటకు ప్రేరణ.

ఆది కాల మానవులకు, విమలమైన మనస్సేమై మై జన్మకనంతరము కర్మాకర్మలు చేయించి పరంపరాజన్మలను కలిగించుచున్నది. ఆది జన్మయొక్క కర్మాకర్మల రూపమే సంచితము. పునర్జన్మలో సంచితమందుండి కొంత ప్రారబ్ధముగా సంభవించు చున్నది. మాయా మనస్సు యొక్క చేష్ట ఇదియే కదా!

మనస్సు స్వశక్తితో కాక చంద్రశక్తితో ప్రవర్తిల్లు చున్నది చంద్రుడు మాయాత్మక శక్తితో. ఈ శక్తి ఓంకార నవవిధ ఉపశక్తుల వ్యాప్తిలోని మాయా శక్తిచే చోదన కాబడుచున్నది. నేటి విజ్ఞానం పరమాణువులోని ఎలక్ట్రాన్స్ వలన గ్రహాలు భ్రమిస్తున్నవి. ఎలక్ట్రాన్స్ మాయాశక్తి సృష్టియే. ఇలా పరస్పరం చోదన కావించుకొనుచున్నవి. ఇందులో ఏ శక్తి ప్రధానహేతువైనది కాదు. ఏ శక్తికీ స్వీయ కర్తృత్వమూ లేదు. కాని మాయాశక్తి యొక్క భ్రమలు పొందుచున్నాము!!

అవగాహనార్థం ఝరి, పర్వతమందుండి జాలువాఱునది. ఇది పర్వతమందలి అనేక ఓషధులను నింపుకొనుచూ తచ్ఛక్తి జలమందు సంయుక్తమై ప్రవహించును. కాన సజీవ జలములు గిరిజనులు త్రాగుటచే ఆరోగ్యము

---

1. చిత్తవిక్షేపాలు = నిలుకడలేమి - పాపము - సందేహము - అస్పష్టత - జాగు - ఉపద్రవాలు - సమాధి పొందకుండుట.

2. నాయన్ మార్లు - అరువది మువ్వురు శివభక్తులు. ఆళ్వారులు - పన్నెండుగురు విష్ణుభక్తులు శ్రీ గోదాదేవి ఒక ఆళ్వార్. వీరలంతా తమిళదేశీయులు-

కలుగునట్లు - మాయ పొందిన శక్తిచే మాదకము భ్రమ కలుగుచున్నది!!

శ్రీవిష్ణువు సత్యలోకమున బ్రహ్మను, భువః + హిమలోకమున శివుని, స్థితమొనర్చి తాను ప్రధాన ఆకాశమున స్థితిగొనెను. బ్రహ్మ + శివుల ప్రముఖ్యమై ప్రధాన ఆకాశమందు స్థితిగొనియున్నారు.

ఏకేంద్రీకరణకై శ్రీ విష్ణువు అభిజిన్నక్షత్రమును, బ్రహ్మకు అభిజిన్నక్షత్ర మందుండి తీగెవలె నక్షత్రములు పైకి పోయి చివరలో నాలుగు నక్షత్రములను కల్పించెను. శివునికి ఆర్ద్రా నక్షత్రమును కల్పించెను. ఆర్ద్రా జలమయం. శివం జలం. నాలుగు నక్షత్రములు చతుర్ముఖ బ్రహ్మకు అభివ్యక్తి.

శ్రీ విష్ణు పరాక్రమమునకు, తన శ్రేష్ఠత్వమునకు అభివ్యక్తిగా నాభినుండి బ్రహ్మను చిత్రీకరించెను - తనకు + బ్రహ్మకు శరీరమున్నట్లు నాభిని, చతుర్ముఖములను! చతుర్ముఖము విశ్వం నలువైపులా దృష్టి కలందులకు అభివ్యక్తి.

బ్రహ్మ విష్ణు నక్షత్రాల చిత్రమును కాంచి వేద ద్రష్టలు - శ్రీ విష్ణువు యొక్క నాభికమల జాతబ్రహ్మ అని, విష్ణువు పద్మనాభుడు అని, వేద మందు ఉల్లేఖించారు!!

కం. ప్రతి సత్యము నీవే! తద్విధి
ప్రతి పరిత్ర భ్రాతయు నీవే! పలికిన ఋతముల్
మతిగొని నడచుట నీవే!
గతకృతహర్తవు విముక్తి కర్తవు నీవే!!

దత్తాత్రేయ - సాయీ చరణ్

ఓం శిరిడి సాయినమః!

అనుబంధ రచనం - రెండు
విశ్వం మాయా - అమాయా

నిర్లిప్తపరమాత్మ :-

కం॥ తన నుండి స్రుతమయిన ఓం
ధ్వనిజాత సగుణపు విశ్వావ్యాకృతమునకున్
గుణభావ రహిత ఆత్మకు
అనుబంధంబెట్లు కలుగు నరయన్ ఋతమున్!!

లిప్తపరమాత్మ :-

మఱియు ననంతదివితలము
వరలెడి తారల కౌలంబనమయెనెటులన్?
పరమమగనాత్మమటులే
పరగెప్రబలముగను విశ్వవ్యాపకమునకున్!!

ఓం శిరిడిసాయినే నమః
అనుబంధ రచనం రెండు
విశ్వం మాయా - అమాయా

శ్రీ శిరిడి సాయి మేము చెవిలో ఉపదేశించము! అని అనగా తాను సర్వులందు నింపారి శోభిల్లు చున్నందున ఉపదేశింపబడెడివాని - మనస్సునకు అనవగాహనంగ ఉపదేశించేవారు!

ఒక భక్తుడు ఉపదేశార్థం శిరిడి వచ్చి భక్తుడైన శ్రీ దీక్షిత్ నిర్మించిన బసలో రెండు రోజులు వేచియున్నాడు. శ్రీస్వామి ఉపదేశించలేదని సాటి భక్తునితో మొరపెట్టుకొన్నాడు. ఆ విషయం శ్రీస్వామికి తెలిసి - అతనికి ఎప్పుడో ఉపదేశం జరిగిపోయినది! అని అన్నారు!

ఇది ఎంతవింత! భక్తునికి ఎఱుకలేకయే ఎలా ఉపదేశించినట్లు? పైన అన్నట్టు - ఆభక్తుడు శ్రీసాయి ఉపదేశించిన రీతిగా - ధ్యాతయై సాగును!

అలా - గత ప్రాజ్ఞాళి మనకు తెలియజేయనట్టి నిగూఢ సత్యాలను - నాలో నిండుకొనియున్న శ్రీసాయి, నా మనఃశ్రవణంలో మార్మికంగా పలుకుటచే ఉల్లేఖించు చున్నాను!

పరబ్రహ్మమునకు అమాయం అని యశోనామము. శాబ్దిక స్థితి రహితమైనందుస మాయా రహితయై మలయుచున్నది. అనాదిలో పరబ్రహ్మ సహితమై యుండి నందున పరాశక్తి ఓంకార శాబ్దిక రూపియై ధ్యాతయొక్క ధ్యానస్థితిలో అనాహతధ్వనివలె (= తాకబడనట్టి) వెడలబాఱి పరబ్రహ్మం ఉనికియందే బదనిక వృక్షంలో కొంత భాగం మేఱకు అల్లుకొనునట్లు - పరబ్రహ్మం ఆనంత్యంలో కొలది పరిధిలో మాత్రమే ప్రధాన ఆకాశంగా వ్యాపించినది!

ఆ వ్యాప్తియే అనంతమ్మై యున్నది. ఇక పరబ్రహ్మమెంతటి ఉనికి కలదియో! ఆది - మధ్య - అంత రహితమైన - కాలం + ఉనికి; రీత్యా

అలరారుచున్నదని ప్రాజ్ఞుల విశ్వాసం!

సత్యస్వరూపశబ్దరహిత పరబ్రహ్మం ఉనికికి ఓంకార ప్రధాన వ్యోమమును తద్ వ్యోమం పరిధికి తెరవేసి మూయుటే కాక శ్రీవిష్ణువు అనగా తద్ ఓంకార గత ఉ అక్షర శ్రీవిష్ణువు నవ విధ మాయాత్మక ఆకాశాలుగా, తద్ ఓంకార గతశాఖాత్మక శక్తులచే వ్యాపింపచేసి, ఓంకారమును ప్రాకృతిక రూపిణిగా వ్యాపృత మొనర్చుట వలన విశ్వం మాయాత్మక రూపమైనది! పరబ్రహ్మం యొక్క జ్ఞాన భాసం మఱి మఱి తేజోన్యూనతతో విశ్వమందు ప్రబలుచున్నది! (వ్యాపృతం = నామరూపగుణ భావాలచే వ్యాప్తి కాబడినది)

మాయాత్మకం అనగా అసత్య రూపమైనట్టిది. దీనినే వైష్ణవమాయగా వచించు చున్నారు. అనగా మహా విష్ణువైన పరమాత్మ మాయ అని! పరమాత్మ అనగా పరబ్రహ్మం. పరబ్రహ్మం అమాయమై అలరారు చుండ వైష్ణవ మాయ ఎలా కాగలదు?

ఓంకార గత శ్రీవిష్ణువు మాయయు కాదు. కాకున్న తద్ శ్రీ విష్ణువుచే వ్యాపించుట వలన వైష్ణవ మాయగా చెప్పబడుచున్నది! మాయ అనగా లేని స్థితిని ఉన్నట్లు ప్రదర్శించుట. లేని విశ్వాసాన్ని ఉన్నట్లు చూపవలసిన అగత్య ప్రయోజనం? మాయా? ప్రకృతి వ్యాపక స్థితి! పరమాత్మ జ్ఞానభాసం మాయా ప్రకృతి ఆవరణ పరిధికి అజ్ఞానాత్మక ఆవరణమై పరిణమించినది. ఈ స్థితిని శబ్ద బ్రహ్మం (బ్రహ్మ కాదు) అని పేర్కొన్నారు. శబ్ద బ్రహ్మం అర్థం - వేదము. వేద విజ్ఞానమే అజ్ఞానాత్మకం అగుచుండగా, శబ్ద బ్రహ్మం అనడం ఎంత వింత! వారి భావం బ్రహ్మకాదు. పరబ్రహ్మం నుండి బ్రహ్మ ఆవిర్భవించెను. ఇరువురికీ హస్తిమశకాంతరం!

విజ్ఞానార్థం అజ్ఞానం. కాని విజ్ఞానం తెలియనిదే జ్ఞానం తెలియబడదు. అజ్ఞాన స్థితియందే జ్ఞానుల మగుచున్నాము. అందుచే అజ్ఞానం జ్ఞానం కానగునా? అలాగే శబ్దస్థితి శబ్దరహిత స్థితి కాగలదా? శబ్ద బ్రహ్మం శబ్దరహిత పరబ్రహ్మం అగునా?

పరమాత్మ శబ్దాతీత మైనందుననే మునులు పరమాత్మను పొందుటకై మౌనం వహించుచుందురు. వాచాలత్వం అవివేచనం. కనుకనే వాచాలుని ప్రాజ్ఞులే కాదు ప్రజానీకం సైతం గర్హింతురు. పండితుడు వాచోయుక్తి కలవా డగుచున్నాడు. అనగా భాషాచాతుర్యం కలవాడగుచున్నాడు. వాణికి మహాశ్వేత అని ప్రసిద్ధమైన= కీర్తినామం. భాషచే జ్ఞానం కలిగించునది.

ఓంకారం భాషకు జీవం. కాగా - ఓంకారం విశ్వసాకల్య రూపంతో, సర్వజీవజాల స్వరూపంతో మానవాళి ఆకృతుల సహితమై అనాదిగా పరమాత్మ సహితంగా ఉండినదై - అవ్యక్త రూపంతో అరుదెంచి ఇలా వ్యక్త రూప విగ్రహంగా విస్తారవిశ్వమైనది.

ఇట్టి ఓంకారమును ఎంత ఘనతరంగా నైనా వివరించ వచ్చు. విశేషించి సైతం స్తుతించవచ్చు. కాని శబ్దబ్రహ్మం అని, అలా పరబ్రహ్మ భావంతో నానా విభాగాలు చేసి - మాండూక్యాది ఉపనిషత్తులలో వలె - స్తుతించడం అతిశయోక్తి! వ్యతిరేకస్తుతి!! విశ్వాకృతితో మానవ జన్మల ఉనికిగొని అవ్యాపృతమై అనగా బీజరూపిణియై - పరమాత్మతో కూడియుండినదో, ఇప్పుడీ హింసాత్మక ప్రకృతి వ్యాప్తితో ఉంటున్నదో - తద్ పరాశక్తికీ తెలియదు. సర్వజ్ఞ పరమాత్మకూ తెలియదు. అలాగే పరమాత్మ ఉనికి సైతం అనాది లోనుండి ఎందుకున్నదో తద్ సర్వ విదుడైన పరమాత్మకైనను తెలియదు.

ప్రతి విషయానికి ఒక మేర ఉన్నది. అలాగే పరమాత్మను గూర్చి పరాశక్తిని గూర్చి ఓంకారాంబను గూర్చి - ఎఱుగుటకు ఒక మేర కలదు. పరమాత్మ భగవంతుడై సాక్షాత్కరించి పృచ్ఛకునికి = ప్రాశ్నికునితో పలుకుటకు ప్రసన్నుడై యున్నను తమ యొక్క ఆది - మధ్య - అంతముల గూర్చిగాని ఉనికికి కారణంగాని వివరించ జాలడు అంతటి సర్వవేదియై యుండియు తమ ఉనికి అవిలక్ష్య మైనట్టిది = ఉద్దేశమే లేనట్టిది. అహేతుక మైనట్టిది అనగా కారణం లేనట్టిది. కనుకనే విశ్వసవిత్రికి అనగా ఆపరాశక్తికి, ప్రాకృతిక వ్యవస్థా నిర్మాణం విశ్వ సృష్టి - మానవాది జీవగణ సృజన, ఇత్యాది సంభవములు, స్వ విషయంలో కారణం లేని కార్యములే. విశ్వంలో కారణం లేని కార్యమే లేదు. కాని విశ్వ సవిత్రి

విషయమందే ఎంతో వింతగా కారణంలేని కార్యమగుచున్నది.

నిష్కారణమైన పరాశక్తికి పరమాత్మ ఆలంబనమై యుండుట సైతం! చిత్రము కనుకనే అనాది నుండియు నిర్లిప్తతతో ఆధారమై యున్నాడు!

అనూహ్య ప్రాకృతిక వ్యవస్థాంతర్గత వివిధ సృజనకు ప్రభవములకు = పరస్పరం కారణానుబంధముల కార్యములు ఆవశ్యమై సంభవించుచున్నవి. పరాశక్తి సైతం ప్రాకృతిక వ్యవస్థాది నిర్మాణములందు అనేకములైన పుట్టుకలందు - పరమాత్మవలె నిర్లిప్త భావంతోనే వరలుచున్నది!

కారణం? అనాది కాలం నుండి ఆమె పరమాత్మ సహితయై ఉన్నందున జ్ఞానాంబ అయియున్నది - పరుస వేది (స్పర్శమణి అట) స్పర్శచే ఇనుము మొదలైన - లోహములు బంగారగునట్లు ! అయినను ఇట్టి బంగారు యొక్క సాంద్రత భేదించును అలా ఆమె = నేపథ్యము వెనుక - పరోక్షమై కాళిక అయియున్నది! భానుని శ్వేత వర్ణమేఘం తెరవేయగా ఎలా ప్రకాశం, తరం తక్కువై భాసించునో అలా జ్ఞానంతో భాసించుచున్నది. అయినను ఆమె శ్వేతాంబయే జ్ఞానాంబయే అగుటచే తన గర్భాంతర శక్తులు ప్రపంచించిన ప్రాకృతిక వ్యవస్థతతో నిస్సంగమై (= తగుల్పాటు లేక) శోభిల్లుచున్నది. అతి ముఖ్యమై ప్రాకృతిక వ్యవస్థాగత ప్రపంచకం బహువిధ యాంత్రికాంగముల వలె నిర్మాణమొంది యున్నందున ప్రధానాంబ నిర్లేపనవె ప్రభాసిల్లుచున్నది!!

ప్రధానాంబ ఓంకారమైన శబ్దరూపిణి అని కీర్తింపబడు చున్నది! మఱి శబ్ద రూపమెలా విశ్వబీజరూపమౌతుంది? అనంత వైశాల్యవిశ్వాన్ని అనంత జీవాజీవ రూపాల విశ్వాన్ని ఎలా సృష్టి ఒనర్చగలదు?

అది విశ్వైక పరాశక్తి రూపం! అది విశ్వైక మహా సవిత్రీ స్వరూపం! అనగా ప్రసవించునట్టి మహోన్నత జనని ఆకారం! తద్ జననియైన ఓంకార శక్తి గర్భంలో - విశ్వసృష్టి శక్తిలేక కర్తయైన బ్రహ్మ విశ్వవ్యాప్తి = నామరూపాలతో వ్యాప్తి ఒనరించుట, విశ్వ పాలనము విశ్వభరణము ఇత్యాదికార్యశక్తి లేక కర్తయైన విష్ణువు విశ్వ వహనము = మోయుట, విశ్వసత్వసంప్లవము = విశ్వమందు సత్వ శక్తి+

సద్ధర్మమాదులు న్యూనత పొందినవేళ విశ్వసాకల్యమును లయింప చేయుట -ఇత్యాది కార్యశక్తి లేక కర్తయైన శివుడు ఈ శక్తుల లేక కర్తల సంయుక్తమై శాబ్దిక రూపమై అరుదెంచినది. మఱి వివరించినట్టి శాక్తికగత శబ్దం ఇంతటి అమేయ విశ్వాన్నెందుకు సృజించదు!

ఈ త్రిమూర్తుల - సత్వ రాజసతామస గుణములు క్రమముగా ముఫ్వురి నుండి చరాచరములందు నింపారుచుండును. ఈ త్రిమూర్తుల విశ్వసాకల్యమునకు - జ్ఞానం లోపింపక విశ్వసవిత్రి జ్ఞానాంబయై భ్రాజిల్లు చున్నది. శబ్దం సర్వ ప్రాణి గణమునకు అందుకు ప్రముఖముగా మానవాళికి అత్యంత ఆవశ్యక మైనట్టిది. శబ్దించనట్టివి అచేతనములు. ఓంకారం కేవల శబ్దమే అయియున్న లేక వట్టి శక్తియే అయియున్నను నిరుపయుక్తం. తత్ సంపూర్ణ పరమ శబ్దం పరిపూర్ణ పరాశక్తియుక్తం! శాబ్దిక శాక్తిక - సంయోగం వలననే ప్రపూర్ణ విజ్ఞానాత్మయై ఆగమించినది!

తత్ ప్రధాన పరమశక్తినుండి ఇట్లు ఎన్ని ముఖ్యమైన శుభ శక్తులు ఉపశక్తులో! అలాగే ఎన్ని అశుభ శక్తులో! అంతేకాక తత్ ప్రధాన శబ్దం నుండి శక్తి నుండి ఎంతటి అనంత ప్రాకృతిక విశ్వం విశ్వస్వరూపాలు! ఎన్నికోట్ల శాబ్దిక జీవ కోట్లు! అన్ని కోట్లు జీవులకు అన్ని రకములైన కంఠ స్వరాలు! ఇది విశ్వం మాయామయ నిదర్శనం!

ఇంతటి శక్తివంతమైనందుననే ప్రకృతి స్థితిలో ఓంశక్తి? సంపూర్ణ పరాశక్తి! ఓంశబ్దం, ప్రపూర్ణ పరాశబ్దం! కాని ప్రమితిస్థితిలో అనగా యాథార్థ్యమైన జ్ఞాన సంపన్నతలో మహాశ్వేతఅయ్యు (మహావాణి అయ్యు) పరమాత్మను పరిపూర్ణముగ విశదీకరించలేకున్నది!

శాబ్దిక శాక్తిక - సంసక్తతచేత అనాదినుండియే ఓంకారాంబ ప్రపూర్ణ వైజ్ఞానాత్మకయై పరిణమించినది! విజ్ఞానము - వి+ జ్ఞానము = విశ్వజ్ఞానము. వితత జ్ఞానము అనగా వ్యాప్తించిన జ్ఞానము. వితథ జ్ఞానము = అసత్య జ్ఞానము. జ్ఞానము వ్యాపించనిదై అనాదిగా ఆనంత్యమయియే ఉన్నది. జ్ఞానము సత్యమై శాశ్వతమై యున్నట్టిది! అనగా పరమాత్మ!

ఆమె గర్భాంతర్గతుడై శ్రీవిష్ణువు ఐక్యమై అనాదిగా ఉన్నందున వైజ్ఞానికుడై తన వ్యాపక శీలంతో ప్రధాన ఆకాశాన్ని వ్యాప్తి ఒనర్చుచు, లయ రూప శ్రీ శివుని శీలమైన - మ్ - ధ్వనితో అంత్యమొనర్చెను. కారణం - తద్ బీజరూపశాబ్దిక శక్తి లయాత్మయైన - మ్ - ధ్వని రూపియై ఉండియున్నది!

ఎంత అనాదిగా పరమాంబ పరమాత్మ సహితమై ఉండినను తాను స్వతహా విజ్ఞానాంబ అగుటచే ప్రపూర్ణ జ్ఞానాంబగా మాత్రం పరిణమించలేదు! విజ్ఞానమే అజ్ఞాన ప్రతీక. కనుకనే తదితర నవవిధ శాక్తిక వ్యాప్తులు - అజ్ఞానాత్మకమై, మాయా రూపములైనవి!

బత్తాయితో అంటు కట్టిన పుల్లనిమ్మ తియ్యని నిమ్మైనట్టు (పులుపులేనిద కొంత తియ్యగ ఉంటుంది) పరమాంబ జ్ఞానాంబయై యున్నది. (బటానియాదేశం నుండి దిగుమతి కాబడినందున బత్తాయి అయినది)

లయాత్మక - మ్ - ధ్వనిశక్తి వలననే జీవాళికి మరణం, విశ్వానికి ప్రలయం సంభవమైనది. ఓంకారాంబ గర్భాంతరమందే మృతి + క్షితి = ప్రలయ - రూపం (బీజస్థితి యందే) ఉండినది! తద్ బీజ స్థితిని శ్రీ విష్ణువు అంకురముగ జేసెను. ఇట్లు పుట్టుకతోనే గిట్టుట సంయోగ మొందియున్నది. పుట్టించు సృష్టిశక్తి, పోషించు స్థితి శక్తి, మరణ మొనరించు లయశక్తి సహితం అనాదియై ఉన్నట్టిది ఓంకార బీజాకారం! శ్రీవిష్ణువు తద్ ధర్మమట్లు పల్లవింపించెను!

శ్రీవిష్ణువు ప్రధాన ఆకాశమాది క్రిందుగాగల తృతీయ ఆకాశమైన సృష్టి శక్తి బ్రహ్మయొక్క సత్యలోకాన్ని, అష్టమ ఆకాశమైన లయ శక్తి శివుని యొక్క హిమలోకాన్ని అనగా భువర్లోకాన్ని - ఆవిర్భవింప చేసెను. తద్ భువశ్శక్తి నుండి హిమ లేక జలశక్తి నుండి - భూధూళి ఆకాశాన్ని, పరమాణు ద్రవ్యలోకాన్ని - ప్రభవింప చేసెను. ఇలాగే ఒకదాని నుండి ఒకటిగా సాకల్య శాక్తిక ఆకాశాలను ఉత్పన్న మొనర్చుచు ప్రపంచింపచేసెను. ప్రతి ఆకాశంలోను సకల శక్తులు సంయోగించి ఉన్నవి.

తద్ మృత్తిక పరమాణు ద్రవ్యముచే ఖగోళాలను నవ విధ భూలోకాలను

సౌర మండలాలను సృష్టి చేసెను. తద్ లోకాలలో మనమున్న లోకమొకటి.

మన భూలోక సృష్టి + స్థితి + లయలకు - నవ గ్రహాలను, విశ్వ కర్తృత్వానికై - స్రష్టయైన బ్రహ్మకు ప్రతిగా నవబ్రహ్మలను నాక్షత్రిక రూపాలుగా సర్గ మొనరింపచేసెను. బ్రహ్మ అభివ్యక్తిగా బ్రహ్మ నక్షత్రాన్ని సృజనమొనరింప చేసెను. స్వీయ కర్తృత్వానికి తన ప్రతిరూప అభిజిన్నక్షత్రాన్ని సృజించెను. భూలోక జీవాళిసృష్టికి జీవాత్మకారకుడైన సూర్యుని, దైహిక - మేధోకారకుడైన చంద్రుని, లయ మొనర్చుటకు శనైశ్చరుని - ఉత్పన్న మొనరింపచేసెను.

వివరించిన శాక్తిక వర్గాలన్నీ క్రితం పేర్కొన్నట్టు ప్రాకృతిక వ్యవస్థాగత వికేంద్రీకరణ పాలక యాంత్రికాంగములు. అనగా - అవ్యక్తమై యుండిన = బీజాకార ఓంకారమే విరిసిన ప్రాకృతిక వ్యవస్థాగత యాంత్రికాంగముల స్వరూపం.

యాంత్రికాంగ వ్యవస్థా చిత్రీకరణకు ఇంత వివరణ వ్రాయబడినది. ముందు తెలిపినట్లు జ్ఞానాంబ సైతం విశ్వేశ్వరియై ఉన్నను విశ్వపాలనలో నిర్లిప్తతతోనే వ్యవహరించుచున్నది.

ఖగోళ ఆకాశంతో దశ విధ ఆకాశాలు, వివిధ శాక్తిక ఆవరణలు, పరమాత్మను తమ పరిధుల మేరకు మూసివేసినందున స్వల్పమైన జ్ఞాన కాంతితో భాసిల్లు చున్నాడు. కనుకే జగత్ స్థితి సృష్ట్యాదిగా జ్ఞానం జనులలో కొఱవడియున్నది. ఏయుగంలోను ధర్మములు తు.చ. జనులలో అనుసరింపబడలేదు. అట్లై యుండినచో భువిలోకం శివలోకమై మాఱిపోవలెను. శివం = జ్ఞానం శివుడు + హిమం. శివం = శ్వేతం. శ్వేతం = కైలాసం.

చంద్రునిలోని మచ్చవలె ధర్మ రూపము న్యూనతతోనే సాగుచున్నది. శుక్ల చవితి వఱకు మచ్చతో కూడిన నిండు బింబముగను - శుక్లాష్టమి వఱకు మూడు భాగములతో గల బింబముగను - శుక్ల ఏకాదశి వఱకు రెండు భాగములతో కూడిన బింబముగను - శుక్ల చతుర్దశి వఱకు ఒక భాగముతో కూడిన బింబముగను - భాసిల్లునట్లు నాల్గు యుగములందు ధర్మములు సాగుచున్నవి.

ప్రాకృతిక వ్యవస్థలో సత్త్వశక్తి = సచ్ఛక్తి - క్షయించుచు పోవునట్లు మానవులందు సైతం కృశించుచుండును. కృశించిన సత్త్వ శక్తితోనే జనించు చున్నారు. సత్త్వమనగా = సచ్ఛీలము, సత్యము, మనస్సు, బుద్ధి, సచ్ఛక్తి. ఈ సచ్ఛక్తి కృశించుచున్నట్లు మానవుల మనస్సు, బౌద్ధికత, సౌశీల్యము, సత్యము, ధర్మమాదులు కృశించు చుండగా న్యాయవర్తనలు శూన్య మగుచుండును. సుభాను అనగా శోభాయ మానమై వెన్నెల వెలుగు కురియు చంద్రబింబం క్షయించి శూన్య బింబము కాగా నిశా, తామసిచే మూసివేయబడునట్లు, అఘోర ప్రలయకర్తచే శూన్యరూపమై తుడిచిపెట్టబడును!

ప్రలయక్రియ ప్రకృతి సహజ ధర్మం! ఇది శ్రీ శివపరమాత్మయొక్క కర్తృత్వం. జీవికి సర్వశక్తులు లయించుట వలన మరణం ఆసన్నమై దేహం చల్లబడి పోవును! కారణం? శివం శీతలశక్తి! వివరించిన విధాన మంతయు, బీజాకార ఓంకారమందే సంసిద్ధమై ఉన్నట్టిదే!

నూతనమనునది ఏదియు లేదు. అనగా వర్తమాన కాలము వఱకు తెలియబడనిదై, తద్ వర్తమాన కాలమందే తెలియబడునది, నూతనమైనది కాబడదు! సర్వమును ఋతమై = నిజమై - నైజమై ఋతమునందే అనగా ఓంకార బీజమందే - సంప్రసన్న మైనట్టిదే!!

వైజ్ఞానికులు కనుగొనెడి భయంకర నూత్న వ్యాధులు వాని రక్షణలు - భువిగత భువస్సుగత = జలగత- దివిగత - యాంత్రికములు విశ్వసంరక్షకమైన ఔషధములు + అస్త్ర +శస్త్రాదులు సైతము, శాబ్దిక బీజాకృతియందే నైజమై సంభృతమై యున్నట్టివే.

సృజన = విడుచుట, బీజమందుండి విడుచుట. విడివడుట. నేడు లేనిది రేపు విడివడుచున్నది. పుట్టుచున్నది. దీనినే పరిశోధింపబడె ననుట. వివరించిన దంతయు విజ్ఞాన వివరణ!

పరమాత్మను ప్రాకృతిక వ్యవస్థాగత ఆకాశాలు తెరలై మూసివేసిన పర్యవసానమై ద్వంద్వత్వాలుత్పన్నమైనవి. ప్రాకృతిక వ్యవస్థ తప్పని సరియై

ప్రభవించినట్టిది.

ప్రధాన వ్యోమం పరమాత్మ యొక్క విజ్ఞానాత్మయందు వ్యాపించుటచే పాకృతిక వ్యవస్థా రూపవిశ్వం వైజ్ఞానికమై వ్యాప్తి చెందినది. అన్నట్టు విజ్ఞానమే మాయా ఆత్మకాదు. మాయా విజ్ఞానాత్మ అదే ప్రజ్ఞానాత్మ అనగా పరమాత్మ అదే పరబ్రహ్మం - ఈ త్రివిధ స్థితులు పరబ్రహ్మమే కదా! సర్వజ్ఞ పరమాత్మకు తెలియని విజ్ఞాన మేమున్నది?

ద్వంద్వత్వ సంక్షిప్త వివరణ. ప్రధానాత్మ అనగా పరమాత్మ × ప్రధానాంబ. జ్ఞానము × అజ్ఞానము. అశబ్దత × సశబ్దత. పురుష × స్త్రీ సత్యము × అసత్యము. నైతికము × పాతకము. శాంతము × క్షోభము. శైత్యము × ఔష్ణ్యము. మధురము × క్షారము. దివాకాలం × నిశాకాలం. జననము × మరణము. సురూపము × కురూపము. క్షేమము × క్షామము. పురోభాగము × పృష్ఠ భాగము (ముందు × వెనుక) తెరముందు × తెరవెనుక.

ఇట్లు మాయాత్మక విశ్వమంతటా పరస్పరం వ్యతిరిక్తత నిండుకొని యున్నది. కాని పరిపూర్ణ జ్ఞానికి మాయాత్మక మనస్సు సమయుట వలన సాకల్య విశ్వం అద్వైతాత్మక ముగనే గోచరించును! అనగా విశ్వసాకల్యమే అదృశ్యమై సాక్షాత్ పరమాత్మ యొక్క ప్రసన్నత్వమే నిర్మలత్వమే దృశ్యమాన మవుతుంది! మనస్సు చేసే మోసమని ఇందువలన సుస్పష్ట మవుతున్నది!!! రెండి ద్వంద్వ సంక్షిప్తమై విశ్వరంగ వివరణ -

<u>పరమరంగం.</u> తెరముందు మఱియు తెరవెనుక వివరణ. తెరముందు. పరమాంబ సశబ్ద ప్రధాన అంబరం. తెరవెనుక పరమాత్మ అశబ్ద ఆనంత్యం. తెరముందు సాకల్య జీవాత్మ. తెరవెనుక తుల్యపరమాత్మ.

<u>విశ్వరంగం.</u> విశ్వమందు సాకార శ్రీవిష్ణు పరమాత్మ విశ్వం పరోక్షంలో నిరాకార విష్ణుపరమాత్మ. విశ్వ మందు సాకార పరమేశ్వరి. ప్రధాన అంబరంలో పరాశక్తి.

<u>లోకరంగం.</u> కాఠిన్యుడై కనిపించే వ్యక్తి - కారుణ్యుడై యుండును.

దయాశీలుడై చూపట్టు వ్యక్తి దౌష్ట్య శీలుడై యుండును.

<u>నాటకరంగం</u>. తెరముందు రసవత్తర నాటక ప్రదర్శనం. తెరవెనుక రసరహిత నటకులదృశ్యం.

<u>పదార్థరంగం</u>. తుమికి పండువలె, ముష్టి పండు కనిపించును. తుమికి తీతీపైనపండు. ముష్టి మిక్కిలి చేదైన పండు. తినినవారు మరణింతురు.

ఇలాగే - ఏవీ కలరూపుతో కనిపించవు. దూరదృశ్యాలు సౌందర్యోపేతములై తోపించును. DISTANT PLACE LENDS ENCHANTMENT TO THE MIND.

FIDELITY = FAITHFULNESS IS SENSELESSNESS నమ్మక నడువలేము. నమ్మి నడువలేము. నమ్మకము అనగా విశ్వాసము ఇది వివేకము, వివేక హీనము అని రెండు రకములు నమ్మి ప్రయోజనపడుట కలదు. పొడగుటయు కలదు. నమ్మక పడిపోవుటయూ కలదు. ఇదియే విశ్వం మాయ!

మాయ ఒక తంత్రం ఇది కపటోపాయం, అసత్యం, ఇంద్రజాలం, అశాశ్వత దృశ్యములు.

మాయాశక్తి త్వరితగతి - ఒక పరమాణువు మఱొక పరమాణువుతో ఒక సెకండులో ముప్పైమూడు లక్షల కోట్ల వంతు కాలంలో కలియును. (ఆధునిక విజ్ఞానం)

భౌతిక పరమాణువే ఇంతటి అనూహ్య త్వరితగమనం - కలిగి ఉండగా విష్ణుపరమాత్మయైనను లేదా పరమాంబన మరియెంత గాతివేగ గమనం - కలిగియుండునో రూపరహితులైన వారు మాయాత్మక ద్రవ్య వ్యాప్తి నుండి అంతటి వేవేగమై - రూపెత్తుట ఎంత వింత.

శ్రీ విష్ణ్వాత్మ శ్రీ దత్తాత్రేయుల క్రమావతారాలలో శ్రీ నృసింహ సరస్వతీ స్వామి, గంధర్వ పురం = గాణ్గాపూర్ - మఠంలో ఉంటున్నారు.

అది దీపావళి ముందు ధనత్రయోదశీ పర్వదినం. ఆ దినం చుట్టు ప్రక్కల

ఏడు గ్రామాల పెద్దలు ఒకే సమయంలో శ్రీ స్వామిని తమ గృహాలకు భిక్షకు రావలసిందిగా అత్యంతానురాగంతో ఆహ్వానించారు.

శ్రీస్వామి ఒకే సమయంలో ఆ ఏడుగురి ఇండ్లలోను భిక్ష స్వీకరించారు. మఠంలోను గాణాపూర్ భక్తుల పూజలూ అందుకొన్నారు. మఱి శ్రీస్వామికి ఎనిమిది శరీరాలెలా సృష్టి అయినట్లు భోజనమాది పదార్థాలు ఏమైనట్లు?

శ్రీస్వామి అనంత శ్రీవిష్ణ్వాత్మ! అన్నట్టు - భావించిన చోట తన ఆత్మ - పైన వివరించిన కాలవేగంలో - సర్వత్రా వ్యాపించియున్న మాయాత్మక ద్రవ్యాణువులచే దైహికాకృతి దాల్చుచున్నది. అంతలోనే రూపఱి పోతుంది. భోజనమాది ద్రవ్యాలు సైతం ఇంతే. సర్వవ్యాపక ద్రవ్యరాశిలో విలీన మొందుతవి. రూపరహిత శ్రీవిష్ణ్వాత్మ ఐనను - పరమాంబ ఐనను రూపము ధరించి × త్యజించుట ఇంతే!

ప్రాకృతిక మాయామయ విశ్వం ప్రలయకాల పర్యంతం. అందలి చలాచల జీవాళిలో, వాని వాని ఆయుష్కాల పర్యంతం. శాంబరీ విద్యతో పుట్టిన ఇంద్రజాల ద్రవ్యాదులు - నిమేష కాలపర్యంతం. అన్నియు మాయాత్మక రూపాలే. శంబరుడను వాడు సృజించినందున గారడీ విద్యకు శాంబరి అని పేరైనది!

శ్రీవిష్ణ్వాత్మ మూర్తిని దాల్చుచుండుటకు పునర్వివరణం - తన స్థితిపై గల దివితెరలు తన సహజ తేజస్సును మూసియుండగ - ఎలా తేజోమయాత్మగ రూపెత్తును. పరమాత్మ ఉనికినే కాదు - విశ్వాంబ త్రిమూర్తుల ఉనికిని సైతం దివితెరలు మూసియున్నవి.

సముద్రమును సందర్శించినపుడు అది భువితీరాలను అధిగమించుచున్నది. పరమదైవము విష్ణుపరమాత్మ - సమయపడినపుడు, తన స్థితిపైగల దివితెరలను అతిక్రమించి మూర్తీభవించుచున్నది. తన అనంత విశ్వావరణలో అవసరమగు చోట. ఈ సూన్నృత స్థితిని ప్రధాన వ్యోమమునుండి అవతరించు చున్నదని అపోహగా భావించు చున్నాము. అలా అవతరించుట అనగా దిగివచ్చుట లేదు. విష్ణు పరమాత్మ ఉనికి పరమాంబయొక్క ఉనికి సర్వేసర్వత్రా

అలరుచున్నదని భావము!

అనూహ్య ఇంద్రజాల ప్రాకృతిక ప్రపంచకంలో జన్మనెత్తుట అలవికాని భారాన్ని మోయుటయే అగుచున్నది. అట్టిజన్మము, జీవనము, జర, మరణము - చిత్ర హింసాత్మక రూపములై యున్నవి.

ఇట్టి మహోజ్జ్వల అగ్నితాపంచే దహింపబడెడి అవాచ్య హింస నుండి విముక్తి పొందెడి మహోపాయం ఒకటే ఒక్కటైనట్టిది జ్ఞానము మాత్రమే!

అజ్ఞానమున కర్థం - విశ్వపరమ రహస్య మాయాత్మక ఆవరణలను తెలియక పోవుట. కనుకే దురంత దుఃఖమునకు కారణం!

ఇట్టి మాయాత్మకమైన అనగా అజ్ఞానమయమైన ప్రాకృతిక ఆవరణంలో జనించిన వారలమగుట వలన అధర్మ వర్తనలు క్రమ ప్రవర్తనలు తద్ మాయా వ్యాప్తిని ఇంద్రజాల మార్మిక ప్రేరణలను జయించునట్టిది ఆత్మ భాస శివం ఒక్కటే! = ఆత్మప్రకాశజ్ఞానం మాత్రమే!

ప్రగాఢ తమోగుణ మహిషం దుర్భరదుర్గంధ పంకమున పడి సంతృప్తిగా పొర్లాడునట్లు చదివిన విద్యావంతుడైన మనిషి కాని, చదువని అవిద్యావంతుడైన మనిషి కాని, ధనవంతుడు కాని, నిర్ధనుడు కాని, భయంకర పంకరూపతామస శీల జీవితంలో పొరలు చున్నాడు! ఆనందముగా పొర్లాడుచున్నాడు.

విద్యకు అవిద్యకు ఎంత బద్ధ విభేదం చూచారా! కాని ఈ రెంటికి కంటికి కనుపాపకున్నంత దూరమే ఉన్నది. రెండు శక్తులు మేదస్సునందే పొడముచున్నవి! ఎంతటి బాధైనను తెలిపెడి హింస! ఎంతటి సుఖమైనను తెలియలేని హింస! ఇది మాయాత్మక మర్మం. ఇట్టి మర్మమెఱిగించునదియే జ్ఞానం! కనుకే బుద్ధుడు పరిజ్ఞుడయ్యెను! అనగా సంపూర్ణ జ్ఞాని అయ్యెను. అంతటి ఆనందం ఇంతటి అనంత విశ్వంలోనే లేదు. ఆనంత్యంలోనే!! విముక్తిలోనే.

ఇట్టి మాయా ప్రచోదక అజ్ఞాన ప్రజాఘనం వలననే పౌనఃపున్య జన్మల సృజనం జరుగుచు ప్రాకృతిక విశ్వం ఉనికి గొని వరలుచున్నది! మాయాశక్తి

భ్రమింపజేయు చున్నది!

ఓ పరమ పురుషా! దుర్భర అవిద్యా రూప శాక్తిక సమూహాగత ఓంనాదాన్ని నీ నుండి నీవే వెలిగొనజేసితివో - లేక నీ యోగారూఢతను ఓర్వలేక తానే వెలియైనదో. కాని నీ వలన కలిగిన వివేకంవలన తానే వెలిగొనినదని, నిస్సంశయముగ విశ్వసించుచున్నాము. ఆమె మాయాంబ కాకున్నను భౌతిక స్వరూపిణి. అనగా శాక్తిక సూక్ష్మస్వరూపిణి. పరమాత్మవైన నీవే పరమజ్ఞానము.

ఓంనాద గర్భాంతర మాయాశక్తి సమూహి వ్యాపక ఆవరణల వలన, అన్నట్టు అజ్ఞానులమై బాధామయ పునర్జన్మలలో భ్రమించుచున్నాము.

నీవు గుణరహితుడవు. కనుక, ఓం నాదాన్ని సంకల్పించి వెలిగొని యుండవు. ఎందుకనగా - సంకల్పం గుణ రూపం. ధ్యాతకాని, తాపసి కాని - నీ ఆత్మరూపియై భాసిల్లుటకు యోగ మొనర్చుచున్నావు. తద్ యోగతాపంచేత అతని అవిద్యారూప ప్రకృతి ద్రవమై పోవుచున్నది = కరిగి పారిపోవుచున్నది.

అలా గుణరహితుడై పావనాత్మగా అలరొందుచున్నాడు. నీతౌల్యాత్ముడై నెలవొందుచున్నాడు. ఇందువలన నీవు సంకల్పించి ఉండవని సర్వసంపూర్ణముగా విశ్వసించు చున్నాము! అలా పలుకుట వట్టి అలవాటే!

మాయాత్మక వలయాకార విశ్వసంకేతమైన జరాయువునందు = మావి అనెడి కుండలాకారసంచిలో - మానవుడు గర్భస్థ శిశువుగా సృష్టిశక్తిచే ప్రవర్ధిల్లబడుచున్నాడు. అలా వృద్ధి పొంది తెలివిగలవారై తన జననమే ఇలా మాయాత్మక. జరాయువు వలన కాబడిన దనెడి సత్యం గ్రహించి జన్మము విశ్వము + సర్వసాకల్యము మిథ్యారూపము లగుటవలననే తానలా సృష్టి కాబడితినని మేల్కాంచి జ్ఞానియై నిర్వాణించగలడని జ్ఞానాంబ తన సృష్టిశక్తిచే ప్రబోధించు చున్నది!

జీవితమందలి సర్వసాకల్య క్రియలు, సుఖదుఃఖాది అనుభూతులు, పరమ మాయాత్మకాలు. అవియే మాకు ప్రబోధన రూపాలు.

ఇలా -ధర్మ బోధనలను శ్రీవిష్ణువు, జీవియొక్క ప్రతివిషయంలోను నిక్షేపించుటే కాక, అనిలము + అనలము + అంభోదము + అర్కుడాది గోళములందు నిశ్చయించి మేల్కొల్పుచున్నాడు!

కనుకనే అనిలము = వాయువు - ధర్మము మీఱక ప్రసరించుచున్నది. అనలము సంఘర్షణ మీఱక ప్రజ్వలించుచున్నది. మేఘము - ఋతువును మీఱక వర్షించుచున్నది. అర్కుడాదిగాగల గోళములు సూర్యాదిగ్రహములు -కక్ష్యలు మీఱక ఉదయాస్తమానములు పొందుచున్నవి (సంఘర్షణ - రాపిడి)

ఇట్టి అచేతనముల వలన సచేతనులము = మనీషా జీవులము అయిన మనము ధర్మమును గ్రహించి మాయామయ విశ్వావృతిని జ్ఞాన ఘనులమై అతిక్రమించగలమని, అన్నట్టు - అట్టి అచేతనములు సైతం మాయాత్మకములే, అయ్యున్నను ధర్మవర్తనకు ప్రతీకలు! కనుకనే శ్రీవిష్ణువు మమ్ములను ప్రత్యక్షముగా కాక మా ఎఱుకలో అలా ప్రకటన మొనర్చు చున్నాడు!!

మాయ అనగా, అన్నట్టు - పరివ్యాపించిన శబ్దం. తద్ మాయ = శబ్దవ్యాప్తి - సంగీతమై = మధురగానమై - చైతన్య జీవి మనిషికే మత్తెక్కించి మైమరపించుచున్నది. ఇది ఎంతటి వింత!

మాదక ద్రవ్యములను సేవించినచో మనస్సు స్వవశమును కోల్పోవుచున్నది. కాని శాబ్దిక శక్తి ఎలా విషరూపియై మతిని స్వవశమొనర్చుకొని వివశము కావించు చున్నది?

అనగా వివరించినంతటి మాదకశక్తి శాబ్దిక వ్యాప్తిలో సంలీనమొంది యున్నది. స్వాదూదకంలో స్వాదుత్వము = తియ్యన - ఉన్నట్లు! ఇంతటి వంచన సృజనమై వ్యాప్తి పొంది విశ్వముగ రూపెత్తి యున్నది. అనగా - మహోన్నత అజ్ఞానశక్తి చేష్టించి విశ్వముగ ఆకృతి ఎత్తియున్నది! చలించుచు = ప్రవర్తిల్లుచు - విశ్వమై దృశ్యమానమగు చున్నది!! మాదక ద్రవ్యం - మాయాశక్తికి ప్రత్యక్ష రూపం. ఈ ఈ శక్తి ప్రత్యక్ష × అప్రత్యక్ష రూపములే సర్వసాకల్య విశ్వాకారం!!

మహత్తర మాధురీ రావశక్తి వ్యాప్తి అనగా మాయాశక్తి విశ్వమందన్నిటా

విలీనమై యున్నందుననే, చైతన్యుడైన మనిషి శబ్ద - స్పర్శ - రూప - రస - గంధముల తన్మాత్రారూపాలైన శ్రవణము - త్వక్కు - నేత్రము - రసనము - నాసిక లైన జ్ఞానేంద్రియాలచే, మాయ కల్పించే అనుభూతులను యాథార్థ్యమైన ఫలితార్థముగా మోసపోవుచున్నాడు! తద్ ఇంద్రియాళి సంతృప్తికై ఎంతటి అఘోర కర్మనైనను సాహసించి చేయుచున్నాడు!! అనగా - తద్ మాయాశక్తి మోసగించు చున్నది - సాహసింప చేయుచున్నది మాదక బలముతో!

తామసికశీల సంపత్తియే కావచ్చు. అయినను శతశాతం తమోబల సంపత్తి కానేరదు. త్రివృత్కరణంలో రెండు వంతులు తమోగుణ సంపత్తి + ఒక వంతున సత్వసంపద + రాజస సంపద సంయుక్తమై యుండును. అలాగే సత్వశీల సంపత్తియందు వెండి రాజసశీల సంపత్తియందు శేషద్వైవిధ్య శీలసంపత్తులు త్రివృత్కరణగతిలో సంయోగమొంది యుండును. నవవిధ శాక్తిక ఆకాశాలలో - ఒక్కొక్క ఆకాశంలో సకల శక్తులు సహజమై సంలీనమై యున్నట్లు!!

కనుకే తద్ విభాగీ కృతమై యున్న స్థితియందు సంయోజిత మైనట్టి తామసశీల సంపత్తిని అనివార్యమైన సన్నివేశము కల్పించి మాయాశక్తి ప్రేరణ మొనర్చి, సాత్విక రాజసశీలురను సైతము దౌష్ట్య కర్మ లొనరింపచేయుచున్నది! అనగా - తన్మాత్రారూపములందు నిబిడీకృతమై యున్న మాయాశక్తియే వీరి మనుగడను సైతము ప్రచోదన మొనరించు చున్నది!

ఉదాహృతి - సాత్వికుడైన శ్రీరామునిచే చెట్టు మఱుగున నుండి - అధర్మముగా ప్రేరించి వాలిని సంహరించినది! అలాగే రాజసియైన లక్ష్మణునిచే అబల అని విడువక అక్రమముగా ప్రేరేచి ముక్కు చెవులను ఖండింపచేయించినది! అంతటి రామాయణమునకు కారణమై ప్రేరేచినది. ఇట్టిదే అవిచారిత న్యాయం.[1]

ఇంతకు ముందు చెప్పినట్లు అలా చోదన చేయించనిచో - మాయాశక్తియే

---

1. అవిచారితన్యాయం. విచారించనివేళ న్యాయమై తోచును. ఆలోచించగా అన్యాయమై తోచును! ఇదియే మాయా రూప భ్రమ!! భద్రాచలరామదాసును - మాయారూపవిధిశక్తి - ఇలాగే భక్తిపారవశ్యంతో రామాలయాన్ని నిర్మింపించినది నవాబు ధనంతో న్యాయమా ఇది!!

లేదు. అసత్య విశ్వమే లేదు. అసత్య మాయాశక్తియే అయ్యున్నను! అలాగే అయథార్థ్యములే అయ్యున్నను లౌకిక జీవితాలు లేవు. లోకమే లేదు. లోకేశ్వరుడు, లోకేశ్వరియు లేరు! లోకేశ్వరుడనగా శ్రీవిష్ణువు.

అలా చాలన మొనర్చుట వలననే అన్పృత రూప విశ్వసర్వస్వమును సూన్పృత రూపాలుగా భ్రమించు చున్నాము. భ్రమలో పడి మడియుచున్నాము! అబద్ధ రూపాదులను విశ్వాన్ని - పరిపూర్ణ జ్ఞాని అయినగాని మనీషి అయినను దర్శింపలేడు!!

పరంపరాజన్మలలో అంటుకొను అబద్ధాత్మక శీలములే సాధనయందు సౌలభ్యమై వీడిపోవుట లేదు. పరంపరా జన్మలలో ఇట్టి శీలములను హత్తుకొనుచు పరిభ్రమించు చుండుటయే మాయాశక్తి లక్షణము = స్వభావము + లక్ష్యము = గుణి!!

తత్ స్వభావధ్యేయంతో తన్మాత్రారూపాలలో నిబిడీకృతంగా పరివర్తన మొంది - జ్ఞానేంద్రియాలై ఇలా కావించుచున్నది. శ్రవణేంద్రియము వలన అతి మధుర రాగములను వెండి ఆభీలరావములను వినిపింప చేయుచున్నది.

నేత్రేంద్రియము వలన సారూప్య దృశ్యములను వెండి వైరూప్య దృశ్యములను దర్శింపచేయుచున్నది.

ఘ్రాణేంద్రియము సౌగంధ్యములను దౌర్గంధ్యములను కూడా శ్వాసింపచేయుచున్నది.

రసనేంద్రియము అన్నిరకముల రుచులలో సౌరస్య ఆహారమును వెండి లావణ్య + క్షార భోజ్యములను తినుచున్నది.అంతేకాదు. సర్వజీవాళి మాంసమును భుజించు చున్నది!

త్వగింద్రియము యొక్క స్పర్శగ్రహణము వలన సౌఖ్యము, వైకల్యము అనుభవింపచేయుచున్నది.

ఇట్లు జ్ఞానేంద్రియాలనే కాక ముఖ్యమై కర్మేంద్రియాలను సౌశీల్య గతిలో

దౌశ్శీల్యగతిలో ప్రేరేచుచు, సత్కర్మలను లేదా దుష్కర్మలను చేయించుచు ద్వంద్వానుభూతి కలిగించుచు, ద్వంద్వ ఫల ప్రాప్తములను అంటగట్టుచున్నది.

దశేంద్రియముల అధీంద్రియమైన మనస్సే మాయాశక్తికి అనన్య ఆధారాంగము. సాక్షాత్ అభివ్యక్తాంగమై, తద్ మాయాశక్తి సర్వసాకల్య భావవ్యక్తీకరణకు నర్తకిగా - వర్తించుచున్నది. మాయాశక్తివలె మానసేంద్రియము సైతము అనంగమే! కాని మానసము, మస్తిష్కాంగమును = మేదస్సును - ఆధారము గొని యున్నందున వెండి జీవి మనుగడను ప్రవర్తిల్లజేసెడి ప్రప్రథమాంగమై యున్నందున మాయాశక్తి మానసమున సర్వసంపూర్ణముగ నిక్షిప్త మొందియున్నది.

అతి ప్రధానాంగమైన మేదస్సును స్వవశమందుంచుకొని అనంతమై రాజేంద్రియమై యున్న మనస్సు - మాయాశక్తి భావముల రీతి అంగాకృతులు గల దశేంద్రియములచే అభినయించుచున్నది! జీవిని ఆడించు చున్నది!! ఇది విశ్వమనస్సు ఐన [1]మహత్తాకాశమందు జనించినది!!

ఇంద్రియ మహేంద్రమైన మానసమందు మాయాశక్తి అత్యంత బలీయమై దాగి ఉన్నందుననే ఆత్మ రూపుడైన మనిషి బానిసగ దాసోహమై యున్నాడు! ఈ స్థితిచే సర్వ అబద్ధమైన ప్రాకృతిక మాయాశక్తి సాక్షాత్ సబద్ధమై, బలిష్ఠమై దైవమగు విష్ణువునే ప్రత్యక్షముగ ఎదిరించుచున్నది. ఉదాహృతి - ఇతిహాసాలు.

సాక్షాత్ ఓంనాదమైన పరాశక్తి అవరోహించి వ్యాపించలేదు. ప్రధానాం బరంలోనే స్థిరమై యున్నది. కాని తద్ గర్భ గత నాదరూప సమూహాశక్తుల వ్యాప్తియే! తద్ వ్యాప్తియే ప్రకృతి లేక, మాయాశక్తి = శబ్ద వ్యాపక శక్తి. మిథ్యా రూపి అయ్యు మహాశక్తివంతమై సాకల్య విశ్వమును బంధించుకొని వ్యవహరించు చున్నది!

ఇంతటి అనుభూతి నిచ్చుచుండగా అయథార్థశక్తి ఎట్లగుచున్నది? అనగా అయథార్థ స్థితిలో యాథార్థ్య స్థితిని కలిగి చిత్రమై వరలుచున్నది! ఇదియే మాయాశక్తి యొక్క అత్యంత ఐంద్ర జాలం పోక! నీరెండచే వస్తువులందు కనిపించు పసుపు

1. మహత్తాకాశపతి - గణనాథుడు. మహామాయాత్ముడు.

రంగు లాంటిది మాయాశక్తి. ఈ పసుపు రంగుకు ఎండ పసుపు - అనిపేరు. ఎండ పసుపు పసుపు రంగు వలె అనుభూతి కలిగించు చున్నది. ఆ మాత్రంతో అది యాథార్థ్యమైన దగునా?

అబద్ధ మనుటకు సాక్ష్యం - క్రితం అన్నట్టు - జ్ఞానికి కేవల ఆత్మ ప్రసన్నత్వం తప్ప = నిర్మలత్వం వినా - మాలిన్యాత్మక విశ్వమే దృశ్య మానము కాదు! అదియే - విశ్వం అమాయ!!

భౌతిక దృష్టి కలిగిన సవ్యసాచికి = రెండు చేతులతోను బాణము సంధించగల సమర్థుడైన పార్థునకు - కేవల లక్ష్యం వినా చుట్టూ, దట్టమై ఆవరించి యున్న ప్రాకృతిక విశ్వరూపములే, గోచరించవు! కారణ మేమనగా - లక్ష్యమందే దృష్టి అలవడి తదితర దృశ్యములపై దృష్టి లేమిచే గోచరించదు.

[1]కాని జ్ఞానికి బాహ్యాంతర దృష్టులందు మాయాశక్తి నశించినందున + యాథార్థ్యమై మాయాశక్తికి ఉనికియే లేనందున - తద్ మాయామయ విశ్వం గోచరించుటలేదు. జ్ఞానాత్మగా పరిణమించినందుకే జ్ఞానికి విశ్వమే లేనపుడు - పరమాత్మకు ఎలా ఉండగలదు? "యా నిశా సర్వభూతాని" భ.గీత. సాంఖ్య యోగం. 69 శ్లో.

పరమాత్మ సహజముగా విశ్వ సాకల్య రూపమే లేనిదగును. ఈ స్థితినే విశ్వమును అంటకయే భరించు చున్నట్టు అనాదిగా వాంఛించు చున్నాము. సూన్యతమై ఉండిననే కద స్పృశించకయే జ్ఞానముచే భరించు చుండుటకు? అన్యత రూపంతో ఉనికిగొని ఉన్నందున నిర్లిప్తతకు హేతువే లేదు!

విశ్వ వ్యాప్తిని గూర్చి బహుధా = పెక్కు విధముల వివరించి ప్రస్తుతము పరమాత్మ దీక్షణలో శూన్యరూపమై ఉన్నట్లు మాత్రం ఎట్లు సూచించనగును?

ప్రభాసవంతుడైన = పరమాత్మనుండి - ఓంకార పరాశక్తి వలె,

---

1. భ.గీ., శ్లో. భావం - జ్ఞానానికి నిశాప్రకాశాలు అభావమై జ్ఞానప్రశాంత భాసమే దృశ్య మాన మగుచుండును!

భాసవంతుడగు = భాస్కరుని నుండి - వెలువడిన కిరణములు ఇంద్ర ధనుస్సు వలె సప్త వర్ణపుంజముతో రూపెత్తి యాథార్థ్యమై వ్యోమాన నెగుచున్నది.

భూమికి సామీప్యంలో సంపాతమౌ నీటి ఆవిరిపై సూర్యకిరణాల వర్ణముల గుంఫనంతో సూర్యుని కెదురుగా ఏర్పడునది ధనురాకారము. ఇది భ్రాంతి రూపము. అనగా - పొరబాటు కలిగించు ఆకారము. యథార్థముగా ధనుస్సు మాత్రముండదు. కేవల ఆకారచిత్ర రచనం.

కనిపించెడి చోట వట్టి శూన్యావరణమే! ఇది ఎంత ఋతమో విశ్వాకృతి అంత సూనృతం! కనిపించెడి వస్తీ కలరూపముతో లేవు!!

వివిధ రంగాలలో వివిధ విషయాల వివరణలు రచింపబడుచున్నవి. అలా ఆధ్యాత్మిక రంగంలోని విజ్ఞాన విషయాలను గూర్చి ఎన్నో వివరణలు రచింపబడినవి. విజ్ఞానమంతా అశాశ్వతస్థితులను గూర్చిన విషయముల వివరణం!

అనగా - విజ్ఞానం వ్యాపించిన విషయం గూర్చినట్టిది. ఏది వ్యాపించినదో అది లేనట్టిదై తెలియబడి నట్టిదగును! అలా విశ్వం వ్యాపించినట్టిది. కనుక లేనట్టిదగును! అబద్ధమందు సబద్ధమువలె ఉనికి కలిగినట్టిది! అనగా - అస్తి నాస్తి - ఉనికి గలది!

భక్తచిత్తుల మహీయసానురాగమునకు అనుకంపితులై శ్రీవిష్ణు, శ్రీశివం, శ్రీ విశ్వాంబ - తమః ప్రధాన వ్యోమం నుండి అవతరించుట లేదు. అనగా దిగివచ్చుట లేదు. అన్నట్టు - సర్వవ్యాపకులైనందున అచ్చటికచ్చటే భక్త చిత్తుల భావిత రూపాలను ఆరోపించుకొను చున్నారు! సాక్షాత్కరించి అరూపు లగుచున్నారు!

విశ్వం ఎలా మాయాత్మకమై యున్నదో, దైవాకృతులు సైతం మాయాకారాలు - కాల్పనికాలు కనుక! తదాకారాలు క్రితం వాకొన్నట్టు పౌరాణికులు కల్పించినవి.

మాయాత్మక అనుభూతులు తద్ స్మృతులు, గుణాగుణములు మాయా రూపమనః పరిధి వఱకే! తద్ పరిధి కావల గల బౌద్ధికాంతర్గత జ్ఞానమునకు -

ఆత్మకు - లేవు! జ్ఞానం అమాయం! మానసం మాయం! జ్ఞానం తైజసాకారం! మానసం తామసాకారం!

మాయా గతమైన ఆకసపు తెరలు ఆత్మను మూసినట్లే, మాయాగత మనఃపరిధి కావల బౌద్ధికమగు తెరముసుగులో జ్ఞానం అలరారుచున్నది. ఇదియే చిదాభాసం! బుద్ధియందు భాసించు పరమ జ్ఞానం. ఇది మాయలో అమాయం. మాయ దాచిన అమాయం. విశ్వమాయాంతర్గతమై భాసిల్లు అమాయం. మాయ, అమాయా, విశ్వరూప అభివ్యక్తి.

మతి ఎంత మాయయో ప్రమితి అంత అమాయం. అదే జ్ఞానము. ఇందుకు ఒక ఉదాహరణాత్మక కథ. శ్రీశివ పరమాత్మయగు - మనఃపతిని - గణపతిని జ్ఞానపతిని - కుమారస్వామిని - మీ ఇరువురిలో ఎవరు విశ్వమును ప్రదక్షిణించి ముందు రాగలరో వారు నాఒడిలో ఆసీనులు కాగలరు అని తెలిపెను.

జ్ఞానపతి విశ్వాన్ని ప్రదక్షణించు చుండగా, మనఃపతి తల్లితండ్రులైన శ్రీ శివానీ శివులను ప్రదక్షిణించి తండ్రి శ్రీ శివుని ఒడిలో ఆసీను డయ్యెను. అడుగగా మీరేకదా సర్వసాకల్య విశ్వస్వరూపులు! అని తెలిపెను.

జ్ఞానపతి విశ్వాన్ని ప్రదక్షిణించి విచ్చేయగా, మనఃపతి శ్రీ శివుని ఒడిలో నుండెను. వెంటనే హృదయ రూపిణియైన విశ్వాంబ శ్రీ శివాని, గణపతి - తల్లితండ్రులైన మమ్ములను ప్రదక్షిణించి ఆసీను డయ్యెను! అని - కుమారస్వామిని తన ఒడిలో చేర్చుకొనును. కనుకే చిత్ర పటాలలో ఇలా చిత్రించు చుందురు!

మాయకు, అమాయం ఎంత వ్యత్యయమో లేక ఎంత దూరమో, ఈ సంఘటన వలన సుస్పష్టముగా తెలియబడుచున్నది.

అబద్ధమై గల ఉనికిగొని సబద్ధమై ఉన్నట్లు చూపబడు విశ్వసర్వ సాకల్యమునంతా ఏది ఏక కాలంలో ఏకైక దృష్టితో పరివీక్షించు చున్నదో అదియే అమాయం అయిన పరమ జ్ఞానం!

పరమాణువులు మాయాత్మకములు. ఏది తన ఉనికిచే ఆలంబనంవలె అలరారకున్న తద్ పరమాణువులే లేవో - ఆలాగే తద్ పరమాణువుల సంయుత

విశ్వస్వరూపాలు, వెండి శిలారూపదైవ విగ్రహాలు సైతం లేవో అదియే పరమజ్ఞానం!

అస్తినాస్తి, విశ్వస్వరూప సాకల్యమునకు నిస్సంగమమై ఏది అలంబనం వలె నున్నదో అదియే పరమసామర్థ్యం. అనగా పరమ జ్ఞానం! జ్ఞానపరోక్షార్థం సామర్థ్యం.

ఏది భక్తుల అతులితానురాగం వలన అనగా అనన్య ఆరాధనం వలన, మాయాత్మక విగ్రహాకారంతో, విగ్రహాకారంలో భాషించుచు + తద్ భక్తులకు అత్యంత హ్లాది అగుచున్నదో, అదియే అమాయాదైవం!

చతుర్విధదైవములు అమాయము లయ్యున్నను, విశ్వమాతృమూర్తి శేష త్రైవిధ్యదైవములకన్నను త్వరితగతిని భక్తులందు దయాళు వగుచున్నది! కనునే ఆ మహామాతృమూర్తి అభిన్నులైన మానవ మాతృ మూర్తులు సంతతిపై అధిక హృదయాళువులై ఉండుటకు కారణం! అన్నట్లు మాతృశక్తి మృదులశక్తి! విశ్వమాతృమూర్తి ప్రాణరూపి!

విశ్వపితృమూర్తి శ్రీ విష్ణు పరమాత్మ ఎలా భక్తులందు త్వరితమై అనుగ్రహించని యట్లు తద్ అభిన్నుడైన కుటుంబ పితృమూర్తి తన పుత్రులందు శీఘ్రమై అనుకంపించుట లేదు.

కాగా - శిలా విగ్రహముల, చిత్రపటముల లోని భగవద్రూపాలు కాల్పనికాలు, అనగా - తద్రూపాలతో దైవములు ప్రత్యక్ష మగుటసైతం! కాని శిరిడిసాయి ఆపాదించుకొన్న బాబా ఆకారం సైతం కల్పనాత్మకమే! కారణం? సాయి మానవుడు కానందున!

ధ్యానయోగం ధీ విధానం - వివేకవంతం. భక్తి యోగం, అన్నట్లు - ధ్వాంతవిధానం- తామసవంతం - అజ్ఞానోపాయం. అంభోరుహ న్యాయం వలె - జలమున పుట్టిన తామరపూవు జలము వలననే వృద్ధి పొందునట్లు, ధ్వాంతమతి - తమశ్శీలుడు - భక్తి వలననే స్వాంతహారియై - మనోజేతయై, ప్రశాంత కాముడగు చున్నాడు! పరమాత్మను పరిశ్లేషించు కొనుచున్నాడు!! (ప్రశాంత కాముడు - కోర్కె ఈడేరినవాడు. కౌగిలించుకొను అనగా సంలీనమగును.)

పునరుక్తి - ధవళక్షారము వలన చాంపేయం అంటుకొనునట్లు, తామసాత్మక భక్తివలననే తమశ్శీలుడు చాంపేయాంగునిలా - జ్ఞాన రూప భగవంతునిలో సంయోగ మొందుచున్నాడు! కాగా - ధ్యాయి ఆనంద తత్త్వమును, ధ్యానించ వచ్చుని - అనగా తన పరమతత్త్వమును - భక్తుడు తన చిత్రమును సేవించ వచ్చుని - తనకు తన చిత్రమునకు భేదం లేదని తెలియబఱచెను! (ధవళక్షారము - వెలిగారం. చాంపేయాంగుడు - బంగరు వన్నె మేను కలవాడు)

సాయికి చిత్ర పటమునకు భేదం లేదనుటకు రెండు తార్కాణాల వివరణం.

శ్రీ హేమాత్పంతు సాయి భక్తుడు. ఇతడే ప్రథమంలో సాయి చరిత్రను సాయి సన్నిధిలో రచించెను. ఇతనికి సంస్కృతం తెలియదు. సాయి - సంస్కృత గ్రంథాలు పఠింప తానుగా వస్తుందన్నారు. అలాగే సంస్కృతం సాయి కృపతో అబ్బినది. సంస్కృత పండితులకే తెలియని అర్థాలు వివరించి చెప్పేవాడు.

క్రీ.శ. 1917వ సంవత్సరం ఒక పూర్ణిమ నాటి రాత్రి, బాబా ఒక సన్యాసి రూపంలో శ్రీ హేమాత్పంతుకు స్వప్న దర్శన మిచ్చి రేపటి దినం మధ్యాహ్నం ఆయన ఇంటికి భిక్షకు రాగలనని చెప్పి అదృశ్యులయ్యారు.

వెంటనే నిద్ర లేచి భార్యతో తన స్వప్నాన్ని తెలిపాడు. సాయి ఏనాడూ శిరిడీ విడిచి ఎక్కడికి వెళ్ళలేదని ఇద్దరికీ తెలుసు. అయినప్పటికీ భార్య బాబాకై అదనంగానే వంట చేసింది. భోజనం వేళకు సాయికై నిరీక్షిస్తున్నారు.

ద్వారం కడ ఏదో సవ్వడి. హేమాత్పంతు ఆతురతగా తలుపు తెఱచాడు. ఎదురుగా శ్రీ ఆలీ ముహమ్మద్ మఱియు శ్రీ మౌలానా ఇస్మూ ముజాఫర్ - కాగితం చుట్టను శ్రీ హేమాత్పంతుకిచ్చి మీకోసం తెచ్చామని వెళ్ళిపోయారు.

శ్రీ హేమాత్పంతు విప్పి చూడగ బాబా పటం ఉన్నది. భార్యా భర్తల ఆశ్చర్యానికి అవధులు లేవు. శ్రీ హేమాత్పంతు భార్యతో చూచావా! నాకు నా పటానికి వ్యత్యాసం లేదని అన్నట్టే సాయి మాట తప్పకుండా భోజనం వేళకు విచ్చేశారు!

భార్య సాయికి అర్పించే భిక్షను విస్తరిలో వడ్డించినది. పూజగదిలో తెచ్చిన సాయి పటాన్ని శ్రీహేమాత్పంతు గోడకు అలంకరించి భిక్షను నైవేద్యంగా అర్పించి కర్పూర హారతి నివాళించారు ఇద్దరూ. నైవేద్యాన్ని వెలుపల అర్పించారు.

సాయిపోకడలు మాయత్మకాలై పైకి కనిపించినా అంతర్ముఖంగా అమాయాత్మకమై, అనగా నిత్యసత్యములై యుండును! అని - తలపోస్తూ ఇద్దరు భోజనం చేశారు భక్తిని వెల్లడిస్తూ!

అది క్రీ.శ.1904వ సంవత్సరం సాయి భక్తుడైన నానా సాహెబ్ చందోర్కర్ శిరిడికి వందమైళ్ళ దూరంలో నున్న జామ్నేరులో మమల్తావార్ ఉద్యోగిగా ఉన్నాడు. ఆయనకుమార్తె, మైనతాయి, మూడు రోజులుగా ప్రసవ వేదన పడ్తున్నది.

ఖాండేష్ నివాసి రామగిరి బావూ, శిరిడిలో స్వామిని దర్శించుకొని స్వగ్రామానికి తిరిగి పోతూ స్వామి అనుమతి కోరాడు. సాయి అతనికి విభూతి పొట్లమిచ్చి, జామ్నేరులో నానా సాహెబ్ చందోర్కర్ కుమార్తె ప్రసవించలేక చాలా ఆపదలో నున్నది! అని - తెలిపారు. అతడు, జామ్నేరులో, రాత్రి 2-45కు రైలు దిగాడు. సాయి ఒక్కరే అతనిని బాపు గిరిభావు అని పిలిచేవారు. ఒక జవాను వచ్చి శిరిడీ నుండి వచ్చిన బాపూగిరిభావు, ఎవరని అతనిని విచారించెను.

అతడు నేనే! అని - తెలిపెను. జవాను, నానా సాహెబ్ వద్ద ఉద్యోగిని నేను టాంగానిచ్చి నన్ను పంపారు అని - అతనిని ఎక్కించుకొనిపోతున్నాడు. దారిలో ఒక కాలువ వద్ద ఆపి రామ్‌గిరికి, ఉపాహారం పెట్టాడు. అతడు - జవాను గడ్డం మీసం చూచి ముహమ్మదీయుడేమోనని సంశయిస్తుండగా నేను ఆయన జవాను కనుక ముహమ్మదీయు డనుకోకు! క్షత్రియుడను! అని - జంధెం చూపెట్టెను!

అతడు ఆహారించిన పిదప టాంగా నెక్కారు. జామ్నేరు ఎల్లచేరారు. రామ్‌గిరి, లఘుశంకకు టాంగా దిగి తిరిగి రాగానే జవాను లేడు. టాంగా లేదు. పిదప అతడు విచారించి నానా గృహం చేరాడు. సాయి విభూతి పంపారు. పటానికి మంగళ హారతి నివాళించుమన్నారని విభూతి పొట్లం అందజేసెను. నానా

ఆశ్చర్యపోయాడు! సాయికి తమయందున్న అపార కారుణ్యానికి కన్నులు ఆనందాశ్రువులతో నిండిపోగా తుడుచుకొంటున్నాడు!

రామ్‌గిరి, తనకోసం టాంగాబండి జవానుతో పంపినందుకు కృతజ్ఞత తెలుపుతూ తమరలా పంపకుంటే సకాలంలో చేరలేక పోదునని తెలిపెను. నానాకు మఱీ మఱీ ఆశ్చర్యం వేసి సాయికి తమయందున్న అత్యంత కారుణ్యానికి ఆనందోన్నతి పొంది ధారాపాతంగా కారుతున్న అశ్రువులను తుడుచుకొని, నా వద్ద టాంగా లేదు. జవానూ లేడనెను.

రామ్‌గిరికి తనను సాయి ఒక్కరే బాపుగిరిభావు అని పిలిచే వారు. కనుక సాయియే టాంగా వలె, జవాను వలె, వచ్చేసి తనకు అల్పాహార మిచ్చి ఇలా చేర్పించారని అప్పుడు తోచినది. అతడు సైతం సాయి తన బిడ్డలందు అపార కృపాళువై యున్నందుకు ఎనలేని హర్షహృదయంతో అశ్రువులు కురియుచుండ, తుడుచుకొనుచు శ్రీ నానా వద్ద సెలవు పుచ్చుకొని స్వగ్రామానికి బయలుదేరెను! నానా హారతినిచ్చి విభూతి కుమార్తె నొసట పెట్టగనే ప్రసవించినది!

శిరిడి గ్రామ ప్రజలలో బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులైన హైందవులే అత్యధికంగా - సాయి ముహమ్మదీయ ఫకీరు వేషులై యుండినా సేవించేవారు. సాయి ఫకీరయియుండీ హైందవ బ్రాహ్మణాదులచేత హారతులు నివాళింపచేసి కోవడం ముహమ్మదీయులకు పట్టక వారు సాయిని సేవించడం మానుకొన్నారు. రావడం కూడా వదులు కొన్నారు.

నేను ఫకీరైయుండి నా బ్రాహ్మణాది హైందవులు నన్ను సేవించడం ఎలా కాదనగలను? నేనందఱకూ చెందిన వాడను! నాకు నివేదించిన ప్రసాదమే కాదు, శిరిడిలోని దుకాణాలందు ఏ ఫలాహారమైనా, నా ప్రసాదమే! అనేవారు సాయి.

అయినప్పటికీ ముహమ్మదీయులు సమ్మతించలేదు. కాని హిందువులు వారిని మనః పూర్వకంగా స్వాగతించేవారు! కాగా - ఒక దినం ఒక మొరటు మనిషి ముహమ్మదీయుడు - అజ్ఞాన తీవ్రతతో సాయిని కడతేర్చాలని పెద్ద

దుడ్డుకఱ్ఱతో మస్జీదుకు వచ్చాడు.

రోజూ సాయి చుట్టూ పరివేష్ఠించి ఉండే భక్తులు, ఆ దినమనగా ఎవ్వరూ రాలేరు. సాయి ఒక్కరే మస్జీదు ముఖంగా తిరిగి నిలబడి ఉన్నారు. మోటు మనిషి దుడ్డు కఱ్ఱనెత్తి తన బలం కొలది సాయిని బాదే సమయానికి - సాయి ఆకస్మికంగా, ఆశ్చర్యకరంగా తిరిగి అతని చేయి పట్టుకొన్నారు.

అంతే! అతడా పట్టు విడిపించుకోలేక విలవిల లాడి శవంలా క్రింద పడిపోయాడు! స్వాధీనం లేక పరుండినాడు. అతని కుటుంబీకులకు తెలిసి శవంలా మోసుకొని పోయారు!

సాయి సర్వజ్ఞులు కదా! ఇలా జరుగుతుందని ఎఱింగియే పరివేష్టించి ఉండే భక్తులను వారి వారి మనస్సు ద్వారా లేకుండా చేసికొన్నారు. మోటు మనిషి రాకకయ్యే అలా ముఖం మస్జీదు వైపుగా నిలచి వుండినారు!

మానవులే మాయాత్మక శరీరులు. సాయి మానవాకృతిలో ఫకీరు వేషం ధరించడం, ఇలా భక్తులకై టాంగాను, జవాను రూపాన్ని దాల్చడం, మోటు మనిషికై అమాయమై నిలిచి ఉండడం మాయలో మాయియై వ్యవహరించడమే! (అమాయమై - పరమాత్మయై అనగా సర్వజ్ఞమై. మాయియై - శివపరమాత్మయై)

సాయి అనేవారు. ఈ పాడు ప్రపంచంలో నెగ్గుకు రావడం చాలా కష్టం! అని. అంతటి దత్తాత్రేయులైన సాయి పరమాత్మయే, అలా అనడం ఈ ప్రపంచం ఎంతటి అఘోరమైనదో మనకు అవగతం కాలేదు! (అఘోరం - దేనికన్న భయంకరమైనది లేదో - అది)

బ్రతకడం ఎంతో దుఃఖప్రాయం. అట్టి జీవితంలో ఆర్జనలేనిచో దుర్వహమౌతుంది. అనగా - భరించ శక్యం కాని దౌతుంది. ఆర్జించడం అంత సౌలభ్యం కాదు. మనోగతంగానో × దేహగతంగానో శ్రమించి సంపాదించుటకు సైతం ఉపాధి లభించదు. లభించినా శాశ్వతం కాదు.

అలా ఆర్జించినా విపరీతంగా పెరిగిపోయిన ధరలలో పూట తిండికైనా

చాలడం లేదు. కనుకే స్త్రీలు సైతం వారి స్థితికి తగిన వృత్తి సాగిస్తున్నారు. అలా శ్రమించి తదితర అవసరాలకో లేక వెనుకటి ఆధారానికో దాచుకొన్న ధనాన్ని దోపిడిగాండ్రు కొళ్ళగొట్టున్నారు.

దోపిడిని అనేకులు అనేక మార్గాలలో అవలంబిస్తున్నారు. సులభంగా గడించుటకు ఆ - దోపిడియొక్క విధానాలలోని నైపుణ్యాన్ని ఊహించుటకే శక్యం కాదు! ఘనులైనవారి నుండి ÷ కనిష్ఠులైన వారి వఅకు వారి భయంకర రాక్షసత్వ ధన దాహానికి ఎర అవుతున్నారు. స్త్రీలు భీషణ పైశాచిక పురుషుల కామతృష్ణకు బలి అవుతున్నారు. ఎవరి మాన ప్రాణ ధనానికి పూచీలేదు.

మచ్చుకు కొన్ని సంఘటనలు, ఒక స్త్రీ ఉద్యోగంలో జీతం పుచ్చుకొని ఇంటికి బస్సెక్కినది. బస్సులో నిల్చుకొని పోతున్నది ఒక చేతిలో సంచి, వేఱొక చేతితో కమ్మి పట్టుకొన్నది.

వేఱొక స్త్రీ తన ఇద్దఱి పిల్లలతో వెనుక నిల్చుకోని తన కొంగును మఱుగుగా వ్రేలాడజేసినది. ఆ పిల్లలు బ్యాగ్ జిప్ తెఱచి జీతం పర్సును ఆఫ్ ట్రౌజర్ జేబిలో దాచుకొన్నారు. స్టాప్‌లో బస్ ఆగగా ముగ్గురూ దిగి వెళ్ళారు --

అదొక గ్రామం. ఏబదేండ్ల దృఢమైన ఒక పెద్ద మనిషి, ముప్పదైదేండ్ల యువకుడు టీకొట్టులో కూర్చొని టీ త్రాగుతున్నారు. ఒక పదునైదేండ్ల అబ్బాయి బక్కచిక్కి టి.బి. పేషన్టు లాగున్నాడు. చినిగిన ఆఫ్ ట్రౌజర్ తప్ప ఒంటి మీద షర్టో - బనియనో, ఏదీ లేదు. నూరడుగుల దూరాన నుండి భుజాలు చఱుస్తూ పహిల్మాన్‌లా ఆ - ఏబదేండ్ల పెద్ద మనిషిని సవాల్ చేస్తూ కుస్తీకి పిలుస్తున్నాడు.

ప్రక్కన నున్న యువకుడు అంత పెద్ద మనిషిని అలా పిలవడం ఓర్వలేక అబ్బాయిని బాదాలని పరుగెత్తాడు. అబ్బాయి పరుగెత్తి ఒక వ్యాన్ నిలబడి దాని వెనుక వైపు తలుపులు తెఱచి వుండగా లోనికి ఎక్కిపోయాడు. యువకుడు సైతం వ్యాన్లోకి పోయాడు. అంతే! తలుపులు మూసికొన్నాయి.

వ్యాన్ వేగంగా పోవడం ఆరంభించినది. అందులో - డాక్టరు ఇద్దరు రౌడీలు ఉన్నారు. వాన్ ఒక అరణ్యంలోనికి వెళ్ళినది. యువకునికి మత్తు ఇంజక్షన్

ఇచ్చి పొత్తికడుపు కోసి కిడ్నీ, అపహరించి కుట్లు వేశాడు డాక్టర్. వ్యాన్లోనే ఆ యువకుని తెచ్చి గ్రామ పొలిమేరలో విడిచిపెట్టి వెళ్ళారు.

అది సైతం ఒక గ్రామం. గ్రామంలో ఒక మోతుబరి. గ్రామ పెత్తందారు అతడు. ఒక సౌందర్యవతి. పేద కుటుంబిని, భర్త, పిల్లలున్న సతిపత్ని. గ్రామ పెత్తందారు బలవంతంగా ఆ మానవతి ఇల్లు చొచ్చి అతని పైశాచిక కామవాంఛ తీర్చుకొన్నాడు!

భార్యాభర్తలు కలసి మానభంగానికి కోర్టులో కేసువేశారు. మోతుబరి కేసు రద్దు చేసికోమని చెప్పాడు. వారు చేయలేదు. ఒక అర్ధరాత్రి కుటుంబమంతా నిద్రిస్తుండగా కిరోసిన్ చల్లి ఇంటిని తగుల బెట్టేశాడు!!

ఇదీ ప్రపంచం ! సాయి వాకొన్నట్టిది!! ప్రతి దేశంలో మానవాకార దానవులే! కుహనాత్మక - మాయాత్మక - కుటిలత ఇది! కనుకే - అమాయ పరమాత్మ అనుబంధం లేకయే ఆలంబనం వలె ఉన్నది!!

దత్తాత్రేయ సాయి!

తే.గీ. దత్త మూర్తి వౌ సాయి! నా చిత్తమందు
వివిధ సత్యముల్ పలుకగా వినుచు నిన్ను
వ్రాయుచుంటిని సాకల్య రచనములను
కరము మఱి కరమున నీవె కలము నగుచు!!

ఓం శిరిడి సాయి నమః

అనుబంధ రచన - మూడు

రుతము వెండి ఋతము

(శబ్దము మరియు సత్యము)

ఓం శిరిడి సాయి నమః

రుతము వెండి ఋతము

(శబ్దము మఱియు సత్యము)

శాశ్వత ప్రహర్షము

తే.గీ. ఏమి కలదు కాంచ విశేష మీ విశాల
విశ్వమున? చిత్రవధలును వెండి మరణ
వేదనలున్ వినా! యివియెల్ల విలయమయ్యు
ఆగమించు పునఃకల్ప మందు కాదె!!

కం. కనుకన్ నేనే హర్షము
కనగన్ ఘోరమగు జన్మ కలిగి మనవలెన్?
పెనగొంది పొందు స్థిరమై
ప్రణుతంపు ప్రహర్షరూప పరమాత్మగతిన్!!

(ప్రణుతంపు=మిక్కిలి కొనియాడబడినట్టి- ప్రహర్ష రూప=అమృతానంద ఆకార)

రుతము అనగా శబ్దమైన ఓంకారము. ఓం రుతము అ+ఉ+మ్-అక్షరముల సంయుత శబ్దమై, తద్త్ర్యక్షర సంయుక్త ఓంకార శాబ్దిక శక్తి రూపిణియై యున్నది. అనగా-తద్ త్రైవిధ్య శక్తులైన-బ్రహ్మ విష్ణు శివం ఓంకార పరాశక్తి, ఈ చతుర్విధ శాబ్దిక శక్తుల సంయోగము ఓంకారము!

కనుకే ఓంకార పరాశక్తి త్రైవిధ్య శక్తుల సవిత్రీరూపిణి యని= మాతృదేవియని -పరము అభిధానం! విశ్వసర్వసాకల్య మునకు మాతృమూర్తి అయియున్నను, విశ్వదైవములైన త్రిమూర్తులకే మాతృదైవమై నందున ఇట్టి ప్రత్యేక యశోనామం.

రుతము- అయిన అ-అక్షరము సైతం, బ్రహ్మ+విష్ణు+శివం+వెండి పరాశక్తి,

ఈ చతుర్విధ శాక్తిక స్వరూపాల అభివ్యంజనమై యున్నది. అనగా వ్యక్తీకరించు ఏకైక స్వరమై యున్నది. స్వరమనగా, అక్షరము. వర్ణము. స్వరమనగా ధ్వని. వెండి తదితరార్థములూ వేల రుతమునకు ధ్వని అని తదితరార్థముగా చెప్పబడును!!

అకారమునకివి భావార్థములే! భావించి, శోధించి చెప్పిన అర్థములే. కాని ఋతమైన =సూనృతమైన అర్థములు కావు. అనగా- ఉద్దేశ్యార్థములు.

ఓంకారాంతర అక్షరముల వలె జన్మార్థములు కావు. అయినను వర్ణములలో కెల్ల వెండిభాషలలో కెల్ల అకారము ప్రథమ వర్ణమై యున్నది.ఓంకార సామ్యమై కాగా- అకారమునకు విపుల ప్రయోగార్థములు ప్రయోజనార్థములు కలవు. అవి అప్రస్తుతమైనవి.

ఓంకారము, సంగీతంలో శ్రుతి, (సుతి) వలె భాషణకు+భాషకు అంతరమై గల శ్రుతి. ప్రాణరుతి. ఉమ్ (ఓమ్) అనెడి ధ్వని యుతమై ప్రతి అక్షరం+అక్షర యుత భాషణం+భాషారూపం సాగుచున్నది. అనగా-ఉమ్- సుతి అంతరంలో ధారవలె సాగుచున్నది.

అకారము అక్షరములలో ప్రథమ స్వరము వలె, శ్రీవిష్ణువైన శ్రీకృష్ణుడు పురుషులలో పురుషోత్తముడై యున్నాడు.కనుకే అక్షరములలో అకారము తాను అని గీతలో వచించెను.

ఋతము - ఏమనగా సకార అకారం పరమ భౌతిక ధ్యానం. నిరాకార పరమాత్మం? పరమ సూనృత జ్ఞానం. నీరవం అనగా ధ్వనిరహితం. ఇట్టి వట్టి తాత్త్విక మైనట్టి వెండి లిప్తత లేనట్టి పరమాత్మం. అకారం తానని ఎలా వచించును? నీ రూపం= రూపరహితం, అయినట్టి రూపమే ధరించనట్టి పరమాత్మ ఎలా శ్రీకృష్ణుడై ఆవిర్భవించును? అకారం తానని భాషించును?

పైన అన్నట్టు- పరమాత్మ తుల్య అభివ్యక్తి అయిన శ్రీవిష్ణురూఢ శ్రీకృష్ణుడే తనవలె అకారము అక్షరము అయినందున= నాశము లేనిదై యున్నందున యుగాలు మారినా+ జగాలు జారినా= నశించినా, అనగా కల్పాంతమై వెండి కల్పారంభమగు వేళ, పునః తద్భాషయే సర్వసాకల్య విశ్వ స్వరూపాదుల సహితమై

వ్యాపక మగుటవలన తాను దైవముల ముఖ్యుడైనందున, దైవముల ప్రథము డైనందున అకారము సైతం అక్షర ముఖ్యమై అనగా ప్రథమాక్షరమై యున్నందున అలా వచించెను.

పైన అన్నట్టు- ఆదిపరాశక్తి = అపరమైన త్రైగుణ్యాశక్తులగు బ్రహ్మ-విష్ణు-శివం వెరసి చతుర్విధ శక్తులు ఒకేపరి ఓంకార యుతులై ఆగమించిన భగవచ్ఛక్తులు. వీరు దైవాగ్రగణ్యులు. అలా అగ్రాక్షరమైన అ-వర్ణమున ఈ చతుర్విధ శక్తులు భావార్థముగా పేర్కొనబడినవి. అకారమునకు మూల శాబ్దిక శక్తులైనందున తద్ ఉద్దేశార్థమై సైతం శ్రీకృష్ణుడు అలా ప్రస్తావించెను.

ఋతము- సూనృతము ఏమనగా ఆయా శక్తుల క్రియల కారణమున-నామధేయాలు దార్శనికులు పేర్కొన్నారు. తద్ అతి సంక్షిప్త వివరణం.

పరాశక్తి. ఈ మహాశక్తి నుండి నైకాతినైక ఉపశక్తులు వ్యాప్తమై అనంత విశ్వ సర్వస్వము రూపొందినందున ఆదిపరాశక్తి అని+ మాతృశక్తి అని పేర్కొన్నారు.

బ్రహ్మ- విశ్వరూపాలైన జడములను+చలాచల జీవ వర్గాలను సృజించి నట్టిది. కనుక బ్రహ్మ అని పేర్కొన్నారు. బ్రహ్మ- బృహ్=ఉద్యమించుట+ వృద్ధి ఒనర్చుట. అనగా- సృష్టి యొనర్చి విశ్వజములను పెంచెడి శక్తి.

ఈ బ్రహ్మను బ్రహ్మజము=పరబ్రహ్మమైన పరమాత్మ నుండి ఉద్భవించినదని వచించాడు. అనగా పరమాత్మ నుండి ఓంకారమున వెలువడి అందు ప్రథమశక్తి అయి ప్రభవించినందున ఇట్టి నామధేయం కలిగినది.

వెండి పద్మజుడు అని పేర్కొన్నారు. శ్రీ విష్ణునాభికమలమున ఉదయించిన వాడు అని నామధేయం చేశారు. ఈ వివరం ముందున్న రచనంలో వివరించబడి యున్నది.

శ్రీవిష్ణు+శ్రీ శివులు, క్రియల వివరణ సైతం ముందున్న రచనంలో విశదపరచి యున్నది. వివరించిన చతుర్విధ ఓంకార గత శక్తులకు ఆయా కార్యములు స్వభావతా ఉన్న రీతి నామములు పేర్కొన్నారు. శ్రోతలకు, పాఠకులకు

పురాణ నామములుగా తోచవచ్చు. కాని ఇవి Scientific Terms, Guided by the ruler of Sciences.

దార్శనికులు దర్శన విజ్ఞానము కలవారు. ఆధునిక విజ్ఞానులు యాంత్రిక దృష్టితో దర్శించగా దార్శనిక విజ్ఞానులు మానసిక దృష్టితో దర్శించారు. వీరు దర్శన గ్రంథముల రచయితలు. తద్ గ్రంథము షట్సంఖ్యలై యున్నది. అనగా ఆరు గ్రంథములు తద్ గ్రంథముల రచయితల క్రమము దిగువ.

1. న్యాయము-గౌతమ మహర్షి, 2. వైశేషికము-కణాద మహర్షి. 3.సాంఖ్యము- కపిల మహర్షి, 4. యోగము-పతంజలి మహర్షి, 5. మీమాంస-జైమిని మహర్షి. ఇతడు వ్యాసుల శిష్యుడు. 6. వేదాంతము-వ్యాస మహర్షి.

1. న్యాయం - న్యాయశాస్త్ర సూత్ర రచనం. 2 - వైశేషికం - సప్త పదార్థములను తెలుపునట్టి తర్కశాస్త్రం. 3 - సాంఖ్యం - ఇరువది అయిదు తత్త్వములను వివరించునట్టిది. ఇరువది అయిదు సంఖ్యవలన సాంఖ్యమని పేరు 4 - యోగం - మానవాత్మ పరమాత్మ యందైక్యమగు ధ్యాన విధానం 5 - మీ మాంస -పరిశీలనం. కర్మ జిజ్ఞాస, బ్రహ్మజిజ్ఞాస అని రెండు విభాగాలు. జిజ్ఞాస అనగా తెలియ వలెననెడి కోర్కె విచారణ. ఈ జైమిని మునికి యాజ్ఞవల్కర్షి శిష్యుడు. 6 - వేదాంతము తదర్థ ప్రతిపాదకమైన సూత్ర వ్యాఖ్యాన రచనల సముదాయం.

పదార్థముల రూపములను సుస్పష్టముగ తెలుపుట వలన, తద్ విజ్ఞానంతో పరమేశ్వరుని ప్రసన్నత్వం పొందింప చేయుట వలన దర్శనము లనబడుచున్నవి. దర్శన మనగా జ్ఞాన నేత్రమున తెలియుట - అలా పరమాత్మను ఆదిపరాశక్తిని త్రైవిధ్య శక్తులను జ్ఞాననేత్రము దర్శించి వివరించిన కారణాన వారిని దార్శనికులని పేర్కొనుచున్నాను!

వివరించిన దర్శనములు సేశ్వర రచయితల గ్రంథములు. ఇందుకు మాఱుగ వెండి, బౌద్ధాది నిరీశ్వర దర్శనములు సైతం కలవు.

దార్శనికులు, ఇలా ఓంకార దైవశక్తులను దర్శించి వాని వాని ప్రభవ

కార్యాదులను వివరించగా, పౌరాణికులు తద్ దైవముల గుణ. గుణ కార్యాలవలె మానవాకారాలను తద్ ఆకారములకు భూషణాదికములను, భావించి హావణించి, నానా పౌరాణిక కథలను విరచించి బోధించారు! కల్పాంతమై × కల్పారంభంలో మరోజగము, ఈ హైందవ ప్రజ, సృష్టి ఐనప్పటికీ హైందవ ప్రజ తద్ బోధనలను స్వప్నమందు సైతం మఱువరు!! నమ్మకముల నుండి మాఱరు!!

అనగా - తద్ రచనల బోధనగే వారి మనోక్షేత్రమందే బీజావాపం చేసి వేశారు! అలా కారణదేహమందే = జన్మించనున్న పునర్జన్మకు సాధకమైన దేహమందే - అంకురారోపణమై పోయినది!! కాగా - సూక్ష్మ శరీరమునకు లోపం నుండి వేఱొక దేహ మెత్తుటకు హేతువైనట్టిది కారణ శరీరము. (బీజావాపం. బీజ + ఆవాపం = విత్తనము చల్లుట - విత్తుట)

ఋతము - శ్రీకృష్ణుడు, గీత - విజ్ఞానయోగం - 22వ శ్లోకంలో - ఏదైవమును, ఏ దేవతను, ఆరాధించినా నేనే అనుగ్రహించు చున్నానని వచించెను! వ్యాఖ్య - పైన వివరించిన చతుర్దశదైవములను వెండి తదితర ఏ శుభ + అశుభ శాక్తిక దేవతలను (అనగా వామాచారముతో సేవించుట అని ధ్వని) వామాచారం - పంచమకారాలు - మాంసం, మద్యం, మధువు, మతంగమాత, ముద్ర. మతంగమాత = చర్మకారులలో ఒకానొక నర్తకి. ముద్ర బహుశః ఒకానొక అలంకరణ కావచ్చు. ఇలా ఆరాధించినా పరమాత్మయే అనుగ్రాహకు డగుచున్నాడు?

దైవములలో చతుర్విధదైవశక్తులు, తమ గుణ కర్మల రీతి. ప్రకృతి విశ్వమందు చేష్టించుచుండవలసినదే? తమ భక్తులయెడ అనుగ్రహానుగ్రహ విషయాదులెల్ల పరమాత్మకు చెందినవే? (గుణమనగా ధర్మము. గుణకర్మ అనగా ప్రభవ ధర్మం రీతి కలిగిన క్రియ) శ్రీకృష్ణుని ఉవాచరీతి స్వీయ భక్తులయెడ వీరికెట్టి అనుబంధం కలుగదు?

ఋతము - అన్నట్టు, దేవీ పురాణము, బ్రహ్మ పురాణము, విష్ణు పురాణము శివపురాణము - ఈ పురాణములన్నియు ఈ చతుర్విధదైవములకు

చెందినవి కావు? పరమాత్మకు చెందినవే?

అట్లైన, భస్మాసురునికి - తానెవరి శిరం మీద హస్తముంచిన వారు భస్మమగునట్లు వరమొసగినది పరమాత్మయే శ్రీ శివుని రూపంతో? శ్రీ విష్ణువే సౌలభ్యంగా అనుకంపించని స్థితిలో శ్రీ మహా విష్ణువైన పరమాత్మఎలా అనుకంపించెను? అనుగ్రహించెను?

మీదుమిక్కిలి - భస్మాసురుడు వరమును పరీక్షించుటకై, తల్లిపాలును తాగి పాలిండ్లపై గ్రుద్దెడి రీతి, భయంకర తామసశీలుడు కదా! వరమును పరీక్షించుటకై - శ్రీ శివుని శీర్షం మీదే హస్తం మోపుటకు రాగా.. ...

భారతీయులు కల్పించిన ఆకారమును ఆపాదించు కొన్న శ్రీ శివుడు త్యజించినచో వానికి ఏ రూపము తోచగలదు? ఏ రూపములైనను అదృశ్యములే! అట్లు కాక భర్గ్యుడు + భంజకుడు - అయిన తాను = ఇట్టి దౌష్ట్యులను భస్మీకరించువాడు+ చెండాడెవాడు. అయిన శ్రీ శివ రూపంలో శ్రీ పరమ శివుడైన పరమాత్మ - ఎలా శ్రీ విష్ణుదేవుని రక్షణాకై పరుగిడును?

శ్రీవిష్ణువు మోహినియై వానిని మోహంతో మైమఱపించి నర్తిస్తూ నర్తింప చేస్తే నర్తనభంగిమ వలె వాని హస్తములను శిరంపైకెత్తించగా వాడు భస్మమై పోయెను. శ్రీవిష్ణువు సైతం ఇంత ప్రయత్న పడక, అరిందముడైన తాను = ఇట్టి అసురశీలురను వధించెడి తాను -సంహరించవచ్చు కదా? మోహిని అయినది సైతం శ్రీ మహావిష్ణువైన పరమాత్మయేనా?

అన్నట్టు - అనాదిగా తన పరమ జ్ఞానాత్మతత్త్వమునకు వ్యతిరేకమౌ, భౌతిక స్థితిలో కలిగిన పొందిక పొసగక తన నుండి నిర్గమింప చేసెను. అట్టి అతిరేకమైన = విభిన్నమైన - ప్రాకృతిక స్థితిలో పునః ఎందుకు లిప్తత = అనుబంధం, తానై కలిగించుకొనును - అట్టి పరమాత్మ?

గీతా ప్రవచనమునకును ఇట్టి పురాణ రచనలకును, ఎంత స్వవచన వ్యాఘాతం! పరస్పరం భావనలకు ఎంత వైరుద్ధ్యం!!

మహర్షుల రచనలను త్రోసిపుచ్చరాదని యథాతథంగా నేను రచనలలో రచించి ఉన్నాను. ప్రాకృతిక విశ్వవిషయములకు పరమాత్మకు ఎట్టి అనుబంధం లేదు! లేనే లేదు!! ఇట్టి ఋతమును తెలుపుటకే ఇంత వివరణం.

జ్ఞప్తిపఱచుటకై - తాను పరమజ్ఞాన తత్త్వమైనందుననే, పరమ భౌతిక శక్తిని తన నుండి తన బాహ్య స్థితికి నిర్గమింప చేసెను. ఇక తన కన్యమై గల విషయాదులతో పున: తనకే అవసరమున్నది? సాక్ష్యం - విముక్త్యాత్మలైన పరమ యోగులు నిష్ప్రపంచకులై యున్నారు!! అనగా పరమాత్మ నిష్ప్రపంచకుడైనందున!

తన ఆత్మాంశులైన మనీషాత్మల సంరక్షణలకు + తనలో = పరమాత్మలో - సంలీన మొందించుటకు = విముక్తికి - తన సాక్షాత్ = తుల్య - అభివ్యక్తియైన శ్రీవిష్ణు భగవాన్, విభవము లెత్తుచున్నాడు అనగా అవతరించుచున్నాడు! పరమాత్మలో ఐక్యమొందించు చున్నాడు!! సంజ్ఞాపన, సంహారక - విభవములైన శ్రీరామ శ్రీ కృష్ణాదులు. సంజ్ఞాపనా విభవములైన = బోధనాత్మక అవతారములైన శ్రీ దత్తాత్రేయులు = శ్రీ దక్షిణామూర్తి శ్రీ ఏసుక్రీస్తు , శ్రీ నృసింహ, సరస్వతి, శ్రీ శిరిడి సాయి - ఇత్యాదులు.

శ్రీ శిరిడి సాయి యందున్న అనన్యానురాగమును నేను పరమాత్మగా కొనియాడుచుందును. కాని, శ్రీసాయి - పైన అన్నట్టు, శ్రీ విష్ణువు యొక్క బోధనాత్మక విభవం! శ్రీ సాయి అనేవారు ప్రతి పైసాకు పెద్ద ఫకీరుకు లెక్క చెప్పాలి - అని! పెద్ద ఫకీరు = పరమాత్మ! అనగా ఋతమునకు సత్యమునకు!

ఒక సందర్భంలో, గదాధరుని = శ్రీరామకృష్ణ పరమ హంసను, గదాధర్ పూర్వాశ్రమ నామధేయం. వారిని భగవంతుని వద్ద = పరమాత్మలో - ఐక్య మొందించాను అని చెప్పారు. అది శ్రీ పరమ హంసగారి నిర్యాణ దినం. పైన అన్నట్టు - శ్రీవిష్ణువు భక్తులను, ముక్తులను (= యోగులను) - పరమాత్మలో సంయోగ మొందించును! అనుటకు - సాక్ష్యం!

తమిళనాడు మహాభక్తులైన నాయన్మార్లలో, ఒక నాయన్మార్ల దంపతులు కారణాంతర, మనస్తాపం చేత విడివడగా, శ్రీ శివ భగవానుడే దౌత్యం

- నెఱపి సమైక్య పఱచెను! క్రితం అన్నట్టు -సాక్షాత్ చరిత్ర! శ్రీ మహాశివభగవానైన పరమాత్మ ఇలా ప్రవర్తించునా? - భక్తాగ్రగణ్యులకు దాసుడను! అని భగవంతుడన్నది ఎంత సత్యం!

శివం అనగా, జ్ఞానము; పరమ శుభము. ఈ అర్థాలే కావు. లోగడ అన్నట్టు - జలం అనీ అర్థం. జలమే కదా హిమ ఘనం. రవ్వంత వేడికే - ద్రవించి స్రవిస్తుంది. అలా, శ్రీ శివుని తత్త్వం అత్యంత మార్దవ మైనట్టిది! శ్రీ విష్ణుతత్త్వం దార్ఢ్యమైనట్టిది అలా వారు తెలిసి వర్తించుట కాదు. వారికి తెలియకయే ఏర్పడిన స్వభావం. హేమం లోహములలో రాజలోహం. మృదువైన లోహం. కాని మహోష్ణమునకే ద్రవించును. ఇట్టిది శ్రీవిష్ణు తత్త్వం!

శ్రీ శివతత్త్వం అట్టి మృదులతత్త్వం = జలము + మెత్తనైనట్టిది. కనుకే అసుర శీలురు శ్రీ శివుని గూర్చి తపమొనర్చి సౌలభ్యంగా ఆశించిన వరములు పొందుచుందురు! ప్రజానీకం పై విజృంభించు చుందురు. ఇట్టి వారు అన్ని రంగాలలోను కోకొల్లలై వున్నారు ఈనాడు!

ఇలా హింసించు వారిని శ్రీ విష్ణువు సంహారకుడై ప్రభవించి నాశమొనర్చు చుండును! శ్రీ విష్ణువుని గూర్చి తపమొనర్చి వరమలుడుగక పోగా వైరము వహించుదురు. ఈనాడు ఇట్టి వారిని నానా సంఘటనలు ఘటింప చేసి వధించుచున్నాడు నిగూఢమై శ్రీ విష్ణు దేవుడు. ఇలా అపరశ్రీవిష్ణు పరమాత్మ ప్రబలుచుండగా, శ్రీ ఆది విష్ణు పరమాత్మ ఎందుకిట్టి తగులమి కలిగించుకొనును, ఆదియందే సర్వసాకల్య బంధములను తొలగించి కొనియుండగా!

అన్నట్టు - శ్రీ విష్ణువే శ్రీకృష్ణుడై - శ్రీసాయియై - తదితర విభవ రూపములై భువిలో ప్రభవించుచు, పరమాత్మగ వచించుటకు అధికారులై యున్నారు.

యోగియైన మనీషాత్మ తురీయస్థితి చెందినపుడు, అహం బ్రహ్మాస్మి అని వచించును! ఇక ఇట్టి విభవ పురుషోత్తముడైన శ్రీ కృష్ణుడు - అనుటలో అత్యంతార్హత కలదు! పరమాత్మమైనను. శ్రీవిష్ణు వైనను అదృశ్యులే! కాని శ్రీ

విష్ణువు విభవము లెత్తుట వలన శ్రీవిష్ణువును అంతటి దృఢతరమై పరమాత్మగా చిత్రించిన గాని తామసులు తమ మనస్సే ఆసనంపై అలంకరించుకొనరు! ఇరువరులకు భేదమెఱుగక సేవించ జాలరు!! ఏమైననేమి - పురాణాలు - తద్ కథలు మహా రసవత్తరంగా రచింప బడినందుననే భారతీయుల మనఃఫలకంలో ఉక్కు అక్షరాలతో లిఖించబడినది!! (శేష ఆసనం సర్పంవలె చుట్టుకొన్న మేదస్సు అందున్న మనస్సు)

ఋతము - సూనృత మేమనగా, పరబ్రహ్మం తన ప్రమితియైన పరమ ప్రజ్ఞానస్థితికి అత్యంత భిన్నమైగల శాక్తిక స్థితిని తన నుండి నిర్గమింపచేసి నెమ్మది = ప్రశాంతి - కలిగినందున మహోన్నతానంద స్థితిలో మగ్నమై యున్నది!

అనగా నెమ్మదియే = ప్రశాంతియే. మహా మహీయస ఆనందం! అట్టి స్థితిలో అచలమై = స్థైర్యమై - యున్నది! విముక్తాత్మలను తనలో తల్లీనపఱచుకొనెడి తన అంశమైన పరబ్రహ్మమే పరమాత్మం! పరబ్రహ్మమైన తన బాహ్యస్థితిలో ఓంకారాది సాకల్య వ్యాపక విశ్వప్రాకృతిక స్థితియే విజ్ఞానాత్మం. అవగాహనకు - మనస్సు, బుద్ధి, చిత్తము - మనస్సే అయినట్లు తద్ త్రివిధ స్థితులు పరబ్రహ్మమే!

దైవముల కున్నట్టి శాక్తిక అనంత ఆకాశాలు వారిలోకములే! కాని ఆలోకములందు ఎట్టి ఆకృతులతో లేరు!

శ్రీ పరమేశ్వరికి ప్రధాన అంబరము = ప్రథమమైన శబ్దగత శాక్తిక ఆకాశం - సాకల్యమే రూపం! ఆమె శక్తి తదాకాశ కేంద్రకంలో అధికమై ఆవరించి ఉన్నా మృగరాజైన సింహం మీద శ్రీ పరమేశ్వరుని సహితమై ఆసీను రాలై లేదు, మహిళా రూపంతో! ఆమె పరాక్రమ శక్తి విశ్వవ్యాప్తమై గగన గత దేవతలలో + భువిగత చలాచల స్త్రీ పురుష జీవాళిలో స్థితమై యున్నది. అలా నిక్షిప్తమై వారి వారి దైహికాదుల నిర్మాణం రీతి పరాక్రమింప చేస్తుంటుంది దార్ఢ్యత కలిగించి.

శ్రీ వినాయక స్వామికి మహత్తత్త్వం = మనశ్శక్తి - ఆకాశం సాకల్యమే స్వరూపం. ఆదైవం ఎట్టి కల్పిత స్వరూపంతో, ఏకాల్పనిక ఆసనం మీద శ్రీ - మతి, దేవితో (మతి = మనసు - అనెడి సతితో) ఆసీనుడై లేడు. ఆ దేవుని

స్వరూపమైన మానసిక శక్తియైన ఆకాశం విశ్వ వ్యాప్తమై భువిగత చలాచల ప్రాణికోటిలో స్థిరమై, ఆయా దైహిక నిర్మాణం రీతి మేదస్సు తత్ మేదో బలమట్లు ప్రవర్తింప చేస్తుంటుంది. ప్రవర్తిల్ల వర్తిల్లు తుంటుంది.

శ్రీ బ్రహ్మదేవునికి సత్యలోకం. అనగా సృజనాశక్తి గత ఆకాశం సాకల్యమే ఆకారం. ఆ దైవం ఎట్టి కల్పిత ఆకారంతో, పద్మం ఆసనం మీద సారస్వత ఆకార సరస్వతీ దేవితో ఆసీనుడై లేడు. సత్యలోక సృజనాశక్తి విశ్వవ్యాప్తమై భువిగత చలాచల జీవజాలంలో నిక్షిప్తమై వారి వారి దైహిక నిర్మాణం రీతి సంతానోత్పత్తి కావిస్తుంది. శిల్ప కళలు = చిత్రకళలు = యాంత్రికాదులు సృజన మొనర్చును. ఇలా నైక సృజనలొనర్చుతాయి.

శ్రీవిష్ణుదేవునికి వైకుంఠ లోకం తద్‌లోక గత స్థితిశక్తి + వ్యాపకశక్తి, సాకల్యమే ఆకృతి. శ్రీవిష్ణువు కాల్పనిక ఆకారంతో గరుడాసనం మీద + శేషశయనంపైన, స్థితిశక్తి శ్రీ లక్ష్మీ దేవితో ఆసీనుడైగాని, శయనించిగాని లేడు. తద్ స్థితిశక్తి + వ్యాపకశక్తి - విశ్వవ్యాప్తమై భువిగత చలాచల జీవగణంలో ఆవరించి వారి వారి దైహికశక్తి, మేదోబలం, నిర్మాణ, రీతి ఆర్జించుట, విస్మరించుట, అగును.

ఋతము : శ్రీ శివభగవానునకు కైలాసం. తద్ సాకల్య ధావళ్య కైలాస గత హిమశక్తియే శ్రీశివ భగవాన్‌రూపు. శ్రీ శివ భగవాన్ శ్రీ శివానీ దేవితో తన కాపాదించిన రూపుతో వృషభ వాహనంపై ఆసీనుడై లేడు. తన జరామరణ శక్తి విశ్వవ్యాప్తమై భువి జీవవర్గాలలో, వారి వారి + వాని వాని దైహిక నిర్మాణమట్లు, వృద్ధాప్యం + మరణం ఆవరింప చేస్తుంటుంది!

ప్రతి దైవము, క్రియా శక్తి స్వరూపంతో ఆయా జీవ సముదాయంలో నిభృతమొంది చేష్టించు చున్నారేకాని, తమ శాక్తికవ్యోమ రూప లోకాల నుండి ఎట్టి కార్యము లొనర్చుట లేదు. వారి వారి దైవస్వరూపాలైన పరమ పవిత్రశక్తులతో విశ్వవ్యాప్తమై పూర్ణీ భవించి ఉన్నందున, రాగులయెడ, యోగులయెడ, అనుక్రోశులగువేళ అక్కడికక్కడే సాక్షాత్కృతు లగుచుందురు!

ఆయా దైవముల క్రియాశక్తినే వారి వారికి సతీరూపంతో కల్పించారు!

అలా చిత్రించారు!! శ్రీ పరమేశ్వరి కల్పాంతంలో - అగ్ని జ్వాలలచే, దహింప చేయును. ఆ సమయంలో శ్రీ పరమేశ్వరుడు - తన శివశక్తితో అనగా జలశక్తితో - విజృంభించి చల్లార్చి వేయును! మఱే ఏదైవమూ అంతటి విలయు ప్రలయాగ్నికీలలను ఆర్పజాలదు! కనుకే శ్రీ పరమేశ్వరికి పరమేశ్వరుని పతిగా కూర్చారు పౌరాణికులు!! ఈకల్పన కేవలం వారి భక్తియే! మానవులాది జీవ విభాగం దంపతులై జీవించు చున్నందుకు పౌరాణికులు లింగమే లేని దైవములకు తమ భక్తి తృప్తమునకై = తనివికై = దాంపత్య యుగళమును = జంటను · కల్పించుకొన్నారు!

అన్నట్టు - మనలో, మన వెలుపల, నలువైపుల, సర్వే సర్వత్ర - పరమ దైవములు తమ ఉనికిచే నిండారి భాజిల్లు చున్ననూ, అతులిత అనుచింతన గల = సాటిలేని నిరంతర స్మరణ గల అనురాగం వలననే - అనుకంపించు చున్నారు. అనగా కారుణ్యంతో కదలిపోతున్నారు! కఱగి ద్యోతిన్నున్నారు = సాక్షాత్కరిస్తున్నారు!!

దైవరాగం = ప్రేమ. భక్తి భావం! అనగా గుణవృత్తి. అట్టి గుణ వృత్త్యున్నతిచేత స్వీయ హృదయం ద్రవించుటచేత, తద్ ప్రవంతీస్పర్శకు - స్వభావతః పరమ విశుద్ధాత్మలైనందున అత్యంతానుకంపితులై అనుగ్రాహకులగు చున్నారు. మహోన్నత దైవములే! తనరవచ్చు భక్తియోగం తమశ్శీలాంశమై. (తనరవచ్చు = కావచ్చు) అది తన హృదయంతో ద్రవించి దైవాన్ని ద్రవింప చేస్తుంది!!

విశుద్ధాత్మలైన పరమ దైవములకును పరిశుద్ధాత్మయైన పరమాత్మకును ఎంత వ్యత్యయం అనగా - రామణీయకమైన భాస్వంతుని వెన్నెల వెలుగునకును, తెల్ల తెల్లని మేఘమాల కప్పిన లావణ్యమైన చంద్ర చంద్రికలకును అలరారు వ్యత్యాసమే!! కనుక పరమాత్మసామ్యులే!

మనము - నవ విధ మాయామయ శాక్తిక ఆకాశాలు మూసిన పరమాత్మాంశులము! అయియున్ననూ - జీవసముదాయంలో మనమే పరమాత్మకు

అభివ్యక్త్యాత్మలమని ఖ్యాతాభిధానం! ఎందుకనగా. మనలో ప్రత్యేక మనీషా విభాగం నింపారియున్నది.

పరిపూర్ణమైన భక్తికి మఱొక సాక్ష్యం. సహజముగా శ్రీవిష్ణు పరమాత్మ తేలికైన తత్త్వం కలిగిన దైవం కాదు! అట్టి ప్రథితమైన తత్త్వం కలిగిన శ్రీ స్వామి శ్రీ విష్ణు చిత్తులను తనయందున్న అసదృశ రాగానికి, అభిమానించి శ్రీ శివపరమాత్మ తన నాయన్ మార్ భక్త దంపతులకు దౌత్యం నెఱపిన లాగా, మధురై రాజవర్యుని సభలో పరబ్రహ్మాన్ని గూర్చి విశదీకరించుటకు (శ్రీ విష్ణు చిత్తులను) పంపుటకై, రాజగురువు శ్రీ సెల్వనంబి స్వప్నంలో దర్శన మొసగి శ్రీ ఆళ్వార్ ఆగమనాన్ని తెలియ జేసెను దూతవలె! ఇలాగే మఱొక ఆళ్వార్ పరమ చరిత్ర సంక్షిప్త వివరణం.

శ్రీవిష్ణు చిత్తుల వంటి పరమ ప్రసన్న హృదయులు. పవిత్ర నామధేయం శ్రీ విప్రనారాయణులు! వీరికి, శ్రీ తొండరడిప్పొడి ఆళ్వార్ అనెడి యశోనామం! అనగా - భగవద్భక్తుల పాదధూళి. ఆళ్వార్ - అనెడి ప్రసిద్ధ నామధేయం! జవ్వనం జాలుకొనుచున్న ప్రాయం.

అయినను - తన పుష్పవనంలో పుష్ప ప్రచయనం, అనగా చేతితో పూలు గిల్లి -మాలలు కూర్చి శ్రీరంగం శ్రీ రంగనాథుల కర్పించి అర్చించుట + అనవరతం కన్నులు మూసి శ్రీ స్వామిని మానసికంగా దర్శిస్తూ, శ్వాసలా స్మరించుట - వినా ప్రపంచమే తెలియని వారు!

ఇలా నిండుకొన్న మనోనిలయంలో తదితర ప్రాపంచిక విషయాలకు ఆసక్తి చోటు - ఎక్కడున్నది? వెండి ఏ ఋజు భక్తునికి ప్రాపంచికానుబంధ ముండగలదు? బంధు మిత్రాదులతో సైతం నాలుక వరకే! ఇట్టి సంబంధం గ్రహించి వారే తెగిపోతుంటారు. క్రమక్రమంగా! ఒక వేళ అంతటి భక్త చిత్తునకు పుత్రాది సంతతి ఉన్న బంధువర్గ అనుబంధం వారు వీడరు కదా!!

కాగా - ఉఱైయూరును రాజధానిగా ఏర్పఱచి చోళరాజు ఆ ప్రాంతాన్ని పాలించు చుండెను! ఆ రాజసభలో - నవయువతి ప్రసిద్ధి పొందిన ప్రముఖ నర్తకి

అయిన దేవదేవి, తన జ్యేష్ఠ సోదరి దేవితో కలిసి నర్తించి, రాజు సన్మానించిన బిరుద పదకం వ్రేలాడగా వర్ణకంఠ హారంతో + గొప్ప ధనరాశితో - తిరిగి వస్తుండగా, శ్రీ రంగనాథుల మహాలయం ప్రక్కన కావేరీ నదీ ఘట్టమందు పేరెక్కిన శ్రీ ఆళ్వార్ సౌందర్యమైన పుష్పవనం చూచి పోవుటకై వనంలో ప్రవేశించగనే అందాల కుటీరం ముంగిట హేమసమశోభతో, మనోరమ మైన యౌవనకోమలత్వంతో భక్తోన్నతి కూర్చుకొన్న తేజస్సు తొంగి చూస్తున్న పవిత్ర వదనంతో దర్శన మయ్యారు శ్రీ ఆళ్వార్.

• సౌమ్యమైన వెన్నెల సొగసు కురిసే పూర్ణిభవించిన చంద్రబింబమే దిగివచ్చినదా అన్నట్టు సోయగం జాలువాఱుచున్న దేవదేవి సౌందర్యానికి ముగ్ధుడై నయనము లప్పగించి వీక్షిస్తూ మదనుని స్వర్ణ ప్రతిమలా నిశ్చలంగ అయి పోయారు శ్రీ ఆళ్వార్!

దేవదేవి శ్రీ ఆళ్వారులను దర్శించగనే విశ్వంలోని సోయగం సాకల్యం శ్రీ ఆళ్వారై రూపెత్తినట్టు హృదయమను ఇనుప పెట్టిలో - పెట్టి తాళం బిగించి భద్రంగా దాచిన కన్యాశీల హృదయం - ద్రవించి కనుంగవలోని దృగ్రూపంగా వ్యాపించు చుండగా దర్శిస్తూ నిటారుగా నిలచి కైరవం నవ్వుచూ అనగా తెల్లకలువ పూచుచూ - నాథుడైన చంద్రుని దర్శిస్తున్నట్టు వదనం పుష్పించుచుండ అట్టే నిలబడిపోయినది! సహస్రతంత్రీ బృహత్ మేదోవీణలో, ఎన్నెన్నో మహాసభలలో, ఎందఱెందఱో సంవృద్ధి అయినట్టి శ్రీపతుల మహోత్సవాలలో , రాజసభలో, ఎందఱో సౌందర్య పురుషులను మనసా కన్నెత్తి చూడక ఎన్నో ప్రలోభాలను లక్ష్యపెట్టక, ఎన్నో నృత్య ప్రదర్శనలిచ్చిన నేను, సౌజన్య నాథునితో పరిణయమాడి, సౌవ్రత్యశీలనై మహనీయ జీవితం గడపాలనెడి లక్ష్యంతో కన్యనై కాలం గడపిన నాకు - సౌమ్యమైన భక్తగణ్య ఆళ్వార్ - వెదుకుతూ ఎదురు వచ్చిన పుణ్యాఫలం కాబోలు! అను - తలపుల రాగములు శ్రుతమౌచుండగా - శ్రీ ఆళ్వార్‌ను నయనోత్సవంగా ఆలోకిస్తున్నది!

సోదరి దేవి, చెల్లెలి ధోరణి సాహసంగా = దుడుకు తనంగా - భావించి

వెడలిపోయినది. దేవదేవి సేవకి వచ్చి - అమ్మగారూ! అక్కగారూ వెళ్ళారు! అనగానే ఆ! అని మేల్కొనినది. శ్రీ ఆళ్వార్ సైతం బాహ్యస్థితికి వచ్చారు ఆసేవకురాలి స్వర స్వనానికి!

దేవదేవి - శ్రీ ఆళ్వారుతో స్వామీ! తమకు నా సర్వసంపూర్ణ ప్రేమ పూర్వక జోహార్లు!! అని - పాదాలంటి నమస్కరించినది. చేయి పట్టుకొని అనురతి మత్యున్నతితో ఆమె పల్లవములాంటి హస్తమును శ్రీ ఆళ్వార్ మృదుల కరమునకు జంటించి పట్టించుచూ, మీ అందాల పుష్పవనంలోని, వేదికను అలంకరించండి! రండి!! అని జంటగా కొనిపోయి ఆసీనులను చేసినది.

శ్రీ ఆళ్వార్ శిరంవంచుకొని ఆసీను లయ్యారు!

ఆమె - స్వామీ! మీ కమలాక్షులతో నా నర్తనాన్ని వీక్షిస్తూ ఆస్వాదించండి! అని - చిబుకం పట్టి = గడ్డం పట్టి పైకెత్తినది! వివిధ భంగిమలతో నర్తించి శ్రీ ఆళ్వార్ ఒడిలో తటాలున వచ్చి ఆసీనురాలైనది. మోమును శ్రీ ఆళ్వార్ వైపు త్రిప్పి, వదనమును పలుమార్లు ముద్దాడినది!

ఆమె వలపులొలికే కొంగ్రొత్త ముద్దుల తాకిడికి శ్రీ ఆళ్వార్ ఒడలంతా పులకరించి పోయింది! ఆ పాదమస్తకం ఏదో తెలియని వినూత్న శక్తి ప్రాకుతున్నది!! ఆ మార్పును గమనించి శ్రీ ఆళ్వారులను పట్టుకొని లేపగనే ఆమెను కౌగిలించుకొనెను!

ఆమె సైతం కౌగిలించుకొన్నది. మెల్లగ విడివడి తన భుజం మీద శ్రీ ఆళ్వార్ చేయి వేసుకొని వెలికరుదెంచి తమ శకటంపై నెక్కించుకొని సేవకితోసహా తమ స్వగ్రామం తిరుక్కరంబనూర్ లో స్వగృహం చేరినది!

రోజూ శ్రీ ఆళ్వారును దేవదేవి, దేవుని ఆరాధించే లాగా రెండు వేళలా పన్నీరుతో స్నానమాడించి చందనాది పరిమళ లేపనము లలది, జరీపట్టు వస్త్రములను కట్టబెట్టి - పంచ భక్ష్య పరమాన్నములను ఆహారింపిస్తూ - హంసతూలికా తల్పముపై జంటగా పరుండి రతిక్రీడ లాడుచూ నిదురింప చేసి నిదురించు చుండెడిది! పగటి వేళ ఊయలపై కూర్చుండబెట్టి - ఊపుతూ

నాట్యమాడు చుండెడిది!!

తియ్యతియ్యని సోయగాలతో తీర్చుకొన్న వైభవోపేతమైన తన గదిలో ఇలా దేవదేవి నలపార వినోదించు చున్నది! మొదటి రోజు పొరబాటు! రెండవ రోజు అలవాటు! అనునట్లు, శ్రీ ఆళ్వార్ వెచ్చని స్త్రీ కౌగిలిలో బాగా బిగుసుక పోయారు! అందుకే - విరాగి, స్త్రీకి ఆకాశ దూరంలో ఉండాలని శాసనం.

ఋతము - లోన దేవదేవి శ్రీ ఆళ్వారును ఎంతో గౌరవోన్నతంగా ప్రేమించు చుండగా, వెలుపల శ్రీ ఆళ్వార్ వచ్చునపుడంతా - పుత్రికకు తెలియకుండా తల్లి - దాసికదా, ఆమె అంపుపెట్టుచుండెడిది. ఓర్వలేక శ్రీ ఆళ్వార్ పెద్దలప్పగించిన ఆస్తిని విక్రయించి, వచ్చిన సొమ్మును వెచ్చి ఆమె ఒడిలో పోసేవారు!

దేవదేవికి తెలిసి, తల్లితో - నాట్యంలో వచ్చిన లక్షలాది డబ్బు చాలక నన్ను వేశ్యగా అమ్ముకొని ఆర్జించాలని చూస్తున్నావు! నీ నీచమైన వేశ్యాబుద్ధి విడువలేదు. ఇలా నానా రకాలుగా చీవాట్లు పెట్టి నీ భోగం పోటు మానుకోకుంటే ఇల్లు విడిచి వెళ్ళిపోతాను అని, నిక్కచ్చిగా చెప్పినది!

అయినా మానలేదు. ఒక రోజు నిజంగా శ్రీ ఆళ్వారుతో కలసి గృహం విడిచి వెళ్లి పోతుంటే కాళ్ళు పట్టుకొని ప్రాధేయ పడి ఆపి వేసినది! అయినా వేశ్య అలవాటు, పీడించి సంపాదించిన అభ్యాసం. శ్రీ ఆళ్వారును యథారీతి పీడించ సాగినది.

శ్రీ ఆళ్వార్ భాగ్యాదులు విక్రయించినదెల్ల ముసలి వేశ్యఒడిలో దాగిపోయినది! చిన్న కాసైన మిగులు కాలేదు! వట్టి చేతులతో వస్తుంటే - ఒకరోజు, సాములూ! మీఇక, రావద్దండి! వెళ్ళిపొండి! అని - నిర్దాక్షిణ్యంగా మాటలతోనే గెంటివేసినది!!

బయటికి వెళ్ళిపోయారు. ఎక్కడికి వెళ్ళాలో తోచలేదు! దేవదేవియే జీవిత సర్వస్వమని విశ్వసించినందుకు వీథులపాలయ్యారు. దైవం లేదు. దైవస్మరణం

లేదు. దేవ పుష్పవనమూ లేదు. వృద్ధ భోగందాని పీడింపులకు భాగ్యమంతా తెగనమ్మివేశారు. ఏ ఆధారమూ లేదు. దిక్కుతోచక మెల్లగా నడుస్తున్నారు. అలా పోతుండగా ఒక పుష్పవనం ఎదురైనది.

అది ఊరి మధ్యలో ఉన్నట్టిది. లోనికి వెళ్ళగా పాడుగాటి శిలా ఆసనం కనిపించినది. దానిపై పడుకొన్నారు. రేయింబవలు అదియే ఆశ్రయమైనది. ఆ కలికి కొలనులోని నీళ్ళే ఆహారమైనది. స్వాపం లేదు. స్నానం లేదు. (స్వాపం = నిదుర) కట్టుబట్టలంతా బాగా ముఱికైపోయినవి. గడ్డం మాసిపోయినది. తలనీలాలు చిందఱ వందఱై పోయి - కన్నులు అంగుళంలోతున పీక్కుపోయి - పిచ్చివానిలా మాఱిపోయారు!

దేవదేవి, తల్లిని ఇంత + అంత తూలనాడలేదు. తాను సైతం సమంగా ఆహరించుట లేదు. ఎక్కడెక్కడో వెతకించినది. ఆచూకి దొరకలేదు. బాల్య మాది నృత్యంలో ఆర్జించిన - సర్వసాకల్య సంపదలో తల్లివాటా పుచ్చుకొని, నిల్వ అప్పగించుమని హోరా హోరిగా, ఎడతెఱపిలేకుండా వాదులాడుతున్నది!

ఆకస్మికంగా నూతన వ్యక్తి ఒకరు అరుదెంచి శ్రీ ఆళ్వార్‌గారి సేవకుడను. ఈ బంగారు గిన్నెను మీకిమ్మని పంపారు! ఊరి నడుమ పూలతోటలో ఉన్నారు.

అనగనే - దేవదేవి- వారెక్కడున్నారు? బంగారు గిన్నె వద్దు! నాణ్యాలు వద్దు! వారికే ఇచ్చి, ముందు వారిని పిలుచుకొని రండి!

తల్లి - అయ్యో! గిన్నె పుచ్చుకొననిదే వారు రాలేరు! ఆ గిన్నె ఇట్లిమ్ము! అని - పుచ్చుకొని - ఎవరూ ఏమీ అనలేదు! వారే రావడం మానేశారు. మేమందఱం రమ్మంటున్నామని వెంట బెట్టుకొనిరా!

దేవదేవి - ముందు ఆ గిన్నె ఆయన వద్ద ఇచ్చి పంపు! అని లాగి తీసికొనపోగా-

తల్లి - చివాలున లేచి - తీసికోకుంటే వారు రారు! అని లోనికి వెళ్లినది.

అతడు - అవునండి ! వెళ్ళెను.

వెళ్ళి శ్రీ ఆళ్వారుతో - తమరిని దేవదేవి తల్లి - అందజూ రమ్మంటున్నారు.

శ్రీ ఆళ్వార్ - ఆ మాట వినగానే, తటాలున లేచారు. ఆ వ్యక్తి కనిపించలేదు! వెళ్ళాడని భావించి - లేచి తూలుతూ మెల్లగ నడచి దేవదేవి గృహం ముంగిటకు వెళ్ళగనే - నిరీక్షిస్తుండిన దేవదేవి బోరున ఏడుస్తూ - నా స్వామీ! మీరుండిన స్థితి ఏమిటి? ఈ వేషమేమిటి స్వామీ! కౌగలించుకొన్నది! బహిరంగ వీధి. స్ఫురించి గృహంలోనికి కొంపోయి తన గదిలో చేరినది.

గడ్డము సంస్కరింపించి పన్నీరుతో శిరఃస్నానం కావించి నీలాలు సంస్కరించి కస్తూరీ తిలకం దిద్ది నూత్నజరీ పట్టు వస్త్రం కట్టించి పరిమళ ద్రవ్యములు లేపించి షడ్రసోపేతములతో భుజింపించి హంస తూలికాపాన్పుపై పవళింపచేసినది!

ప్రభాతోదయం, ఆరాధనకు శ్రీరంగనాథుల అర్చక నంబివర్గం శ్రీస్వామి గర్భాలయం ప్రవేశించారు. అభిషేకించుటకు చూడగా, పెద్ద బంగారు చందనపు గిన్నె కానరాలేదు. వెంటనే కోవిల తిరుప్పని పిళ్లైకి తెలిపారు. అందటిని వివరంగా విచారించారు. కడకు హేళనకు గుటి అయియున్నందున - వేశ్యకియ్యడానికి ఆళ్వారే అపహరించి ఉంటారు! అని - నిర్ణయించి, రాజుకు తెలియజేశారు.

భటులు దేవదేవి గృహానికి వచ్చారు. తల్లి కనిపించినది. ఆళ్వారులను పిలవండి. స్వామి శ్రీ రంగనాథుల బంగారు గంధంగిన్నెను దొంగిలించి మీకిచ్చాడు! రాజు నిన్ను, ఆళ్వారును గిన్నెతో సహా బంధించుకొని రమ్మని ఆజ్ఞాపించారు!

(అందటి మనసున ఏదో తెలియరాని మహచ్ఛక్తి శ్రీ ఆళ్వారును అపరాధిగా బోధిస్తూ పురికొల్పుతున్నది ప్రత్యక్షంగా అపహరించడం చూచినట్లు)

తల్లి - ఆళ్వార్‌గారి సేవకుడని ఎవరో తెచ్చి నా వద్ద ఇచ్చారు. లోనికి వెళ్లి గిన్నె తెచ్చి అప్పగించినది.

దేవదేవి శ్రీ ఆళ్వారును వెంటబెట్టుకొని వచ్చినది. వారితో ఈ అమాయక

భక్తులా ఆలయంలోనికి వెళ్ళి శ్రీస్వామి ఎదుటనుండి, వారు ప్రాణానికి ప్రాణంగా ఆత్మప్రదంగా సేవించే శ్రీస్వామిసన్నిధి నుండి, అపహరించి తేగలరు?

ఎవరో ఆయనగారిని అపరాధిగా చేయడానికి ఈ మహాదుష్కార్యం చేసి మా తల్లి వద్ద ఇచ్చి వెళ్లారు! ఆయన ఎవరో, ఎక్కడున్నారో, ఆయన ముక్కూ ముఖం మాకు తెలియదు! వస్తువు చేరింది కదా! ఇక దోషులు కానట్టి వీరిరువురూ రాజుగారి వద్దకెందుకు బంధీలై రావాలి?

రాజభటులు - తల్లిని + శ్రీ ఆళ్వారును రాజు వద్దకు కొనిపోయారు.

రాజు - న్యాయసభను చేర్పించి భటులను విచారించెను.

భటులు - ఆళ్వార్‌గారిని అపనిందపాలు చేయాలని ఎవరో గిన్నెను తెచ్చి ఆళ్వార్ గారి సేవకుడను. వారు మీకిమ్మని తల్లి వద్ద ఇచ్చి వెళ్ళారని దేవదేవి తెలిపినది.

న్యాయాధికారి - శ్రీ ఆళ్వార్ గారితో - మీరు, ఏమి చెప్పదలచారు?

శ్రీ ఆళ్వార్ - దేవదేవి తల్లి నన్ను ఇక తన ఇంటికి రావద్దని చెప్పారు. ఈ విషయం దేవదేవికి తెలియదు. ఆమెకు తెలియక వెళ్ళిపోయాను.

రాజు - అటువంటి కులంలో జనించరాని జ్ఞానవతి! ఆమె లక్ష్యానికి పొరబాటుగా శ్రీ ఆళ్వార్‌గారిని ఎన్నుకొన్నది!

న్యాయాధికారి - ప్రభువులవారు సత్యం గ్రహించారు! చెప్పండి! స్వామీ!

శ్రీ ఆళ్వార్ - నేను విశ్వ పితృమూర్తి శ్రీరంగనాథుల పవిత్ర పాదసేవ కుడను! నాకేసేవకులున్నారు? ఎవరో ఒక అనభిజ్ఞుడు నన్ను దేవదేవి తల్లి రమ్మన్నారు! అని - తెలిపి తిరిగి చూచేసరికి అదృశ్యు డయ్యెను! (అనభిజ్ఞుడు = తెలియని వాడు) ఇంతకు వినా ఏదీ తెలియదు!

న్యాయాధికారి - తల్లిని, నీవేమి చెప్పదలచావు?

తల్లి - అంతే ప్రభూ! ఆళ్వార్‌గారి సేవకుడను. వారు పంపారు! అని -

గిన్నెనిచ్చి వెళ్ళిపోయారు. వెళ్లుతుంటే ఆళ్వార్ గారిని రమ్మని చెప్పండి! అని - చెప్పాను! ఆ పిమ్మటే - ఆళ్వార్‌గారు వచ్చారు! మరుదినం ప్రొద్దున 7, 8 ఘడియలకు రాజులవారి భటులు వచ్చారు!!

న్యాయసభ - ముక్త కంఠంతో, ప్రభూ! పరమ భక్తులైన శ్రీ ఆళ్వార్‌గారు, అపచారం శ్రీస్వామికి చేయడం తనకు చేయడమే అవుతుంది! ఇందులో ఎవరికీ తెలియరాని నిగూఢత దాగున్నది. ప్రభూ! (Mystery = that is Enigma. It has been very secret to know any thing about it)

రాజు - మా నిర్ణయం రేపటికి తెలుపగలం! అమాత్యులవారు రేపు ఉదయం సభా కాలానికి సభ ఏర్పాటు చేయించగలరు!

శ్రీస్వామి రంగనాథులు - రాత్రి, రాజు స్వప్నంలో దర్శనమొసగి - రాజా! దేవదేవి నుండి అమాయకుడైన మా పరమానురాగ చిత్తుని విముక్తు నొనర్చుటకు మేమే గిన్నెను తల్లివద్ద అతని సేవకుడనని ఇచ్చాము! - అదృశ్య మయ్యెను.

రాజు - మఱుసటి రోజు సభలో, రాత్రి శ్రీవిష్ణు పరమాత్మయైన శ్రీరంగ నాథులు స్వప్న దర్శనమొసగి, వారే - తమ భక్తాగ్రవృత్తులు పరమ అమాయక చిత్తులు, అయిన శ్రీ ఆళ్వార్ గారిని ఆమె నుండి విముక్తు నొనర్చి తమ సేవలో యథా రీతి సాగుటకై వారిసేవకుడుగా చెప్పి గిన్నె తల్లి వద్ద ఇచ్చినట్లు వివరించారు!

రాజు - పరమేశ్వరులైన శ్రీ రంగనాథులే, భక్త సేవకుడనని తెలుపుకొనగా - మనమేపాటి వారం? వారి అత్యున్నత దైవానురాగం వలన మాకు లభ్యముకాని భగవద్దర్శనం స్వప్నంలో నైనా ప్రాప్తించినది!

వారెంత విశాల భక్తశిష్టులో! ఎంత విమల రాగశ్రేష్ఠులో! మనకు అనవగాహనం! మనం పొరబాటుగ చేసిన దోషానికి మా మూలముగా న్యాయసభ మూలముగా - వారికి క్షమాపణలు తెలుపుకొంటున్నాము!

ఇట్టి శ్రీ ఆళ్వారులగారిని మా పరంపరా రాజుల ముత్యాలు పొదిగిన బంగారు పల్లకిలో మన సౌధ ప్రాంగణం నుండి విశ్వనాథుల మహాలయ

ప్రాంగణమునకు వీడ్కోలొసగుచు ఊరేగింపుగా చేర్చవలసియున్నది!

అమాత్యులవారు ఇందుకు ఏర్పాట్లు చేయించి మనపురమంతా ప్రకటన చేయగల నిర్ణయం చేయించగలరు. మనతోసహా అందఱూ ఉచిత వాహనాలపై రాజమర్యాదలతో మంగల మేళాలతో వారి వెంట వెళ్ళి ప్రత్యక్ష శ్రీరంగనాథేశ్వరులను సేవించుకొని రాగలము.

రాజభటులతో - తల్లిగారిని వారి గృహానికి చేర్పించగలరు! భటులు ఆమెను చేర్పించి వచ్చారు.

అమాత్యులు - ఉత్సవం ఏర్పాట్లన్నీ చేయించారు!

రాజు అమాత్యులు ముఖ్యమైన న్యాయాధికారులు తదితర రాజాధికారులు వారి వారి ఉచిత వాహనారూఢులై, శ్రీ ఆళ్వారులు ఆసీనులైన బంగారున కూర్చిన ముత్యాల పల్లకి మేళ తాళాల వెనుక సాగుచుండగా వారు వారు తరతమమురీతి ఒకరి వెనుక ఒకరు సాగుతున్నారు ఊరేగింపు,గా! శ్రీవిష్ణు చిత్తుల ఉత్సవం సమమై సాగుతున్నది!!

పురజనులు + తదితరులు. పుష్పాలను వర్షిస్తూ భక్తశ్రేష్ఠులు శ్రీఆళ్వారు గారికి జే! శ్రీ రాజవర్యులకు జే! ఘోషలు చేస్తున్నారు!

శ్రీ ఆళ్వార్ పల్లకి ప్రధాన గోపురం ముంగిట ఆగినది! శ్రీ ఆళ్వార్ పల్లకి అవరోహించారు!

దేవదేవి - పుండరీకములను రెండు చేతులదోయిలి, నిండా శ్రీ ఆళ్వార్ శీర్షంపై వర్షించినది - పరిమళిస్తున్న బృహత్ ఖండ సుధాంశువును వెలిగించి! పునః, వెండి పుష్పపుటిలో నుండి శ్రీ కృష్ణ సురవల్లీ దళములను దోయిలి నిండా పట్టి శీర్షం మీద వర్షించినది! పునః శ్రీ శివద్రుమ - దళములను అలాగే స్వీకరించి వర్షించినది! పాదాల మీద చాగిలిపడి మ్రొక్కి పాదాలను స్పృశించి కన్నులకు హత్తుకొన్నది! (శ్రీకృష్ణ సురవల్లి = నల్లతులసి. పుండరీకము = తెల్ల తామర. శివద్రుమము = శివప్రియమైన మారేడు)

శ్రీ ఆళ్వార్ - పరమాత్మ శ్రీరంగనాథుల నిత్య పాదసేవలో నిరంతరము కాలము గడుపగలవు! అని - వంగి ఆమె పాదాలు తాకి నమస్కరించెను! ఇది ముముక్షుధర్మం!!

ఆమె - పరమరంగనాథుల సన్నిభులైన తమ మహోత్సవము దర్శించి ధన్యనయ్యాను! తమ ప్రబోధమే నా జీవిత పరమధ్యేయం! (బృహత్ ఖండసుధాంశువు = పెద్దకర్పూరపు గడ్డ, సురవల్లిశ్వేత దళములు = తెల్ల తులసీ రేకులు, ఇలా కృష్ణ తులసి + లక్ష్మీతులసి అని రెండు రకములు)

ఋతము - అర్చకవర్గం ఘనసారం = కర్పూరం - పరిమళం, చిమ్మగా వెలిగిస్తూ - మంత్ర పఠనంతో అక్షతలు చల్లుతూ, గంటలు వాయిస్తూ, కోవెల వాద్య ఘోషతో, శ్రీ ఆళ్వార్‌గారికి సుస్వాగతం! శ్రీశ్రీ రాజవర్యులకు సుస్వాగతం! శ్రీ సచివులుగారికి సుస్వాగతం! పలుకుతూ శ్రీస్వామి సన్నిధికి కొనిపోయారు!

ప్రజలు శ్రీస్వామిసన్నిధి చేరే వరకు శుభ ఘోషలతో పూలవాన కురిపిస్తూండినారు!

అర్చకులు - శ్రీస్వామికి ఆరాధనం చేస్తుండగా, శ్రీ ఆళ్వార్, శ్రీ స్వామి పాద పద్మముల క్రింద చాగిలి పడి లేచి, తేనెలొలికే తమిళంతో పామాలై పాడి శీర్షంపైకి రెండు హస్తములెత్తి ప్రణామ మొనర్చి, తిరుముఖ మండలం సన్నిధి కరుదెంచారు! తీర్థ ప్రసాదాలు, శఠగోపం పుచ్చుకొన్నారు!

రాజవర్యులు, అధికారవర్గం - అలాగే స్వీకరించారు. శ్రీస్వామిని మనసారా సేవించారు! శ్రీ ఆళ్వార్‌తో మాకు సెలవు దయచేయగలరు! అని నమస్కరించారు.

శ్రీ ఆళ్వార్ - ప్రతి ఒక్కరి పాదాలకు నమస్కరిస్తూ వారి పాద ధూళిని శీర్షమున స్పృశించుకొని - నేను విశ్వ ప్రభు - పాద పద్మాల ప్రపన్నను! దేశ ప్రజల సాధారణ ప్రజను! తామెల్లరకు నా ప [illegible] గయ పూర్వక కృతజ్ఞతలు! భగవంతుని కారుణ్యమైన సెలవు!!

అందఱూ నిష్క్రమించారు! శ్రీ ఆళ్వార్ శ్రీస్వామికి ప్రణమిల్లి అర్చక

వర్గమునకు నమస్కరించి సెలవు పుచ్చుకొని పుష్పవనంలోని ఆశ్రమం చేరారు!

చూచారా! త్వరగా ద్రవించని నైజతత్త్వ రూపులైన శ్రీ విష్ణుపరమాత్మ తన భక్తాగ్రగణ్యులకై దాసుడుగా, దూతగా - ప్రవర్తిల్లుటే కాక, రాజుల స్వప్నంలో సత్యాన్ని తెలియజేసెను! అంతటి క్రీడలతో వినోదించి అంటుకొన్న పాప పంకమును సైతం ప్రక్షాళనం కావించి పునీత భక్త చిత్తుడుగా సైతం స్వీకరించారు!!

భ.గీ.త. మోక్ష సంన్యాసయోగం - 66వ. శ్లో. నన్నే శరణు పొందిన పరిపూర్ణ ప్రపన్నునికి మోక్ష ప్రతి బంధకము లైన పాప రూపములు అనంతమై ఉండినను, నేను క్షయింప చేసెదను!! పాపము లెట్లు నశించునో - అని అతడు శోకించ అవసరము లేదు!

ఈ సత్య మెఱిగించుటకు ఇంత చరిత్రే సంక్షిప్తముగా నైనను వ్రాయని ఎడల ఎట్లు తెలియగలరు?

కాగా - గీ. విభూతియోగం - 10 + 11 - శ్లోకాలు. సతతం నాయందే ఏకాగ్ర చిత్తుడై నాలో విలీన మై యున్న నా భక్తుని స్వాభిప్రాయంలో భాసిల్లు చున్న నేను జ్ఞానమార్గమును పూర్ణానుకంపనంతో అనుగ్రహించెదను!!

అన్నట్టు - సర్వసంపూర్ణముగ స్వామి వశం కావాలి? పరమాణు ప్రాయముగా నైనను మఱుగే లేనియట్లు! క్షణ కాలమైనను మఱపే లేని యట్లు!!

అట్లు శ్రీ విష్ణుచిత్తులు పరిపూర్ణ ప్రసన్నాత్మ యైనందుననే, మధురై రాజసభలో శ్రీవిష్ణు పరమాత్మయే శ్రీవిష్ణుచిత్తుల మేదస్సున ప్రభాసిల్లి జ్ఞాన పూర్ణముగ ప్రసంగింప చేసెను! అంతేకాక విశ్వైక జనని శ్రీ గోదాదేవి వైవాహిక సమస్యను పరిష్కరించెను!! వెండి జీవిత సమస్యల పరిష్కర్తయై వారి ప్రవర్తయితయై యుండెను!!

ఋతము - భక్తులనగా ఎట్టి వారో ద్వైవిధ్య ఆళ్వారుల చరిత్ర వలన తెలుసు కొన్నాము. ఆ భక్తుల ధర్మమును స్మరించుచున్నాము!

సురభి అనగా గోవు. తన పాల పొదుగు నందలి - నాలుగు మార్గముల

వలన అమృతమునే అర్పించు కొనుచున్నది! అట్లే భక్తులు సైతం మనస్సు, బుద్ధి, చిత్తము, ఆత్మ - తమయందున్న ఈ చతురంశముల వలన అనురతిమతినే అర్పించుకొను చుండిరి! అనురతి యనగా సర్వసంపూర్ణమైన ప్రేమ!

మోక్షాపేక్ష సైతం లేని వారై పరమాత్మతో సంయోగమొంది జీవించు చుండిరి! పరమాత్మ మర్మ చరణములే తమ ధర్మ చరణముగా = ధర్మాచరణముగా - ఆరాధించారు! అలా ఆధ్యానించారు!!

పరమాత్మ వేఱు జీవాత్మ ఐన తాము వేఱని ఎఱుగని వారై మానసిక అనంత సంధానంతో పరమాత్మ ప్రసన్నతానుభూతి పొందారు! తమ కెఱుక లేకయే ఆనంత్యం పొంది పోయారు! ప్రసన్నత = సుముఖత. అనగా ఆనుకూల్యం. నైర్మల్యం!

భక్తి భావమనగా ఇట్టిది! భక్తి రస శతక, కర్తలు గతంలోని ఇట్టి భక్తులను పేర్కొనుచూ వారేమి చేశారు? వీరేమి ఇచ్చారు? అని గోజులాడుతూ - నన్నేల కరుణించవు? అనెడి ధోరణిలో రచించారు!

అన్నట్టు - తనలోనే ఉన్న - తానే అయి యున్న పరమాత్మను గోజారనేల? ఏమి చేశారని ప్రశ్నించనేల? వారు ఆ సదృశ అనురతి రసమును సర్వసంపూర్ణముగా అశరీర పరమాత్మకే త్రాగించారు! నిర్గుణ పరాత్మనే అనుకంపించి అనగా జాలినే జాలువాఱ చేయించి తనివి తీర క్రోలారు! తల్లీన మొంది పోయారు!! ఈ నగ్న సత్యాన్నే ఎఱుగ లేక పీడించి అడుగుటేల? పీడనం ఏర్పడుట వలన సదాతనము, అనగా శాశ్వతమగు గాలి - వేఱొక చోట కేంద్రీకృత మొందును. సదా తనను సైతం అనగా భగవంతుని సైతం అట్టి ఒత్తిడి స్పృశించదు! కారుణ్య కంపనలు కలుగవు!! కదలిరావు!

భద్రాచల రామదాసు సైతం కారాగారంలో - నీకిలా చేశాను అలా చేశాను అని శ్రీరామునికి ఆలయమాదులు నిర్మించినదంతా - తు - చ- నివేదించి నివేదించి విలపించినాడు! ఒత్తిడికి గాలి వేఱొక చోట కేంద్రీకృతమయ్యేలా భగవంతుడైన శ్రీ విష్ణు పరమాత్మ శ్రీరామలక్ష్మణుల వలె భద్రాచల పాలకుడైన

గోల్కొండ నవాబును రాత్రి నిదురలేపి (అనగా దర్శన మొసగి) ఆలయాది నిర్మాణములకు, నవాబు రెవిన్యూ =శిస్తు - వసూలు నుండి ఎంత వ్యయమొనర్చెనో ఆ మొత్తమును చెల్లించి రసీదు పుచ్చుకొని అదృశ్యు డయ్యెను!!

అనగా - సూర్యోదయమైన పిదప, ఆనాటికి శిక్షా కాలము పూర్తవుతుంది. అలా అనుభవించిన పిదపే, అంత వంతం లేక గోజారినప్పటికీ, తన్కై చెఱసాలలో మ్రగ్గినప్పటికీ, పరుల సొమ్ము అపహరించిన ఎనలేని నేరమునకు - దర్శన మియ్యలేదు!!

అగ్ని జ్వాలలో తెలిసి చేయి వేసినా + తెలియక చేయి పడినా కాలుతుంది! మఱి తెలియక చేయి పడినదని, దేవుడైన అగ్ని కాల్చరాదు కదా! సత్యమేమనగా - అగ్ని ఒక అచేతనమైన మహాశక్తి! లిప్తత అనగా చేరిక, లేనిశక్తి! కాల్చుట సహజ ధర్మము. కాగా

ఋతము - అగ్ని ఆత్మస్థితి సహితమయి యున్నా చైతన్య సహిత శక్తి కాదు! అనగా - ప్రాణము, జ్ఞానము లేనట్టిది! గ్రహములు సైతము ఇంతే! సంగతం = కలయిక, తాకుడు - లేనట్టివి! నిరుద్దేశము లైనట్టివి! ఆత్మస్థితి మాత్రం కలిగినట్టివి. ఆత్మస్థితి లేని ఏ అత్యల్పీయస జడరూప మున్నది? సర్వసాకల్య విశ్వమే, అన్నట్టు - ఆత్మస్థితిలోనే కదా నెలకొనియున్నది!

పరమ భగవంతుడు సైతం, పరమాత్మతో సర్వసంపూర్ణంగా నింపారి నిర్లిప్తత, కలవాడై యున్నాడు! నిర్గుణుడై యున్నాడు!! కాని - అత్యంతోన్నత భక్తితాపం వలన అనుదగ్రుడై అనగా మృదుత్వ మొందిన వాడై - భక్తుని పాలించు చున్నాడు! కంపించుట, కఱగుట, కదలి వచ్చుట, కాపాడుట - ఇత్యాది అనుకూల్య వర్తనలు, నిర్గుణ భగవత్స్వభావధర్మములు!

సంగత్వం లేని తత్వాన్ని సాం:గత్యం పొందించునట్టిది సాటిలేని - భక్తి! భక్తిగత సంకర్షణం!! సంకర్షణం అనగా కడుంగడు ఒరయుట. మిక్కిలిగా లాగుట - Most attraction Power of Pulling towards.

దుశ్శీలుర ఘోరకృత్యములు మితిమీఱగా, సాకల్య ప్రజలు కలసి కాక, ఎవరికి వారు త్రాణ, అనగా రక్షణ కోరి భగవంతుని ప్రార్థించు చుందురు. ఈ నివేదనను భూదేవి శ్రీవిష్ణు పరమాత్మకు మొరపెట్టుకొన్నదని పౌరాణికులు వ్రాయుచుందురు!

నిర్గుణియైనను చైతన్యోన్నతమైన, స్వభావ ధర్మ శీలాగ్రుడైన, శ్రీవిష్ణు పరమాత్మ, సాకల్యుర ఐక కంఠ్య అనురక్త ప్రార్థనాంతర్గత సంకర్షణకు అనుస్పందితయై, సార్వజనీన భావన రీతి అన్వయాయియై మహోత్తిష్ఠ మానవాకార విభవ విగ్రహముతో ఆవిర్భవించును! సర్వజ్ఞుడైనందున ప్రజా సముదాయమందలి సంక్షోభ తరతమ స్థితిగతుల రీతి సంబోధనాకారమో + సంహార కాకృతియో దాల్చును!

రుతము -శబ్దము - పురుషోత్తముడైన శ్రీ విష్ణు పరమాత్మకు సైతం అవతరించుటకు - వికేంద్రీకరణ పాలక వర్గ గ్రహముల గతి సందర్భించ వలెను! అది - ఆనుకూల్యము కావలెను. Means space and time should be favourable - దేశకాలములు కలసి-రావలెను! ఈ కారణముననే సంవత్సరములు దొర్లి పోవుచుండును!

అన్నట్టు - అగ్ని ఇత్యాదిశక్తులు గ్రహాదులు, ఆత్మ సహిత బృహత్ శక్తి స్వరూపములే అయియున్నను, వానికి గల తచ్ఛక్తి ప్రసరణల వలన ప్రభావములు సంభవించు చున్నవి! వానిని ప్రార్థించుట వలన -(Prayer by form of worshipful words) - వాని ప్రభావములు ఆకృష్టము లగుచున్నవి! అనగా అవి Activate అగు చున్నవి! Means Cause to act ప్రేరేచబడుచున్నవి! ఆయా వానికి కల్పించిన మానవాకృతులతో ఆరాధయితుల భావనల రీతి రూపెత్తి ప్రభావములను ప్రవర్తించుచున్నవి!! వాని సహజ రూపములు గోళాకారములే!

శ్రీ యాజ్ఞవల్క్యర్షి సూర్యుని ఆరాధించి కృష్ణయజుర్వేద మంత్రములను గ్రహించెనని ప్రతీతి. ఇలా ఉండగా శ్రీరామదాసు శ్రీరామభక్తుడై శ్రీరాముని దర్శించుటకు చాలని వాడయ్యెను! కుడిచేయి చేసెడి ధర్మకార్యములు ఎడమ

చేయికే తెలియకూడదు. చేయునది గొప్ప ధర్మ కార్యమైనను మనసున మఱపు ఏర్పడవలయును! మఱచి పోవలయును!!

రుతము అనగా శబ్దము - శ్రీరామదాసుకు గతంలో ఏ జన్మయందు ఇలా ఆలయం నిర్మించాలని దృఢతరంగా సంకల్పం కలిగినదో, కడకు ఈ నిస్వ = లేమి - జన్మలో ఇలా పరుల ధనంతో నిర్మించడం కలిగినది! ప్రపన్నుని భక్తి ఎంతటిదో తన మనస్సుకే తెలియరాదు! తెలియ కూడదు!! ప్రార్థిపదమే తప్పైనట్టిది! (ప్ర + అర్థి - ప్రార్థి - మిక్కిలి యాచించువాడు.) దేవుని యజించుటయా? యాచించుటయా? ఏది భక్తి?

తన యువ వయసున ఒక జోస్యుడు తనకు కారాగార శిక్ష ఉన్నదని చెప్పగా - కడకు పైన వివరించిన లాగా గ్రహారాధనయో శాంతి ఆదులో చేయుటకు మనస్సు అనుమతించక, వట్టి శూరమాని అనగా శౌర్యంలేని - మాటలను గ్రహాలపై పలికించినది! మనస్సు యొక్క పోకిరితనం అట్టిది!!

ఇతని పూర్వనామం కంచెర్ల గోపన్న. గోల్కొండ నవాబు వద్ద తహసిల్దార్ ఉద్యోగంలో చేరెను. భద్రాచలం రెవెన్యూ - శిస్తుకు పంపగా, శిస్తు వసూలు పైకంతో మాయాత్మక మనస్సు ఈ పని చేయించి కారాగార దండనకు గురి చేయించినది!

గ్రహగతులు స్పష్టంగా దుష్కర్మలకు చెందినవియై గోచరించియు మాయాత్మక మనస్సు తద్ గతుల వెంట భ్రమించి తత్ దోష్య క్రియలే చేయిస్తుంది! కొన్ని అవిచారిత సత్కర్మలుగా గోచరించి మనస్సు తత్ కార్యములు చేయించి, జీవిని బంధిస్తుంది! బాధిస్తుంది!!

అనగా చూచుటకు సత్కర్మగా కనిపించి విచారించగా - వివరించి చూడగా అసత్కర్మగా తెలియబడుతుంది! అట్టిదే శ్రీరామదాసుఆలయ నిర్మాణం! నవాబు ధనాపహరణతో మనస్సు చేయించి తుదకు అస్తవ్యస్తం - తాఱుమాఱు కావించినది! ధర్మసూక్ష్మ మెఱుగుట చాలా కష్టం. దైవభక్తి అవసరం! శ్రీ విప్రనారాయణుల దోష నిర్ణయంలో రాజు భక్తుడైనందున దైవం వలన ధర్మనిర్ణయం చేయగలిగెను!!

ఓంకార శబ్ద మందుద్భవించిన దైవములు, శక్తులు, గ్రహమాదులు సర్వము తగులమి లేకయే ప్రబలు చున్నవి! ప్రవర్తిల్లు చున్నవి! కారణం - శబ్దము తగులమి లేని పరమాత్మ సహిత మైయుండి నిర్గమించినందున! మలయానిలము, అనగా మలయ పర్వతము (మలబారు కొండల) నుండి వీచెడి గాలి చల్లదనమును పొంది వీచుచున్నది! ఇది సాక్ష్యం.

తగులమి - బంధంలేక వరలుటకు సాదృశ్యం - వాయువు స్వభావం ప్రచరణము. ముందుకు సాగుట. వాయువుకు ఏ ఉద్దేశము, తగులమి - కలదు? (వా - అనగా వీచుట, సాగుట, కనుక వాయువు అయినది! అనగా గాలి.

గ్రహములు ఇలాగే నిరుద్దేష్టలై ప్రచరించుచుండ, తద్గతుల రీతి మనస్సు అనురతియై వర్తిల్లుట వలన కర్మాకర్మము లొనరింపించు చున్నది. తత్ఫలములైన సుఖ దుఃఖ బంధములందు కడకు జీవి తగుల్కొను చున్నాడు!

శబ్దమెలా (ఓంకారం) నతోన్నత తరంగాలతో - హెచ్చు తగ్గుల కెరటాలతో - సాగుతుందో (సాగినదో) తద్ వాళులై నిధన, నిధీశ - లేమి × కలిమి, గలవాడైన + సుఖ దుఃఖము లొందు జన్మగల వాడైన, సంచలనాత్మక త్రైగుణ్యమనోగత జన్మ గలవాడైన + తుదకు జననమరణములు గలవాడైన, జీవినే కారణముగ గాని, ఇంతకు మహా మహోన్నత దైవములు + మహోన్నత శక్తులు + మహీయస గ్రహాదుల సహిత వ్యవస్థ సాకల్యం వెండి అంతవంత రహిత ప్రాకృతిక విశ్వ స్వరూప సర్వం లక్షించి సృజించుకొని - ఏ భూలోక వాసియైనను జీవియే, అట్టి జీవినే లక్ష్యీకరించి వానియందే ఉనికి గొనెను! అతడే నెత్తిన మోయుచున్నాడు! దైన్యజీవి - వీనిదెంతటి విప్రతీపస్థితి! మహా వ్యతిరేక పరిస్థితి!

రుతము - శాబ్దిక ఆకాశాలయొక్క, అనగా - అగణిత కోట్ల Light years దూరీ భూతమై గల నవవిధ ఆకాశాల శాక్తిక సమూహ విశ్వ స్వరూపం, నోరు లేని తమః ప్రాణియైన భారవాహి లాగున్న అతనిలో ఆలంబనమైనది! ఆధేయమైనది!! అనగా - జీవిలో.

జనన మరణములు గల జీవి అని వాకొనబడినది. అనగా · అంత్యాంతిమ ఆకాశ వాసియై, వివరించినట్టి అంతవంతం లేనట్టి, విశ్వస్వరూపాన్ని గ్రీవముపై భారకుడిలా కట్టుకొని - అంతంలేని కాలాంతం వరకు బంధించుకొని - గానుగెద్దు తిరిగెడిలాగా, అసంఖ్యాక జన్మలలో పుట్టుచూ + గిట్టుచూ భూగోళం వెంట హిండన మగుచున్నాడు! భ్రమించు చున్నాడు!! ఈ వివరం నాహేవాకం స్థేమ మొందుటకు! స్థైర్యమై యుండుటకు!! (స్థేమము - స్థిరత స్థైర్యము - సమానము, హేవాకం - వివేకం. హిండనము - తిరుగుట = భ్రమించుట)

గీత గుణత్రయ విభాగం - 10వ శ్లోకం - మనస్సు తరతమ త్రివృత్కరణ జనిత త్రైగుణ్యముల స్వరూపి! ఒక సమయమందు సత్వ గుణం ప్రబలగా రజస్తమో గుణములు అణగియుండును! రజోగుణము ప్రబలగా, సత్వతమో గుణములు, తమోగుణము ప్రబలగా, సత్వరజో గుణములు అణగిపోవును!

సత్వ గుణ ప్రభావమున - వివేక ప్రవర్తకు డగును! రజోగుణ ప్రభవముచే - లోభము, కామ్య కర్మాసక్తి, అశాంతి, పొందిన వాడగును! తమోగుణ ప్రాబల్యమున - బుద్ధి హీనత, మాంద్య వర్తన, దుష్కర్మ లొనర్చుట భ్రమపడుట కలవాడగును! - త్రిగుణములందు ఏ గుణ ప్రభావియై జన్మించెనో ఆగుణ ప్రవర్తి అయ్యే అవిరళంగా సాగక, ఇలా గుణ భేదముల కెలా గుఱి యగుచున్నాడు?

జ్యోతిశ్శాస్త్ర అతిసంక్షిప్త వివరణం. జన్మతో ప్రభవించిన గుణాధిక్యము గల మానసిక స్థితి ప్రథమ ప్రాప్తము (Preliminary consequence) జన్మకాల గ్రహస్థితియే జాతకం. జన్మించిన క్షణాంశ కాలమందు జీవ కారక సూర్యుడు ద్వాదశ - 12 రాశులలో ఏ రాశిలో ఏ డిగ్రీలో భ్రమించుచుండెనో అదియే లగ్నము Ascendency - means having Power on Horoscope తదితర గ్రహాలు సైతం ఏ ఏ రాశులలో ఏ ఏ డిగ్రీలలో సంచరించు చుండునో ఆగతిని గణించి తెలుపునట్టిది జాతకం. ఈ గ్రహస్థితియె జీవితమును నడపునట్టిది!

వెండి గ్రహములు నిరంతరం భ్రమించుచున్నందున తద్గతుల ప్రభావమున మనస్సు ప్రవర్తిల్లే పోకలోని, గుణభేదములనే - గీత - గుణత్రయ

విభాగం వచించినది! చంద్రుడు మనఃకారకుడు. ఇతడు జన్మకాలంలో, నుండిన రాశి -చంద్రాలగ్నం. లేక రాశి గ్రహములు Particular time or day ఉన్న గతి ఫలము గోచారము - (Secondary consequence Less impartant)

మనసు -?

కాన విశ్వ వ్యవస్థలో మానసమతి
లోక విషయంబులందు కోరికలు కల్గి
తగులు పడుచు జీవిని సవారిగ వహించి
సంచరించెను త్రిప్పుచు జన్మలందు!!

ఓం శిరిడి సాయి నమః

అనుబంధ రచనం నాలుగు

సత్యం + శివం + సుందరం

ఓం శిరిడిసాయి నమః

అనుబంధ రచనం నాలుగు

సత్యం + శివం + సుందరం

జీవాత్మ పరమాత్మ

సూర్యుడు సూర్య ప్రకాశము రెండూ తేజోవంతములు. కావున రెండూ ఒకటే. కాని వాని విస్తృతియందే విభేదము. అట్లే జీవాత్మ పరమాత్మలు ఒకటే. కాని జీవాత్మ పరిమితం. పరమాత్మ అపరిమితం. కాని విద్య ఆత్మలు ఒకటే!!

బ్రహ్మసూత్రములు - ఉత్తరార్ధం- 530 వ పే.

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణా త్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

పరమం తత్త్వం ఇంద్రియములకు గోచరం కానట్టి నామ రూపాదులు లేనట్టి పరమాత్మగను, వెండి గోచరించెడి పరమాత్మగను అలరుచున్నది. కారణమైన పరమాత్మకార్యమైన పరమాత్మగ వరలుచున్నది. అనగా - అప్రాకృతిక పరమాత్మం ప్రాకృతిక పరమాత్మగ తనరారుచున్నది.

కార్యమైన ప్రాకృతిక పరమాత్మకన్నను, కారణమైన అప్రాకృతిక పరమాత్మ అత్యధికమై యున్నది. ప్రాకృతిక పరమాత్మను త్యజించినచో, అప్రాకృతిక పరమాత్మ శేషించు చున్నది. (బృహ - సప్త - అధ్యా - ప్రథమ బ్రాహ్మణం - శ్రీ యాజ్ఞవల్క్యర్షి ప్రవచనమునకు వ్యాఖ్యాత అర్థం)

ఈ ప్రవచనమునకు గణితరీత్యా - Zero Minus Zero - remains Zero. పూర్ణం నుండి పూర్ణమును తీసివేసిన శేషించునది పూర్ణమే అని కొందఱు ఆధ్యాత్మిక ప్రాజ్ఞులు వివరించుచుండురు.

శ్లోకకర్త హృదయమెఱుగక అప్రాకృతిక తత్త్వాన్ని వైరూప్యమైన ప్రాకృతిక విశ్వరూపంగా వివరించు చుందురు. నామ రూప గుణ సహిత ప్రకృతిని -

పరమాత్మగా చెబుతూ - తత్ పరమాత్మను, నామ రూప గుణరహిత అనంత్య పరమాత్మలో త్యజించిన శేషించునది అనంత్య పరమాత్మయే. ప్రాకృతిక పరమాత్మ అనంతమైన దయియున్నను - అప్రాకృతిక అనంత్య పరమాత్మం అత్యంతాధికం. శ్లోక వ్యాఖ్యాత భావం ఇది.

అనగా - అదియు శాశ్వతం. ఇదియు శాశ్వతం. ఇది అనగా ప్రధానం. శాశ్వతమైన ప్రధానాన్ని ఎందుకు త్యజించ వలయును? వ్యాపించిన ప్రకృతియే లయించు చున్నది. సృష్టి అగుచున్నది. సృష్టిలయలకు కారణం ప్రధానాంబ.

జీవి బాహ్యాంతర ప్రకృతిని త్యజించిన శేషించునది పరమాత్మయే! ఇదియే, శ్లోక కర్త అంతరార్థం. అలా త్యజించ లక్షించియే సంన్యసించదలచెను. విషమనగా ప్రాణ సంరక్షకమైన జలం. ప్రాణ సంహారకమైన గరళం. అలాగున్నది పరతత్త్వాన్ని పరమాత్మగా, పరాశక్తిగత ప్రకృతిని పరమాత్మగ వాకొనుట. శ్లోకకర్త సంన్యసించుటే ప్రకృతి పరమాత్మ కాదనుటకు సాక్ష్యం!

శ్రీ యాజ్ఞవల్క్యర్షి సంసారమును త్యజించి, బాహ్యాంతర ప్రకృతిని వర్జించనెంచి తన ప్రథమ సతి మైత్రేయి విరాగించ నెంచగా ఈ ప్రవచనమును బోధించెను. మానవాత్మయే పరమాత్మగ పరిణమించుచుండ - పరమాత్మ ఎలా ప్రకృతిగా రూపాంతరము చెందును?

ప్రకృతిలోని, దురవస్థలు, జీవియొక్క దుర్గతులు, ఎన్ని జన్మలెత్తి వచ్చినా ఈ స్థితులు వినా ఏమున్నది మార్పు? వడ్డించిన హొన్నుపాత్ర కలవానికి సైతం ఒక నాటికి మన్ను పాత్ర రాక తప్పదు కదా! ఇట్టి సత్యజ్ఞులయ్యే సంన్యసించు చుండుట. (హొన్ను పాత్ర - బంగారుపళ్లెం)

జీవాత్మ పరమాత్మగా పరిణమించుట - శబ్దం వెలుగగునట్టి పరిణా-మమన వైజ్ఞానిక ప్రక్రియ. ఓం శబ్ద జనిత జీవాత్మ శబ్దజ్ఞుడు. శాబ్దిగత సాకల్య ప్రకృతిని త్యజించినచో వెలుగైన పరమాత్మగ పరివర్తించుచున్నాడు!! ఈ సత్యం క్రిందటి రచనలలో కలదు.

సత్యం, శివం, సుందరం పరమాత్మయే! ఇట్టి అగ్రగణ్యుడైన పరమాత్మయే

జీవి భాసిల్లుటను తచ్ఛ్రేకముగా వచించెను!

సత్యం - ఏది పరమోన్నత ప్రజ్ఞానం? శుభకరం? ఆనంత్యం అనగా - అత్యంత శాశ్వతం? అదియే పరమోన్నత సత్యం! సత్యం! సత్యం!

శివం - ఏది పరమోన్నత ధవళిమం? మృదులం? సుముఖత్వం? అదియే పరమోన్నత శివం! శివం! శివం!

సుందరం - ఏది పరమోన్నత ప్రశాంతం? ప్రభాసవంతం? అప్రాకృతం? అదియే పరమోన్నత సుందరం! సుందరం! సుందరం! (ప్రశాంతం - పరిణామం లేనిది. అప్రాకృతం - అమాయం. ప్రభాసవంతం - పరమాత్మ).

ఇంతటి అనన్య ప్రశాంత భౌతికతత్త్వం. అప్రశాంత భౌతిక విశ్వమై ఎలా రూపాంతర మొందగలదు? భగవద్గీత సాకల్య ప్రబోధనలు అనంజనమైన పరమాత్మగ జీవి పరిణామ మొందుటకే ప్రవచించ బడెను! (అనంజనము - అనుబంధము లేని. భౌతికతత్త్వ -పవిత్రాత్మ).

అట్టి అనామృత పరమాత్మగ పరిఢవిల్లుటకయ్యే ఉద్ధవునికి శ్రీకృష్ణుడు బహువిధాలా ఉపదేశించెను! కాని ప్రస్తుతం శ్రీకృష్ణుడున్న అనాయుష్య స్థితికై కాదు! అట్టి అనాయుష్య ప్రాకృతక విశ్వమే పరబ్రహ్మయై యున్నచో ఇంతటి ఆధ్యాత్మికోపదేశాలు నిరర్థకం! నిరసనీయం!! (అనామృతము - పరమశాశ్వత మైనది).

నా రచనలందు సాక్ష్యం నిరూపించుచునే వివరించబడుచున్నది! మాయాత్మక విశ్వం పరమాత్మ కాదనుటకు, యోగివర్యులు అమాయమైన పరబ్రహ్మముగా సారూప్యతను పొందిన అవధూతల స్థితే సాక్ష్యం!

శ్రీసాయి బోధనాత్మకంగా చెప్పేడి వారు! భక్తులతో, మీకు తోచినప్పుడు నా పాదాలు ఒత్తుతుంటారు. నా గురువు నిరంతర సమాధిలో ఆకలి దప్పులు లేక ఉండేవారు. అట్టి, స్వస్థితియే మఱచిన వారికి అన్నం ఆహారింపించి నీరు త్రావించే వాణ్ణి. మలమూత్రాల విసర్జనం సైతం తెలిసి వచ్చేది కాదు.

అవి అన్నీ శుభ్ర పఱచి స్నానం చేయించి బట్టలు మార్చే వాణ్ణి. ఇంత జరిగినా తన సయోగస్థితి వీడేది కాదు. ఇది వారి అవధూత స్థితి! బాహ్య స్పృహయే లేని స్థితి!! అనగా సర్వసాకల్య మాయాత్మక విశ్వతీరాల కావల ఆనంత్యం చేరిన మానసికస్థితి!! ఇదియే మనోమృతి! ఇదియే మోక్ష రూప ప్రగతి!!

శ్రీ రామకృష్ణ పరమ హంస, పరివేష్టించియున్న భక్తులతో సంభాషిస్తూనే - హఠాత్‌గా ధ్యానంలో వారికెఱుక లేకయే మనస్సు మగ్నమొందేదట. ఇదొక అవధూతస్థితి. పరమహంస అనగా ఉన్నతస్థితి చెందిన సన్న్యాసి. సంన్యాసాశ్రమం నాల్గింటిలో కడపటిది.

సన్న్యాసాశ్రమాలు - 1) కుటీచకుడు - కుటీరము నిర్మించుకొని ధ్యానించుయోగి. 2) బహూదకుడు - స్నానశౌచాదులకు అధిక జలం అవసరం కలయోగి. 3) హంసుడు - భౌతిక క్రియల ఆవశ్యకతకన్నను ధ్యానమే లక్షించి యోగమొనర్చుధాయి 4) పరమహంస - స్వపర భౌతిక స్పృహ లేక అనువేలం తత్పరాయణుడైన యోగి.

తమిళనాడు. నార్తార్కాడ్ జిల్లా. లోకయ్య బాలాంబ దంపతులు తమిళాంధ్రులు. వీరి పుత్రుడు శేషయ్యగారు. చదువు ముగించి ఒక ప్రభుత్వ శాఖలో చిన్న ఉద్యోగి అయ్యారు. ఉద్యోగ సమయం - కాగానే ప్రతిదినం, జనం లేని చోట వెళ్ళి ధ్యానం చేసేవారు.

బాల్యంలోను, విద్యార్జన కాలంలో పాఠశాలలోను, అందఱి పిల్లలవలె కాక తన పోకయే వేఱుగా ఉండేది. ఎన్ని జన్మల సాధనయో - ఇలా ధ్యానం చేసికొని ఏ వేళకో ఇల్లు తిరిగేవారు. అది వైవాహిక వయస్సు. అందఱి వలెకాక ఇలా ప్రత్యేకంగా ఉన్నాడని, వివాహం చేసినచో మాఱగలడని వధువును అన్వేషిస్తున్నారు తల్లితండ్రులు.

ఈ విషయమెఱిగి శ్రీ శేషయ్యగారు దైవ స్థలాలను దర్శించడానికి తప్పుకొని వెళ్ళి పోయారు, తమ ధ్యేయంలో జీవితం సాగించుటకై! తమ కభీష్ట దైవాలయాలను తమిళదేశం వెళ్ళి దర్శించుకొని రాయ వేలూర్ చేరారు. మనిషి

సంచారంలేని చోట ధ్యానించేవారు. కాని ప్రశాంతత లేక పోయేది.

కనుక అరణ్యం వెళ్ళి మెల్లగ అరణ్యమంచే నడచి మదనపల్లి తాలూకా, ఒడుకత్తూరు అరణ్యం చేరి, నాగదాళి, పొదలలో కనిపించక కూర్చొని ధ్యానమొనర్చేవారు. నాగదాళి నిటారుగా గట్టిగా కల కూచిముళ్ళతో జెముడు చెట్టువలె ఉంటుంది. ముళ్ళపొదలైతే ఎవ్వరూ దరికి రారని వారి భావం.

ఇట్లు కాననంలోనే ఎన్నో ఏండ్లు సంచరిస్తూ ముళ్ళ పొదలలో ధ్యానం చేసేవారు. కాని వనంలో ఎందఱో సంచరించడం, వారి వలన అందఱికీ తెలియడం, వారు స్వామిని దర్శించడానికి రావడం, అంతరాయం ఏర్పడేది.

ఇలా ఒడుకత్తూరు, అడవిలో ఉండడం వలన, ఒడుకత్తూరు స్వామి అని పేరైనది. స్వామి వనంలో మాఱుమూల ధ్యానంలో ఉన్నా జనం వెతుకుతూ దర్శించడానికి వచ్చేవారు. స్వామి యోగమునకు భంగం కావడం వలన కడకు కాననం విడిచి పోతుండగా దారిలోనే ధ్యానంలో సయోగమేర్పడి కూర్చున్నారు.

రెండెడ్ల బండి తోలుకొని వచ్చిన బండిమనిషి లేచి పొమ్మని ఎన్నో పర్యాయాలు బిగ్గరగా అఱచి చెప్పాడు. స్వామి ఈ మాయాత్మక లోకంలో లేరుకదా! ఈ అనంత విశ్వ పరిధులను దాటి పరాత్పరుని పరీరంభించుకొని ఉన్నారు. బండిమనిషికేక లేమి వినపడగలవు!

పునర్వివరణ - దుష్కర్ములు తమ అఘోర గళమెత్తి భీతి గొలుపుచు దుష్కృతు లొనర్చుచుండ దైన్య జీవులు వారి కర్కశ హింసలకు చిక్కి ఆర్తనాదాలు చేయుచుండెడి ఈ దుర్వ్యసనమైన విశ్వమును తిరస్కరించి - నిరుపద్రవ + నిరుపమ నిరుపాఖ్య నిర్గుణ పరమాత్మలో ఆత్మగా నిలీనమొందియున్న ఆ - అవధూతకెలా అతి తామసి శాకటికుని పెనుకేకలు వినిపించును? (నిరుపాఖ్యమైన - మాటలతో వివరించి చెప్పుటకు అలవి కానట్టిది - పరమాత్మం. అవధూత - బాహ్యాంతర ప్రకృతి వాసనాదులు సాకల్యము వదిలిపోయినట్టి వెండి సంన్యాసి, నిబంధనలు సర్వము తొలగి పోయినట్టి, కేవల పరబ్రహ్మైక్య మొందియున్న యోగి. శాకటికుడు - బండి మనిషి)

బండి మనిషి ఓరిమి వీడి స్వామిని పట్టుకొని తన మొఱటు బలమంతా ఒడ్డి లేవనెత్తాడు. కించత్తైనా స్వామిని పైకెత్త లేకపోగా తానే గిరాటు పడ్డాడు. అప్పటికీ మోటు మనిషి గ్రహించక కడకు బండినే స్వామి మీద త్రోలాడు. అంతే!

బండి విఱిగి, ఎద్దులు కూలబడి, తాను దొర్లి పడి, గాయాలతో చావు తప్పి లేచాడు. వెళ్ళి ఊర్లో ఈ వింత అందఱికీ చెప్పుకొన్నాడు. ఇట్టి ప్రభావాలు ఎన్నో స్వామి ఎఱుకలేకయే జరిగేవి. అసాధ్యము ప్రభావము మాహాత్మ్యం. ఘనత Miracle - Remarkable and Surprising event. contrary to the Laws of Nature అట్టిది.

ఇట్టి అవాంతరాల నుండి తప్పించుకొనుటకు నడి ఒడ్డున చేరి ధ్యానం చేసే వారు. అచట సైతం గొడ్లు గొఱ్ఱెలు మేపుకొనేవారు, బట్టలు ఉతికే రజకులు - మొదలైన వారి వలన ప్రశాంతత భంగమవుతుండేది. అది వర్షాకాలం. వర్షమో! గ్రీష్మమో! - ఈ ప్రకృతి బాధలు ఆయనకు ఏమీ లేవు. కాని - ఆకస్మికంగా పెనువఱద ఉరవడి ఏర్పడి స్వామి కొట్టుకపోయారు. వారి ఆచూకి యేమైనది ఎక్కడా కనిపించలేదు. అందఱూ ప్రవాహంలో కొట్టుకొని పోయారని చెప్పుకోసాగారు.

వర్షర్తువు ముగిసింది. కొందఱు ఇసుక కోసం నదిలో ఒక చోట పాఱతో ఇసుక త్రవ్వుతుండగా పాఱకు నెత్తురు మఱకలు కనిపించాయి. మెల్లగా ఇసుకను లోడి తీశారు. ఇసుకలో పూడిపోయిన స్వామి, చివాలున లేచి పరుగెత్తి వెళ్ళారు అంతటి గుద్దలిచే శిరంపై తగిలిన ఘాతాన్ని సరకు చేయక! ఘాతం తగిలిన వెంటనే సైతం స్పృహ రాలేదు!

బెంగుళూర్. అలసూర్‌లోనున్న శ్రీ నాగబాయమ్మ స్వామి అవధూత స్థితి ఎఱిగి వారిని సేవించడానికి శ్రీ మునిస్వామి నాయుడు మొదలైన వారితో వెళ్ళి స్వామిని సేవిస్తూ బెంగుళూరికి వేంచేయమని పాదాక్రాంతయై ప్రార్థించగా అంగీకరించారు.

రెండెడ్ల బండిలో ఒడుకత్తూర్ నుండి కొని వస్తుండగా ధ్యానం

సంభవించడం వలన దారిలోని కాననములకు మాటికి బండి నుండి దూకి వెళ్లేవారు. ఎంతెంతో ప్రాధేయపడి ఎలాగో బెంగుళూరు చేరారు. అది క్రీ.శ. 1914వ. సంవత్సరం.

అలసూర్‌లో సైతం వారి ధ్యానానికి భక్తుల వలన భంగంగా ఉన్నందున ప్రక్కనే ఉన్న అలసూర్ తటాకం కట్టపై నాడు నాగదాళి పొదలు విశేషంగా ఉండేవి - అతి వాడిగల ఆముళ్ళ పొదల మధ్య ధ్యానించేవారు.

స్వామి కనిపించలేదని వెతకగా పొదలో కనుగొన్నారు. చూడగా స్వామి - సత్యం, శివం, సుందరం - అయిన ఆనంతంలో ఐక్యమయ్యారని గ్రహించారు. అది క్రీ.శ.1915వ. సం!

స్వామి సమాధి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ప్రక్కనే కలదు. ఆలయముల చుట్టూ పెద్దప్రహరి. ఆలయముల కెదుట పెద్ద చావడి Hall నిర్మించారు. శాశ్వతంగా కమిటీ, నిర్వహణలో రోజా పూజలు. స్వామి సమాధి దినం శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి ముఖ్యమైన దినాలలో అన్న సంతర్పణ జరుగును! ఈ స్వామిదొక అవధూతస్థితి!!

ఇట్టి అవస్థలు ఇంతటి శ్రమలు పడనేల? రూపనామాదుల ప్రాకృతిక విశ్వరూపము పరబ్రహ్మ పరిణామమే అయియున్నచో - తద్ రూపమునే ధ్యానించవచ్చుకదా ఉత్తమ ప్రవర్తియై?నాడు కణాదర్షి పరమాణువే విశ్వమూలమని - పరమాణువునే ధ్యానించు చుండినట్లు?

విశ్వం పరమాత్మయొక్క అరూపస్థితికి రూపధ్యేయ మయి యుండినచో విశ్వమంతా భీకరజ్వాలా కీలల వలయ పరంపరలు నిండుకొని ఉండవు! విశ్వంలో దుఃఖ భోగం తప్ప సౌముఖ్యం - ఉనుకూల్యము ఏమున్నది? - శమింప చేయు - రేఖామాత్ర పరిధులు ఎందైనా కలవా? సౌశీల్యమున కిది అనర్థవిశ్వం! అనర్థ విశ్వం!! శ్రీకృష్ణుని రక్షణలోనే ద్రౌపది కెన్ని మానభంగాలు!! ప్రకృతి భగవంతుని మీటి జృంభిస్తుంది అనుటకు సాక్ష్యం!

మృత్యు రూపవిషము గల కార్కశ్య నాగసర్పమునకు మంచి పాముని

పేరు వలె నున్నది. విశ్వ పరబ్రహ్మాకారం అని రచించుట! వచించుట!!

ఇట్టి విశ్వమును నిరాకరించియే కదా సౌమ్యశీలుడు, అనగా సుమతి - ధ్యాతయై, యతియై, దుఃఖాంతమైన శ్రేయస్సు ఆలింగిరై పునరాగతి లేక ఐక్యమై పోవుచున్నాడు! తత్సుపథికులైన అవధూతలను తార్కాణించడమైనది.

రాగజీవితంలో అంతం లేని శ్రమాది బాధలు పొందియు, పునః తద్విధ జీవితమే ఆగమించు చున్నది! విరాగ జీవితంలో శ్రమాది వ్యథలు పొందినా మనస్సు మరణించుట వలన తెలియబడవు! పునరాగమన మయ్యేడి తద్గత జన్మ రాబడదు!! కనుకనే ధీమతులు శ్రమ జీవులై - తపశ్శీలురై - విశ్వం విడచిపోవుచున్నారు! విడుదల పొంది పోవుచున్నారు!! అందుకు వేఱొక సాక్ష్యం.

హఠయోగి - ఇతడు భూమిపై కాక కొంత ఉన్నత తలంలో - అనగా అంతరంలో పద్మాసనం వేసికొని ధ్యానించు చుండును. వెండి రాజయోగులు భూమిలోని ఆకర్షణ లేకుండుటకై కృష్ణాజినమాది అజినములను - చర్మములను - క్రింద పఱచి ధ్యానింతురు.

అట్లు - హఠయోగి భూ ఆకర్షణచే మనస్సు విక్షేపక్రమ మొందకుండుటకై అంతరంలో ఆపాతము కాక - పడిపోకుండా - మానసిక సిద్ధిచే నిశ్చలనంతో ఆపాత శరీరియై - తేలికైన శరీరియై - ధ్యానించును. అంతరంలో ధ్యానించెడి నిగూఢ లక్ష్యం వివరణ దిగువ.

పరమాత్మ విశ్వమున కనుబంధం లేకయే ఆధారమై యుండుట వలననే, విశ్వం ఆధేయమై ఉనికిగొని అలరారుచున్నది!! అలముకొని యున్నది. విశ్వం పరమాత్మకు నామ రూపాకృతి అయియున్నచో తామరాకుపై నీటి బొట్టు వలె ఎందుకు (ఆధ్యాత్మికుల ఉదాహరణం) అంటక ఉండవలెను?

హఠయోగిసైతం భూ ఆధారంపై అంటకయే ఆధేయుడై ధ్యానించవలసిన అగత్య మేమున్నది? అతడలా అంతరంలో స్థైర్యుడై తథాత్మంతో - పరమాత్మ యొక్క పరమైన - అన్యమైన - విశ్వం యొక్క ద్వంద్వత్వమును సూచించు చున్నాడు!

యోగము రెండు విధాలు. రాజయోగం. హఠయోగం. రాజయోగం అందఱూ ఆచరించుచున్న సాత్విక మార్గం. హఠయోగి తన ధీయానంతో - సత్యం + శివం + సుందరం - అగు భూమలో - పరబ్రహ్మంలో శోకరహిత స్థితిలో - ప్రాపు పొందుచున్నాడు!!

హఠయోగి సిద్ధి పొందిన యతియే కాదు. జ్ఞానసిద్ధిసైతం కలిగిన యోగి. సిద్ధి అనగా జ్ఞానమనీ అర్థం. జ్ఞానంతో అవగాహించుకొనియే విశ్వస్థితిని అనుకరించి అంతర తలంలో ధ్యానమొనర్చును! ఇలా తన యోగస్థితిని విశాలాత్మను × విశ్వస్థితిని - తార్కాణించును!!

శ్రీకృష్ణుడు బాలుడైయుండగా మన్ను తినలేదని. తాను మాధవుడేకాని - శ్రీవిష్ణువేనని - మానవుడు కాదని - యశోదాదేవికి తెలుపుటకు నోరు తెఱచి సర్వభువనముల సహితమైన సాకల్య విశ్వమునే దర్శింపచేసెను!

కాని శ్రీ అర్జునుడు తనకు ప్రదర్శించిన విశ్వరూపం చూచి అంతటి వీరాగ్రేసరుడయ్యు భీతావహు డయ్యెను! శ్రీవిష్ణు పరమాత్మ వ్యాప్తిలోనిది కనుక విశ్వరూపమును దర్శింప చేసెను. మహావిష్ణువైన పరమాత్మకు విశ్వానుబంధ మేమున్నది? విభీషణ రూపములు తనలో ఎలా? ఎందుకు? ఉనికిగొనగలవు మహోన్నత శివతత్త్వమైన తనలో? అది అవతరించని అప్రమిత తత్త్వం!! - ప్రత్యక్షాది ప్రమాణముల వలన నిదర్శింప బడని భూమాస్థితి!! - పరబ్రహ్మతత్త్వం. అవతరించవలసిన ఆవశ్యకత ఏమున్నది?

శ్రీకృష్ణుడు శ్రీ అర్జునునికి ప్రబోధించుటలో - మన ఇరువురికి ఇది వఱకు అనేక జన్మలు గతించినవి. ఆ సమస్త జన్మలను నేనెఱుంగుదును. నీవు ఎఱుగవు (గీతజ్ఞాన. యో.5వ శ్లో)

నాకు లభించినంత వఱకు శ్రీ విష్ణు పరమాత్మ అవతారాలు - శ్రీ దత్తాత్రేయులు, శ్రీ ఏసుక్రీస్తు, శ్రీ పాద శ్రీవల్లభస్వామి, శ్రీ నృసింహ సరస్వతీస్వామి, శ్రీ అలీషా, శ్రీ శిరిడిసాయి, శ్రీ అక్కల్‌కోటస్వామి, శ్రీ ధునీవాలాబాబా, శ్రీ తాజుద్దీన్ బాబా, శ్రీ కబీరు, శ్రీ వెంకయ్యస్వామి.

శ్రీ వెంకయ్యస్వామి - నెల్లూరు జిల్లా - ఆత్మకూరు తాలూకా - నాగుల వెల్లటూరు. క్రీ.శ. 1986 -8-24వ తేది వీరి భౌతిక దేహ మహోత్సవదినం.

ఇలా యుగయుగాలలో, ఏ ఏ నూత్నజగాలలో, ఏ ఏ దేశాలలో ఎన్నెన్ని అవతారాలో. మన దేశంలో ఏ ఏ చోట ప్రచారము కాని ఏ ఏ అవతారాలో, వీనినే శ్రీకృష్ణుడు నాకు అనేక జన్మలు గడచినవి అని వాకొనిన అర్థం! జన్మలని వచించడం తప్పు!

(గీ.కర్మయోగం - 42వ శ్లో) - అర్జునా! దేహము కన్నను ఇంద్రియములు - వీనికన్నను మనస్సు - మనస్సుకన్నను బుద్ధి - బుద్ధి కన్నను ఆత్మ - అనగా జ్ఞానం, ఉత్తమ మైనదని ప్రాజ్ఞులు వచింతురు! అని బోధించెను.

శ్రీకృష్ణుడు శ్రీవిష్ణువు పరమాత్మ అయియుండిన మనవలె ఎన్నో జన్మలెందుకు పొందగలడు? అంతటి శ్రీమన్నారాయణునికి తెలియని దేమున్నది? భగవంతుడు కానందుననే - ఇట్లు ప్రాజ్ఞులు వచింతురని బోధించెను అని విమర్శ కలదు.

ఆనాడు అసామాన్య సామర్థ్యవంతుని అవతార పురుషుల లెక్కలో చేర్చివేయడం పరిపాటి. ఇందువలన పై విమర్శలకు కారణం! కాక...

శ్రీకృష్ణుని అవతారములను జన్మలుగా ఆ శ్లోకకర్త రచించడం తప్పుగా ఏర్పడినది. కాగా - ఆధ్యాత్మిక మార్గంలోనున్న నాకే కొన్ని అవతారములు మాత్రమే తెలియబడగా తదితరులకేమి తెలియ గలదు? ఆయా ప్రాంతాల వారికి కొంత తెలియ వచ్చు!

శ్రీకృష్ణుడు శ్రీ అర్జునుని సహచరుడై యుండి నేను భగవంతుడను అని చెప్పి బోధించినంత మాత్రాన శ్రీ అర్జునునికెట్లు అంత విశ్వాసం ఏర్పడగలదు? కనుకే ప్రాజ్ఞులు ప్రవచించు చున్నారు - అని బోధించిన ఎడల విశ్వసించగలడని వచించెను!

విశ్వ రూపం దర్శింప చేసిన పిదప కదా శ్రీకృష్ణుడు భగవంతుడని

శ్రీ అర్జునునికి సర్వసంపూర్ణంగా విశ్వాసం పల్లవించి మేదో తలంలో, లతా సమూహంతో నికుంజిమై - పొదరిల్లై - అల్లుకొని శ్రద్ధ పూచినది!!

ఇంతకు మునుపు శ్రీకృష్ణుని ప్రభావాలు ఎన్నో ఎఱిగి ఉన్ననూ మిత్రత్వం వలన, అనగా అన్యోన్యత వలన గుర్తించలేదు! నారాయణుడనగా, నారమ్ - జ్ఞానం + అయనం - స్థానము అనగా ఆశ్రయము - జ్ఞాన నిలయమైనవాడు జ్ఞానమునకు నెలవైన వాడు, ఇది ప్రస్తుత ఆవశ్యకార్థం శేషార్థాలు అప్రస్తుతం!

శ్రీకృష్ణార్జునుల సంవాదంలో శ్రీ అర్జునునికి సత్యం, శివం, సుందరం - రూపసమ్యక్ జ్ఞానం సంపుల్ల మొందినది - సరియైన తెలివి బాగుగా వికసించినది!!

శ్రీమన్నారాయణావతారమైన శ్రీ శిరిడి సాయి తనను పరివేష్టించియున్న భక్త బృందమునకు మాటలతో బోధించేవారు. ఒక దినం ఆకస్మికంగా తన నివాసమైన మస్జీదు వద్ద వేదిక వంటి ఒక కాలవర్ణ శిలా ఫలకం మీద నిగూఢ ఆసనంతో ఆసీనులై తద్ శైలితో విశ్వరూప సంకేతంగా తానెవరన్నది నిరూపిస్తూ బోధించారు మౌనమై!

ఓ విష్ణు పరమాత్మా! ఓ సాయిగురు బ్రహ్మమా!!

కుడివైపు దక్షిణం ఉన్నతమైనట్టిది. అలా అంతవంతం లేని అనంత విశ్వమునకు ఉన్నతోన్నత ప్రధాన వ్యోమంలో విష్ణు పరమాత్మవై స్థితిగొని ఉన్నావు.

తత్ స్థితిని వ్యక్తీకరిస్తూ కుడి కాలును ఎడమ కాలిపై ఆరోపించితివి. అనగా మోపితివి. నీవు విశ్వ ఆది గురువైన దత్తాత్రేయుడవై మహోదయ మొందితివి. ఉన్నతోన్నత ప్రధాన వ్యోమంలో నుండి శుభోదయ మొందుటచే దక్షిణామూర్తివని యశోనామం.

ప్రధానవ్యోమంలో స్థైర్యతను పొంది శోభిల్లినను, విశ్వసర్వస్థవై అలరారు చున్నావు. కాని దక్షిణమైన నీ ఔన్నత్యాన్ని నివేదించుటకై ప్రధాన వ్యోమం నుండి ఉత్తమోదయ మొందితివని విన్నవించుకొనుచున్నాను.

వ్యోమం అనగా అన్నిటినీ ఆవరించు గగనం. అలా ప్రధాన వ్యోమ స్థితుడవై

అనంత విశ్వమున ప్రతి పరమాణువునీ స్థితిచే రూపెత్తి అలరొందుచున్నది. అలా నాతో ఉల్లసించు చున్నావు! ఉల్లేఖింప చేయుచున్నావు!! (ఉల్లసించు - ప్రకాశించు)

ఎడమ వైపు ఉత్తరం. నిమ్నమైనట్టిది. తగ్గుదల నీ ఉన్నత వ్యోమమునకు దిగుదల అనంత విశ్వం ఒప్పుచున్నది. నీ వ్యోమమునకు దిగువ సర్వసాకల్య విశ్వం ఒనరుచున్నది. అట్టి స్థితిని వివరిస్తూ కుడికాలును ఎడమ కాలిపై కీలించితివి - ఉంచితివి విశ్వాధిపతివని ప్రకటీకరించుచు.

కుడిచేయి - కుడికాలివలె కుడిచేతిని సైతం దాచుచూ, ఆ చేతితోనే దాచుచున్నట్లున్నావు. అనగా - నీవు అంతటి దుర్గమమైన ఉన్నతోన్నత ప్రధాన వ్యోమంలో అదృశ్యుడవై యుండుటను అలాగే విశ్వసాకల్యమందు అంతర్గతిలో నిగూఢమై స్థితిగొని ఉండుటను నిదర్శిస్తున్నావు.

ఎడమ చేయి - ఎడమ చేయి దిగున భాగంలోని దయి యున్నను, అట్టి దిగుదల విలసిల్లు విశ్వమంతా వ్యాకృతం. అనగా నామ రూపాదులతో వ్యక్తమైనట్టిది. పూర్తిగా విచ్చి విప్పారినట్టిది. అట్టి విశ్వస్థితిని సూచించుచున్నావు.

ఎడమ చేతి మూడు వ్రేళ్ళు - త్రైగుణ్యాత్మక సంకేతం. సర్వసాకల్య విశ్వం త్రైగుణ్యాత్మక మని వెండి త్రైవిధ్యమూర్తుల స్వరూపమని, త్రిమూర్తి అధిపుడవని, త్రిగుణాలను నీ భక్త గణంలో క్షాళన మొనర్చు సాయి నాథుడనై ఇలా అధిష్ఠించి ఉన్నానని, నీ ఆసనం శైలిని వెల్లడించు చున్నావు.

కాలవర్ణ శిలావేదిక - నేనధిష్ఠించి ఉన్న ప్రధాన వ్యోమమునకు నిమ్న తలంలోని విశ్వసాకల్యం తమశ్శీలం. మాయారూపం, తద్ మాయా జాతలైన భక్తాళిలో తామసమును ప్రక్షయం కావించుటకు - సంపూర్తిగా హరింప చేయుటకు -ఉద్యమించిన వాడనై ఇలా ఇహరూప శిలపై ఆసీనుడ నయియున్నాను - అని గంభీర మౌనంలోనే ఘోషించు చున్నావు.

శిల అనగా సెలయే అనీ అర్థం. సెలయేఱు కొండతలపై నుండి - కొండనెత్తి పై నుండి + నెత్తమందుండి - గంభీరమౌనంతో సంపాత మౌటలో ఘోషిస్తుంది.

దృష్టిద్వయ సంయోజనం - నా ఊర్ధ్వ వ్యోమస్థితి కన్నను ఊర్ధ్వోన్నత స్థితిలోని సత్యం, శివం, సుందరం - అయిన ఆనంత్య పరబ్రహ్మంలో, నేనెలా నా దృష్టిని ఆరోహింపజేసి సంయోజన మొనరించి యున్నానో - అట్లు నా భక్త కోటి సమచిత్తంతో సమవధానులై, తత్ సత్యం, శివం. సుందరమందుగాని - తత్ సముచితనైయున్న నా యందుగాని సంలీన మొందించి నిరంతర స్మరణతో విమోచన మొందుదురని ఉపపాదించుచు త్రికరణాత్మకంగా నిశ్చద్దివై విన్యసించిన నీ సుందర విగ్రహభంగిమం ద్వారా సంకర్షించు చున్నావు! త్రైగుణ్యాత్మక మాయా మనస్సును కర్షించి కళ్యాణాత్మలను చేయుటకై! చేర్చుకొనుటకై!! (సమచిత్తంతో - స్థిత ప్రజ్ఞతో. సమవధానులై - ఏకాగ్ర చిత్తులై)

ఇంతటి అపూర్వమైన - అప్రమేయమైన + అప్రతీకాత్మయైన అనగా, పూర్వం ఎవ్వరూ విన్యసించనట్టి, పరిమితి చేయ శక్యముకానట్టి, శరీరము లేని పరబ్రహ్మాత్మకమైనట్టి మహామహనీయమైన ఆసనశైలికి పరమార్థం ఇదే! సరార్థం ఇదే!! - సత్యమైన అర్థం ఇదే + ఉత్తమమైన ప్రయోజనం ఇదే.

క్రిందటి ఏ రచనలోనో రచించినట్లు - నక్షత్రాది గ్రహములే కాదు గగనాంతరంలో నివసించుచుండుట. జీవాళి సైతం గగనాంతర తలంలో నివాస మొందియున్నది. కాకున్న సమక్షతలమందు కాక పరోక్షమైన భూసహిత నివాసం కలిగియున్నది.

గ్రహములు, నక్షత్రాది ఘనములు పరస్పరం ఆకర్షణ శక్తిచే లాగబడి, నిరాధార గగనాంతర తలంలో భద్రత కోల్పోయి ఘోరమై అపాతమున కానుకొననియట్లు పడిపోకుండా - భ్రమించుచున్నది.

ద్రవ్యం శక్తిసహితం. కనుక సంక్షిప్త ద్రవ్య సంఘటిత ప్రతి యొక్క రూపమునకు ఆకర్షణ శక్తి సంప్రాప్తిస్తుంది. అట్లు ద్రవ్య రూప దైహిక జీవులమైన మనం స్వల్ప ఘనపరిమాణం కలిగిన వారమైనందున పరస్పరం ఆకర్షించుకొన కుండినను, ప్రేమికులలో కర్షణ కలుగుచున్నది.

ప్రేమికులు ఒండొరులు ఆనుకూల్య ద్రవ్య సంభవమైన శారీరక స్థితి

+ ప్రధానమై ఆత్మస్థితి సంయుక్తమై కలిగి ఉన్నందుననే కలసి కొనుచున్నారు కల్యాణ మాడుచున్నారు! ఇందుకు సౌందర్యమే హేతువు కాదు.

కల్యాణమనగా భిన్న మగునది కాదు- తెగిపోవునది కాదు. శుభమైనట్టిది సుఖమైనట్టిది! కనుకే కల్యాణమునకు వధూవరుల పొంతనములలో పరస్పరం ఆకర్షణను శోధించుట కలదు.

కాని గ్రహములు, నక్షత్రాదులు - అత్యంతాధిక ఘన పరిమాణము గల బృహద్రూపాలు. కనుక ఆకర్షణశక్తి అపరిమితమై వ్యాపిస్తుంది. తద్ వ్యాప్తిచే పరస్పరం అనుబంధితః పరిభ్రమించుచున్నది.

అవి బృహత్ప్రమాణ రూపములై యున్నందున వాని ఆకృష్టశక్తి మనపై సైతం ప్రసరిస్తున్నది. వెండి క్రితం వివరించిన రీతి, ప్రధానాంబ మొదలు దైవత్రయము యొక్క తదితర నైక శక్తుల యొక్క ప్రభావం మనలో నిక్షిప్తమై యున్నందున, మనము విశాల విశ్వసర్వ జీవాళితో - అనగా తదితర లోకస్థులతో - విశ్వాకాశాంతర సాకల్య గ్రహముల, నక్షత్రాదుల గణములతో, తెలియరాని బంధం కలిగి వరలుచున్నాము. మార్మికంగా - వెండి నిగూఢమైన ఆనంతాత్మాను బంధంతో పరస్పరం బంధువులమై బంధింప పడియున్నాము!

అయియున్నను పరస్పర మందు ఏర్పడు సుఖదుఃఖాదులు తెలియబడుట లేదు. కేవలం హృదయ మున్నవారు ఎదుటి వారు పొందెడి బాధలు విన్నను కన్నను భేదమొందుచున్నారు. వారి ముదమును ఎఱిగినచో మోదమొందుచున్నారు.

ఆత్మసహితమై సాకల్యశక్తుల సముచ్చయం - గుమి - అందఱియందు పరివృతియై - చుట్టుకొని - ఉన్నను! తద్ శక్తుల దేహులమై మనం రూపొంది ఉన్నను, హృదయమున నిమీలితం కాబడుటలేదు - ఆవరింపబడుట లేదు.

కేవలం సత్వాధిక్యము గల వారియందే స్పృహాధిక్యందు కలిగియుండును. అట్టి వారే హృదయుకు లగుదురు. ఎందైన సహప్రజ ప్రకృతి వైపరీత్యం వలన బాధితులైనచో విరాళాలొసగుదురు! స్వచ్ఛంద సేవలు చేయుటకు సైతం

కడంగుదురు!!

నక్షత్రమునకు సత్వమనీ అర్థం. నక్షత్రములు జడరూపము లయియున్నను దేవత లనబడుచున్నవి సత్వశక్తితో ఆత్మ సహితలై దివియందున్నందున! అన్నట్టు - సత్వాధిక్యత వలన పరస్పరం కర్షించుకొనుచు అనుబంధం కలిగి పరిభ్రమించు చున్నవి.

క్రిందటి రచనలో వివరించినట్టు - ద్రవ్యమంచలి పరమాణువుల గర్భగత ఎలక్ట్రాన్ భ్రమించు చుండుట వలన - అని మానమైన - కొలతలేని - తద్ద్రవ్యబృహద్రూపములచే పరిభ్రమించు చున్నవి.

జీవులపై ఆకర్షణ శక్తి ప్రసరించుట వలన - అలముకొనుట వలన - జీవులపై వాని పాలన జరుగుచున్నది. జీవులమైన మనలో సత్వాధిక్యము అందరియందుండుట లేదు. కనుకే పరస్పరం ఐక్యత లేక కేవల ఆత్మానుబంధంతో మెలగు చున్నాము! అలరారుచున్నాము!! సత్వమనగా సత్యము! సత్యం, శివం, సుందరం - అగు పరమాత్మ!

ప్రప్రథమమైన భగవంతుడే సార్వభౌతికుడై ప్రబల సంసర్గత పొందియున్నాడు. అనగా - ప్రాణిగణమందంతటా మినుమిక్కిలి అనుబంధం పొందియున్నాడు.

గాలి - శాశ్వతమై సర్వే సర్వత్ర ఉంటున్నది. వీవన విసరిననే వీచుచున్నది. అట్లు సనాతనుడైన - శాశ్వతుడైన - భగవంతునితో మనం సన్నిహితులమై ఉన్నప్పుడే సదానుకంపను డగుచున్నాడు.

పాండవులు వనవాసంలో ఉన్నారు. వారిని శాపానికి గురిచేయుటకై దుర్యోధనుడు దుర్వాస ఋషిని వారి కడకు భిక్ష స్వీకరించుమని పురికొలిపి పంపెను. ఋషి, శిష్య సమేతంగా విచ్చేసి ద్రౌపదితో మాకందరికీ భిక్ష సంసిద్ధం చేయమని తాము నదిలో స్నానమాచరించి రాగలమని చెప్పి వెళ్ళెను.

అప్పటికే అందఱూ భుజించిరి. ఇక భిక్ష నియ్యలేని స్థితిలో ద్రౌపది

చింతిల్లు చుండెను. తత్క్షణం శ్రీకృష్ణుడు ప్రత్యక్షము కాగా -ద్రౌపది నివేదించుకొన్నది. శ్రీకృష్ణుడు, అన్నశేషమేదైనా పాత్రలో ఉండిన తీసికొని రమ్మనెను.

ఆమె పాత్ర తెచ్చి చూడగా సిక్థమొకటి అనగా ఒక్క మెతుకు మాత్రమున్నదని చూపెను. ఆ సిక్థమును శ్రీకృష్ణుడు స్వీకరించెను. స్నానం ముగించిన ఋషి శిష్యవర్గం త్రేన్చుచు నదీతీర మందుండియే వెళ్ళిపోయిరి!

కొందఱు భక్తులు కాననంలో పోవుచున్నారు. తీవ్రమైన దప్పిక కలిగినది. అది నిర్జల ప్రదేశం. వారు - సాయి మనతో ఉండిన ఈ బాధ కలుగదు అని చింతించారు. తత్క్షణం కొండపై నుండి భిల్లుడొకడు కట్టె మోపుతో దిగుచూ - వారున్న చోటు చూపుచూ ఆశిలను తొలగించిన నీరు లభించునని చెప్పి మరుగైపోయెను. శిలను తొలగించగా పుష్కలంగా ఊట కనిపించినది. త్రాగి తృష్ణను తీర్చుకొన్నారు!

భగవంతుడు ప్రాణులందంతటా, వెలుపల, చుట్టూ, అదృశ్య రూపియై అలరారు చున్నను, శ్రీస్వామితో అనుబంధం లేని వారమై మనము మనము మనుచున్నాము! ఒకచో సేవానురతి కలిగి ఉన్నను అనుకంపింప చేయలేకున్నాము!!

సదాపుష్టి మొల్ల - తన అంతర్గత శక్తి సారముతో సదా పుష్కలముగా పుష్పించుచున్నట్లు - సేవనంలో సంపూర్ణంగా కాదు, సర్వసంపూర్ణంగా సర్వదా రవ్వంతైన మిగులు లేకుండా ఉల్లము నిండుగా శ్రీస్వామి వశ్యులమై పోవాలి! శ్రీస్వామి యందనురక్తి కురియుచు అభిషేకించు చుండాలి! శ్రీస్వామికి, మనము - పుష్పమునకు పరిమళం వలె సంయుక్తులమై ఉండెడి నైజస్థితిలో, మన అసదృశ హృదయానురాగంతో శ్రీస్వామి పరిమళ రూపమును ప్రసార మొనర్చవలెను.

నవ మాసాలు మోసి, ప్రాణాపద బాధతో ప్రసవించి పెంచుచున్న శిశువు ప్రక్కనే తల్లి పరుండి యున్నను. శిశువు ఏడ్చిననే శిశువుయొక్క ఆవశ్యకత నెఱిగి తీర్చునట్లు, భగవంతుడు మనసర్వస్వమై మనలోనే తైజసుడై యుండినను - తేజోమయుడై ఆంతః కరణమందు అలరారు చుండినను, పైన అన్నట్లు ఉపాసిల్లు చుండిననే మన బాధ్యత వహించి ప్రవర్తించుచున్నాడు! ప్రత్యాసన్నుడగు చున్నాడు!

అతి సామీప్యు డగుచున్నాడు.

తన సర్వ సంపూర్ణ ప్రియుల బాధ్యత వహించి జీవిత ప్రాజకుడై - సారథియై - ఎలా నడుపునో తద్ భగవత్ ప్రేమికుల చరిత్ర క్రిందట చిత్రించబడినది. అలా, మహోదైవానురాగోన్నతుని సంక్షిప్త చరిత్ర.

అది తమిళదేశం. అందు చోళనాడు. చోళనాడు అంతర్ విభాగాలలో అది తిరువాలినాడు, ఆ చోళరాజు సేనాధిపతి, నీలన్ అనెడి నామధేయుడు. ఇతడు వీరాధివీరుడు. చోళరాజు ఎదుర్కొనిన శత్రురాజులను అనేక పర్యాయాలు, నీలన్ వలన పరాజితులయ్యారు. అలా చోళరాజును శాశ్వత విజేతగా చేసెను!

శత్రు రాజులకు నీలన్ హృదయ శల్యంలా - ప్రక్కలో బల్లెంలాగుండేవాడు! వైరులు శాశ్వతంగా దండెత్తి రానియట్లు రక్షణ కల్పించెను నీలన్! అట్టి కారణాన ఇతనికి పరాకాలన్ - శత్రువుల యముడు అని ప్రసిద్ధ నామధేయమైనది!

చోళరాజు అతని అరిందమత్వానికి - శత్రురాజుల అణచెడి పరాక్రమానికి తన రాజ్యమును సురక్షితం చేసినందుకు, హర్షవర్ధోన్నతుడై కృతజ్ఞతతో తన రాజ్యంలో తిరుమంగై అనెడి ప్రాంతానికి ఉపరాజును చేసి ప్రతి సంవత్సరం కప్పం పన్ను - కట్టుమని అప్పగించెను.

రాజు సేనాపతుల మనస్తత్వాలను మనం గుర్తించ వలసి ఉన్నది. సేనాపతి పారితోషిక స్వార్థాపేక్షతో శత్రువులను ఓడించి విజయం సాధించలేదు! చోళరాజును భద్రాతి భద్రాధిభువును చేయలేదు! తనద్వైవిధ్యధర్మ సంరక్షణకై నిస్స్వార్థంగా అరివీర భయంకరుడై రణం సాగించెను!

శ్రీ అర్జునునికి సవ్యసాచిత్వం అఘోర రణవీరత్వం జన్మ సంభవాలు. అలా ఈ పరకాలన్ కు గతజన్మలోని శరవేగ రణ పరాక్రమం ప్రాప్తించినట్లున్నది!! కనుకనే అంతటి అఘోర - రణం సాగించెను!

మొదటిది సేవాధర్మం. రెండవది మాతృదేశమును సంరక్షించుకొను ధర్మం. ఇట్టి ధర్మవీరంతో వెండి కర్తవ్య నిర్వహణార్థం యుద్ధ వీరంతో స్వదేశమును

భద్రపఱచెను.

కాని అనేక పర్యాయాలలో ప్రాణాలొడ్డి రక్షించక ఏ పర్యాయమైనను పరాజితు డయి యుండిన చోళరాజు మరణించియుండెడివాడు. రాజ్యం శత్రుపక్షమై యుండెడిది. అట్టి స్థితిలో రాజు లేడు. రాజ్యమూ లేనిదయ్యుండును.

ఆపదలు గడచి సురక్షితుడై పాలించుచున్నాడు. పర్యాలోచించి ఆ స్వల్ప ప్రాంతాన్ని కప్పం కట్టనియట్లు అప్పగించియుండవలెను. ఆశాతృష్ణ దుష్పూర మైనట్టిది - సులభమై తీర్చలేనట్టిది. స్వార్థం రాజును ఆవహించి ధర్మమును విస్మరింపించెను. రాజుల చిత్తం మ్రాకుల నీడ. చిత్త స్థైర్యత లేని వారు రాజులు.

పరకాలన్, కేవల వీరాధి వీరుడే కాడు. ధర్మాధి వీరుడు. శ్రీవిష్ణు పరమాత్మ మహిష్ఠ భక్త చిత్తుడు. ద్వాదశ ఆళ్వార్‌లలో దానవీరుడైన ఆళ్వాల్ రాజు ఉచితంగా ఆ ప్రాంతము బహూకరించి యుండినను, తన సేవానైతికత్వానికి వైరుధ్యమైనట్టిదని నిరాకరించియుండేవాడు.

వీరములు చతుర్విధములు. దాన వీరము, ధర్మ వీరము, దయా వీరము, రణ వీరము. ధర్మ సంరక్షణార్థం ప్రాణమునకు తెగించి సైతం ప్రవర్తించుట. పైన తెలిపిన మూడూ, వీరములని పరిగణించబడినవి.

బలిచక్రవర్తి ప్రాణాలను లెక్కించక వీరత్వంతో దానమొనర్చెను. కర్ణుడు, నిస్సహాయుడై రణంలో మరణావస్థలో నుండినను - పుణ్యమునంతా వీరాగ్రేసరుడై సంతోషోన్నతితో దానమొసగెను. శిబి చక్రవర్తి దానవీరుడై మహిష్ఠ సంతుష్ట చిత్తుడై తన ఊరువు - తొడ - మాంసమును కోసి కపోత ప్రాణమును కాపాడెను.

పరకాలన్, భగవద్భక్తితోన్నతమతియే కాదు, భగద్భక్తుల సేవోన్నత రతిస్వభావశీలతవలైకలవాడు. ఆశీంలు అత్యగ్నివలె - ఆకలివలె - కలిగినట్టివి. సేనాధిపతి ఉద్యోగ ఆర్జనలో ఎందఱో భగవద్భక్తులకు అన్నదానాదులు చేసెడివాడు.

ఇక ఒక సామంతరాజై తన ఆర్జన పెరిగినందున ప్రతిదినం వేలకొలది పేదలకు, దైవభక్తులకు సంతర్పణ తన భగవదారాధనానంతరం - చేసేవాడు.

ఇలా చేయుటలో తన సంపద సాకల్యం రాజ్యమురాబడీ వ్యయమై పోయి తుదకు చోళరాజుకు చెల్లించవలసిన కప్పం సైతం వ్యయించసాగెను.

రాజు కప్పం వసూలు చేసికొని రావలెనని సైనికులు కొందఱితో - తన అధికార వర్గాన్ని తద్ శాఖా సంబంధితులను పంపెను. కాని పరకాలన్ కాలయాపన చేయసాగెను. భగవదారాధన, నిత్యసంతర్పణాది సత్కార్యములకే తన వద్ద ధనం లేదు. కాలయాపన కాక మఱేమి చేయగలడు?

తుదకు రాజే సైన్యంతో రణానికి ఆకస్మికంగా వచ్చి చుట్టు ముట్టగా పరకాలన్, ఎదుర్కొనెను - ఏదీ తోచక అతని పరాక్రమానికి రాజు సైన్యం ఎదుర్కొనలేక కకావికలై పాఱిపోయెను. పరకాలన్, రాజును ఎదిరించుట, దోషమని గ్రహించి స్వయంగా రాజు వద్దకు వెళ్ళి తప్పిదాన్ని ఒప్పుకొనెను.

రాజు నీ శౌర్యానికి తోడు సౌజన్యం - మంచితనం సౌశీల్యం - మంచి ప్రవర్తన సౌహృదయం - చెలిమి దైవభక్తి మాకు తెలిసినవే. అయినా కప్పం చెల్లించక తప్పు చేశావు. కప్పం చేర్చేవఱకు నిన్ను చెఱలో ఉంచగలం. అని ఆజ్ఞాపించెను.

పరకాలన్ కారాగారములో ఉన్నందున నిత్యం తన సంతర్పణపై ఆధారపడిన భక్తులు - పేదలు - అన్నార్తులై యుందురని తాను నిరాహారియై దైవస్మరణలోనే ఉండెను.

మూడవరోజు రాత్రి శ్రీకంచి వరదరాజస్వామి స్వప్నదర్శనమిచ్చి కంచి సామీప్యంలోని వేదవతీనది, తీరంలో గల ప్రాంతాన్ని గుర్తుగా వివరించి - ఆ చోట నిధి కలదు. ఆ నిధిని స్వీకరించుమని తెలిపెను.

స్వప్న దర్శన వివరం రాజుకెఱిగించెను. పరకాలుని, చెఱనుండి విడిపించి అతనితో ఇద్దరు వీరులను పంపెను. పరకాలన్ కంచికి వెళ్ళి శ్రీ వరదరాజస్వామిని సేవించుకొని, వేదవతీ నదీ తీరంలోని శ్రీస్వామి అనుజ్ఞాపించిన ప్రదేశం గుర్తించి నిధిని స్వీకరించి రాజు కప్పము చెల్లించెను.

రాజు - నీయంతటి భక్త ఘనుని చెఱలో పెట్టినందుకు పశ్చాత్తాపం పడుతున్నాము. మాకు చెల్లించిన కప్పమును నీ ధర్మకార్యమునకే వినియోగించుకొనుము - అని పంపివేసెను.

పరకాలన్ దైవనిధి ఉన్నంత వఱకు తద్ధర్మ కార్యమునకు వ్యయించెను. రిక్తహస్తుడై చింతించ తొడగెను. తుదకు అభి(గ్రహము - తెరువాటు - దారిదోపిడి - చేయవలెనని నిశ్చయించుకొనెను. అలా చేయుచూచు తన దానకార్యం సాగించుండెను. విష్ణు నామం అలదు కొనిన వారిని దోచక విడిచి పెట్టుచుచుండెను.

మాయాత్మక మానసియైన - తమశ్శీలుడైన - అజ్ఞాన చిత్తుడైన - తన భక్త ఘనుడు చేసెడి సద్ధర్మ కార్యమందలి అధర్మ కార్యమును నివారించుటకై నూత్న వధూవరుల వలె భగవంతుడు పల్లకిలో విచ్చేయుచుండెను.

పరకాలన్, వారిని ఆపి నగలతోసహా తన కప్పగించుమనెను. అన్నీ అప్పగించగా మూట కట్టి ఎత్తుకొనబోవ అంతటి వీరుని వలన కాలేదు. అతడు యోచించి వరునితో నువ్వేదో మంత్రం వేసినట్లున్నది. ఆ మంత్రం నాకు నేర్పకుంటే మీ ఇరువురిని ఈ కరవాలానికి బలి చేసెదనని భయపెట్టెను.

వరుడు పల్లకి దిగి తన వద్దకు రమ్మనెను. అతడలా రాగా కన్నులు మూసికొని, చెవి నా వద్ద ఉంచుమనెను. చెవిలో, అష్టాక్షరీ మంత్రాన్ని ఉపదేశించెను.

అతడు కన్నులు తెరువగా ఎవరూ లేరు. అంతే! అతనికి జ్ఞానోదయమైనది. వెంటనే ధారాపాతంగా శ్రీస్వామిపై పడి పాశురములు పాడెను! గ్రహచారములలో పడిన మనస్సు ఈ తీరున నడిపినది. చెఱసాల పాలు చేసినది. పరిపంథిని చేసినది - కొల్లకారుని చేసినది. తుదకు భగవంతుని వలననే ఉపదేశము చేయించినది. జ్ఞానిగా పరివర్తింప చేసినది! సత్యం, శివం, సుందరం - అయిన ఆత్మతాత్త్వికునిగా పరిణమింప చేసినది!! మనస్సే శత్రువు. మనస్సే మిత్రము, అనుట ఇట్టి పోక వలననే!

సాక్షాత్ శ్రీవిష్ణువు పరమాత్మ వలననే ఉపదేశం పొందుట అవాచ్యమైన విషయోన్నతం. ఎన్ని జన్మలుగా శ్రీవిష్ణు భగవానుని కౌగిలించుకొని - అంతిమ

జన్మగా ఈ జన్మను పొందెనో!

శ్రీసాయి రూపమును అలదుకొనిన శ్రీవిష్ణు భగవాన్. అనగా శ్రీసాయి - అనేవారు (లోగడ తెలిపినట్లు) అరె! ఇతడా? ఇతనిని ఇన్ని జన్మలుగా ఎఱుగుదును! (జన్మల సంఖ్య తెలుపుచూ) అన్ని జన్మలుగా శ్రీస్వామి అనురతి మతియై సాగిసాగి వర్తమాన జన్మలో సర్వసంపూర్ణముగా తన సాన్నిధ్యం చేరుకొన్నాడని!

శ్రీ పరకాలన్, జన్మనామధేయం నీలన్, అనగా శ్రీవిష్ణువు శ్యామలుడు పరకాలన్, అనగా శత్రువుల యముడు. ఇది యశోనామం. తిరుమంగై ఆళ్వార్, ఆధిపత్యనామం. అనగా తిరుమంగై అనెడి ప్రాంతాన్ని పాలించుట వలన!

శ్రీ వైష్ణవ మాయ - ప్రధాన వ్యోమానంతరం అధోముఖమై వ్యాపించిన విశ్వరూపమంతా మాయాత్మకం. శ్రీవిష్ణువుచే పరివ్యాప్త మైనట్టిది. కాగా శ్రీ తిరుమంగై ఆళ్వార్‌కు జ్ఞానోదయం కలిగించుటకై పల్లకివలె, మోసెడి బోయల వలె, వధువు వలె, వరుని వలె, విచ్చేయుట. అంతలో అదృశ్య మగుట - ఔరా! అనిపించెడి శ్రీ వైష్ణవ మాయా! అసదృశ మహా మహోన్నతగారడి!! త్రిగుణాత్మక మనస్సు కొన ఊపిరితో మిగిలిననాడు, అమేయమైన విశ్వం లేదు! అనయమైన (నీతి, దురదృష్టము, దుష్ప్రవర్తన, ఆపదలు, భయంకర మైనను మోసము గారడీ) విశ్వం లేదు!! లేదు!!

భగవంతుడు వ్యక్త రూపుడు. అనగా సర్వజీవాజీవ స్వరూపములచే కప్పబడినవాడు. సన్నిహితులఎడ సానుకంపనుడై యుండు వాడు. ద్రౌపదిని దుర్వాసర్షి ఆతిథ్యమునుండి రక్షించుట కొండపై నుండి దిగునట్టి భిల్లుని వలె కాననంలో దప్పిగొన్న సన్నిహితులకు నీటి సొన సృష్టించి ఆ ప్రదేశమును చెప్పుట - వంటి సాక్ష్యములతో మరొక సాక్ష్యం. శ్రీ తిరుమంగై ఆళ్వార్, జ్ఞానోదయం పొందెడి సన్నివేశం మహోన్నత సాక్ష్యమే కదా!

ఒక శాకటికుడు - బండితోలెడి మనిషి - తన అశ్వం శిశుకమును ప్రసవించిన శ్రీసాయికి సమర్పించు కొంటానని మ్రొక్కుకొన్నాడు. ఆ గుఱ్ఱము

శిశువును ప్రసవించినది. అది ఎదిగిన పిదప అతడు శ్రీసాయికి అర్పించుకొన్నాడు.

కొందఱు భక్తులు దానికి నాట్యం నేర్పుటకై బొంబాయి నుండి ఒక అశ్వ విదుని - గుఱ్ఱముల విద్య నెఱిగిన వానిని - పిలిపించారు. ఆ - అశ్వమునకు నర్తనం నేర్పించుటకై శ్రీసాయి అనుజ్ఞ పుచ్చుకొని ఒక విశాల ప్రదేశానికి కొనిపోయారు.

శ్రీసాయి అశ్వమును కొట్టకుండా నేర్పవలెనని ఆదేశించగా అంగీకరించి, కొనిపోయారు. కాని నేర్పుటలో జాటితో కొట్టు చుండిరి. మస్జీదులో భక్త పరివేష్టితులై యున్న శ్రీసాయి వీపును చేతులతో తాకుచు అబ్బా! అబ్బా!! అని బాధతో కేకలు వేయసాగారు!

భక్తులు అదిరిపడి లేచి ఏమి స్వామి! ఏమిస్వామీ!! అని - ఏదీ తోచక గుంపు చేరి అడిగారు. అక్కడ గుఱ్ఱమును బాదుతున్నారు! అని - వీపును చూపారు. వీపు పై వాతలు పడుచున్నవి! వెంటనే వెళ్ళి ఆ గుఱ్ఱమును ద్వారకామాయి - మస్జీదు -ముంగిట కట్టుడని ఆజ్ఞాపించారు!

ఒకానొక శ్రీసాయి భక్తుడు శ్వాసరోగి, ఉబ్బసంరోగి, అట్లుండియు అతనికి పుల్లని పెరుగుచాల ఇష్టం. శ్రీ సాయి పుల్లని పెరుగును మానుకొమ్మని ఎంతో చెప్పిచూచాడు.

అతడు వినిపించుకొనక స్వీకరించేవాడు. ఒక దినం పిల్లి ఎలాగో పుల్ల పెరుగున్న పాత్రను గుర్తించి త్రాగివేసినది. ఇట్లు రోజూ పిల్లి తినిపోతుండడం వలన అతనికి పెరుగు ఉండేది కాదు.

కనుక ఒకరోజు దాని రాకను గుర్తించి చువ్వతో కొట్టి తరిమి వేశాడు. రోజులాగా శ్రీసాయి సేవకై ద్వారకామాయికి వెళ్ళాడు. శ్రీసాయి భక్తులతో ఇక్కడొక శ్వాసరోగి ఉన్నాడు. పుల్ల పెరుగు తినవద్దని ఎంత చెప్పినా వినిపించుకోలేదు. ఒక పిల్లి పుల్లపెరుగును తిని పోతుండేది. ఇతనిని తిననియ్యక మేలు చేస్తుంటే ఆ పిల్లిపై ఆగ్రహించి దానిని చువ్వతో కొట్టి తరిమివేశాడు.

నా వీపున ఆ చువ్వ దెబ్బ తగిలి వాతపడివుంది! చూడండి! అని - వీపు చూపెట్టారు! వీపున వాతపడి ఉండడం అందఱూ చూచారు. అతడు సిగ్గుతో తలవంచుకొన్నాడు! ఆనాటి నుండి పుల్లపెరుగు మానుకొన్నాడు.

భగవంతుడు సర్వవిదుడు - సర్వజ్ఞుడు. కారణం? సర్వభూతాత్ముడగుట వలన! కనుకే ప్రాజ్ఞోన్నతులు ప్రతిజీవిలో భగవంతుని దర్శిస్తారు! భగవంతునిలాగా ప్రేమిస్తారు!! జైనులు తమ గృహంలో విష జీవులైన తేళ్ళు పాములు సంచరించినా దానిజోలికే పోరు!

క్రితం వచించినట్లు - మనము సర్వజీవగణులము - అంతర్గతమై ఆత్మతత్త్వరూపులం. అలా - బంధింపబడి యుండుటచే, అనగా సత్యాత్మయై మహోదయ మొందిన శ్రీ సిద్ధార్థ - శ్రీబుద్ధుడు, తీగెలాగిన డొంక కదలునట్లు కౌమార వయస్సున కదలిపోయాడు!

చెలికాండ్ర స్వాగతంపై అరణ్యం చూడదలచి వెళ్లాడు సిద్ధార్థ. హరిణ గణం మేయుచుండెను. మిత్రుడు ఒక లేడి కూనపై బాణమును విసిరెను. పాపము! ఆ లేడి పాప ప్రాణాలతో నేలవాలినది.

సిద్ధార్థుడు - అతని జన్మ జన్మాంతరములకు వ్యాపించునట్టి పాపపు నడవడికి - అశ్వావరోహియై అనుకంపనంతో అశ్రువులు కార్చుచూ, నీ అసువులు ఎట్టివో ఈ లేడికూన ప్రాణములు అట్టివే! అని - బాణము పీకి రక్తస్రావమునకు తన వస్త్రమును కట్టి - బాణము చూపుచు, నిన్ను కొట్టిన ఆ బాధ తెలియగలదు!

అతడు - హరిణము అనగా మాంసార్థం హరింపబడునది! అని, చదువలేదా? అనెను.

అంత సిద్ధార్థుడు - సంతానం లేనిచో తన సతి, పరపురుషుని వలన పొందవచ్చు! అని - చదువలేదా? నాడు హేయమైన ధర్మోపదేశాలు చేశారు. ఈనాడు ఆ ధర్మం సాగుచున్నదా? జ్ఞానం తారాస్థాయికి పెరిగిన కాలమిది! అంతే సహప్రాణిని తినే బోధకూడా అన్నాడు.

హయారోహియై రాజసౌధం చేరి ఆకూనకు సపర్యలు చేసి అరణ్యంలో విడిచివేసెను! బుద్ధుని యొక్క జ్ఞానంలోని అనంత స్థాయిని కాంచి హైందవ ప్రాజ్ఞులు భగవదవతారం క్రింద చేర్చివేశారు. అలా - సాకల్యజీవులు - సత్యం, శివం, సుందరం, ఆత్మతత్త్వులనే భావం మనలో కుసుమించి - పరిమళాన్ని ప్రసరించాలి కదా!

అన్నట్టు - దైవములందు రూపలింగభేదములు లేకున్నను; జీవాళిలో సుస్పష్టమై సృష్టింపబడుచున్నది! అలా - ప్రథమంలో ప్రధానాంబ ప్రభవించిన రీతిగ, సంతానం జనించుటలో - ప్రథమంలో స్త్రీ శిశువు జనించుటే వంశాభివృద్ధియని భావింతురు! ప్రథమంలో జనించిన ప్రధానాంబ వలననే కదా ఇంతటి విశ్వం సంవర్ధన మైనది!

కాగా - త్రైవిధ్య దైవములందు శ్రీవిష్ణు పరమాత్మయే, జ్యేష్ఠుడై శ్రేష్ఠుడై మధ్యముడయినను, విశ్వకర్తృత్వమును వహించు చున్నాడు! విశ్వాధి దైవమై వ్యవహరించు చున్నాడు!! కనుకనే సంతానములందు, జ్యేష్ఠ పుత్రుడో లేక మధ్యమ పుత్రుడో కుటుంబ నిర్వాహకు డగుచున్నాడు!

పునర్జన్మకు హేతువు కర్మాకర్మ రూపమైనట్టి కారణదేహం. కారణ దేహానికి పూర్వం బీజదేహం. బీజంలోజీవి విగ్రహం సర్వసంపూర్ణంగా దాగియున్నది. బీజ దేహమైన గ్రుడ్డును పొడిచిన మరణం! పొదిగిన జననం! గ్రుడ్డును తినుటయనిన జీవినే సమగ్రముగా ఆరగించినట్లు!

గ్రుడ్డున వట్టి ద్రవరూపమే. పొదిగిన కదా సమగ్ర స్వరూపం రూపెత్తు చున్నది. అట్లు బీజదేహం రూపొంది వ్యవహారణలో కర్మాకర్మములు ఆర్జింపబడుట వలన కారణ దేహంగా ఏర్పడుచున్నది!

స్థూల దేహాంతర్గత మైనట్టిది సూక్ష్మ దేహం. సూక్ష్మదేహాంతర్గత మైనట్టిది కారణ దేహం. ప్రళయంలోను విశ్వ కారణ రూపం అనగా ప్రధానం లయించదు. ఎందువలన అనగా పునఃకల్పనం అగుటకు! అలా కారణదేహం సైతం అగుటకై ప్రధానమందు ప్రళయ కాలంలో ప్రలీన మొందుచున్నది.

కారణ రూప ప్రధానం వలన కారణ దేహం రూపొందినది - పునర్జన్మ హేతువై! విశ్వ కారణ రూపం శాశ్వతం! కానిజన్మ కారణ దేహం అశాశ్వతం. భగవత్ భక్తి యోగం వలన, అలాగే పరమాత్మ పరమ ధ్యానయోగం వలన కారణ దేహం తద్ యోగ తాపం వలన తప్తమైంది పోవుచున్నది. విశ్వ కారణ రూప ప్రధానమునకు ఆవల గల ఆనంత్యాన్ని కౌగలించుకొని అందులో ఐక్యమై పోవుచున్నారు! ఇదే సత్యం, శివం, సుందరం తత్త్వంలోని పరమార్థం!

భగవంతుడు సర్వవిదుడు - త్రికాలములు. త్రికాలాంతర్గత విషయాదులు ఆయన వ్యాప్తియందే అగుచున్నందున! ముక్కంటి అనబడు చున్నాడు. అరూప భగవంతునికి త్ర్యక్షుడు, త్ర్యంబకుడు అనెడి పేరేమిటి? మానవాకృతిని హవణించుకొని కన్నులు రచించుకొన్నారు.

అయినప్పటికీ మూడు కన్నులేమిటి? రెండేకదా! ముక్కన్నులు - సూర్యుడు, చంద్రుడు, అగ్ని -యట! అగ్నియే ముక్కన్ను. ఎంతటి అశ్రావ్యవిషయం! భగవంతుని సర్వజ్ఞతను రెండు కన్నులు మానవాకృతిలోనివి కాక -ఫాలనేత్రముగా సర్వజ్ఞతను వాకొన్నారు!

మనము విషయమును తెలియుటకై ఫాలభాగమున - రెండు కన్నుల మధ్య - బౌద్ధిక శక్తిని కేంద్రీకరించి ఆలోచించు చున్నాము. తద్ లలాటాంతరము తృతీయ నేత్ర స్థానము. యోగిపుంగవుల కీ నేత్రము తెరువబడియుండును. భగవంతుని సర్వజ్ఞతను మానవాకారరచనలో మూడవ కన్నుగా పేర్కొన్నారు! కనుకే తిలకమును తద్ ద్వినేత్రములకు మధ్య తృతీయ నేత్రమున్న లలాట ఫలకంలో అలదుకొనుటకు కారణం!

శ్రీరాముని కన్నను శ్రీ సీతాదేవి ప్రాయంలో పెద్ద. వారు నిజమైన దంపతులయి యుండిననే కదా! మాయాత్మక ఆకారాలతో నాటక ఇతిహాసం సాగించారు. ప్రాయంలో భేదం వారికేల? రావణుని సంహరణార్థం, ముందుగా ఏర్పాటు చేసికొని ఆవిర్భవించారు!

That is incarnation of Goddess and God - Means, the taking

of bodily form by Goddess in SEETA and God in RAMA, having preplan to kill - RAVANA lawfully.

భగవతి - విశ్వాంబ - మున్ముందు ఆవిర్భవించగా -తదుపరి యేకధాత్రి మూర్తులైన భగవద్రూపులు ప్రభవించారు. మఱి పౌరాణిక ప్రాజ్ఞులు భగవతి అంతర్గత శాక్తిక త్రైవిధ్యమాతామతల్లికలను త్రిమూర్తులకు సతీమణులుగా కల్పన చేసియే కదా పురాణాలు రచించారు!

కాల్పనిక శక్తిలో విశ్వమందు మనస్సును మీఱిన శక్తియే లేదు. అనన్య కల్పనా శక్తి అది! అనగా - దేనికంటే ఇతరమైన కల్పనా శక్తి లేదో అదియే మనస్సు. ఎంత నిదర్శనీయముగా మాయావి అని తెలియబడుచున్నది! ఇట్టి విశ్వమనస్సు వలననే కదా మహోన్నతశక్తిమంతుడైన శ్రీవిష్ణు పరమాత్మ, లేని విశ్వమును వ్యాప్తిచేసి ఉన్నట్లు కల్పన చేశాడు. యాంత్రికమైన చక్ర భ్రమణంలో స్థితి స్థాపక మగునట్లు LIKE ELASTIC TENDENCY వ్యవస్థిత మొనర్చినాడు - నిశ్చయించినాడు!!

అట్టి మనస్సు ఉన్నందుననే తద్ హింస శరీరమునకు తెలియబడుచున్నది. - శరీరమనగా వ్యాధి వేదనాదులచే హింసింపబడి క్షయమగునది. మనస్సు వలననే అలా శరీరమనెడి పేరైనది! మనస్సులోని బౌద్ధిక శక్తి ఎంత అచింతర్య మైనట్టిదో అంత వంచకమైనట్టిది.

మనస్సు చేయించిన పాపము యొక్క ఆకారం చూడలేనిది కాదు. స్పష్టముగా చూడగలిగినదే. అగ్నికి సైతం ఆకృతి లేదు. కాని ప్రజ్వలించునపుడు సప్తజిహ్వాలతో తన భీకరాకారాన్ని ప్రదర్శించు చున్నది! అట్లే - జీవి శరీరాన్ని బాధలచే ఆభీలమై హింసించు నపుడు పాపంయొక్క స్వరూపం ప్రత్యక్షమై దర్శింప బడుచున్నది!

అలాగే సుఖ సంతోషాదులు పొందునపుడు పుణ్యరూపం సుస్పష్టముగా వీక్షింపబడును! ఎట్లనగా వర్ణములకు మూలరూపుడైన భానునిలో - వెలుగులు కలవానిలో - ధవళవర్ణం లేదు. కాని భాసించు నపుడు ధవళ వర్ణం వెలుగులు విరియుచున్నది కదా! పాపపుణ్యముల కతీత మైనట్టి అమాయమే, సత్యము,

శివము, సుందరము!!

శ్లో॥ జగన్నామ్నోఽస్య దృశ్యస్య స్వసత్తా సంభవం వినా ।
బుధ్యతే పరమం తత్త్వం న కదాచన కేనచిత్ ॥

కన్పించు దృశ్యములు అసత్యము లనెడి జ్ఞానం ఉదయించనిచో పరమాత్మను ఎఱుంగజాలరు!

యోగవాసిష్ఠం - పూర్వార్ధం - ఉత్పత్తి ప్రకరణం - సప్తమ - సర్గం - 31వ శ్లో.

పాపపుణ్యములకు స్వరూపమే శరీరం! మనస్సు చేసికొన్నదే కదా!

పాపపుణ్యములు హరింప బడినపుడే జ్ఞానోదయ మగును!

ఓం సాయి.

--xx 0000 xx--